

డాక్టర్

## యలమంచిలి శివాజీ

—పెక్కు పర్యాయాలు కారాగారవాసం


—కొన్నిసార్లు అజ్ఞాతవాసం

—అసంఖ్యాక వ్యాసాలు తెలుగు పత్రికలన్నింటా ప్రచురితం.

—విశేష జనాదరణ పొందిన "మీరు-మీ ఆరోగ్యం" రచయిత.

యిప్పుడిప్పుడే ముప్పదియవ ఏటలో అడుగిడుతున్న డాక్టర్ శివాజీ ఆంధ్రప్రదేశ్ జనతాపార్టీ కార్యవర్గ సభ్యుడు వెనుకటి భారతీయ లోక్‌దళ్, ఆంధ్రశాఖ కార్యదర్శి

# గాంధీ పథంలో....



# గాంధీ పథంలో...

రచన:

శ్రీ చరణ్ సింగ్

తెనుగుసేత:

డా॥ యలమంచిలి శివాజీ

చైతన్య పబ్లికేషన్స్

ఏలూరు రోడ్డు. : : విజయవాడ-2

## గాంధీ పథంలో ...

ఇదీ వరస...


| | పేజీ |
|---|---|
| చౌదరీ చరణ్ సింగ్ | 5 |
| గాంధేయ పథంలో | 15 |
| జనతా పార్టీ ఆర్థిక విశ్వాస నిబంధనావళి | 23 |
| ఆర్థిక ప్రగతిలో వ్యవసాయం పాత్ర | 27 |
| వ్యవసాయ వ్యవస్థ | 39 |
| కమతం యొక్క అభిలషణీయ పరిమాణం | 54 |
| భూమి పునఃపంపకం | 57 |
| కమతాలు-సహకార సేవా సంస్థల మధ్య అనుసంధానం | 62 |
| వ్యవసాయానికి పెట్టుబడి కొరత | 66 |
| వ్యవసాయోత్పత్తుల ధరలు | 77 |
| గ్రామీణ వ్యవసాయ రంగాల నిర్లక్ష్యం-దానికి కారణాలు | 91 |
| పారిశ్రామిక వ్యవస్థ | 99 |
| మూలధన ప్రాతిపదిక పరిశ్రమలు శూన్యస్థితి | 104 |
| సమతావాదం-మిశ్రమ ఆర్థిక విధానం | 111 |
| ప్రభుత్వరంగం | 114 |
| విదేశీ ఋణాలు-సహాయాలు | 119 |
| విదేశీ సహాయం | 122 |
| ప్రైవేటు రంగం-ఆర్థిక శక్తి కేంద్రీకరణ | 128 |
| కేంద్రీకరణ పరిమాణస్థాయి | 132 |

పేజీ


| | |
|---|---|
| గుప్త సంస్థల పట్ల ప్రత్యేకాదరణలు | 133 |
| ద్వంద్వ ఆర్థిక విధానము | 138 |
| పెరుగుతున్న నిరుద్యోగం | 145 |
| ప్రత్యామ్నాయ వ్యూహం | 153 |
| పారిశ్రామికీకరణకు గాంధేయ మార్గం ఆవశ్యకత | 159 |
| నిరుద్యోగ నివారణ మార్గాలు | 172 |
| సంగ్రహ వివరణ | 196 |
| చివరి మాట | 201 |
| చౌదరీసాబ్‌తో భేటీ | 205 |


# చౌదరీ చరణ్‌సింగ్

అర్ధ నిమీలిత నేత్రాలు- నెమ్మదైన కంఠధ్వని- నిర్మలమైన మానసిక ప్రవృత్తి- తొణుకు-బెణుకులు లేని వజ్ర సంకల్పం- బెరుకెరు గని చొరవ- అర- మరికలులేని ఆచరణబలం- నిష్కళంకమైన సుదీర్ఘ రాజకీయ చరిత్ర- ఏదో ప్రజలకు, అందునా రైతాంగానికి మేలు చేయాలనే ఆదుర్దా, తాపత్రయం, ఆసక్తి- చెయ్యగలననే ధీశక్తి- దాని కవసరమైన మనోశక్తి- ప్రజానీకం మంచి- చెడులను గూర్చి క్రొత్త విషయాలు క్రొంగ్రొత్త సంగతులు తెలుసు కోవాలనే తృష్ణ- దాని కవసరమైన పరిశ్రమ- ఉన్నతమైన ఆశయాలు- మహోత్కృష్టమైన నైతిక విలువలు- దానికి తగ్గట్లుగా ఉదాత్తమైన కృషి- సాధారణమైన పల్లెటూరి వేష-భాషలు- ఇవన్నీ మూర్తీభవించిన, భారత ఆంతరంగికా శాఖామాత్యులు, శ్రీ చరణసింగ్ వయస్సు. 75 సంవత్సరాలు.

ఆయన సిద్ధాంతాలతో ఏకీభవించలేని వారైనా సరే, ఆయన క్రియాశీలతను శంకించలేరు. ఆయన విశ్వాసాలతో నమ్మకం లేనివారైనా సరే, ఆయన కార్య తత్పరతను కాదనలేరు. ఆయన రాజకీయాలను,

విధానాలనూ వ్యతిరేకించేవారయినా సరే, ఆయన నిష్కళంకతను వేలెత్తిచూపలేరు. ఆయననిజాయితీనిసందేహించలేరు. ఆయనపరిపాలనదక్షతను వంకపెట్టలేరు. నిస్సందేహంగా ఆయనొక మహామనీషి! నిస్సంకోచంగా జనతా ప్రభుత్వానికి, పార్టీకి కూడా వెన్నెముకన దగ్గవాడు!

తండ్రిచ్చిన ఎనిమిదిన్నర యకరాల పొలాన్నీ, 6 ఏండ్లనాడు అమ్మివేసిన శ్రీ చరణసింగ్‌కు, సందిగ్ధానికి; అస్పష్టతకు తావులేని నిర్ణయశక్తి, సాహసోపేతమైన ఆచరణశక్తి మాత్రమే మిగిలిన స్థిరాస్తులు. తనపార్టీ, ప్రభుత్వం ఏ దిశకు పోతున్నది, ఏ దిశలో పయనించవలసినదీ ఖచ్చితంగా గుర్తించగలిగినవాడు, నిర్ధారించ గలిగినవాడు శ్రీ చరణసింగ్. దాన్నిగూర్చిన నిర్దిష్టమైన అభిప్రాయాలేతప్ప, యిచ్చకాలకు, మొహమాటాలకూ ఏ మాత్రం తావులేదు. ఎవరికో అయిష్టం కలుగుతుందనిగానీ, యింకెవరికో కోపకారణం కాగలదేమోననిగానీ మీమాంసలో పడే అవకాశం అంతకన్నాలేవు. అందుకే ఆయనంటే అవినీతిపాలకులకు అధికార్లకు సింహస్వప్నం.

ఢిల్లీ నుండి మీరట్ పోయే రోడ్డులో 'మోడీనగర్' అనే పారిశ్రామిక పట్టణం. దానికి ఆరుమైళ్ళ లోపల, ఛడోల్ అనే రెండొందలుపై చిలుకు కుటుంబాలున్న చిన్న గ్రామం, శ్రీ చరణ్ సొంతూరు. చెరకు పంటకు ప్రశస్తమైన మీరట్ జిల్లాలోని, ఈ ప్రాంతం రాజకీయంగా చైతన్యవంతమైనది. దేశం మొత్తంమీద పండే చెరకు పంటలో 45 శాతాన్ని, ఉత్తరప్రదేశే అందిస్తూంది, జాతీయ రాజకీయ నాయకత్వానికి నూటికి 55 మందినికూడా, ఆ రాష్ట్రమే పంపుతున్నది;

1923లో సైన్సులో పట్టభద్రుడయిన శ్రీ చరణ్, 1925లో ఆగ్రా విశ్వవిద్యాలయం నుండి పోస్టుగ్రాడ్యుయేట్ పట్టా పొందాడు. యం.ఏ. మరియు యం. యల్. డిగ్రీలున్న శ్రీ చరణ్ ఘజియాబాద్‌లో న్యాయవాదవృత్తికి శ్రీకారం చుట్టి 29లో జిల్లాకేంద్రమయిన మీరట్‌కు మార్చాడు. 1931 లోనే జిల్లా బోర్డు సభ్యునిగా ఎన్నికైన శ్రీ చరణ '37లో ఛాప్రోలీ శాసనసభా నియోజక వర్గంనుండి ఎన్నికయినాడు.

స్వాతంత్ర్య సమరంలో తెల్ల దొరతనాన్ని, ముప్పతిప్పలు పెట్టి, మూడు చెరువుల నీళ్ళు త్రాగించి, ప్రజానీకాన్ని సమరోన్ముఖులను గావించి, పాలకులకు డొక్కలో కత్తిగా గడ,గడ లాడించాడు. పెక్కు పర్యాయాలు నిర్బధించబడ్డాడు. కొన్నిసార్లు అజ్ఞాతవాసంలో గడిపాడు, అధికార్ల కందకుండా. శ్రీచరణసింగ్ అనే సమరసింహాన్ని ప్రాణంతోగానీ, ప్రాణంలేకుండాగానీ పట్టుకున్న వారికి లక్ష రూపాయలు, బహుమతి ఇస్తామని కూడా ప్రభుత్వం ప్రకటించిందా రోజుల్లోనే. వారి ఆశలు, అడియాసలయిపోయాయి. ఆయన జాడ అగోచరంగానే ఉండిపోయింది. శ్రీ చరణ్ సింగ్ విప్లవ భావాలకు, సమరపిపాసకు, సమరశక్తికి, యిదొక నిదర్శనం మాత్రమే.



1946,నుండి '74 వరకూ ఛాప్రోలీనుండే శాసనసభకు ఎన్నికవుతూ, ఆ ప్రాంత ప్రజలకు ప్రాతినిధ్యం వహించారు. 1946లో పండితగోవింద వల్లభపంత్ ప్రభుత్వానికి, పార్లమెంటరీ కార్యదర్శిగా నున్నా, 51లో క్యాబినెట్ మంత్రిగా న్యాయ సమాచారశాఖల సునిర్వహించినా, 52 లో డాక్టర్ సంపూర్ణానంద్ మంత్రివర్గంలో రెవెన్యూ, వ్యవసాయ శాఖా మంత్రయినా, '59లో రెవెన్యూ, రవాణా శాఖా మంత్రిగా రాజీనామా చేసి, '60లో శ్రీ సి. బి. గుప్తా మంత్రివర్గంలో వ్యవసాయ ఆంతరంగికా శాఖామంత్రిగా వ్యవహరించినా, 62లో శ్రీమతి సుచేతా కృపాలనీ మంత్రివర్గంలో వ్యవసాయ, అటవీ శాఖలను చూసినా 66లో స్థానిక స్వపరిపాలనా శాఖను చేపట్టినా 67లోనూ, 70లోనూ రెండు మార్లు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్నికయినా, యివేవీ తన కన్న వారికీ, కావలసిన వారికీ కట్టకడపటికి తనగ్రామానికి ఏ మాత్రం ఉపకరించలేదు. ఈ నాటికీ తన చుట్ట పక్కలందరూ మధ్యతరగతి యిబ్బందులతో కొట్టుమిట్టాడుతూండడమే, దీనికి నిదర్శనం! వారి కుక్కమంచాలు, శల్యావశిష్టమైన గృహాలు, చింకి తలలు.... యిటువంటివే మాత్రం మెరుగు కాలేదు. అదే మాదిరి తన సొంతూరికి రోడ్డు, విద్యుచ్ఛక్తి, పాఠశాల, వైద్యశాల వంటి ప్రాథమికావసరాలను కూడా ఏర్పర్చడానికి ప్రయత్నించలేదు. తన గ్రామం సమస్యలను, తన వారి సమస్యలను, దేశం మొత్తంమీదున్న గ్రామాల, గ్రామీణరైతాంగపు

సమస్యలకు ప్రతిరూపంగా భావించడమే దీనిక్కారణం. అందువల్లనే తన చేతికి పెత్తనం వచ్చిందిగదా అని; తన గ్రామానికి నాలుగు సౌకర్యాలు చేయటంగానీ,తనవారికి నాలుగు లాభాలుచేకూర్చడంగానీఎరుగడు.

ముఖ్య మంత్రిగానున్నా లేక మరో బాధ్యతాయుతమైన పదవిని చేపట్టినా, శ్రీ చరణ్ పరిపాలనా దక్షత అని తరసాధ్యం, అనుపమానం. తాను ఏ అంశాన్ని పరిశీలిస్తున్నా, ఏ ఫైలు చూస్తున్నా, దానికి సంబంధించిన పూర్వాపరాలు, నియమ-నిబంధనలు కరతలామలకంగా ఎరిగినవాడు, శ్రీ చరణ్. ఆయనకు తాత్కాలిక లాభాలు, ప్రయోజనాలకన్నా. క్రమశిక్షణ, దీర్ఘకాలిక ప్రయోజనాలు ముఖ్యం.

1968-జనవరి-?. నాడు వారణాసిలో జరుగుతున్న, ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ మహాసభకు, ఆనాటి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ అధ్యక్షత వహించవలసి యున్నది. ఉత్తర ప్రదేశ్‌లో అప్పట్లో అధికారంలో నున్న కాంగ్రేసేతర మంత్రివర్గానికి, శ్రీ చరణ్‌సింగ్ ముఖ్యమంత్రిగానున్నారు. స్థానిక సంయుక్త సోషలిస్టు పక్షం కూడా 45మంది శాసన సభ్యులతో సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామిగానే యున్నది. ఆ పక్షం వారు మేడమ్ గాంధీని చుట్టుముట్టి ప్రజాన్యాయస్థానంలో విచారణ చెయ్యడానికి నిర్ణయించుకొన్నారు. ఆమేరకు పత్రికల్లో ప్రకటించారు. పెద్దగా ప్రచారం కూడా చేశారు. రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షులు వారణాసికి చెందిన వారై వుండి కూడా, ఈ చర్యను నివారించలేక పోయారు. కనీసం ఖండించే ధైర్యం కూడా లేకపోయింది.

కానీ శ్రీ చరణసింగ్ దృష్టిలో, ప్రధాని ఉత్తరప్రదేశ్‌లోనున్నంతవరకూ, తగిన రక్షణ ఏర్పాట్లు చేయవలసిన బాధ్యత, ముఖ్యమంత్రిగానున్న తనది. పార్లమెంటు సభ్యుడు శ్రీ రాజానారాయణతో సహా, పెక్కుమంది సంయుక్త సోషలిస్టు పార్టీ శాసన సభ్యులను, తదితర నాయకులను నిర్బధించి, ప్రదర్శకులను చెదరగొట్టి, తానే దగ్గరుండి మేడమ్ గాంధీని స్వయంగా పెండాల్ వద్దకు తీసుకెళ్ళారు, ఏ అవాంఛనీయ సంఘటనలకూ తావులేకుండా. అంతేగాక మేడమ్ గారి ఉపన్యాసానికే అంతరాయం లేకుండా కొనసాగేట్లు చూసారు. శ్రీ చరణ్ చర్య



సోషలిస్టులకు సహజంగా కష్టకారణమయ్యింది. దీనివల్ల ఫిబ్రవరి-17-న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయవలసి వచ్చినాసరే, కొన్ని నైతిక విలువలు-సూత్రాల దృష్ట్యా, శ్రీ చరణ్ రాజీలేని మనస్తత్వం లెక్క-చెయ్యలేదు. యిది శ్రీ చరణ్ క్రమశిక్షణకు ఒక ఉదాహరణ మాత్రమే. యిటువంటి ఉదాహరణలు ఎన్నో, యింకెన్నో!

శ్రీ చరణసింగ్‌ను బస్తీబాబులు, బడా పెట్టుబడిదార్ల పత్రికలు, కేవలం "జాట్" నాయకునిగా చిత్రించ యత్నించినా, శ్రీ మధులిమాయే పేర్కొన్నట్లుగా ఆయనకున్న నిజమయిన బలం వెనుకబడిన తరగతుల వారు. కులాన్ని, రాజకీయాలను కలిపి, సఫలీకృతం కావడంలో, స్వర్గీయ లోహియా విఫలమయిన దాన్లో శ్రీ చరణ్ విజయం సాధించారు. ఉత్తర ప్రదేశ్ జనాభాలో కేవలం 1.5శాతంగా, అందునా కేవలం ఎనిమిది పశ్చిమ జిల్లాలకే పరిమితమై యున్న "జాట్"లపై ఆధారపడి శ్రీ చరణ్ రాజకీయం నడుపుతాడని చేసే ప్రచారం, కేవలం గిట్టని వారి దుష్ప్రచారం మాత్రమే. శ్రీ చరణ్ అంతటి అవివేకి కాదు. ఎంతటి పల్లెటూరి వాడైనా.

తన కుమార్తెలలో ఒకరిని 'కాయస్థ' కులానికి చెందిన యువకునికి మరొకర్ని 'ఖత్రి' కులానికి చెందిన వానికి యిచ్చి వివాహం జరిపించిన శ్రీ చరణకు, కులతత్వం ఆపాదించడం, కేవలం స్వీయ రాజకీయ ప్రయోజనాలనాశించేవారి, వ్యర్థ ప్రయత్నం మాత్రమే. తన యింట, వంట కూడా హరిజనులతోనే జరిపించుకునే, శ్రీచరణ్‌కు వారంటే ఏవగింపనడం, విడ్డూరం.

శ్రీ చరణసింగ్ ఒక సిద్ధాంత కర్త. తాను నమ్మిన సిద్ధాంతాలను ఆచరణలో పెట్టడానికి, మధ్యలో వచ్చిన ఎదురు గాలులను తట్టుకొంటూ, యిబ్బందులకు, యిక్కట్లకూ లొంగక, తాను పయనించేదారి కంటకప్రాయమయినదని తెలిసికూడా, కడకంటా వదలని తత్వం. సహకార వ్యవసాయం, ఆహార ధాన్యాల వాణిజ్యం ప్రభుత్వ పరంగా నుండాలనే 1959 నాగపూర్ కాంగ్రెసు అధికార తీర్మానాలను వ్యతిరేకించాడు. స్వర్గీయ జవహర్లాల్ ప్రభావం దేదీప్యమానంగా వెలిగిపోతున్న కాల

మది. ఆ ప్రాభావాన్నెదిరించగల ధైర్యం దేశంలోని ఏ రాజకీయ నాయకత్వానికీ లేదు, అందునా కాంగ్రెసులోని వారికి. అప్పట్లో కాంగ్రెసులోనే యున్న శ్రీచరణ్, నెహ్రూజీ విధానాల వల్ల దేశానికి దాపురిస్తున్న అరిష్టాలను వివరిస్తూ 1960లో దేశ ఆర్థిక విధానంపై ఓ పుస్తకాన్ని ప్రచురించారు.

ఆనాటి శ్రీ చరణసింగ్ సిద్ధాంతాలు ఈ నాటికీ మారలేదు. అప్పట్లో గ్రంథస్థం చేయబడ్డ అంశాలే, 1969లో స్థాపించబడ్డ భారతీయ క్రాంతి దళ్‌కు ఆధార సూత్రాలయినాయి. తిరిగి అవే '74లో భారతీయ లోక్‌దళ్‌కు మార్గ దర్శక సూత్రాలయినాయి. ఈనాటి జనతాపార్టీ ఆర్థిక విధానంకూడా అదే పంథాలో నున్నది. శ్రీచరణ్‌కు అధికారంకన్నా, సిద్ధాంతాలు ముఖ్యం. విధానాలను, విశ్వాసాలను విస్మరించి, పదవికై ప్రాకులాడే మనస్తత్వంకాదు, శ్రీచరణ్‌ది. 1967 ఎన్నికల్లో ఉత్తర ప్రదేశ్ శాసనసభకు కాంగ్రెసు గెలుచుకొన్నది 198 స్థానాలు. యితర ప్రతి పక్షాల వారి కొచ్చింది 221 స్థానాలు. కాంగ్రేసేతర పక్షాల వారి మధ్య నాయకత్వం సమస్య తేలక శ్రీ చరణ్‌ను నాయకత్వం వహించమని వారంతా ప్రాధేయపడ్డారు. శ్రీచరణ్ కాంగ్రెసునుండి బయటకొస్తే శాసనసభలో ఆ పార్టీ బలం 140కి పడిపోయేది. కానీ ఆ ప్రలోభాని శ్రీ చరణ్ లొంగలేదు.

ఆ మార్చిలో శాసన సభా కాంగ్రెసు నాయకునిగా, శ్రీ సి. బి. గుప్తాను ఎన్నిక చేసే సందర్భంలో. శ్రీ చరన్ ఓ షరతు పెట్టాడు. అవినీతి ఆరోపణ లనేకం వున్న యిద్దరు సభ్యులను మంత్రి వర్గంలో చేర్చుకొనడానికి వీలులేదన్నాడు. దాని కంగీకరించికూడా, ఆ తర్వాత ఉత్తరోత్తరా ఆ ఒప్పందాన్ని ఉల్లంఘించి, వారిని మంత్రి వర్గంలో చేర్చారు. ఈ వ్యవహారంలో రాయబారం నడిపిన శ్రీయుతులు ఉమాశంకర్‌దీక్షిత్, దినేష్‌సింగ్‌లు మధ్యలో జారుకున్నారు. మాట తప్పడాన్ని, ఒప్పందాన్ని ఉల్లంఘించడాన్ని ఏ మాత్రం సహించని, శ్రీ చరణ్ ఏప్రిల్‌లో కాంగ్రెసును వదిలి పెట్టారు. రాజీనామాను ఉప సంహరించి, కాంగ్రెసులో చేరి, ముఖ్యమంత్రిగా నుండవలసిందని



శ్రీయుతులు దీక్షిత్, దినేష్, తదితర కాంగ్రెస్ పెద్దలెంతగా ప్రాధేయ పడినా, రాయబారాలు నడిపినా, చరణ్ సుతరామూ అంగీకరించలేదు.

1947నుండీ దేశంలో, అందునా రాజకీయ రంగాన పెంపొందుతున్న అవినీతి గురించి శ్రీ చరణ్ ఆక్రోశిస్తూనే వున్నాడు. ఈ విషయమై కాంగ్రెసులో నున్నప్పుడు, వెలుపలకూడా పెక్కురూపాల్లో హెచ్చరించాడు. అందువల్లనే 1969 ఉత్తరప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లోనూ, ఆ తర్వాత 1971, 72, 74 ఎన్నికల్లోనూ భారతీయ క్రాంతిదళ్ ఎన్నికల ప్రణాళికలోనూ అవినీతి నిర్మూలన కగ్ర ప్రాధాన్యత యివ్వబడింది.

శ్రీ చరణసింగ్‌కు ప్రజా హృదయాల్లో శాశ్వతమయిన స్థానమున్నది, ముఖ్యంగా ఉత్తరప్రదేశ్‌లో. అందువల్లనే 69లో భారతీయ క్రాంతిదళ్‌ను స్థాపించిన సంవత్సరమే, ఆ రాష్ట్రంలో జరిగిన శాసన సభ ఎన్నికల్లో 98 స్థానాలను గెలవ గలిగినాడు.

శ్రీ చరణసింగ్‌ను జనతాపార్టీ సృష్టి కర్తగాపేర్కొనవచ్చును. కాంగ్రేసేతర పక్షాల వారి ఓట్లు చీలిపోవడంతో, తక్కువ ఓట్లతో, కాంగ్రెసు ఎక్కువ సీట్లను సంపాదించే దురవస్థనుండి దేశాన్ని కాపాడాలని, దానికై కాంగ్రేసేతర ప్రజాస్వామ్యపక్షాలన్నీ ఐక్యం కావాలనీ శ్రీ చరణసింగ్ ఆదినుండి హెచ్చరిస్తూనే వున్నాడు.

శ్రీ చరణసింగ్ వాదానికి, 1974 ఉత్తర ప్రదేశ్ శాసనసభ ఎన్నికల ఫలితాలు మరింత బలాన్నిచ్చాయి. ఆ ఎన్నికల్లో ప్రతి నియోజకవర్గంలోనూ దాదాపు 8మంది వంతున పోటీ చేశారు మొత్తం 425 సీట్లలోను కాంగ్రెసు, వారి సహ పధికులు సి. పి. ఐ తో కలసి 19 సీట్ల మెజారిటీతో, చావుదప్పి, కన్ను లొట్టబోయి బైట పడ్డారు. అయితే వారి కొచ్చిన ఓట్లు కేవలం 32 శాతం మాత్రమే. యిలా కాంగ్రేసేతర ఓట్లు చీలిపోతే ప్రమాదమని శ్రీ చరణసింగ్, బి.కె.డి., స్వతంత్ర, ప్రగతి సంయుక్త సోషలిస్టు వంటి పది పార్టీలను సంవిలీనం చేసి, భారతీయ లోక్‌దళ్‌ను ఏర్పర్చారు 1975 జూన్ నాటి గుజరాత్ శాసన సభ ఎన్నికల్లో కాంగ్రేసేతర పక్షాలన్నీ జనతా ఫ్రంట్‌గా ఏర్పడి పోటీ చేయడంతో,

కాంగ్రెసును ఓడించ గలిగారు. అయితే కేంద్రాన అందలం ఎక్కిన కాంగ్రెసు వారి కుయుక్తులవల్ల, ఈ ప్రభుత్వం అవిచ్ఛిన్నంగా కొనసాగ లేక పోయింది

ఈ అనుభవాలన్నింటి దృష్ట్యా, కాంగ్రేసేతర ప్రజాస్వామ్య పక్షాల సంవిలీనానికి, కృషిచేశాడు శ్రీ చరణసింగ్. అత్యవసర పరిస్థితి కాలంలో, గత ఎన్నికలముందు జనతాపార్టీ రూపొందడానిక్కూడా, ఈ కృషే దోహదకారి కాగలిగింది. ఈ ప్రజాస్వామ్య పక్షాల సంపూర్ణ విలీనం వినా, ఎన్నికల ఒప్పందాలు, ఫ్రంట్‌లు, ఒడంబడికలు, తదితర ప్రతిపాదనలేవీ తన కంగీకారం గాదని నిర్ద్వందంగా ప్రకటించి, దాన్ని సాధించే వరకూ నిద్రపోలేదు. మిగతా వారందరూ మెత్తబడ్డా శ్రీ చరణ సింగ్ చివరి వరకూ తన పట్టును విడువలేదు. శ్రీ చరణసింగ్ అంత గట్టిగా లేకపోతే, జనతాపార్టీ రూపుదాల్చక, ఏ ఫ్రంట్‌తోనే ఆగిపోయి వుండును.

యిచ్చకాలకు, మొహమాటాలకూ, తావులేకుండా తాను చెప్ప దలుచుకున్నది చెప్పడం, చెయ్యదలుచుకున్నది చెయ్యడం శ్రీ చరణ సింగ్ తత్వం. నియమ—నిబంధనల నతిక్రమించి సిఫార్సులు చేసినా, నీతి నిజాయితీలలో దిగజారినా, అదితనసొంత సహోదరుడైనా సహించేదిలేదు.

తానే పదవిలోనున్నా, అహోరాత్రాలు, భారత రైతాంగ శ్రేయస్సు కొరకే పాటుపడే శ్రీ చరణసింగ్ "జమీందారీ విధానం రద్దు" "సహకార వ్యవసాయం—పరిశీలన" "రైతు స్వామ్యం లేక కర్షకునికి భూమి" "నిర్ణీత కనిష్ఠ పరిమితికి లోపు భూ కమతాల విభజన రద్దు" "భారత దేశ పేదరికం—దాని పరిష్కార మార్గాలు"— వంటి పెక్కు గ్రంథాలు రచించారు. అంతేగాక జమీందారీ విధానం రద్దుకై పెక్కు ప్రజాందోళనలు నడిపాడు. ఉత్తరప్రదేశ్ ముఖ్య మంత్రిగా భూ సంస్కరణల చట్టాన్ని రూపొందించి, దాన్ని పొరపొచ్చాలు లేకుండా, సమర్ధవంతంగా అమలు జరిపాడు. 1939, రుణ విమోచన చట్టానికి రూపు రేఖలు దిద్ది, గ్రామీణ ప్రజానీకపు రుణ భారాన్ని తొలగించాడు.



శ్రీ చరణ్ సింగ్ జీవన విధానం అతి నిరాడంబరమైనది. అత్యంత సాధారణమైనది. అధికార నివాసంలో నున్న నాలుగు పడక గదులేమి చేసుకోనంటాడు. అతి నిరాడంబరంగా పల్లెటూరి పాఠశాలలో నుండే బల్ల, కుర్చీలతో నుండే గదే, ఆయన కార్యాలయం. గోడమీద అలంకరణలేమీ వుండవు. అతిధులు కూర్చోడానికై ,ఓ సోఫా. దాని పైననే, శ్రీ చరణ్ నిద్రపోవడం. సుఖాపేక్ష నెరుగని శ్రీ చరణ్ ఉదయం నాలుగున్నర గంటలకే పనిమీద కూర్చుంటాడు. ప్రభుత్వం వారు కేటాయించిన టెలివిజన్ సెట్ కూడా అవసరం లేదని తిరస్కరించిన, శ్రీచరణ్ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా నుండగా, మంత్రుల జీతభత్యాలను పెద్ద ఎత్తున తగ్గించివేసాడు.

పొగ త్రాగడం పొసగదు. సామాన్యమైన ఖద్దరు గుడ్డలు. నెత్తిన తెల్లని ఖద్దరు టోపీతో నుండే శ్రీ చరణ్‌కు వ్యక్తిగత నైతిక విలువలు ముఖ్యం. ఆది నుండీ ఆర్య సమాజంతో సంబంధం వుండడాన గావచ్చు. యింత నిష్ఠగా నుండడం. మద్యం ముట్టడు. మాంసాహారం కూడా నిషేధమే. స్త్రీల ఎడ అపారమైన గౌరవం. ఉత్తరప్రదేశ్‌లో మంత్రిగా నున్నప్పుడాయన ప్రక్క బంగళాలో విద్యా శాఖామంత్రి వుండేవాడు. ఈ రెండు బంగళాల మధ్య సరిహద్దు గోడ ఎత్తు ఐదడుగులు మాత్రమే. ప్రొద్దుగూకులూ; విద్యామంత్రి యింటికి ఉపాధ్యాయినులు వస్తూ.... పోతూండడం చూసి చిరాకు పడుతూండేవాడు శ్రీచరణ్.

దేశంలోని వివిధ రాజకీయ నాయకుల లోటుపాటులు. ప్రజానీకపు ఆలోచనా పంధా పూర్తిగా ఎరిగినవాడు, శ్రీచరణ్. గత లోక్‌సభ ఎన్నికలలో; ఉత్తరాదంతటా శ్రీచరణ్ చేతిమీదుగానే అభ్యర్థుల ఎంపిక జరగడం, జనతాపార్టీ కట్టి అద్భుత విజయాలంతగా లభించడానికొక ప్రధాన కారణం. తర్వాత జూన్‌లో జరిగిన శాసన సభ ఎన్నికల్లో లోక్‌సభ ఎన్నికల్లోకన్నా తక్కువ శాతం ఓట్లు లభించాయి, జనతాకు. కానీ ఒక్క హర్యానాలో మాత్రం, ఓట్ల శాతం పెరిగింది. లోక్‌సభ ఎన్నికల నాటికన్నా. హర్యానా శాసన సభకి అభ్యర్థుల నిర్ణయంలో

శ్రీ చరణ్‌కు పూర్తి స్వేచ్ఛ వుండడమే, దీనిక్కారణంగా పరిశీలకులచే పేర్కొనబడింది.

శ్రీ చరణ్ సంభాషణల్లో సునిశితమైన హాస్యం తొంగి చూస్తుంటుంది. కాంగ్రెసు పక్షం, ప్రభుత్వంతో సహజీవనం నెరపగలదని శ్రీ చవాన్ ప్రకటించిన దానిపై వ్యాఖ్యానిస్తూ "వెయ్యి ఎలుకలను చంపిన పిల్లి తీర్థయాత్రకు వెళ్ళిందట!" అన్నారు. అదే మూడరి కూర్చున్నప్పుడు సంభాషణల్లో కోతి, దున్నపోతు, గాడిదలపై రక, రకాల పిట్టకథలు చెబుతారు.

క్రొత్త ఢిల్లీలోని 5 రేసుకోర్సు రోడ్డులోని శ్రీ చరణసింగ్ బంగళాకు అనునిత్యం వేలాది రైతులు వచ్చి,పోతూంటారు, యిన్నాళ్ళకు తమ గోడు వినేవాడు, తమ సమస్యల నెరిగినవాడు క్రొత్త ఢిల్లీలో రాజ్యం చేస్తున్నాడన్న సంబరంతో.

శ్రీ చరణ్ సింగ్ ఇటీవల వ్యవసాయ, పారిశ్రామిక విధానాలపై జనతాపార్టీ కార్యవర్గ సమావేశాలకు సమర్పించిన, విధాన పత్రాలను, మన ఆంధ్ర రైతాంగానికి అందించాలనే ఆశ, ఆకాంక్షలే ఈ పుస్తకానికి వెనుకనున్న దీప్తి, ప్రేరణ.

గత సెప్టెంబరు 4-న రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డి, చికిత్సకై అమెరికా వెళ్తూన్న సందర్భంలో వీడ్కోలిచ్చి, పాలం విమానాశ్రయం నుంచి, శ్రీ చరణ్ సింగ్‌తో కలసి, కార్లో వచ్చేప్పుడు, ఈ విషయాలపై చర్చ జరిగింది. మా యిద్దరి మధ్యా. ఆ సందర్భంలో ఈ అనువాదానికీ, ప్రచురణకు అనుమతిచ్చారు.

చివరిగా మరో మాటకూడా చెప్పుకోవాలి. పదవిలో నున్నవారికి సాధారణంగా ప్రతిష్ఠ పెరుగుతుంది. కానీ కొందరి, కొందరి విషయంలో, ఆయా వ్యక్తులను బట్టి, ఆ పదవికే ప్రతిష్ఠ పెరుగుతుంది. అటువంటి అరుదైన వ్యక్తుల్లో అగ్రగణ్యులు, భారతదేశ దేశీయాంగ మంత్రి, శ్రీ చరణసింగ్. తాను సర్దార్ పటేల్ పాదధూళికి కూడా సమానుడను కానని నమ్రతతో, వినయంతో చరణసింగ్ చెప్పుకొన్నా, నిస్సందేహంగా వర్తమాన భారతదేశపు సర్దార్ పటేల్—చౌదరీ చరణసింగ్.

# గాంధేయ పథంలో

జాతీయంగా, ఈనాడు మనమనేక సమస్యల నెదుర్కొంటూన్నాం. వివిధ రంగాల్లో మనం గాంధేయ మార్గాన్ని విడనాడి, ప్రత్యామ్నాయ మార్గాల పయనించడమే, ప్రస్తుత క్లిష్ట దశకు కారణం. ఆశయాలు — అంచనాలు, ఆచరణకు దూరంగా మన ప్రణాళికల్లో చోటు చేసుకొనడం, దేశ దారిద్ర్యానికి త్రోవ తీసింది. దేశంలోని కోట్లాది జనావళి బ్రతుకులు దీనితో ముడివడి వున్న ఫలితంగా ఆ బ్రతుకులు దిగజారిపోయాయి. ఈ దురవస్థకు ప్రతి ఒక్కరూ చింతిస్తూన్నా, ఏ ఒక్కరూ దీని వెనుకనున్న కారణాలను ఖండించకపోవడం విచారకరం?

అయితే, ఈ సిద్ధాంతాల వరకే మనం నిందించి ప్రయోజనం లేదు. ఒక జాతిగా, వాటితో మనం సద్దుకు పోదామని, స్వాతంత్ర్యం వచ్చిన నాటినుండి తంటాలు పడుతూనే వున్నాం. గాంధీజీ-నెహ్రూజీల సిద్ధాంతాలను కలగలిపి ఆచరించ యత్నించాం. ఆ పొరపాటులో జాతి యావత్తూ పాలు పంచుకొన్నది. ప్రజాస్వామ్యం-సోషలిజం మాదిరే, పై రెండు సిద్ధాంతాలు కూడా ఒకదానితో మరొకటి పొసిగేవి కాదు. పరస్పర విరుద్ధాలు. అందువల్ల గాంధీజీ-నెహ్రూజీల సిద్ధాంతాలు, ఒకదానితో నొకటి మిళితమయ్యేవి కాదు. ఏదో ఒకటే చేపట్ట తగును. మన దేశపు ప్రస్తుత అవస్థ తొలగిపోవాలంటే గాంధేయ మార్గాన్నవలంభించటం వినా మరో గత్యంతరం లేదు. యింత కాలంగా ఈ రెండు సిద్ధాంతాలనూ ఉమ్మడిగా అమలు జరపడం ద్వారా సాధించలేని శ్రేయస్సును యికపై సాధించగల మనుకొనడం అవివేకమే కాగలదు.

స్వాతంత్ర్యం సిద్ధించిన వెనువెంటనే, మనం పారిశ్రామిక రంగం వైపు వరుగులెత్తడం పెద్ద ప్రమాదంగా పరిణమించింది. వ్యవసాయానికి ప్రథమ ప్రాధాన్యత నిచ్చి, ఆపై కుటీర పరిశ్రమలు, ఆ మీదట లఘు పరిశ్రమలను చూచుకొని, ఆ తర్వాతనే భారీ పరిశ్రమల వైపు చూడా

లన్నారు, జాతిపిత మహాత్మాగాంధీ. కానీ గాంధీజీకి రాజకీయ వారసుడు, ఆ సిద్ధాంతాలకు నీళ్ళొదిలి, కేవలం పంతాలు-పట్టింపులతో పట్టుదలకు పోయి, మన దేశీయాంతర్గత స్థితి-గతులకు దూరంగా నుండే సిద్ధాంతాలను చేపట్టాడు.

జనవరి 1955లో అమాంతంగా, ఓ రాత్రికి రాత్రి భారత జాతీయ కాంగ్రేసు, సోషలిజంలో పడిపోయింది. దానితో భారీ పరిశ్రమలు, ప్రభుత్వ రంగ పరిశ్రమలు, దేశాభివృద్ధికి, ప్రగతికి సంకేతాలుగా పరిగణించబడ్డా యప్పటినుండే.

గాంధీజీ కలలుగన్న భారతంలో క్రింది స్థాయినుండి, పైకి అభివృద్ధి ప్రాకాలని, నిర్మాణాత్మక కార్యక్రమాలాదిశగానే సాగాలని; సమాజంలోని అట్టడుగునున్న నిరుపేద, బలహీనుడినుండి ప్రగతి ప్రారంభం కావాలని ఆశింపబడింది. అందువల్లనే గాంధీజీ అభివృద్ధికీ, ప్రగతికి ఆయువుపట్టుగా గ్రామాలను, పల్లెలను ఎంచుకొన్నది. దీనికి పూర్తిగా విరుద్ధమైన పద్ధతిలో పయనించాడు, శ్రీ నెహ్రూ. ఆయన కోరుకొన్న భారతంలో పైనుండి క్రిందకిఅభివృద్ధి సాగాలని, పారిశ్రామిక వేత్తలతో మొదలై యజమానులు, సాంకేతిక నిపుణుల వరకూ ప్రగతి ప్రవహించాలని, దానికి ఆయువు పట్టు పట్టణ ప్రాంతాలని తలచాడు.

తన ఆలోచనలో నున్న అవక-తవకలను పండిట్జీ గ్రహించక పోలేదు. అయితే అనూహ్యమైన ఆలస్యం జరిగిపోయినాక. అప్పటికాయన అంత్య దశకు చేరుకొనడంతో, ఆ ఫక్కీని మార్చడానికంతగా అవకాశం లేకపోయింది.

గాంధీజీ ఆలోచనా విధానంలో పేర్కొనదగ్గ ప్రధానాంశం దానిలోని ఆచరణ యోగ్యత, వాస్తవికత. భారత దేశంలో వ్యవసాయాన్నభివృద్ధి పరిస్తే, జనావళికందరికి కూడు-గుడ్డ అందుతుంది. దానికి కొద్దిపాటి సాంకేతిక పరిజ్ఞానం సరిపోతుంది. శ్రామిక శక్తిని తగ్గించవలసిన అవసరం లేదు. స్థానికంగా దొరికే నామమాత్రపు పనిముట్లతో, సదుపాయాలతో సరిపుచ్చుకొనవచ్చు. ఉద్యోగావకాశాలను పెంపొందించు



కొనడానికి వ్యవసాయంలో ఆస్కారముండగా, దాన్ని ప్రక్కకు నెట్టి భారీ పథకాలు, ప్రణాళికలు చేపట్టారు. శీఘ్ర ఫలితాలనిచ్చే పథకాలను గాలికొదలి, పెద్ద మొత్తాల్లో పెట్టుబడిని కాలాన్ని వ్యయపర్చే పథకాలకు ప్రాధాన్యత నివ్వడం జరిగింది. అసలే అస్త-వ్యస్థంగానున్న విదేశీ మారకాన్ని, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉక్కు, సిమెంటు వంటి పరిశ్రమలకు వెచ్చింపడం జరిగింది. వీటి ఫలితాలు చిరకాలానికి గాని చేతికందవు.

శ్రీ జవహర్లాల్‌కు దగ్గిర స్నేహితుడైన శ్రీ జేమ్స్ కెమిరిన్ "ఒక భారతీయ వేసంగి" (ఎన్. ఇండియన్ సమ్మర్) అనే ఓ ఆంగ్ల గ్రంధాన్ని రచించాడు. దానిని 1951లో లండన్‌ఢిల్లీ లలోనున్న మాక్మిలన్ అండ్‌కోవారు ప్రచురించారు. శ్రీ కెమిరిన్ ఆ గ్రంధంలో వ్రాస్తూ-భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్దించడానికి జవహర్లాల్ ప్రధాన పాత్రధారి. కాని ఉత్తరోత్తరా దాని వినాశనానికి కూడా అంతకన్నా అధికంగా, అతడే కారణ భూతుడు"—అంటాడు.

ఈ మాటలతో నేను అంగీకరిస్తున్నాను. సునిశితంగా పరిశీలిస్తే, ఆర్థిక రంగంలోనేగాక, తదితర అన్ని రంగాల్లోనూ జాతి వైఫల్యాలకు బీజాలు వేసింది, శ్రీ జవహర్లాలే. ఆయన వేసిన విత్తనాలనే ఆ తర్వాత ఆయనగారి పేర్కొనదగ్గ పుత్రిక వటవృక్షాలుగా పెంచి పోషించింది.

మన జాతి జీవనంలో మిళితమై, తర-తరాలుగా భారతీయ వారసత్వంగా వస్తూన్న నైతిక విలువలు, మన జాతీయ సంస్కృతి 1857వ సంవత్సరంనుండీ, మన జాతి నిర్మాతలు పెంచి పోషించిన రాజకీయ ధర్మాలు నీతి-నియమాలు, పునర్జీవనానికి, పునః చైతన్యానికి, ఒక జాతిగా మనవారంతా కన్న కలలు-యివన్నీ చిందర వందర చేయబడ్డాయి. పూర్తిగా వదిలివేయ బడ్డాయి.

స్థూలంగా చెప్పుకోవాలంటే, ఏ దేశానికైనా ఆర్థిక స్థితిగతుల ఛే, అక్కడ అందుబాటులోనున్న భౌతిక వనర్లు, వాటిని అక్కరకు తెచ్చుకొనే సాధన-సంపత్తి, దేశ జనాభా, దాని పెరుగుదల వీటి-మధ్యనుండే సంబంధం దామాషా, అను సంధానం మాత్రమే. రాశిలోనూ, గుణంలోనూ భౌతిక వనర్లు మానవ పరిధికి, స్వాధీనానికి మించివున్నా.

వాటిని అక్కరకు తెచ్చుకొనడంలోనే, తేడాలుంటాయి. అయితే ఆ రకంగా వాటిని అక్కరకు తెచ్చుకొనే శక్తిని పెంపొందించు కొనవచ్చు. అదే మాదిరి ప్రస్తుతమున్న జనాభా పరిమాణంపై మనకు పెత్తనం లేకపోయినా, దాన్ని అదనంగా పెరగకుండా చూసుకొనవచ్చు! యాతా-వాతా ఆర్థిక ప్రగతికి మనకున్న మార్గాలు—వున్న వనర్లను వినియోగంలోనికి తెచ్చుకొనడం, జనాభా పెరగకుండా చూసుకొనడం మాత్రమే. అయితే ఈ రెండు మార్గాల్లోనూ కూడా భారత దేశం తగినంత విజయాన్ని సాధించ లేదు.

మానవునికున్న ప్రాథమికావసరాలను సంతృప్తి పర్చగల వినిమయ వస్తువులు, సేవలు లోపించడమే, పేదరికం. యివి వ్యవసాయ, వ్యవసాయేతర రంగాలనుండి అందాలి: వ్యవసాయేతర రంగాల అభివృద్ధి, వ్యవసాయ రంగపు అభివృద్ధికి ఉపకరించినా, యిది ఆ రంగంపై ఆధారపడి మాత్రం లేదు. అయితే యితరేతర రంగాలేవైనా, వాటి అభివృద్ధి మాత్రం వ్యవసాయ రంగ ప్రగతిపైన మాత్రమే ఆధారపడి వున్నది. కనుక ముందు వ్యవసాయరంగాన్నభివృద్ధి పర్చాలి. కనీస పక్షం, వ్యవసాయేతర రంగంతో పాటన్నా, ఈ రంగంకూడా అభివృద్ధి చెందాలి. లేకుంటే ఫలితం చేతి కందదు. మరో మాటలో చెప్పాలంటే, ఆహార ధాన్యాలు, తదితరముడి పదార్థాల ఉత్పత్తి పెరగకుండా, వ్యవసాయ రంగంనుండి కొందరిని యితర రంగాలకు మరల్చకుండా, ఆ రంగాల ప్రగతి పూజ్యం. ముఖ్యంగా మన దేశ వాస్తవ పరిస్థితులను గుర్తించి, వ్యవసాయ రంగానికి ప్రత్యేకమైన శ్రద్ధ చూపి, తగిన వనర్లను కల్పించి పెట్టుబడి కేటాయించడంలో, యింత కాలంగా మన రాజకీయ నాయకులు విఫలులైనారు.

ఆదాయాల మధ్య వ్యత్యాసాలు, గుత్తాధిపత్యాలు పెంపొందడం ఒక వంక ఆకాశాన్నంటుతూన్న నిరుద్యోగం మరొక వంక—యివి దేశంలో వస్తూత్పత్తి పరిశ్రమలు, కట్టడాలు, నిర్మాణాలు, సేవా కార్యక్రమాలు మొదలైన వాటిలో ఆటోమేషన్, యాంత్రీకరణ పద్దతులను ప్రవేశపెట్టడం వల్ల వనగూడిన అనర్థాలు, ఇచ్చట నిరుద్యోగముతో



పాటు. పాక్షికోద్యోగంలేక, అల్ప ఉద్యోగితా సవతౌల్యము (అండర్ ఎంప్లాయిమెంటు) కూడా చేరివున్నది. ఉపాధికల్పనావకాశాలు హెచ్చుగా నుండే కుటీర పరిశ్రమలను కాలదన్ని, మూలధన సాంద్రమైన పరిశ్రమలను వాటేసుకొన్నాం.

వ్యవసాయ, వ్యవసాయేతర వనర్లను పెంపొందించుకొనలన్నా, ఆ రంగాలనభివృద్ధి పర్చుకొనాలన్నా మనం పాత పద్ధతులను, ఆచార వ్యవహారాలను, అలవాట్లను మార్చుకోవాలి. శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది లేనే లేదని గ్రహించి కష్టపడడం, నేర్చుకోవాలి. హెచ్చుకాలం శ్రమించాలి. ఉదాహరణకు అదృష్టంపై ఆధారపడడం కర్మ సిద్ధాంతాన్ని నమ్ముకొని వర్తించడం మానుకోవాలి; కులతత్వం రూపుమాసిపోవాలి. జననా లనదుపుచేసుకోవాలి. మనం నిర్దేశించుకొన్న పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి సరికొత్త దృక్పథాన్ని పరిపుష్టినీ కలిగించాలి. కానీ, అకటా; మన శ్రమ జీవుల్లోగానీ, మేధావుల్లోగానీ, నాయకత్వంలోగానీ ఆ ధోరణి కనిపించడం లేదే! ప్రతి వారూ, పైపై ఓదార్పును, ఆందోళనను వ్యక్తపర్చడం వినా, దీని గురించి ఆలోచించిన వారేలేరు. ఈ పంథాను మార్చడానికి మన విద్యావిధానాన్ని సంస్కరించడానికూడా ప్రయత్నించలేదు.

మన రాజకీయ నాయకులు, అందునా ప్రణాళికా రచయితలు, ఆర్థిక శాస్త్రవేత్తలు.. అంతా బస్తీ బాబులే, మార్క్స్ సిద్ధాంతాల మోజులో పడి కొట్టుకు పోతున్నారు. అవి వర్తమాన వాస్తవిక స్థితి గతులకు ఎంతటి సుదూరమైనా సరే, మన ఆర్థిక ప్రగతికి అవరోధాలుగా నిలిచినవి యివే.

మిగిలిన మార్క్సిస్టు ఆర్థిక శాస్త్రవేత్తల మాదిరే, జవహర్లాల్ కూడా విశ్వసించారు. ఉత్పత్తి సంస్థలు చిన్నవిగా వుంటే, వ్యవసాయ, వ్యవసాయేతర రంగాలన్నింటా, సమర్థత లోపిస్తుందని, పేదవాడికి పొదుపు చేయడం అలవాటులేని, చేతకాని పనని వారి విశ్వాసం. వారి కున్నదంతా వినిమయ వస్తువులకే దుబారా చేస్తారని, దానితో వారి ఉత్పత్తులను పెంచుకొనడానికవసరమైన, వనర్లు వారివద్ద మిగలవని, వీరివాదం.

కనుక జాతీయాదాయం పెంచాలన్నా, ఉద్యోగావకాశాలనధికం చెయ్యాలన్నా, బస్తీల్లో భారీ పరిశ్రమలను, పల్లెల్లో భారీ కమతాలనుఏర్పర్చడం, వాటిలో ఆధునిక యంత్ర పరికరాల నుపయోగించడమే మార్గంగా, భావించారీమార్క్సిస్టు ఆర్థిక శాస్త్రవేత్తలు.

చిన్న కమతాలు, చిన్న పరిశ్రమలు, భారీ కమతాలు, భారీ పరిశ్రలకన్నా హెచ్చు ఉద్యోగావకాశాలివ్వగలవన్నది ఆర్థిక సూత్ర సత్యం. అయితే ఈ హెచ్చు ఉద్యోగావకాశాల నేవి, ఆర్థిక ప్రగతిని ప్రక్కకు త్రోసి కాదు.

చిన్న కమతాలు, చిన్న పరిశ్రమలు, నియమిత మూలధనానికీ, నియమిత భూపరిమితికీ, భారీ కమతాలు, భారీ పరిశ్రమలకన్నా హెచ్చు దిగుబడినీ, ఉత్పత్తినీ అందించగలవనీ, పురాణ కాలపు సాంప్రదాయ పద్ధతులకు మారుగా, ప్రస్తుతదేశ పరిస్థితుల కనుగుణ్యమైన గాంధేయ పద్ధతులున్నాయని చెప్పే వాదాన్ని వినే ఓపిక, సహనంకూడా శ్రీ జవహర్లాల్‌కు లేకపోయింది మార్క్సిస్టు పద్ధతులను, సిద్ధాంతాలను విశ్వసించి ఆచరణలో పెట్టిన దేశాలన్నీ ఆహార పదార్థాల కొరతను, కరువు-కాటకాలను ఎదుర్కోడాన్ని స్వయంగా తన కళ్ళతో చూసికూడా, ఆ వాస్తవాన్ని గుర్తించలేక పోయారు, శ్రీ జవహర్లాల్.

శ్రీ జవహర్లాల్ కుమార్తె మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ, మరింత దుష్ఫలితాలను కలుగ చేసింది. దేశానికి ఏ జాతీయ నాయకునికైనా, చాలా అరుదుగాగాని రాని అవకాశం ఆమెకు లభించింది. ఈనాటి భారతంలోని అసంఖ్యాక పీడిత- తాడిత జనావళి తల వ్రాతను మార్చే అవకాశం చిక్కిందామెకు. దాన్ని సద్వినియోగపర్చక బుద్ధిహీనత ప్రదర్శించడాన్నే ఎంచుకొన్నది.

తండ్రి- కూతుళ్ళిద్దరూ, మాస్కోవారి ప్రభావంలోపడి, విచక్షణా రహితమైన జాతీయకరణ విధానాన్ని చేపట్టారు. యితర ప్రజాస్వామ్య దేశాలమాదిరే, మనం కూడా దీనికి హెచ్చు మూల్యం చెల్లించవలసి వచ్చింది. ఈ మార్క్సిస్టు పద్ధతిని ఒక్క ఆర్థిక రంగానికి మాత్రమే పరిమితం చేయక, న్యాయ వ్యవస్థ పార్లమెంటు, రాజకీయ పార్టీలు,



పత్రికలు వంటివాటిపై కూడా ప్రయోగించి, వాటిని దిగజార్చారు.కట్టకడపటి కవి మనల్నెంత దూరం లాక్కెళ్ళిందీ చవిచూశాం. ఇటీవల మన దేశంలో జరిగిన సంఘటనలు వీటిని ఋజువు చేశాయి, మరింతస్పష్టంగా.

1973, ఫిబ్రవరిలో ఏషియన్ అసెంబ్లి సమావేశాలుకొత్త ఢిల్లీలో జరిగాయి. దానిలో ప్రొఫెసర్ గున్నార్‌మిర్డాల్-"ఆర్థిక ప్రగతి యొక్క మానవ పరిణామాలు- అభివృద్ధి చెందని దేశాల్లోని మందకొడి యొక్క సవాళ్ళు" అనే వ్యాసాన్ని చదివారు. దాన్లో "గాంధీజీ తప్పనిసరిగా ఓ ప్రణాళికా వేత్త, పైగా వివేక, విశిష్టత గల ప్రణాళికావేత్త. ఆయన ప్రణాళిక యావత్తూ, మొత్తంగా స్వీకరించ దగింది. ఆరోగ్య-వైద్యాలకు ప్రాధాన్యత నిచ్చి, జనావళికి పౌష్టికాహారాన్నందించేందుకై వ్యవసాయాభివృద్ధి చెయ్యాలంటాడు. ఏదో అక్షర జ్ఞానం వరకే పరిమితం అయ్యేట్లుగాక, మౌలికంగా పనికొచ్చే చదువు-సంధ్యలు నేర్పడం, సమానత్వాన్ని సమృద్ధిగా సాధించడానికై సంపదను, భూమినీ పునఃపంపిణీ చేయడం గాంధీజీ ప్రణాళికలోని ప్రధాన సూత్రాలు. . . . .

ఇటీవల సంవత్సరాల్లోనే సాధారణంగా మనం తిరిగి మరల గాంధీజీ ఆలోచనల వైపుకు వెళ్ళాం. మరి కొందరు ఆర్థిక శాస్త్రవేత్తలు, యింత కాలంగా గాంధీజీ బోధించిన దానికే "సమగ్ర ప్రణాళిక" అనే ఆధునిక పద ప్రయోగం చేసి, దాని కొరకై పట్టుబడుతున్నారు. భారతీయ ప్రణాళికలు సాధించవలసినంత, విజయం సాధించలేకపోయాయి. దీనికి ప్రధానమైన కారణం, ఆ ప్రణాళికలు జాతిపిత ప్రబోధాల కుండవలసినంత దగ్గరగా నడవకపోవడమే. ఈ మాటలు చెప్పినందుకు భారతీయ మిత్రులు కోపగించుకొనగూడదు."

స్వాతంత్ర్యం సిద్ధించి మూడు దశాబ్దాలు గతించిపోయినా, నూటికి యాభై మంది ప్రజానీకం కూడా తమ దేహాలకవసరమైన కనీస కాలరీల తిండికి నోచుకోవడం లేదు, మనం ఏటా 200 కోట్ల విలువగల ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకొంటూన్నప్పటి కూడా. దీనికి బాధ్యులెవరు? మన దేశ స్థితి-గతులను గుర్తెరుగక మన సమస్యల నర్థం చేసుకొనక,

మురికి వాడలలో మన ప్రజలెదుర్కొంటూన్న అష్ట-కష్టాలను గ్రహించక మనదేశ పరిస్థితుల కనుగుణంగాని సిద్ధాంతాలను, పద్ధతులను, పరాయి దేశాలనుండి ఎరువు తెచ్చుకొని, యిక్కడ మక్కీకి-మక్కీ అమలుపర్చి, భారత ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థ పరిధిలో కమ్యూనిస్టు ఆర్థిక వ్యవస్థను సృష్టించడానికి ప్రయత్నించిన రాజకీయ నాయకత్వం. ఈ నాటి దేశ దౌర్భాగ్యానికి-దురవస్థకూ బాధ్యులు, కారణ కారకులు వారే.

## జనతాపార్టీ ఆర్థిక విశ్వాస నిబంధనావళి

మనిషి జీవించడానికి కేవలం తిండి ఒక్కటే సరిపోదు. వస్తు రూపక, భౌతికావసరాలు తీరడం ఎంత అవసరమో, స్వాతంత్ర్యం-సమానత్వం అనేవి కూడా అంతే అనివార్యమయినవి. అందుకనే, తిండి, స్వాతంత్ర్యం, సమానత్వం-ఈ మూటినీ కూడా సాధ్యమయినంత గరిష్ట స్థాయిలో సాధించే ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి జనతా పార్టీ దీక్ష బూనింది.

తిరుగులేని స్వాతంత్ర్యం, సమానత్వం: అన్నవి పరస్పర బద్ధ శత్రువులన్న పాఠాలతో మానవ జాతి చరిత్ర యావత్తూ నిండిపోయి వున్నది. మానవులను స్వేచ్ఛగా వదిలి వేస్తే, వారిలోని సహజమైన అసమానతలు పెరిగిపోతాయి. వారిని పరస్పరం సమానుల్ని చేయ ప్రయత్నిస్తే, వారు బానిసలై పోతారు.

కనుక భారత దేశం ఒక ప్రత్యామ్నాయ మార్గాన్ని రూపొందించు కొనవలసిన అవసర మున్నది. పాశ్చాత్య దేశాల్లో మొట్టమొదట రూపు దాల్చిన పెట్టుబడిదారీ ప్రజాస్వామ్య వ్యవస్థకు, కమ్యూనిస్టు దేశాల్లో ఆచరిస్తూన్న ప్రజాస్వామ్య మధ్యే మార్గానికి- విరుద్ధమైన ప్రత్యామ్నాయం, మనకు అవసరం.

ప్రధానంగా స్వయం ఉపాధి ప్రాతిపదికగాగల సమాజాన్ని నిర్మించడం లక్ష్యంగా గల మధ్యే మార్గమే, ఈ ప్రత్యామ్నాయం. ఈమార్గాన్నే జనతా పార్టీ విశ్వశిస్తున్నది.

స్వాతంత్ర్యాన్నెంతగా అణచి వేసినా, ఆచరణ సాధ్యతల్లోనూ, శక్తి-యుక్తుల్లోనూ మనిషికీ-మనిషికీ మధ్య తేడా లుండటాన, అసమానతలు కొనసాగుతూనే వుంటాయన్నది, ఎరిగుండీకూడా, ఆదాయాల మధ్య కొద్దిపాటిగా మాత్రమే అంతరాలుండే వర రహిత సమాజాన్ని వాంఛిస్తూన్నది, జనతా పార్టీ. కొద్దిపాటి మినహాయింపులకు లోబడి, స్వేచ్ఛా యుతమైన ఆర్థిక జీవనాన్ని ఎంచుకొని, కొనసాగించడానికి పౌరులందరికీ స్వేచ్ఛ ఉంటుంది, ఆ సమాజంలో.

యితరుల ఆర్థికావసరాలను స్వార్థానికుపయోగించుకొనడానికి వ్యక్తులకు నిర్నిరోధమైన స్వేచ్ఛ నిచ్చే వ్యవస్థను జనతాపార్టీ వ్యతిరేకిస్తుంది. అదే సమయంలో చొరవను అణచివేయడానికి, ఆర్థిక స్వేచ్ఛను పరిమితం చేయడానికి లేదా పూర్తిగా అపహరించడానికి ప్రభుత్వాని కపరిమితమైన అధికారాలుండడం, ఆ విధంగా ప్రభుత్వం గుత్తాధికారి కావడాన్ని కూడా జనతాపార్టీ వ్యతిరేకిస్తుంది.

మరో మాటలో చెప్పాలంటే, సమాజంలో అట్టడుగు నుండే నికృష్టుని స్నేహితునిగా, సేవకునిగానుండి, వాని ఉన్నతికి సదా శ్రమించే జనతాపార్టీకి మానవ మర్యాదను, స్వాతంత్ర్యాన్ని హరించివేసే ఏ పద్ధతిలోనూ విశ్వాసం లేదు. స్వేఛ్ఛా వాణిజ్యంలో విశ్వాసం వున్నప్పటికీ, పరుల శ్రమను దోచుకునే ఏ పద్ధతిలోనూ కూడా, జనతాపార్టీకి విశ్వాసం లేదు.

ఆస్థిమీద, ఉత్పత్తి సంస్థలమీద యాజమాన్యం సాధ్యమైనంత హెచ్చుగా వికేంద్రీకృతం కావడమే, ప్రజాస్వామ్యం పదికాలాలపాటు పదిలంగా వుండడానికి మార్గమని జనతాపార్టీ నమ్ముతుంది. కనుకవ్యక్తుల చేతుల్లోగానీ లేదా ప్రభుత్వం వారి చేతుల్లోగానీ ఆర్థికాధికారం కేంద్రీకృతం కావడాన్ని జనతా పార్టీ వ్యతిరేకిస్తూంది. ఏమంటే, దానివల్ల స్వేచ్ఛకు అవరోధం ఏర్పడడం, జీవనస్థాయిల్లో అనుచితమైన వ్యత్యా



సాలు ఏర్పడడం జరుగుతుంది గనుక, దానివల్ల, సాంఘిక, రాజకీయ ఉద్రిక్తతలు నెలకొంటాయి.

ఈ విషయంలో తాను చేయవలసిన పనిని చేసేందుకు గాను, జనతాపార్టీ ఆర్థిక శక్తిపై సాధ్యమైనంతవరకు పరిమితులను విధిస్తుంది, ప్రస్తుతమున్న దానిపైనా, భవిష్యత్తులో రానున్న దానిపైనా కూడా. లేకుంటే ఆదాయాలపై వివిధ రకాల పన్నుల పద్ధతుల ద్వారా, మార్గాల ద్వారా ఆదాయాల మధ్య వ్యత్యాసాలను తగ్గించడం ఆర్థిక కార్యకలాపాలను, ముఖ్యంగా పారిశ్రామికోత్పత్తిని క్రమబద్ధం చేయడం ద్వారా, భవిష్యత్తులో గుత్తాధిపత్యం పెంపొందడానికి, ఆదాయాల మధ్య అంతరాలు ప్రస్తుతమున్నట్లుండకుండా, అంతరించి పోయేట్లు చూస్తుంది, జనతా పార్టీ. ఉత్పత్తి మార్గాలు, ఆదాయాలను పెంచడమేగాక, అవి సక్రమంగా పంపిణీ కావాలి.

యిది-టూకీగా జనతాపార్టీ ఆర్థిక సిద్ధాంతం. దీన్ని మనగడ్డపై ఆచరణలో పెట్టడం ఎట్లాగన్న ప్రశ్న ఉదయిస్తుంది. దీనికై, ముందుగా మనం పరిష్కరించు కొనవలసిన సమస్యలను గుర్తెరగడం, ముఖ్యం. ఆర్థిక రంగంలో మన దేశం ఎదుర్కొంటున్న సమస్యలు లేక మన ఆర్థిక వ్యవస్థను పట్టి పీడిస్తూన్న రుగ్మతలు, స్పష్టంగా నున్నవి, మూడు. పేదరికం, పెరుగుతున్న నిరుద్యోగం, సంపద-ఆదాయాల మధ్య పెంపొందుతూన్న అంతరాలు-అగాధాలూ.

కార్య కారణ భావాన్ని బట్టి చూస్తే మన ఆర్థిక విధానపు ఆశయం ఉత్పత్తి నధికం చేసేదిగానూ, దానితోపాటుగా నిరుద్యోగాన్ని నివారించేదిగానూ, పూర్తిగా కాకున్నా కొంతవరకైనా ఆదాయాల మధ్య అంతరాలను తొలగించేదిగానూ ఉండాలి. సాంఘిక, రాజకీయ, ఆర్థిక జీవన విధానాలు పెనవేసుకొనడాన, భారత ఆర్థిక వ్యవస్థ, తిండి, స్వాతంత్ర్యం, సమానత్వాలను సాధ్యమయినంత హెచ్చుస్థాయిలో ప్రసాదించేదిగా నుండి, మనం ఎంచుకొన్న ప్రజాస్వామ్య, జీవన విధానాన్ని పరిపుష్టంగావించే శక్తులను ప్రోదిచేయగలగాలి.

జాతికి చేసిన ఈవాగ్దానాలను నిర్వర్తించాలంటే జనతాపార్టీ ఆర్థిక విధానం ఈ క్రింది విధంగా ఉంటుంది.

[అ] 1. మనకున్న భూమి యొక్క వైశాల్యం పరిమితం. కనుక వ్యవసాయంలో నిర్ణీత నేలకు, అత్యధికమైన దిగుబడి పొందాలి. మనకున్న ప్రస్తుత పరిస్థితుల్లో, మనం భూ వైశాల్య పరిమితిని పెంచలేము. అందువల్లనే శ్రామికశక్తి, పెట్టుబడి మూల ధనములకన్నా కూడా భూమి అత్యంత విలువైనది.

2. పారిశ్రామిక రంగంలో పెట్టిన మూల ధనానికి, అత్యధిక ఉత్పత్తిని రాబట్టాలి. శ్రామిక శక్తితో పోలిస్తే, మూల ధనం మనకు కొరతగా నున్నది. కనుక యిది శ్రామిక శక్తికన్నా విలువైనది.

[ఆ] నిర్ణీత వ్యవసాయ క్షేత్రంకోనూ, పరిశ్రమల్లో పెట్టే నిర్ణీత పెట్టుబడికి అత్యధిక ఉద్యోగావకాశాలను కల్పించాలి. మనం పోషించుకొనవలసిన జన సంఖ్య అపారం. నిరుద్యోగం, నిరంతరం అధికమవుతూన్నది గనుక యిది ముఖ్యం.

[ఇ] ఆదాయాల మధ్య అంతరాలు అంతరించి పోవాలి. ఈ ఆదాయాల మధ్య విపరీతమైన వ్యత్యాసాలలాగే కొనసాగినా, లేక మరింత హెచ్చినా, సాంఘిక, రాజకీయ ఉద్రిక్తతలుత్పన్నంకాగలవు.

[ఈ] మన ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టంచేసి, పదిలపరిచే శక్తులను, పరిస్థితులను చేకూర్చేదిగానూ, వాటికిసహకరించేదిగానూ, వుండాలి. ప్రజాస్వామ్యానికి ప్రమాదభరితంగా పరిణమించే ప్రయత్నాలనుండి, రక్షణ కలిగించేదిగా వుండాలి.

స్వతంత్రమైన చిన్న–చిన్న విడి విడి కమతాలు, సహకార సేవా సంస్థలద్వారా వాటి మధ్య సంబంధముండే ఆర్థిక వ్యవస్థ దేశానికి అత్యుత్తమ ప్రయోజనకారి. అదే మాదిరి కొద్దిపాటి మినహాయింపులకు లోబడి కుటీర, లఘు పరిశ్రమలు అవసరమైన చోట్ల సహకార సేవా సంస్థల ద్వారా వాటి మధ్య సంబంధం, వస్తూత్పత్తి పరిశ్రమల్లో అవసరం. అటువంటి ఆర్థిక వ్యవస్థ హెచ్చు వస్తూత్పత్తిని, అత్యధిక ఉద్యోగావకాశాలను కల్పించగలదు. ఆదాయాల మధ్య వ్యత్యాసాలను తగ్గించగలదు. ప్రజాసామ్య పద్ధతులను పెంపొందించగలదు.



## ఆర్థిక ప్రగతిలో వ్యవసాయంపాత్ర

భారతదేశం దుర్భర దారిద్ర్యంతో అలమటిస్తూన్న, అభివృద్ధి చెందనిదేశం. మానవ జీవితావసరాలను సంతృప్తిపర్చే వ్యవసాయ, వ్యవసాయేతర వస్తు సముదాయం లోపించడమే, పేదరికం. వీటన్నింటినీ కట్టకడపటికి ఉత్పత్తి చేయవలసింది, భూమి మాత్రమేగాని, మరొకటి మాత్రంకాదు. ప్రత్యక్షంగా మానవ వినియోగాని కవసరమైన ఆహార ధాన్యాలను భూమే అందించాలి. వ్యవసాయేతర వస్తూత్పత్తి కవసరమైన ముడి పదార్థాలను కూడా భూమే అందించాలి. ఈ వస్తూత్పత్తికూడా చిట్ట చివరికి, పరోక్షంగా మానవ వినియోగం భూమి పైననే ఆధారపడక తప్పదు.

మరోమాటలో చెప్పాలంటే దేశ జనాభా యావత్తుకూ, వ్యవసాయం ద్వారా అన్నాన్నందించేది భూమే. భూవినియోగానికి మరో పేరే వ్యవసాయం. అంతేగాక, నిరంతరం వినిమయ వస్తూత్పత్తి పరిశ్రమల్లోని చక్రాలు ఆగిపోకుండా, కావలసిన ముడి పదార్థాలనందించవలసిందికూడా భూమే. అవి జౌళి, నూనె, బియ్యం, జనపనార, పంచదార, వనస్పతి, ఏపరిశ్రమలైనా సరే. అదే మాదిరి అడవులు, జంతుజాలం కూడా భూమ్మీద ఆధారపడి పెంపొందేవే. అనేక, పరిశ్రమలకు ముడి పదార్థాలైన కలప, జిగురు, గుగ్గిలం, తోళ్ళు, కొమ్ములు వంటి వాటనివి అందిస్తాయి. అవిగాక, ఖనిజ, రాళ్ళగనులు, కొండలద్వారా రాళ్ళు, రప్పలు, నూనెలు, ఇనుపఖనిజం, తదితర లోహాలు, ఖనిజాలను చేకూరు

స్తున్నది కూడా భూమే. యివి మూలధన వస్తు పరిశ్రమల స్థాపన కత్యంతవసరం.

1925 వరకూ నికరంగా ఆహార పదార్థాలనెగుమతి చేసే దేశంగా విలసిల్లగా, 1943 బెంగాల్ క్షామం నాటినుండి భారతదేశం నికరంగా ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకొనే దేశంగా దిగజారి పోయింది. దుర దృష్టవశాత్తూ, 1970కి ముందున్న 20 సంవత్సరాల కాలంలోనూ, ఏడా దికి రూ. 297.8 కోట్ల ఆహారధాన్యాలను పరాయి దేశాలనుండి దిగుమతి చేసుకొన్న భారతదేశం, 1971–76 ల మధ్య ఐదేండ్ల కాలంలోనూ, ఏడాదికి రూ. 289.2 కోట్ల ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకున్నది. పైగా ఈ కాలం పొడుగునా, గోధుమలను విదేశాలనుండి, బహుమతి రూపంగా పొందుతూనేయున్నాం. 1965–67 ల మధ్య ఈ రకంగా 4,576,000 టన్నుల గోధుమను బహుమతిగా పొందితే, 1975 లో ఒక్క కెనడానుండే రూ. 37.8 కోట్లు విలువగల 250,000 టన్నుల గోధుమను బహుమతిగా తెచ్చుకొన్నాం.

ఒక్క ఆహారధాన్యాలే కాదు. వ్యవసాయంవల్ల వనగూడే పారి శ్రామిక ముడి పదార్థాలనుకూడా పై దేశాలనుండి, దిగుమతిచేసుకొనవలసి వచ్చింది. బట్టల తయారీకి ప్రత్తి ముడిసరుకు. తిండి తర్వాత మానవుని ప్రాథమికావసరం బట్ట. అటువంటి ప్రత్తిని కూడా మనం పరాయి దేశాల నుండి తెచ్చుకొనవలసి వస్తున్నది. 1971–72 వరకూ, మన దేశం ప్రపంచ విపణిలో పెద్ద కొనుగోలుదారు, పొడుగు పింజ ప్రత్తి విష యంలో.

వర్తమాన వ్యవసాయ రంగం సమాకూర్చే ఆహారపు నిల్వలు, ముడి సరుకులు విదేశీ మారకం ఆర్జించడంలో ప్రధాన పాత్ర వహించ గలవు. దానితో పారిశ్రామికాభివృద్ధి కవసరమైన మూల ధన వస్తువులను దిగుమతి చేసుకొనవచ్చు. ఈ విదేశీమారకాన్ని గాంధీజీ ఆశించిన ఆర్థిక వ్యవస్థతో సహా ఏ వ్యవస్థలోనైనా ఏ దేశానికైనా తప్పని సరిగా అవసరమైన పరిశ్రమలకు దీన్ని వినియోగించుకొనవచ్చు. కెనడాలో



కలప ఎగుమతుల ద్వారానూ, జపాన్‌లో పట్టు ఎగుమతులవల్లనూ పరి శ్రమలను స్థాపించారు.

అందలం ఎక్కిన అధికార పక్షం వ్యవసాయాన్నెంత నిర్లక్ష్యం చేసినా, 1974–75 లోకూడా వ్యవసాయోత్పత్తుల విలువ, ఖారీవిదేశీ ఎగు మతులు మొత్తం 79 శాతంలో 52 శాతమున్నవి. వీటిలో ముడిగానూ, క్రమబద్ధం చేయబడ్డ రూపంలోనూ యున్న వ్యవసాయ దిగుబడులు, చేపలు, జంతుజాలం, అటవీ సంపదనుండి లభించిన వస్తువులు కూడా చేరివున్నాయి. మిగిలిన 21 శాతం చిన్న ఎగుమతుల్లో వ్యవసాయేతర ఉత్పత్తులతో పాటుగా, వ్యవసాయోత్పత్తులు కూడా చేరివున్నాయి. అదే 1950 –51లో అయితే పెద్ద ఎగుమతులు 77శాతంలోనూ వ్యవసాయోత్ప త్తులు 75 శాత మున్నాయి. వ్యవసాయ, వ్యవసాయేతర రంగాల చిన్న ఎగుమతులు 23 శాతంగానున్నాయి.

పైగా పారిశ్రామిక ప్రగతనేది వ్యవసాయాభివృద్ధి, వ్యవసాయ సంపద ఫలితంగానే రాగలదు. లేకుంటే దాన్ననుసరించి ఉండగలదు. అంతేగాని దానికన్నా ముందు జరగడం మాత్రం సాధ్యంకాదు. కానీ 30 ఏండ్లు అవిచ్ఛిన్నంగా రాజ్యమేలిన రాజకీయ పక్ష నాయకత్వం మాత్రం అది సాధ్యమనుకొంది. బహుశః వారి ఆలోచన యిప్పటికీ అదే మాదిరిగా వున్నదేమో? రైతాంగం జేబులకి కొనుగోలు శక్తి పెరిగితేనే, పారిశ్రామిక వస్తువులకైనా, మిగతా వ్యవసాయేతర ఉత్పత్తులకైనా లేక విద్య, రవాణా, విద్యుచ్ఛక్తి, నీరువంటి సేవా రంగానికైనా గిరాకీ పెరిగేది. దేశ విదేశాల్లో వ్యవసాయోత్పత్తులను అమ్ముకొనడం ద్వారానే, రైతులకు కొనుగోలు శక్తి లభ్యమయ్యేది. అమ్మకందారుకుగానీ, ఉత్పత్తి దారుకుగానీ విక్రయించదగ్గ మిగులు హెచ్చినకొద్దీ, వారి కొనుగోలు శక్తి పెరుగుతూంటుంది. జనావళి కొనుగోలు శక్తి పెరగనిదే, రైతుకు తన కవసరమైన దానికన్నా హెచ్చు ఆహార ధాన్యాలు ఉత్పత్తికానిదే, పారిశ్రామిక ప్రగతి పూజ్యం.

వర్ధమాన వ్యవసాయ రంగం, జనావళి వల్ల తయారీ వస్తువులను, సేవా సరఫరాలను కొనుగోలు చేసే శక్తిని పెంపొందించడమేగాక, వ్యవసాయం నుండి కార్మికులను పారిశ్రామిక, తదితర రంగాలకు మరల్చుతుంది. ఉపాధి అవకాశాలకై పెద్ద మొత్తంలో పెట్టుబడిని, ఆధునిక విజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా యకరా దిగుబడి పెరిగినకొద్దీ, నిర్ణీత భూమిలో నిర్ణీత పంట దిగుబడికి, పని చేసే మానవుల అవసరం తగ్గుతుంది.

పైగా ఆర్థికంగా మనజాలని చిన్న-చిన్న కమతాలున్న కొద్దిపాటి రైతులు, హెచ్చు ఆదాయాలకై, పనిని వెదుక్కొంటూ, కొత్త పారిశ్రామిక ప్రాంతాలకు మరలుతారు. తద్వారా, క్రమంగా ఆ చిన్న కమతాలు, మరింత చిన్నవిగా విడిపోకుండా ఆగుతాయి. కడకు చిన్న కమతాలనేవే అంతర్ధానమై పోతాయి.

ఆ విధంగా వ్యవసాయంపై ఆధారపడిన కార్మికులను, వ్యవసాయేతర వృత్తులలోనికి మరల్చనిదే ఆర్థిక ప్రగతి సాధించడంగానీ, పేదరికాన్ని పారద్రోలడంగానీ జరిగేపనికాదు. దీనికి కారణాలు సువిదితం. వ్యవసాయ రంగం లేక మరో ప్రాథమిక రంగం ఉత్పత్తి చేసే వస్తువుల్లో ఉత్పత్తయిన ముడి రూపంలోనే వినియోగ పడేవి బహు స్వల్పం. ఉదా:-పండ్లు, పాలు, నీరు వంటివి. వ్యవసాయ రంగం ప్రాథమిక రంగపు ఉత్పత్తులను, వ్యవసాయేతర ద్వితీయ, తృతీయ రంగాల్లోని వారు కొంత క్రమబద్ధం చేయాలి. ఆ తర్వాతనే ఈ ఉత్పత్తులు నాగరిక మానవుని అవసరాలను సంతృప్తి పర్చగలవు.

కనుక వ్యవసాయోత్పత్తులను క్రమబద్ధం చేసే దాన్లోనూ, వ్యవసాయేతర వస్తూత్పత్తిలోనూ, సేవా కార్య క్రమాలలోనూ, తదితర ద్వితీయ, తృతీయ వ్యవసాయేతర రంగాల్లో పనిచేసే కార్మికుల సంఖ్య పెరిగిన కొలదీ, ఆ దేశపు సంపద అభివృద్ధి చెందుతుంది. ఆ ప్రజానీకపు జీవన స్థాయి మెరుగవుతుంది.

ఈనాడు సంపదతో తులతూగే ఆర్థికంగా ముందున్న దేశాలన్నింటా, గతంలో పేర్కొనదగ్గంత కాలం నుండీ పెరుగుతున్న సంఖ్యలో యితర



రంగాలకు, వృత్తులకు వ్యవసాయ కార్మికులు మరలుతున్నట్లుగా, లెక్కలు కనబడుతున్నాయి. కనుక వ్యవసాయ కార్మికుల సంఖ్య క్రమేణా తగ్గిపోయింది-యింకా తగ్గిపోతూన్నది.

భారత దేశంలోనూ, తదితర ఎంపిక చేసిన 15 దేశాలలోనూ చిరకాలంగా నున్న కార్మిక సంఖ్యను ఈ క్రింది పట్టిక చూపుతుంది.

ఎంపిక చేసిన దేశాల్లో ప్రాథమిక లేక వ్యవసాయ రంగాల్లో నున్న కార్మిక శక్తి శాతం-వారి తలసరి ఆదాయం.

| వరుస నెం. | దేశం | సంవత్సరం | వ్యవసాయములోనున్న కార్మికుల శాతం | తలసరి ఆదాయం సంవత్సరం | డాలర్లు. |
|---|---|---|---|---|---|
| 1. | 2. | 3. | 4. | 5. | 6. |
| 1. | అమెరికా సంయుక్త రాష్ట్రములు | 1880 | [illegible]3.1 | 1884–93 | 355 |
| | | 1910 | 32.0 | 1904–13 | 508 |
| | | 1930 | 22.6 | 1930 | 648 |
| | | 1950 | 11.6 | 1950 | 1064 |
| | | 1965 | 5.1 | 1965 | 2921 |
| 2. | ఆస్ట్రేలియా | 1891 | 26.5 | 1891 | 405 |
| | | 1911 | 24.8 | 1913–14 | 414 |
| | | 1933 | 24.7 | 1933–34 | 441 |
| | | 1947 | 16.8 | 1947–48 | 664 |
| | | 1966 | 8.1 | 1966 | 1747 |
| 3. | గ్రేట్ బ్రిటన్ | 1871 | 15.0 | 1871 | 330 |
| | | 1891 | 10.4 | 1891 | 453 |
| | | 1911 | 7.8 | 1911 | 519 |

| 1. | 2. | 3. | 4. | 5. | 6. |
|---|---|---|---|---|---|
| | | 1951 | 4.5 | 1951 | 597 |
| | | 1966 | 2.7 | 1966 | 1544 |
| 4. | బెల్జియం | 1890 | 18.2 | 1895 | 219 |
| | | 1910 | 17.6 | 1913 | 314 |
| | | 1930 | 13.6 | 1930 | 324 |
| | | 1947 | 10.9 | 1947 | 481 |
| | | 1967 | 4.3 | 1967 | 1593 |
| 5. | కెనడా | 1901 | 43.6 | 1900 | 408 |
| | | 1931 | 32.6 | 1931 | 432 |
| | | 1951 | 18.7 | 1951 | 834 |
| | | 1968 | 8.2 | 1968 | 2247 |
| 6. | న్యూజిలాండ్ | 1901 | 2.96 | 1901 | 334 |
| | | 1921 | 27.3 | 1925–26 | 590 |
| | | 1945 | 20.1 | 1945–46 | 739 |
| | | 1966 | 11.9 | 1966 | 1750 |
| 7. | ఫ్రాన్సు | 1901 | 33.1 | 1900 | 231 |
| | | 1921 | 28.5 | 1921 | 348 |
| | | 1931 | 24.5 | 1931 | 363 |
| | | 1951 | 20.2 | 1951 | 509 |
| | | 1954 | 19.8 | 1954 | 812 |
| 8. | నెదర్లాండు | 1899 | 28.5 | 1900 | 329 |
| | | 1920 | 21.1 | 1920 | 366 |
| | | 1947 | 16.8 | 1947 | 434 |
| 9. | జర్మనీ | 1882 | 35.5 | 1883 | 062 |
| | | 1907 | 23.8 | 1907 | 982 |
| | | 1925 | 17.8 | 1925 | 274 |



| 1. | 2. | 3. | 4. | 5. | 6. |
|---|---|---|---|---|---|
| | | 1933 | 16.9 | 1933 | 295 |
| | పశ్చిమ జర్మనీ | 1950 | 11.8 | 1950 | 360 |
| | | 1967 | 4.9 | 1967 | 1519 |
| 10. | డెన్మార్కు | 1901 | 12.4 | 1903 | 481 |
| | | 1921 | 31.7 | 1921 | 493 |
| | | 1940 | 23.6 | 1940 | 545 |
| | | 1960 | 16.4 | 1960 | 1049 |
| 11. | నార్వే | 1890 | 45.2 | 1891 | 145 |
| | | 1910 | 37.5 | 1913 | 229 |
| | | 1930 | 34.0 | 1930 | 463 |
| | | 1960 | 18.8 | 1960 | 964 |
| 12. | జపాను | 1912 | 48.0 | 1913 | 146 |
| | | 1930 | 36.2 | 1930 | 189 |
| | | 1950 | 32.6 | 1950 | 194 |
| | | 1960 | 18.9 | 1960 | 343 |
| | | 1965 | 13.7 | 1965 | 721 |
| 13. | ఇటలీ | 1901 | 48.9 | 1901 | 132 |
| | | 1921 | 46.5 | 1921 | 146 |
| | | 1936 | 40.6 | 1936 | 168 |
| | | 1951 | 34.9 | 1951 | 250 |
| | | 1967 | 17.7 | 1967 | 1075 |
| 14. | స్విట్జర్లాండ్ | 1900 | 27.0 | 1899 | 245 |
| | | 1920 | 21.7 | 1924 | 345 |
| | | 1941 | 19.9 | 1941 | 414 |
| | | 1950 | 15.4 | 1950 | 638 |
| | | 1960 | 10.4 | 1970 | 2963 |

| 1. | 2. | 3. | 4. | 5. | 6. |
|---|---|---|---|---|---|
| 15. | స్వీడను | 1910 | 40.8 | 1910 | 252 |
| | | 1930 | 30.5 | 1930 | 358 |
| | | 1950 | 19.3 | 1910 | 625 |
| 16. | భారత దేశం | 1881 | 74.4 | 1880 | 197 |
| | | 1901 | 76.1 | 1900 | 199 |
| | | 1951 | 77.4 | 1950 | 253 |
| | | 1961 | 73.5 | 1961–62 | 309.2 |
| | | 1971 | 72.05 | 1970–71 | 353.0 |

ఆధారం.

[భారతదేశం వినా అన్య దేశాలకు]

1. 1952 వరకూ యిచ్చిన అంకెలు, ఆర్థిక ప్రగతి-స్థితిగతులు. రచన: [శ్రీ కొలిన్ క్లార్క్. 1957 ముద్రణ. 2, 3 అధ్యాయాలు. 1952 తర్వాత యిచ్చిన అంకెలు, అంతర్జాతీయ కార్మిక సంఘ వార్షిక పుస్తకాలలోని కార్మిక సంఖ్యా వివరాలు–

1961, 1966, 1968.

ఐక్యరాజ్య సమితి 1962, వార్షిక గణాంక వివరణ పుస్తకం.

2. తలసరి ఆదాయాలు 1952 వరకూ అంతర్జాతీయ యూనిట్లలో ఇవ్వబడినది. 1925–'34ల మధ్య, దశాబ్దంలో అమెరికాలో ఒక డాలరుకు సరాసరి లభించే వస్తు సముదాయాన్ని, 25యూనిట్లకు సమానంగా తీసుకొనడం జరిగింది.

ఆధారం:

[భారత దేశానికి]

1. 1881, 1901, 1951, 1961 సంవత్సరాలకు:– జాతుల యొక్క ఆర్థిక ప్రగతి. రచన: శ్రీ సైమన్ కుజ్నెట్స్. 1971లో హార్వర్డు విశ్వవిద్యాలయంవారి ప్రచురణ.



1971వ సంవత్సరానికి–1971 జనాభా లెక్కల నివేదిక.

2. 1955 వరకూ తలసరి ఆదాయం 1948–'49ధరలపై లేక 1948-49లో రూపాయి కొనుగోలు శక్తి రూపంలో చూపబడినది. యిది మోహన్ ముఖర్జీ రచించిన— భారతదేశపు జాతీయాదాయం: గమనం, వ్యవస్థ. స్టాటిస్టికల్ [ప్రచురణ సంఘం, 20/3బారన్‌పూర్ ట్రంక్‌రోడ్డు కలకత్తా–35 వారి ప్రచురణ. పేజీ–61]

1961–62, 1970–71 తలసరి ఆదాయపు అంకెలు 1960–61 ధరల సూచిక బట్టి నేషనల్ ఎకౌంట్స్ స్టాటిస్టిక్స్. సి. యస్. 2. జి/1, 1976 అక్టోబరు. పట్టిక 1. పేజీలు 2, 3.

మనం, మన దేశాన్ని అభివృద్ధి పర్చుకొనాలంటే, మనకున్న దివ్యౌషధాలు రెండే రెండు. మొదటిది వ్యవసాయోత్పత్తితో యకరా దిగుబడిని పెంచడంతో పాటుగా, యకరా కార్మిక సంఖ్యను తగ్గించడం. రెండవది మన జాతి మన సత్వంలో, ముఖ్యంగా హిందువుల ఆలోచనా పద్ధతిలో మార్పు తీసుకు రావడం. ఈ భౌతిక ప్రపంచం నమ్మదగని కేవల భ్రాంతి మాత్రమే ననే భ్రమను పారద్రోలి, వ్యక్తులుగానూ, ఒక జాతిగాను కూడా మన ఆర్థిక స్థితి–గతులను మెరుగు పర్చుకొందామనే ప్రేరేపణ కలిగించాలి. దాన్ని సాధించడానికై హెచ్చు కాలం, ఎక్కువగా సమర్థవంతంగా, కష్టపడి పని చేయడం నేర్చుకోవాలి, మన ప్రజానీకం. శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది లేనే లేదనే దాంట్లో విశ్వాసముంచాలి.

శ్రీ నెహ్రూ వాంఛించినట్లుగా, ప్రజల జీవన ప్రమాణం పెరగడానికి, భారత దేశంలో పారిశ్రామికీకరణం, వ్యవసాయేతర వనర్ల అభివృద్ధి అవసరం.

అయితే సోవియట్ రష్యా ననుకరిద్దామనే ప్రయత్నంలో, ప్రాథమికంగా భారీ పరిశ్రమలను చేపట్టడంలో, ఆయన చేసిన పొరపాటు, మన ఆర్థిక వ్యవస్థను నాశనం చేసివేసింది.

మనం ముందుగానే పేర్కొన్నట్లుగా వ్యవసాయం నుండి, యితరేతర రంగాలకు, వృత్తులకు, శ్రమైక జీవులను మరల్చినంతవరకూ

మాత్రమే మనం జీవన ప్రమాణాలను పెంచవచ్చు. ఉత్పత్తిదార్ల అవసరాలకు మించి, వ్యవసాయోత్పత్తులను పెంచినంతవరకే, ఈ విధంగా యితర వృత్తులకు మరల్చడమైనా సాధ్యమయ్యేది. కనుక భారతదేశం మనగలగాలన్నా, ప్రగతి పథాన పయనించాలన్నా వ్యవసాయంపై ఆధారపడక తప్పదు.

దీనితో పాటుగా, భారత దేశాన్ని పారిశ్రామిక వంతంచేసే ప్రయత్నాలను నిలిపివేయడం, తప్పిదం కాగలదు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు రెండూ పరస్పర ఆధారభూతాలు, చాలా వరకూ, వీటిలో దేనికి ప్రాధాన్యత నివ్వాలి? దేన్ని చేపట్టాలన్నదే ప్రశ్నయితే కావచ్చు.

తక్షణ పరిస్థితిలో కొంతవరకైనా, వ్యసాయోత్పత్తులపై శక్తి యుక్తులను కేంద్రీకరించి, పరిశ్రమలకు ద్వితీయ స్థానమివ్వాలనే సలహాను పారిశ్రామిక వేత్తలు, కొందరు రాజకీయ వేత్తలు కూడా, తరచుగా ఎగతాళి చేస్తుంటారు. జతగా పారిశ్రామికోత్పత్తి పెరగకుండా, వ్యవసాయోత్పత్తులెలా పెరుగుతాయని, వీరు ప్రశ్నిస్తుంటారు. పొలాలకు నీటి సౌకర్యం కలిగించాలంటే, చెరువులు, కాలువలు, గొట్టపు బావులు, రిజర్వాయర్లు అవసరం. వీటికై సిమ్మెంటు, ఉక్కు, విద్యుచ్ఛక్తి అవసరమంటారు.

వ్యవసాయ-పారిశ్రామిక రంగాలు పరస్పర ఆధారభూతాలనే సగ్న సత్యాన్నంగీకరిస్తూనే, పారిశ్రామికవేత్తలు, దాదాపు దేశంలోని మేధావి వర్గం యావత్తూ కూడా, పరిశ్రమల కగ్ర తాంబూలం యిచ్చారు. కేవలం పరిశ్రమలు మాత్రమే సృష్టించగల వనర్లవసరం లేకుండా, పొలాలపై ఉత్పత్తులను పెంపొందించగలమని ఆశించడం కేవలం ఒక మిధ్యావాదమని, వారు వాదిస్తారు.

ఆ ఆలోచనా పద్ధతే, మన ఆర్థిక వ్యవస్థ వినాశనానికి మూల కారణం. ప్రాధాన్యత విషయంలో వారితో అంగీకరించకపోయినా, ప్రస్తుత ఆర్థిక విధానాన్ని బలపరిచి వారితో వివాద పడకపోవచ్చు. పారిశ్రామికీకరణవల్ల బట్టలు, జోళ్ళు, పుస్తకాలవంటి వినిమయవస్తువులు వ్యవసాయ కార్మికుల కందుతాయనీ, దానివల్ల వారికి కొత్త ప్రేరణ కలిగి వ్యవసాయ



పనుల్లో ఉత్సుకత ప్రదర్శిస్తారని, నిర్వహణ మూలధనాలైన రసాయన ఎరువుల వంటివి, స్థిర మూలధనాలైన ఇనుప పనిముట్లు, డీజిల్ పంపులు వంటివాటిని-ఈ ఉత్పాదిక వస్తువులను వ్యవసాయ రంగానికి సరఫరా చేయడం వల్ల, కొంతవరకూ పారిశ్రామిక రంగం, వ్యవసాయానికి సహాయకారి అనే దానితో వివాద పడవలసిన పనిలేదు. అంతేగాక పెరుగుతూన్న పరిశ్రమల ననుసరించి, తప్పని సరిగా వ్యాపార, రవాణా, తదితర సేవా రంగాలు అభివృద్ధి చెందుతాయి. అవి పట్టణ వాసుల నుండి గిరాకీని పెంచి వ్యవసాయోత్పత్తులకు విస్తృతమైన విపణిని ఏర్పరుస్తాయి. వ్యవసాయోత్పత్తులను క్రమబద్ధం చేస్తే పరిశ్రమలకు, వస్తూత్పత్తి తయారీ పరిశ్రమ స్థాపనకు అవకాశాలేర్పరుస్తాయి. యివేవీ లేకుండా, రైతు తన తక్షణావసరాలను మించి, వ్యవసాయోత్పత్తుల విస్తరణకు, పాల్పడడు. పారిశ్రామిక కేంద్రాలనుండి, ఈ రకంగా వ్యవసాయోత్పత్తులకు గిరాకీ పెరగడం ద్వారా రైతాంగపు తలసరి ఆదాయం హెచ్చుతుంది.

అంతేగాక, ముందుకు పోయే వ్యవసాయమే, పారిశ్రామిక, తదితర వ్యవసాయేతర కార్మికులకు తినే తిండి నందించేది—పరిశ్రమలకు ముడి సరకులను సమకూర్చేది-ఉత్పాదిక వస్తువులను దిగుమతి చేసుకొనేందుకై విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించేది- పారిశ్రామికోత్పత్తులకు దేశీయంగా విపణిని, గిరాకీని సృష్టించేది-పరిశ్రమలు, రవాణా, వ్యాపారం కొనసాగించడానికి కార్మికుల నందించేది— యిటువంటి వాటన్నింటికీ.

వ్యవసాయోత్పత్తులు పడిపోవడమే, పారిశ్రామిక ప్రగతికి, వ్యవసాయేతర రంగాలభివృద్ధికీ, అవరోధంగా నిలిచిందనడంలో ఏ మాత్రం సందేహం లేదు. దీనికి లోటుదారీ ఆర్థిక విధానం కూడా తోడు కావడంతో ధరల పెరుగుదలకు, దేశీయ విపణిని సంకుచింపజేయడానికీ, పట్టణాల్లో అశాంతిని, కలతను అధికం చేయడానికీ కార్మికుల్లోనూ— తెల్లచొక్కాల ఉద్యోగుల్లో కూడా వరుసగా సమ్మెలను రేపటానికి, కార్మికుల్లో క్రమశిక్షణను నాశనం చేయడానికీ, పెట్టుబడి కవసరమైన వాతావరణాన్ని కలుషితం చేయడానికీ సోపానాలు వేయబడ్డాయి.

ఆ విధంగా ప్రతిదాని అభివృద్ధికీ కొంతవరకూ రెండవ దాని ఫలితంకూడా కారణవుతుంది. పారిశ్రామిక, రంగం సౌభాగ్యవంతంగా నుంటేనే, వ్యవసాయాభివృద్ధి వనగూడేది, రైతాంగం మనగలిగేది. అదే మాదిరి వ్యవసాయాభివృద్ధి జరిగితేనే, పరిశ్రమలు పెరిగేది, వ్యవసాయేతరులు మనగలిగేది.

దీని కంతటికీ అర్థం పరిశ్రమలకు, వ్యవసాయానికి ఉన్నంతటి ప్రాధాన్యత కలదని; మాత్రం కాదు. ప్రాథమిక పాత్రను వహించేది, రానున్న అభివృద్ధిని సూచించేది వ్యవసాయం మాత్రమే. పారిశ్రామిక వస్తువులు లేకున్నా, మానవుడు గడుపుకోగలిగినా, వ్యవసాయోత్పత్తులు లేకుండా మాత్రం మనలేడు. తిండి లేకుండా ఏ మానవుడూ జీవించలేడుగదా?

అదే మాదిరి భారీ పరిశ్రమలు, లేక, వినిమయ వస్తూత్పత్తి పరిశ్రమలు లేకుండా కూడా వ్యవసాయం మనగలదు. అంతిమ విభజనలో వ్యవసాయం లేకుండా పరిశ్రమలేమాత్రం మన జాలవు. బావులు, తటాకాలు, చెరువులు నిర్మించవచ్చు. మన పూర్వీకులు నిర్మించారు. తెల్లవారూ త్రవ్వారు. అదే మాదిరి బట్టలు, జోళ్ళు, పుస్తకాలూ తయారు చెయ్యనూవచ్చు, సిమ్మెంటు, ఉక్కు, విద్యుచ్ఛక్తి వంటి వాటవసరం పేర్కొనదగ్గంతగా లేకుండానే. అంతేగాక, పరిశ్రమలతో పోలిస్తే అతి కొద్దిభాగం విద్యుశ్ఛక్తి మాత్రమే, వ్యవసాయవసరాలకై వాడబడుతూంది. రసాయనిక ఎరువులు విషయం-వీటికన్నా సేంద్రియపు ఎరువులు, ఏనాటికీ శ్రేష్టమైనవే. అయితే, జాగ్రత్తగా ప్రోగేసి ఈ పేడా-పచ్చిరొట్టా వంటి వాటిని జాగ్రత్తగా కంపోస్టు చెయ్యాలి; గత నలభై శతాబ్దాలుగా చైనీయులు చేస్తూన్నట్లుగా.

వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేయడంవల్ల మనకు, యింటా-బయటా కూడా ఆర్థిక మనుగడ, వెసులుబాటు వనగూడవు. దేశ రాజకీయ పటిష్ఠత మాత్రమేగాక, అంతర్జాతీయ రాజకీయ అంతస్థు, గౌరవంకూడా ఈ ఆర్థికమనుగడతోముడివడివుంటాయి.మన సరిహద్దున చిన్నచిన్నరాజ్యాలు, సాంప్రదాయకంగా, తర-తరాలుగా మనతో సంబంధమున్న రాజ్యాలు



మనలను వదిలేసి, సహాయానికీ, రక్షణకీ పరాయి దేశాల పంచన చేరుతున్నాయి. అపారమైన ఆహారోత్పత్తికి సావకాశాలుండి కూడా, మనల్ని మనం పోషించుకొనలేక, ఆహారానికై పై దేశాలను దేబిరించటమే, దీనికి కారణం.

1947లో మనకు రాజకీయ స్వాతంత్ర్యం వచ్చిన నాటినుండి ప్రపంచం చూస్తూన్న వింత దృశ్యం; అత్యంత పారిశ్రామిక దేశమైన అమెరికా, వ్యవసాయ ప్రధానమైన భారత దేశానికి తిండిగింజలివ్వడం.

భారత దేశంలోనున్న వ్యవసాయ భూమిలో 75 శాతం ఆహార ధాన్యాల ఉత్పత్తి కొరకై వినియోగించ బడుతూన్నది;

75/×100/x(43.34 వ్యవసాయదార్లు 26.33 వ్యవసాయ కార్మికులు) = 75/100x69.67.

అంటే 52.25 శాతం కర్షకశక్తి పూర్తిగా ఆహారోత్పత్తిలో వినియోగించబడుతూన్నదన్న మాట.

కాలం గడిచినకొద్దీ, ఆహారమనే అంశం, అంతర్జాతీయ రాజకీయాల్లో అత్యంత ప్రముఖమైన పాత్ర వహించగలదు. ఆహార ధాన్యాలు ఎగుమతి చేసే దేశాలు, వాటిని దిగుమతి చేసుకొనే దేశాలపై, తమ ఎగుమతులను ఒక రాజకీయాయుధంగా ప్రయోగించే ప్రమాదమున్నది.

అందుకనే, భారతదేశం మనగలగాలన్నా, అభివృద్ధిని సాధించాలన్నా, వ్యవసాయానికిప్రథమ ప్రాధాన్యతనివ్వాలి.

## వ్యవసాయ వ్యవస్థ

వ్యవసాయోత్పత్తులను పెంచడం ఎలాగన్న ప్రశ్న ఉదయిస్తుంది. దేశంలోనున్న మొత్తం భూమి వైశాల్యం పరిమితం. మానవుడెంత ప్రయత్నించినా ఆ పరిమితిని మార్చనూలేడు, పెంచనూలేడు. అయితే దాని ఉత్పత్తి ఎక్కువగా-భూమిని వాడుకొనే విధానం పైన, వ్యవసాయ వ్యవస్థపైన, దాని యజమాన్యంపైన ఆధారపడి ఉంటుంది. స్వతంత్ర

రైతాంగమా? లేక సహకార వ్యవసాయమా? లేక సమిష్టి వ్యవసాయ క్షేత్రాలా? లేక ప్రభుత్వాధీనంలో నున్న భారీ కమతాలా? లేక సొంత పొలాలా? అనే అంశాలపైననే ఆధారపడి వుంటుంది ఉత్పత్తి. మన వ్యవసాయ వ్యవస్థ, నిజానికి మొత్తం ఆర్థిక వ్యవస్థకు కేవలం నాలుగు లక్ష్యాలు మాత్రమే వుండడాని కవకాశమున్నది.

1. సాధ్యమయినంత గరిష్ట స్థాయిలో సంపదను సృష్టించడం, పేదరికాన్ని తొలగించడం. ఆ అంతిమ లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని, మన సాంఘిక–ఆర్థిక దృక్పథాల్లో మార్పును తీసుకొస్తూ కాలం గడిచిన కొద్దీ హెచ్చు ఉత్పత్తి నివ్వగల, లేక అధిక ఆహార పదార్థాలను, ముడి సరుకుల ఉత్పత్తికి ప్రోది చేయగల వ్యవసాయ విధానం, భారత దేశానికవసరం.

2. పూర్తి కాలం పని కల్పించే అవకాశముండాలి. మన అంతిమ లక్ష్యం వ్యవసాయంనుండి శ్రామిక శక్తిని, పారిశ్రామిక వస్తూత్పత్తి, సేవా కార్యక్రమ రంగాల్లోనికి మరల్చడం తద్వారా నాగరిక సమాజావసరాలను తీర్చే అవకాశం కలదిగా నుండాలి. భూమ్మీద ఆధారపడి బ్రతికే వారి సంఖ్యను తగ్గించడం అవసరం. అయినప్పటికీ, దేశంలో కోట్లాది మంది నిరుద్యోగులు, చేతినిండా చాలినంత పనిలేనివారూ, ఉపాధికై ఎదురు చూస్తున్నంత కాలం, మనం వాంఛించే వ్యవసాయ వ్యవస్థ, మిగిలిన వాటన్నింటి కన్నా యకరాకు సాధ్యమయినంత గరిష్ట స్థాయిలో ఉపాధి అవకాశాలను కలిగించేదిగా వుండాలి.

3. సంపద సమానంగా పంపిణీకావడం లేక ఆదాయాల మధ విపరీతమైన వ్యత్యాసాలను తొలగించడం అవసరం. అందుకుగాను ప్రస్తుతమున్న ఆస్తులమీద భవిష్యత్తులో సంపాదించే వాటిమీద కూడా పరిమితులు విధించాలి. సాధ్యమయితే ఈ పరిమితి నిర్ధారించడం కూడా అవసరమే.

4. మనకై మనం ఎంచుకొన్న జీవన మార్గాన్ని ఉచ్ఛస్థితికి గొని పోవడం అభిలషణీయం. మరో మాటలో చెప్పాలంటే ప్రజాస్వామ్య పద్ధతులను పెంపొందించి, పరిపుష్టంగావించేదిగా ఉండాలి.



స్వతంత్రమైన చిన్న, చిన్న కమతాలు, సేవా సహకార సంస్థలతో కలసి, పై నాలుగు లక్ష్యాలనూ నెరవేర్చగలవని ఆశించబడింది. దీనికి రైతుకు, తన పొలంపై హక్కుండడం అవసరం. దానినుండి, తాను తొలగింపబడగలననే భయం రైతు నెత్తిమీద ఎంతమాత్రం వ్రేలాడుతూండగూడదు.

భూ సంస్కరణ, వ్యవసాయ విషయాల్లో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ప్రముఖ శాస్త్రవేత్త, ప్రపంచ బ్యాంకు సలహాదారు శ్రీ డబ్ల్యు. ఎ.లెడిజిన్స్కి జపాన్,ఫార్మోజా, దక్షిణవియత్నాంలలో తనకున్న అనుభవాన్ని పురస్కరించుకొని–"పొలంపై పనిచేసే వారికి దానిమీద హక్కు లభించకపోతే. కనీసం కౌలు హక్కన్నా లేకుంటే, మిగతావన్నీ నీటి వ్రాతల వంటివే. ఈ దశ చేరుకొనడం, అత్యంత కష్టతరం. సాంకేతిక విజ్ఞానాన్నుపయోగించి, ఉత్పత్తిని పెంచడం తేలికైన పనే. కానీ, రైతుకూ, పొలానికీ వున్న సంబంధం రైతు ఎడ వ్యవసాయం ఎడ, ప్రభుత్వ ఆదరణ, రైతుకు, అతని పెట్టుబడికి ప్రోత్సాహాన్ని కలుగజేసి, పొలాన్నభివృద్ధి పర్చి వ్యవసాయోత్పత్తుల నధికం చేసినప్పుడుమాత్రమే అది సాధ్యం.

కనుక కౌలుదారీ వ్యవస్థ, పద్ధతుల స్థానంలో, రైతుస్వామ్యం చోటు చేసుకోవాలి. అంటే మొత్తం పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని భూస్వామ్య వ్యవస్థను సమూలంగా తొలగించివేయాలి. ప్రస్తుత చట్టంలో ఎవరికే ప్రతిపత్తి వున్నా, ప్రతి రైతుకూ పొలంపై శాశ్వత హక్కులను ప్రసాదించి, ప్రభుత్వంతో ప్రత్యక్ష్య సంబంధములోనికి తేవాలి. మధ్య దళారీలు, భూస్వాములు, కౌలుదార్ల నుండి భూమిని తిరిగి స్వాధీనము చేసుకొనకుండా చూడాలి, స్వంత వ్యవసాయానికనే మిషతో. సైనిక దళాల్లో పనిచేసేవారు, మానసిక రుగ్మతకల రోగులు అంగ వికలురై వ్యవసాయాన్ని చేయలేనివారు మినహా, మరెవరు పొలాన్ని కవులు కివ్వకూడదు. కొద్ది స్థాయిలోగాని లేక హెచ్చు స్థాయిలోగాని, కేరళ, ఆంధ్ర, పశ్చిమ బెంగాలు వంటి చోట్ల కమ్యూనిజము తలెత్తినా మరి పెక్కుచోట్ల దౌర్జన్యాలు, అసంతృప్తి చెలరేగినా భూస్వామ్య వ్యవస్థను రద్దుచేసే విష

యంలో కాంగ్రెసు నాయకత్వపు మాటలకు చేతలకు మధ్యనున్న అంతరాలవల్ల పసగూడిన ఫలితాలే, యివి ప్రధానంగా. బహుళః ప్రకటించబడ సిద్ధాంతాలకు, అక్కరకొచ్చిన ఆచరణలకు యింతగా మరో అంశంలో వ్యత్యాసాలున్న ఉదాహరణ మనకు దొరకదేమో, భూసంస్కరణల విషయంలో మినహాగా. ఉపకౌలుదార్లు నిజమైన కౌలుదార్లయి ఉండీ కూడా భూస్వామి, మరియూ పట్వారీ లేక గ్రామ మునసబు, కరణాల కుటిలత్వము వల్ల అక్రమ ఆక్రమణదారుగా నమోదు చేయబడిన వారినందరిని దేశమంతటా వారి భూములనుండి వెళ్ళగొట్టడం జరిగింది. ఒక్క ఉత్తర ప్రదేశ్‌లో మినహా. అక్కడ మాత్రం వారికి శాశ్వత హక్కులు ప్రసాదించడం జరిగింది. యింకా బత్తేదార్లు లేక పట్వారీలు, కర్షక భాగస్వాములు, "ఖుద్ కస్త్" [స్వయంవ్యవసాయదార్లు] వంటి జమిందారీ పొలాలను సాగుచేసేవారు, మొదలైన వారి సందరినీ ఒక్క ఉత్తర ప్రదేశ్‌లో మినహాగా, దేశంలో మరెక్కడ కవులుదార్లుగా గుర్తించలేదు. వారందరూ, ఈ నాటికూ్కడా భూస్వామి యిష్టా యిష్టాలపై ఆధారపడే జీవిస్తున్నారు. వెనుకటి మాదిరే ఏనాడైనా వారిని భూస్వాములు, ఆ పొలంనుండి తొలగించివేసే ప్రమాదం ఉన్నది. అంతేగాక బ్రిటీషువారి పరిపాలనలో కూడా కౌలుదార్లుగా గుర్తించబడ్డవార్ని, స్వాతంత్ర్యానంతరం భూస్వామే స్వయంగా వ్యవసాయం చేపట్టడమనే పవిత్రమైన పేరును ప్రవేశపెట్టి ఆ రైతులను పొలంనుండి వెళ్ళగొట్టడం జరిగింది. ఉదాహరణకు మహారాష్ట్రలో 1948 కౌలుదారీ సంస్కరణ లనంతరం, మొదటి దశాబ్దములోనే యీ రకంగా సొంత వ్యవసాయం పేరుతో, 1.7 మిలియన్ల ఎకరాలు, భూస్వాములకు దఖలు పర్చబడింది. ప్రతి ముగ్గురు రక్షిత కౌలుదార్లలోనూ, యిద్దరు తమ పొలాన్ని పోగొట్టుకున్నారు. "వ్యవసాయోత్పత్తులపై భూస్వామ్యపు ప్రభావం" అనే అంశముపై 1964 లో ప్రణాళికా సంఘానికి సమర్పించిన నివేదికలో శ్రీ డబ్ల్యు. ఎ. లెడిజెన్స్కి అంటారు.... "నిజానికి ఒక్క ఉత్తరప్రదేశ్‌లో మాత్రమే ఉన్నతమైన ఆలోచనలతో సమగ్రమైన చట్టాలను రూపొందించి, సమర్థవంతంగా అమలుపర్చింది. ఒక్కడ మిలియన్లమంది కౌలుదార్లు, ఉపకౌలుదార్లను



సొంతదార్లుగా చేశారు. పొలం నుండి పారద్రోలబడ్డ వేలాది, లక్షలాది మందికి తిరిగి వారి హక్కులు పునరుద్ధరించబడ్డాయి."

భారత దేశంలో యింకా సరైన భూ సంస్కరణ చట్టాలు రూపు దాల్చక పోయినప్పటికీ, ఉత్తరప్రదేశ్‌లో మాత్రం ఆ చట్టాలు అమలులోనికి పోయి, ప్రధాన ఫలితాలను కూడా సాధించాయి. దీనినుండి మనం నేర్చుకోవలసిన గుణపాఠం—చేద్దామని మనస్సుంటే చెయ్యడానికి మార్గమున్నదనే."—

1969లో భారత ప్రభుత్వం వారు "వ్యవసాయ రంగంలో ప్రస్తుత ఉద్రిక్తతల స్వభావం, కారణాలు" అనే అంశంపై ఓ పరిశీలన జరిపారు. దేశంలో కొన్ని ప్రాంతాలలోనున్న అసంతృప్తి, ఉద్రిక్తతలు—ఈ అంశాలపై తేలిన అంతిమ విషయాలు, 1971 జూన్, 17, 18 తేదీలలో పారిస్‌లో జరిగిన "ఎయిడ్ ఇండియా కన్సార్టియం" సమావేశాల్లోను, ప్రపంచ బ్యాంకు వారు సమర్పించిన నివేదికలో కూడా పునరుద్ఘాటించబడ్డాయి.

ప్రపంచ బ్యాంకు వారి నివేదిక ప్రకారం—

"అస్సాం, తెలంగాణా [ఆంధ్ర] హిమాచలప్రదేశ్, జమ్మూ-కాశ్మీర్, పంజాబ్, తమిళనాడులలో కొంతమంది మధ్య కౌలుదార్లను, దళారీలనూ, తొలగించడానికై యింకా, చట్టాలు చేయవలసియే యున్నది. ఆంధ్రప్రదేశ్, బీహార్, సౌరాష్ట్ర. తమిళనాడులలో సున్న కౌలుదార్లకు కర్షక భాగస్వాములకు సంరక్షణ లేని పరిస్థితింకా కొనసాగుతూనే యున్నది. హర్యానా, పంజాబ్‌లలో, కౌలుదార్ల భద్రతనేది భూస్వామి తిరిగి భూమిని స్వాధీనం చేసుకొనే హక్కుకు లోబడి వుంది. పొలాల నుండి ఈ కౌలుదార్లను తొలగించకుండా వచ్చిన రక్షణ చట్టాలన్నింటినీ, పెక్కు పర్యాయాలతిక్రమించడం జరిగింది. చట్టంలో పేర్కొనబడ్డ కౌలు ధరలు, భూస్వామికి చెల్లించవలసిన పంటలో వాటాలు, ఆంధ్ర, హర్యానా పంజాబ్, జమ్ము-కాశ్మీర్, తమిళనాడులో అధికంగా నున్నాయి,

దీనిపై ప్రపంచ బ్యాంకు నాలుగంశాలతో కూడిన ఓ కనీస కార్యక్రమాన్ని సూచించింది. వాటిలో మొదటిది — కౌలుదార్ల రికార్డులను

తయారు చేయడం. రెండవది- భూమిశిస్తుపై కొన్ని రెట్ల లెక్ఖన ధన రూపంలో కౌలురేట్లను నిర్ధారించడం, మూడవది-సొంత వ్యవసాయం పేరుతో, పొలాన్ని తిరిగి భూస్వామి స్వాధీనం చేసుకొనే హక్కును రద్దు చేయడం. అంతగా అవసరమైన తప్పనిసరి పరిస్థితుల్లో కొన్ని మినహాయింపు లివ్వవచ్చు,దీనికి. నాల్గవది-కౌలుదార్లు వదిలివేసిన పొలాన్ని క్రమబద్ధం చేయడం. గ్రామీణ పేదరిక సమస్యలను పరిష్కరించడం ప్రక్కకు నెడితే, వాటి ప్రభావం జాతీయ సమగ్రతకు, మితిమీరినశ్రమను కలిగించే సమయం, చాలా శీఘ్రంగా ఆసన్నం కాగలదని, ప్రపంచ బ్యాంకు వారి నివేదిక హెచ్చరించింది.

శ్రీ డబ్ల్యు. పి. స్పిరోమన్ అంటాడు— "వ్యాపారం మొత్తం మీద హెచ్చు లాభమనే దాన్లో, చుట్టూనున్న నిర్ణీత లబ్ద మూలాని కొచ్చే లాభం కూడా హెచ్చుగా నుండాలి. అదే మాదిరి భూ విస్తీర్ణం పరిమితంగా నున్నప్పుడు మన ఆశయం అత్యధిక యకరా దిగుబడిని సాధించేదిగా నుండాలి. కార్మిక శక్తి వ్యాపారాన్ని పరిమితం చేసేట్లుగా వుంటే, మన ఆశయం నిర్ణీత కార్మిక శక్తికి హెచ్చు లాభాలను చేకూర్చే దిగా నుండాలి. అదే మాదిరి వస్తు సముదాయం తక్కువగా నుంటే, నిర్ణీత వస్తు సముదాయానికి హెచ్చు లాభం గడించడం, మన ధ్యేయంగా నుండాలి. [పేజీ 43క్రమక్షీణోపాంత ప్రయోజన సూత్రం]

వలస విధానం వల్లనూ, భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవడం వల్లనూ వ్యవసాయాన్ని విస్తృత పర్చే అవకాశం, అత్యంత స్వల్పం. అంతేగాక, మన జనాభా అత్యధికం. అది అనునిత్యం పెరుగుతూన్నది. కనుక శ్రామిక శక్తి అపారం. లాగుడు శక్తి సంపదను చేకూర్చే మూల ధనమైన బండ్లు, పశు సంపదకు కూడా కొరవలేదు. అయితే వాటి పరిస్థితిని కొంత మెరుగు పర్చాలి. వాటి స్థానంలో కొత్త మెరుగుపర్చబడ్డ పనిముట్లు, చిన్న చిన్న యంత్రాలను ప్రవేశ పెట్టడం, ఏమంత కష్టం కాదు. ఏమంటే వ్యవసాయోత్పత్తుల కవసరమైన మూడు అంశాల్లోనూ భూమి ఒక్కటే పరిమితమైనది.

మన వ్యవసాయ విధానం పొలాన్ని పూర్తిగా వినియోగించుకొని,



దాని నుండి యకరా దిగుబడిని గరిష్ట స్థాయిలో సాధించుకొనేట్లుగా నుండాలి. కర్షక శక్తి, మూలధన పెట్టుబడి, దీనితోపాటు గరిష్ట ఉత్పత్తి యివ్వకపోయినా ఫరవాలేదు. మరో మాటలో చెప్పాలంటే అధిక పెట్టుబడి, అధిక శ్రమశక్తిని వినియోగించైనాసరే, భూమిని పూర్తిగా వినియోగంలోనికి తెచ్చుకోవాలి లేక హెచ్చు యకరా దిగుబడిని సాధించాలి. అటువంటి విధానమే, మన అవసరాలకు సరిపోతుంది.

మనకున్న పరిస్థితుల్లో భూమి విస్తీర్ణం లేక వైశాల్యం పరిమితం గనుక, మన ఆశయం వ్యక్తికీ లేక వ్యవసాయ కార్మికునికీ, తలసరి గరిష్ట ఉత్పత్తిని సాధించడంగా గాక, స్పష్టంగా అధిక యకరా దిగుబడే మన ధ్యేయంగా నుండాలి. అది మన దేశానికి హెచ్చు ఉత్పత్తి నిచ్చి, పేదరికాన్ని, సంపదలేమిని పారద్రోలుతుంది, సంపూర్ణంగా. అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వంటి దేశాల్లో భూమి అంత పరిమితమైన ఉత్పత్తి కారకం, అంశంగాదు. వారికి కార్మికశక్తి కొరత. కనుక తలసరి కర్షకునికి గరిష్ట ఉత్పత్తిని సాధించడం, వారి జాతీయాభిరుచేకావచ్చు. అధిక యకరా దిగుబడికన్నా వారికది ముఖ్యం. అటువంటి దేశాలు భూమిని, భూశక్తినీ దుబారా చేసే ఆర్థిక వ్యవస్థలను భరించ గలవు.

ప్రపంచమంతటినుండి నిరంతరం వెలువడుతూన్న గణాంక శాస్త్రి వివరాలు, భారత ప్రభుత్వ వ్యవసాయ మంత్రిత్వ శాఖవారి యాజమాన్య పరిశీలన లెక్కలు రుజువుచేసేది, భూకమతం పరిమాణానికి, యకరా దిగుబడికి సంబంధం లేదని. ఈకేవల సిద్ధాంతంలో పొరపొచ్చాలు లేవు. పెద్ద కమతంలో యకరా దిగుబడి చిన్న కమతంలోనున్నంతే ఉంటుంది. హెచ్చు కాదు. (వ్యవసాయంలో ఆర్థిక కొలబద్దలు లేవు గనుక) కానీ వ్యవసాయమనేది ఓ జీవిత విధానం గనుక, ఉన్న స్థితి-గతుల్లో, వాస్తవ ఆచరణలో-కమతం పరిమాణం పెరిగిన కొద్దీ యకరా దిగుబడి తగ్గుతుంటుంది. మరో మాటలో చెప్పాలంటే, మానవశ్రమశక్తి శ్రద్ధ తగ్గుతుంది గనుక. డాక్టర్ ఎల్మెర్ పెండెల్లా-పాపులేషన్ న్యూ ఇయర్. 1952) నుండి ఈ క్రింది పట్టిక యివ్వబడింది.

# క్రమ క్షీణో పాంత సూత్రానికి ఉదాహరణ.

| భూమిపై పనిచేసే మానవుల సంఖ్య | మొత్తం మానవులు పనిచేసే యకరాలు | వందయకరాల మొత్తంఉత్పత్తి బుషెల్స్-ఆఫ్ గ్రెయిన్‌లలో | మొట్టమొదటి స్సారి పరిగణన లోనికి తీసు కోబడ్డమనిషి కాపాడించబడ్డ ఉత్పత్తి బుషెల్స్ ఆఫ్ గ్రెయిన్‌లలో | తలసరి సగటు ఉత్పత్తి బుషెల్స్‌లో | యకరా సగటు ఉత్పత్తి బుషెల్స్‌లో |
|---|---|---|---|---|---|
| 1. | 2. | 3. | 4, | 5. | 6, |
| 1 | 100 | 2.0 | 200 | 200-00 | 200 |
| 2 | 100 | 500 | 300 | 250-00 | 500 |
| 3 | 100 | 900 | 400 | 300-00 | 900 |
| 4 | 100 | 1,250 | 350 | 312-50 | 12.50 |
| 5 | 100 | 1,540 | 290 | 308-00 | 15.40 |
| 6 | 100 | 1,780 | 240 | 296-67 | 17-80 |
| 7 | 100 | 1,980 | 200 | 282-85 | 19.80 |
| 1. | 2. | 3. | 4. | 5. | 6. |
| 8 | 100 | 2,150 | 170 | 268.75 | 21.50 |
| 9 | 100 | 2,300 | 150 | 255.55 | 23.00 |
| 10 | 100 | 2,440 | 140 | 244.00 | 24.40 |
| 11 | 100 | 2,505 | 130 | 294.00 | 25.75 |
| 12 | 100 | 2,700 | 190 | 225.12 | 27.05 |
| 13 | 100 | 2,830 | 125 | 217.69 | 28.30 |
| 14 | 100 | 2,950 | 120 | 210.71 | 29.50 |
| 15 | 100 | 3,067 | 117 | 204.47 | 30.67 |
| 16 | 100 | 2,181 | 114 | 198.81 | 31.81 |
| 17 | 100 | 3,292 | 111 | 193.65 | 32.92 |
| 18 | 100 | 3,400 | 108 | 188.88 | 34.00 |

వందెకరాల పొలంలో నలుగుర్ని మించి పనిచేస్తే, తలసరి ఉత్పత్తి తగ్గిపోతుందనేది సుస్పష్టం. శ్రామికుల సంఖ్య పెరిగినకొద్దీ తలసరి ఉత్పత్తి తగ్గుతూంటుంది. అంతగా శ్రేష్ఠంగాని నేలనూ వ్యవసాయ పరికరాల ద్వారా తక్కువ సహాయాన్ని తాను ఎంచుకొంటానంటాడు. డాక్టర్ ఎల్మెర్ పెండెల్ వందెకరాలపై 18 మంది వ్యక్తులు స్వయం పోషకం కావలసినప్పుడు పనిముట్లు తలసరి ఉత్పత్తి నధికం చేయడంలో తేడాను తేలేవు. వ్యక్తికున్న పొలం పరిమితి తగ్గినకొద్దీ, వ్యవసాయ పనిముట్లను వాడుకొనే అవకాశం తగ్గిపోతూంటది,

చికాగో యూనివర్సిటీ ప్రెస్‌వారు 1937లో శ్రీ జాన్‌లాస్సింగ్‌బక్ రచించిన "చైనాలో భూవినియోగం" అనే పుస్తకాన్ని ప్రచురించారు. దానిలో చైనాలోని వ్యవసాయ క్షేత్రాలను గూర్చి విశేషంగా చర్చించబడింది.

## చైనా వ్యవసాయ క్షేత్రాలలో ఉత్పత్తి.

| వ్యవసాయ క్షేత్రం వర్గం | వందెకరాల పంట పొలాలకు సమానమైన మానవసంఖ్య | తలసరి మానవ సమానమైన పంటల యకరాలు. | తలసరి మనుష్య సమానతకు ఉత్పత్తి-బుషెల్స్‌లో | యకరా దిగుబడి బుషెల్స్‌లో |
|---|---|---|---|---|
| 1. | 2. | 3. | 4. | 5. |
| ఎ | 25.00 | 4.00 | 76.1 | 19.0 |
| బి | 31.25 | 3.2 | 62.0 | 19.4 |
| సి | 38.46 | 2.6 | 53.5 | 20.6 |
| డి | 47.62 | 2.1 | 43.1 | 20.5 |
| ఇ | 66.67 | 1.5 | 30.6 | 20.4 |



క్రమక్షీణోపాంత ప్రయోజనాలకు స్పష్టమైన గణాంక ప్రదర్శనగా దీన్ని తీసుకొనవచ్చు. యిది కూడా మన మరో పట్టిక మాదిరే చాలా వరకూ. కాకుంటే, జీవనాధార ఉనికిని, యకరా దిగుబడి తగ్గే స్థాయిలను కూడా యిది చూపిస్తుంది. అంతకు మినహా ఆ పట్టికలో తేడాలేదు. కమతం పరిమితి 2.6 యకరాలకు తగ్గితే, యకరా దిగుబడి ఎందుకు తగ్గిపోతుందో చెప్ప గలిగే సాంకేతిక కారణాలులేవు. తన పొలపు తక్కువ పరిమాణం యొక్క ప్రభావం రైతు మానసిక స్థితిపై పనిచేయడం వల్లగావచ్చు, బహుశః

పై ఫలితాలు దాదాపు ప్రపంచం యావత్తు వున్న వే. పెద్ద కమతాల కన్నా చిన్న కమతాలపై పెట్టిన పెట్టుబడికి యకరా దిగుబడి అధికంగా వుంటుంది. ఆ విధంగా, జన సాంద్రత హెచ్చుగా నుండి, మూలధనం కొరతగా నుండే భారతదేశం వంటిచోట, వందెకరాల ఏక కమతంపై కన్నా రెండున్నర యకరాలుండే 40 కమతాలను ఎంచుకొంటే జాతీయార్థికాభి వృద్ధికి, మూల ధన మూల్యం తక్కువకాగలదు.

చిన్న కమతాల కనుకూలమైన మరో రెండవ కారణంకూడా వున్నది. మన దేశం నిరుద్యోగ సమస్య నెదుర్కొంటున్నది. కనుక, మన జాతీయాభిరుచి వాంఛించేది. మనకున్న పరిస్థితుల్లో పరిమితి కారకమైన భూమినుండి గరిష్ఠ ఉత్పత్తిని సాధిస్తూ, పల్లె ప్రాంతాలవారికి హెచ్చు ఉద్యోగావకాశాలను కల్పించే వ్యవసాయ ఆర్థికవ్యవస్థ.

పెద్ద సంఖ్యలోనుండే కూలీలను పర్యవేక్షించడం, వారితో పని చేయించుకొనడం, యాజమాన్యం వహించడంలో గిట్టుబాటుగాక పోవడాన, భారీ కమతాలు భారీ యంత్రాలకై ఆకర్షితమవుతాయి. ఆ విధంగా కార్మిక శక్తిని త్రోసి వేస్తుంది. అదేచిన్న కమతాలైతే, యంత్రాల పనిని పరిమితం చేస్తాయి. ఆ విధంగా హెచ్చు కార్మికులకు ఉపాధి కలిగిస్తాయి. పెద్ద కమతా లెక్కువ శాతంగానున్న ప్రాంతాలు, దేశాల్లోకన్నా; చిన్న కమతాలు హెచ్చు శాతంలోనున్న ప్రాంతాల్లోనూ, దేశాల్లోనూ, ప్రతివంద యకరాల పొలంపైనా పని చేసే వ్యవసాయ కార్మికుల సంఖ్య అత్యధికం, ఉదాహరణకు జపాన్, తైవాన్, కొరియాలలో వరసగా సగటు వ్యవ

సాయ కమతాలు య 2.92, య. 3.14 య 5.12 అక్కడ ప్రతి వందెకరాల పొలం వరుసగా 87, 79, 81 మంది కార్మికులకు పని కల్పిస్తూన్నది. అదే అమెరికా, మెక్సికో, బ్రెజిల్‌లో నయితే వరసగా య. 305.93, య. 178.95గా ఉన్నాయి. కమతాలు వాటిలో కేవలం 11.2, 17 మందికి మాత్రమే పని చూపగలుగుతున్నాయి, ప్రతి వందెకరాలు. [ఎఫ్.ఎ.ఓ. వార్షిక ఉత్పత్తి పుస్తకాలు 1966,1968,]

కడపటికి, దున్నే వ్యవసాయ కార్మికుడే, ఆ పొలం సొంతదారుగా నున్న చిన్న కమతాలపై ఆధారపడ్డ వ్యవసాయం, ప్రజాస్వామ్య పరిపుష్టికి, మనుగడకు దోహదకారి కాగలదు. సాంఘిక, రాజకీయ రంగాల్లో ఉత్తరాపేక్ష లేకుండా స్వాతంత్ర్యజీవులను సృష్టిస్తుంది. మార్పునకు సాధ్యమైన వ్యక్తిత్వం గలవాడు రైతు. ఒక జత ఎడ్లతో లేక చిన్న యంత్రంతో వేరొకర్ని ఆదేశించ వలసిన అవసరం, మరొకరి అజ్ఞలను శిరసావహించ వలసిన ఆవశ్యకతలేకుండా అన్ని ఋతువుల్లోనూ, అన్ని కాలాల్లోనూ కూడా ప్రకృతి వడిలో ఒంటరిగా తన వృత్తిని కొనసాగించుకొనగలడు. అందువల్లనే, ఎక్కడైనా ఏ తరగతిలోనైనా ఒక్క రైతు వర్గమేఏ విధమైన రహస్యాలు, అరమరికలూ లేకుండా వాస్తవ ప్రజాస్వామ్య పంథానుండ గతిగేది. పైగా కుటుంబ పరిమితి క్షేత్రాలు, రైతుస్వామ్య పద్ధతులు దీన్ని పరిపుష్టి పర్చగలవు. రైతుకు భూమిపై భద్రతుండాలి. అంతేగాని, దాని పై అనిశ్చిత పరిస్థితి పనికిరాదు.

కనుక రైతు స్వామ్యం అధిక సంపదనుత్పత్తి చేయడం, ఉపాధి అవకాశాలను పెంపొందించడం, ఆదాయాల మధ్య అంతరాలను తొలగించడంతో పాటుగా ప్రజాస్వామ్య పరిరక్షణకు మౌలికమైన ప్రాతిపదికగా రుజూపర్చుకొనగలదు. ప్రజాస్వామ్యం ఫలప్రదంగా పనిచేయాలంటే, కర్షకునికి కార్మికునికి స్వేచ్ఛ ప్రాథమికవసరం. ఆ కార్మికుడుగాని కర్షకుడుగాని పని చేసే సంస్థ పరిమాణాన్ని బట్టి, యిది విపర్యాస నియమంలో నుంటుంది.

ఆ విధంగా భూస్వామ్య లేక రైతుస్వామ్య వ్యవసాయ విధానం- మనం వాంఛించే సమాజాభివృద్ధికి, అది ప్రజాస్వామ్యానికైనా లేక



నియంతృత్వానికైనా ఆధార ద్రవ్యం అయినా భారీ కమతాల ప్రయోజనాలను గూర్చి మార్క్సిస్టు సాహిత్యం సంగ్రహంగా చెప్పినదాని ముట్టడిలో పడిపోయిన మన దేశంలోని కమ్యూనిస్టులు, వారి సహపథికులు, పల్లెలను గూర్చి రైతాంగాన్ని గూర్చి వారికున్న పరిమితమైన పరిజ్ఞానంతో, భూసంస్కరణలను, సహకార వ్యవసాయంతో సమానం చేస్తుంటారు, తరచుగా. సహకార వ్యవసాయమంటే రైతులు తమ వ్యక్తిగత కమతాలను ఒక భారీ కమతం ఏర్పర్చడానికి కలుపుకొని దాన్నివారందరూ, ఉమ్మడిగా వ్యవసాయం చేయడం. అటువంటి కమతాలపై వ్యవసాయానికి భారీ యంత్ర సామగ్రి తప్పనిసరి. పై "రైతాంగశ్రేయోభిలాషులు" వారితోపాటు దేశంకూడా భారీ యంత్రాలను వాడినంతనే ఏదో తెలియని నిగూఢ, రహస్య మార్గాల ద్వారా యకరా దిగుబడి పెరుగుతుందని విశ్వశిస్తూ, దానిపై రవ్వంత ఆలోచన,చర్చకుకూడా తావీయరు. కనుక, వ్యవసాయోపకార యంత్రాలను, వాటి వినియోగాన్ని ఉన్న కమతాల పరిమితి కనుగుణంగా మార్చడానికి మారుగా, కమతాల పరిమితిని భారీ యంత్రాల వినియోగాని కనువుగా మార్చడానికి నిర్ణయించారు, యితర పెక్కు దేశాల్లో మాదిరే, భారత దేశంలోకూడా. వ్యవసాయకమతాలు చిన్నవి గనుక, సమిష్టి వ్యవసాయ క్షేత్రాల రూపంలో భారీకమతాలను సృష్టించి వాని పై భారీ యంత్రాలను వాడ నిశ్చయించారు.

కేవలం భారీ యంత్రాలే వ్యవసాయోత్పత్తిని పెంచగలిగితే, ప్రధానంగా భారీ యంత్రాలనుపయోగించి వ్యవసాయం చేసే అమెరికా, సోవియట్ రష్యాలలో కేవలం చిన్న-చిన్న యంత్రాల ద్వారా వ్యవసాయం సాగించే పశ్చిమ ఐరోపా, జపాన్‌లలో కన్నా యకరా దిగుబడి అత్యధికంగా నుండవలసింది. కానీ ఈ క్రింది పట్టిక దానికి విరుద్ధంగా ఫలితాలను చూపుతూన్నది మనకు. ఈ దేశాలన్నింటిలోనూ, జపాన్‌లో వ్యవస్సాయ కుటుంబపు సగటు భూమి అత్యల్పం. సుమారు 3 యకరాలు మాత్రమే. అయినప్పటికి జపాన్‌లో యకరా దిగుబడి యునైటెడ్ కింగ్‌డం కన్నా నాలుగు రెట్లు హెచ్చు. అమెరికాలో కన్నాపదిరెట్లధికం, అదే సోవియట్ రష్యాతో పోలిస్తే పదహారు రెట్లు ఎక్కువ. ఫ్రాన్సు.

యునైటెడ్ కింగ్‌డం, అమెరికాలలో తలసరి కర్షకోత్పత్తి, జపాన్‌లో కన్నా అనేక రెట్లధికమనేది అసందర్భం. యాంత్రిక వ్యవసాయం నిర్ణీత కర్షకశక్తికి పేర్కొన్న దగ్గంత దిగుబడిని పెంచుతుంది. గానీ అది నిర్ణీత భూ పరిమితిపై దిగుబడిని పెంచలేదు. ముఖ్యంగా యిదే భారత దేశానికొవలసింది, మిగిలిన వాటన్నింటికన్నాకూడా.

1965లో వ్యవసాయోత్పత్తుల్లో తారతమ్య సమం.

| దేశం. | వ్యవసాయానికి కలిసినఖచ్చితమైన అదనపు విలువ మిలియన్లు అమెరికాధరలలో | వ్యవసాయంలోనున్న వారికి కలసిన ఖచ్చిత తలసరి అదనపు విలువ | వ్యవసాయం లోనున్న మగవాడికి కలిసిన ఖచ్చితమైన తలసరి అదనపు విలువ. | హెక్టారుకు కలిసిన ఖచ్చిత విలువ. |
|---|---|---|---|---|
| 1. | 2. | 3. | 4. | 5. |
| ఫ్రాన్స్ | 5,000 | 1,573 | 2,334 | 154 |
| జర్మనీ | 2,482 | 837 | 1,321 | 160 |
| ఇటలీ | 4,297 | 867 | 1,268 | 203 |
| జపాన్ | 5,468 | 451 | 849 | 523 |
| బ్రిటన్ | 2,849 | 3,223 | 3,686 | 132 |
| అమెరికా | 23,587 | 5,429 | 6,678 | 50 |

ఆధారం: ఏన్‌గస్ మాడ్డిసన్– జపాన్, రష్యాలలో ఆర్థిక ప్రగతి

జార్జి ఎల్లెన్ అండ్ అన్విన్ లిమిటెడ్, లండన్–1969 పేజీ–65.



వ్యవసాయోత్పత్తి జీవ సంబంధ కార్యకలాపం. వ్యవసాయానికి కాల మాన ఆర్థిక సూత్రాలు లేవు. చిన్న కమతం లోనైనా పెద్ద కమతం లోనైనా చెట్ల, మొక్కలు పెరగడానికొకే స్థలవైశాల్యం అవసరం. పరిపక్వంకావడానికొకే కాలం పడుతుంది. కేవలం భారీ కమతాల్లోనే ఉపయోగించడానికవకాశముండి, చిన్న కమతాల్లో పనికిరాని సాంకేతిక పద్ధతులుండవు. కనుక భూకమతాల పరిమితి పెంచడం ద్వారా, వ్యవసాయోత్పత్తులను పెంచడం సాధ్యపడదు, కొన్ని, కొన్ని పారిశ్రామిక రంగాల్లో మాదిరి పై. పెద్ద ఉమ్మడి వ్యవసాయంలో రైతుల ప్రేరకములు బలహీనపడడాన ఉత్పత్తి తగ్గిపోతుంది.

ఒక తల్లి కడుపున పుట్టిన సహోదరులే, కుటుంబపెద్ద చనిపోతేనో లేక యితరేతర కారణాలవల్ల తొలగిపోయిన తర్వాత, సహజంగా వేరుపడతారు. అది మానవ స్వభావం. ఈ పరిస్థితుల్లో మానవ స్వభావం మారకుండా, సాధారణ గృహస్తు ఉన్నట్టుండి, అమాంతంగా, అప్పటి వరకూ తన జీవితానికి పరాయివారైన వందలాది తన గ్రామస్థుల లేక తన యిరుగు-పొరుగునున్న వారి శ్రేయస్సునూ, అభిరుచినీ తన సొంత శ్రేయస్సుగానూ, అభిరుచిగానూ గుర్తించగలడనుకొనడం, కేవలం, భ్రమ మాత్రమేగాని వేరుగాదు. సహకార వ్యవసాయమనేది, విచక్షణా రహితంగా దీర్ఘ కాల సంబంధ బాంధవ్యాలు లేని వారిని, వివిధ సాంఘిక, సమాజిక స్థాయిల్లోని వారిని, హిందువులను,మహమ్మదీయులను, బ్రాహ్మణులను, హరిజనులను, భూస్వాములను, కౌలుదార్లను,శ్రామికులను, వ్యవసాయేతరులను, యావన్మందినీ ఒకేగాటిక్రిందకు తీసుకొస్తుంది. మానవుడు తన సొంత శ్రేయస్సును ప్రతి యితర మానవుని శ్రేయస్సుతోనూ చూసుకొనగలిగినంత ఉన్నత స్థాయికి చేరుకొన్నప్పుడతడింకెంత మాత్రం గృహస్థుగా మిగలడు. ఆనాటినుండే కుటుంబ బంధనాలు, మతం, దేశం, భాషలనేవి అతని దృష్టిలో అర్థరహితాలయిపోతాయి. అటువంటి ఆదర్శ పరిస్థితుల్లో అసలు ప్రణాళికలే అనవసరం. ఆర్థిక సిద్ధాంతాలుఅసందర్భం

కాగలవు. వాస్తవానికి ప్రభుత్వమే ఒక ప్రియమైన విలాసం కాగలదు. తల్లి స్వార్థపరురాలు కావడంవల్లనే, తన బిడ్డను పాలిచ్చి పెంచగలిగేది తన ప్రతిబింబాన్ని బిడ్డలో వీక్షిస్తుంది గనుకనే. తన సొంత బిడ్డమాదిరే తన గ్రామంలోని ప్రతి ఒక్క బిడ్డా ఈ సువిశాల ప్రపంచంలోని బిడ్డలందరూ, ఆ తల్లి దృష్టిలో సమాన స్థాయిలోనుంటే ఆమె యిక సన్యాసినిగా మారిపోవచ్చు. సహస్రవత్సర కాల పరిమితి హక్కును, మన జీవితకాలంలోనే సాధించాలనే ఉత్సాహంలో, మానవుడు పూర్తిగా సంయుక్తికమైన జీవికాదనే విషయాన్ని విస్మరించగూడదు. మానవుడు మనస్సు కన్నా, హృదయంతో హెచ్చుగా వర్తింపబడతాడు. మన ముత్తాతల రోజుల్లోకన్నా, నేడు మనస్సు భౌతిక అంతరాలను సంకుచిత పరచి, ప్రపంచాన్ని చిన్న ప్రదేశంగా చేసింది. మనస్సు, సాధించిన ఈ అభివృద్ధినింకా హృదయం సాధించలేదు. ఎప్పటికైనా దీన్నిసాధించగలదా? అనేది కూడా పెద్ద అనుమానమే. సాంకేతిక ప్రగతి లేకబహిః ప్రపంచంలో క్రమ బద్ధంచేయబడ్డ ప్రగతి మానవుని అంతః ప్రపంచాన్ని క్రమబద్ధం చేయలేకపోయింది. అది లేకుండా భారీ ఆర్థిక సంస్థలు సాఫీగా సఫలంగా నడవడం సాధ్యంగాదు. మహాభారత కాలంనాటి రోజుల్లో మాదిరే మానవుడు స్వార్థం, దురాశ, గర్వం, ఈర్ష్య, అసూయలతో నున్నాడు. నిజానికి యిదివరకెప్పటికంటే హెచ్చు స్థాయిలో, గూడు కట్టుకున్నాయిప్పుడు.

## కమతం యొక్క అభిలషణీయ పరిమాణం.

ఒక వ్యక్తికి ఎంత పొలం వుండనివ్వాలి లేకఎంతవిస్తీర్ణంలోసంతరించియున్న చిన్న కమతాలుండదగుననే ప్రశ్న ఉదయిస్తుంది. కేవలం సిద్ధాంత దృష్ట్యా చూచినా లేక న్యాయ దృష్ట్యా చూసినా, ఏదేశంలోనైనా



భూస్వామ్యం లేక పంపిణీ అనేవి సిద్ధాంత ప్రాతిపదికపై జరగాలి. ఆ దేశపు ప్రత్యేక వ్యవసాయ పద్ధతుల్లో ఏ ఒక్కరూ కూడా సగటు మానవుని లేక కార్మికుడుని, పర్యవేక్షణ లేక యాజమాన్య శక్తికి, పరిధికి మించి పొలాన్నుంచుకొననీయకూడదు. ఎంత శ్రమ శక్తిధార పోసినా, యకరా దిగుబడి పెరగడానికవకాశం లేని చిన్న కమతాలను ఏ ఒక్కరూ కూడా, కలిగి వుండకూడదు. మరోమాటలో చెప్పాలంటే, గరిష్ఠ భూపరిమితి ఒక కర్షకుని శ్రమశక్తికి లేక ఒక వ్యక్తి శ్రమశక్తి అనువునకు లోబడిన పరిధిలోనుండాలి. కనిష్ట భూపరిమితి, నిర్ణీత భూపరిమాణపు ఉత్పత్తి శక్తి అనువునకు లోబడివుండాలి. ముందు పేజీల్లో యివ్వబడ్డ గణాంక శాస్త్ర వివరాలు రూపొందించడానికి యంత్ర పరికరాల సహాయం లేకుండా, మానవ, పశుశ్రమలపై ఆధారపడి వ్యవసాయం చేసే పద్ధతిని పరిగణనలోనికి తీసుకొనడం జరిగింది. మనదేశంలో, ఎంచుకొనవలసిన వ్యవసాయ పద్ధతిఒక్కటే. ఏమంటె ఉన్న పొలంలోనే పనిచేసే వారి సంఖ్య పెరిగిన కొద్దీ యకరా దిగుబడి పెరుగుతూంటుంది, తలసరి భూపరిమాణం తగ్గుతూండడాన. పెద్ద పెద్ద అంగలేసుకొంటూ తలసరి ఉత్పత్తి కూడా పెరుగుతూ పోతుంది. అయితే యిదెంత వరకూ? తలసరి పొలం పరిమాణం య॥ 33.3 నుండి య॥ 25. మధ్య దశకు చేరుకొనేంత వరకూ. ఖచ్చితంగా చెప్పాలంటే య॥.27.5 విస్తీర్ణాన్ని చేరుకొనేంత వరకూ. ఈదశలో క్రమక్షీణోపాంత ప్రయోజన సూత్రం, తలసరి దిగుబడిపై రంగప్రవేశం చేయడం, ఆమీదట తలసరి దిగుబడి పడిపోవడం మొదలవుతుంది, భూ విస్తీర్ణం తగ్గుతూన్న కొద్దీ. అయితే యకరా దిగుబడి మాత్రం పెరుగుతూనే పోతుంది, తలసరి భూ విస్తీర్ణం య॥.2.6 నుండి య॥ 2.1 మధ్య కొచ్చేంత వరకూ ఖచ్చితంగా చెప్పాలంటే యిది య॥ 2.5. కనుక ఒక వ్యక్తికి 27.5 యకరాలను మించిపొలం వుంటే, తగినంత కర్షకశక్తి లభ్యం కాకపోవడాన, ఆ భూమి పూర్తి వినియోగానికి రాదు. అదే మాదిరి 2.5 యకరాలకు లోపుంటే ఆ కర్షకుని శ్రమశక్తి పూర్తి వినియోగానికిరాదు, తగినంత భూమిలేకపోవడాన. ఈ రెండు పరిమితులమధ్య ఎంత ఎక్కువ పొలముంటె, ఆ వ్యక్తికంత

లాభదాయకం, అతనికి కలిసిన ప్రతి ఒక్క యకరం, తన మొత్తం ఉత్పత్తిని పెంచుతుంది గనుక, ఈ పరిమితుల మధ్య వ్యక్తికి ఎంత తక్కువ పొలముంటే,దేశానికంత మంచిది, అతని స్వాధీనం నుండి ఒక్కో యకరం తగ్గించిన కొద్దీ మొత్తం జాతీయోత్పత్తి పెరుగుతూ పోతుంది గనుక.

కనుక, మన దేశంలో భూమి పరిమితి కారకం, కర్షక శక్తి పరి పరిమితి కారకం గాదు.మామూలుగా పనిచేసే వారిద్దరున్న కుటుంబానికి దేశంలో ఈ నాడు 7 యకరాలున్నది. కేవలం. మన జనాభా పెరుగుదల సంవత్సరానికి సుమారు 2.5 శాతమున్నది. పారిశ్రామికీ కరణ లేక వ్యవ సాయేతరరంగాభివృద్ధి న త్తనడక నడుస్తున్నది. దీనితో వ్యవసాయ జనాభాలో భూమి, మానవుల దామాషా తగ్గుతూన్నది, పెరగవలసింది పోయి. ఈ పరిస్థితుల్లో ప్రజానీకం శ్రేయస్సు దృష్ట్యా—

అ] ప్రస్తుత భూస్వామ్యానికి పరిమితు లేర్పర్చాలి. ఆ పరిమితి వయస్సులో నున్న కాయకష్టం చేయగలవానికి [భార్య, మైనరు బిడ్డలతో కలుపుకొని] 27.5 యకరాలుగా నుండాలి. ఆ రకంగా మిగిలిన పొలాన్ని భూమి లేని పేదలకు లేక 2.5 యకరాల లోపునున్న వారికి పంచి పెట్టాలి.

ఆ] - కనిష్ట భూపరిమితి 2.5 యకరాలుగా నిర్ణయించాలి. శ్రామికుని కనిష్ట తలసరి భూ పరిమితి 2.5 యకరాల కన్నా తగ్గనీయరాదు. ఆచిన్న, కమతాలను బదలాయించడం, పంచుకొనడాలను చట్టరీత్యా నిషేధించాలి.

ఇ] భవిష్యత్తులో భూమిని సంపాదించడాన్ని క్రమబద్ధం చేయాలి. అప్పటి కతనికున్న పొలం; ఉత్తరోత్తరా వచ్చి కలిసేదానితో కూడి మొత్తం ఓ ప్రత్యేక స్థాయిని, పరిమితిని మించరాదు. ఆ పరిమితి కనిష్ట గరిష్ట భూపరిమితుల మధ్య నుండేట్లుగా నిర్ణయించాలి.

కనిష్ట–గరిష్ట భూ పరిమితులు రెండూ కూడా ఆయా ప్రాంతాల్లో నున్న పరిస్థితులను బట్టి మారుతూండవచ్చు. వ్యవసాయ జనాభా, భూమి– మానవుల దామాషా, భూమి గుణం, నేల ఉత్పాదిత శక్తి వంటి వాటి ప్రకారం, ఉదాహరణకు ఇసుక నేలల్లో ఈ గరిష్ఠ, కనిష్ఠ భూపరిమాణం



వరుసగా 25, 5 యకరాలుగా నుంచవచ్చు. అదే నీటి పారుదల సౌకర్యా లున్న, శ్రేష్టమైన నేల కయితే దీన్ని 12.5, 5 యకరాలకు తగ్గించ వచ్చు.

## భూమి పునఃపంపకం

తొలగించ నవకాశం లేని పొలం దానిమీద ఆధారపడి జీవించే వారి కొక భద్రత నిచ్చినట్లు భావన కలుగజేస్తుంది. మరే యితర మార్గం కూడా ఆ విధమైన సంతృప్తి నివ్వలేదు. మానవుడ్ని భూమి ఏనాడూ వశీకరణం నుండి విముక్తుడ్ని చెయ్యదు. భావికాలం సమృద్ధిగా నుండగలదనే ఆశ సదా మిగులుతూనే యుంటుంది; కానీ అది అరుదుగా గాని వాస్తవ రూపం దాల్చదు. కనుక భూస్వామ్య హక్కులను గూర్చిన పెనుగులాట కన్న, దేశంలో సందడే హెచ్చుగా సాగుతున్న సంగతిని అర్థం చేసుకొనవచ్చు.

ప్రత్యక్షంగా భూమ్మీద ఆధారపడి బ్రతికే 67.4 శాతం పురుష పనివారిలో, 43.6 శాతం మంది భూస్వామ్యపు హక్కుల ననుభవించే వ్యవసాయదార్లు. మిగతా 21.05శాతం భూమ్మీదహక్కులూ, స్వామ్యాలు లేని వ్యవసాయ కార్మికులు.

వ్యవసాయదార్ల భూవిస్తీర్ణంలో, వారిలో వారికున్న వ్యత్యాసా లను గూర్చి, పాఠకునికి భారత ప్రభుత్వం వారి 1970–'71, వ్యవసాయ గణాంక సంఖ్యాక లెక్కలను చూపవచ్చు. వ్యవసాయదార్లలో 50.6శాతం మందికి మొత్తం భూమిలో 9.00 శాతం మాత్రమే చెంది వున్నది, 1970–'71లో. కేవలం 3 9 శాతం వ్యవసాయదార్లకు మొత్తం భూమిలో 60 9 శాతం చెందియున్నది.

చిన్న చిన్న వ్యవసాయ కమతాల కనుకూలంగా, ముందు పేజీల్లో మనం చెప్పుకొన్న రెండు వాదాలనూ, నొక్కి చెబుతూ వ్యవసాయం, మరియు భూ సంస్కరణల కమీషనర్, సంయుక్త కార్యదర్శియైన

శ్రీ పి. యస్. అప్పు ఏప్రిల్ 1974లో పెద్ద కమతాల పరిమితిపై భారత ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో—

వ్యవసాయ భూములపై తక్కువ స్థాయిలో పరిమితులను నిర్ణయిస్తే, జనాభా ఒత్తిడి అధికంగానుండి. ఉత్పాదిక ఉద్యోగావకాశాలు తగినంతగా లేని భారతదేశం వంటి దేశాల్లో మొత్తం వ్యవసాయోత్పత్తు లధికమై, తద్వారా మానవశక్తిని పూర్తి వినియోగానికి తెచ్చుకొనే అవకాశ మున్నదనే అభిప్రాయమొకటుంది. ఈ రెండు ఫలితాలకు, వారిచ్చే వివరణ, పెద్ద భూస్వాములు సాధారణంగా కూలీలపై ఆధార పడతారు గనుక, కట్టకడపటి కర్షక శక్తి యూనిట్‌వల్ల వనగూడే ఉత్పత్తి, కూలి రేటుకన్నా కొద్దిపాటి హెచ్చుగా నుండేంతవరకే కూలీలను వినియోగిస్తారని. చిన్న కమతాల్లో సాధారణంగా కుటుంబ సభ్యుల శ్రమశక్తిపై నాధారపడే వ్యవసాయం సాగించబడుతుంది కనుక, అటువంటి ఆలోచన కంతగా అవకాశ ముండదని. యితరేతర ఉద్యోగావకాశాల్లేవు గనుక యూనిట్ కర్షక శక్తి వల్ల పెరిగిన ఉత్పత్తికి, కూలిరేటు సమానంగా నున్నా సరే, ఆ దశను దాటి గూడా హెచ్చు శ్రమశక్తిని వ్యవసాయానికి వినియోగిస్తారు. నిజానికి, అధికోత్పత్తనే ఆశాకిరణం, ఏమాత్రంగానైనా కనుపిస్తున్నంత కాలం, అదనపు కుటుంబ కర్షక శక్తిని వ్యవసాయానికై వెచ్చిస్తూనే వుంటారు. ఆ రకంగా చిన్నకమతాలు, తీవ్ర సాంద్ర వ్యవసాయ పద్ధతుల నవలంచించడాన, మొత్తం మీద హెచ్చు దిగుబడినిస్తాయి. దానితో పాటుగా మానవకృషి శక్తిని సంపూర్ణంగా వినియోగించుకొనడం జరుగుతుంది.

ఆర్థిక, ప్రగతి మరియూ సాంఘిక వ్యవసాయం లేక హెచ్చు ఆర్థిక, సమానతలనబడే రెండు లక్ష్యాలకు మధ్య వైరుధ్యమున్నదని తరచుగా చేసే ఊహాగానాల కాధారంలేదు. కనీసం వ్యవసాయ రంగంలో వీటికి వైరుధ్యం లేదు సరికదా, పరస్పర పొందికతో నుంటాయి. భూ పంపిణీలో హెచ్చు సమానత్వం, గ్రామీణ ప్రాంతాల హెచ్చు ఆర్థిక ప్రగతికి త్రోవ తీయగలదు.

కేరళ, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్‌లతో పాటుగా, బీహార్



లోనూ ఇటీవలనే తమిళ్నాడులో కూడా కమ్యూనిజం తలెత్తింది. క్రింది పట్టికలో రుజువయినట్లుగా ఈ రాష్ట్రాల్లో వ్యవసాయదార్లతో పోలిస్తే వ్యవసాయ కార్మికుల సంఖ్య అధికంగా నుండడం, ఈ పరిస్థితిని కొంతవరకైనా విశదపర్చగలదు. కనుక భూమిలేనివారు, భూమిని పంపిణీ చేయాలనే డిమాండు లేవదీశారు. రాజకీయ నాయకత్వం దాన్ని యుక్తంగా ఆమోదించింది.

| రాష్ట్రాలు | శాతము |
|---|---|
| ఆంధ్రప్రదేశ్ | 72.98 |
| అస్సాం | 16. 5 |
| బీహార్ | 69.82 |
| గుజరాత్ | 33.67 |
| హర్యానా | 31.62 |
| కేరళ | 113.65 |
| మధ్యప్రదేశ్ | 33.82 |
| మహారాష్ట్ర | 59.49 |
| మైసూర్ | 46.18 |
| ఒరిస్సా | 47.52 |
| పంజాబ్ | 46. 3 |
| రాజస్థాన్ | 11.55 |
| తమిళనాడు | 69.33 |
| ఉత్తరప్రదేశ్ | 28.64 |
| పశ్చిమ బెంగాల్ | 73.00 |

ఆధారం: 1971 జనాభా లెక్కల అనుబంధం పేపరు_1

1970_71 భారత ప్రభుత్వ వ్యవసాయ గణాంక సంఖ్యా వివరాలను బట్టి గరిష్ట భూ పరిమితి పది హెక్టార్లు లేక పాతిక యకరాలుగా నిర్ణయిస్తే, 8.67 మిలియన్ హెక్టార్లు లేక 21.675 మిలియన్ యకరాల

భూమి 1970–71లోనే మిగులు తేలింది. అది కూడా దీన్లో వ్యవసాయానికి లాయకీగాని నిరుపయోగ భూమిగా, పెద్ద కమతాల్లో కలపబడిన పది శాతం తరుగుగా తీసి వేయగా, సమిష్టి యాజమాన్యం పేరున సగం కమతాలు దీనినుండి తప్పించుకోగా మిగిలింది మాత్రమే. యింత పెద్ద ఎత్తున సందడి చేసినా, మొసలి కన్నీరు కార్చినా, వాస్తవానికి కొన్ని లక్షల యకరాలు మాత్రమే, మిగులు భూమి రానున్నది.

1976 జూలై 9నాటికున్న అధికార అంకెల ప్రకారం 43,97,500 యకరాల మిగులు భూముండగలదని అంచనా వేసారు. కానీ, కేవలం 20,25,600 యకరాల భూమిని, మిగులుగా ప్రకటించారు. దాన్లో 10 22,000 యకరాలు మాత్రం స్వాధీనపర్చు కొన్నారు, దొరతనం వారు. దీన్లో 6,74,500 యకరాలను మాత్రం 3,54,000 మందికి పంచారు. వారిలో 1 62,000 మంది షెడ్యూల్డు కులాల, తెగల వారికి 1,97,900 యకరాల భూమి లభించింది, మొత్తంమీద.

కార్యక్రమ వినియోగం, సాధ్యత విషయతెలా వున్నా, పాలక పక్ష అధికార వ్యవస్థలో, దీని అసమర్థత కలిసి పోయింది, శ్రీ ఊల్ఫ్‌లాడ్జిన్‌స్కీ, ప్రణాళికా సంఘం వారి నివేదికలో–

"భూ సంస్కరణల అంశంలో కల్లా, ఏ మాత్రం వివాదం కాని నిజమొకటున్నది. కాంగ్రెసు పార్టీకి కేంద్ర రాష్ట్ర, స్థాయిల్లో బడా భూస్వాములు, ధనిక స్వాములు, అత్యంత ఆంతరంగిక సన్నిహితులు. ఎన్నికల సందర్భంలో నయితే, ఈ సాన్నిహిత్యం మరింత ఎక్కువ. ఈ పరిమితుల పరిధుల్లో పడేది కొద్ది మందేనయినా, స్థానిక రాజకీయాలను, స్థానాలనూ అదుపు చేయగల పలుకుబడిని చెలాయిస్తుంటారు వారు.... ఓటు బ్యాంకులేవింకా ఈనాటికీ వారి ఆధీనంలోనే యున్నాయి. ఈ సందర్భంలో పంజాబ్ పరిస్థితే ఓ ప్రముఖమైన ఉదాహరణ. పంజాబ్ శాసన సభ్యుల్లోని 64మందిలో 45మంది పెద్ద భూస్వాములే. అదే హర్యానాలోనయితే 52మందిలో 30మంది ఆ తరగతికి చెందినవారే. మధ్యప్రదేశ్‌లోని 220మంది కాంగ్రెసు పార్టీ శాసన సభ్యుల్లో, 16మందికి ప్రకటించబడ్డ పరిమితికన్నా హెచ్చు భూమున్నది. మిగతా రాష్ట్రాల్లో



కూడా, దాదాపు యిదే కథనం."

1972లో భూ సంస్కరణల కమీషనర్ శ్రీ పి. యస్. అప్పు అధ్యక్షతన గడిచిన ప్రణాళికా కాలంలో భూ సంస్కరణల అనుభవాలపై గుణ దోష వివేచకమైన పరిశీలన జరిపారు. ఆ విచారణా నివేదికలో అవశ్యమైన రాజకీయేచ్ఛ లేనిదే భూసంస్కరణల్లో ప్రగతి పూజ్యంగానే వుంటుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. [ఈ నివేదిక 1973 మార్చి నాటిది]

పల్లెల్లోని పేదల, గ్రామీణ ప్రాంతాల్లో భూమిలేని వారి సమస్యలకు పరిష్కార మార్గం, భూ సంస్కరణలను ప్రవేశ పెట్టడం ఒక్కటే నని కాంగ్రెసు నాయకత్వం, 1950 నుండి చాటింపు వేసి చెబుతూండడాన, పెద్ద రైతులు వారి జాగ్రత్తలో వారుండేట్లు చేసింది.

మిగులు భూముల్లో హెచ్చు భాగం ప్రతిఫలానికి పనులకు దఖలు పర్చడమో లేక కల్పితమైన పేర్లపైన వారి బంధువులకు, బదలాయింపులు జరపడమో పూర్తి చేసివేసారు, భూ సంస్కరణల చట్టాలొచ్చి, అవి అమలులోనికొచ్చే లోపుగానే.

ఏది ఏమైనా, భూ సంస్కరణలను ప్రవేశపెట్టడం ద్వారా వనగూడిన మిగులు భూమి, హరిజనుల, భూమిలేని, ఉపాంత వ్యవసాయదారుల సమస్యలను పరిష్కరించడం ద్వారా, గ్రామీణ సమాజంలోని పేదరికాన్ని గ్రహించదగ్గ స్థాయిలో ఏ మాత్రమైనా తొలగించ గలదన్న ఆశ, భ్రాంతి మాత్రంగానే మిగిలిపోయింది. భూ పరిమితిని ఎంత తక్కువగా నిర్ణయించినా, పొలంతో పని, అవసరం వున్న వారందరికి గానీ లేక వారిలో విశేష సంఖ్యకైనా పంచడానికి సరిపోనంత, తక్కువ మొత్తం పొలం చిక్కుతుంది.

కట్టకడపటికి మన వ్యవసాయ కార్మికుల ఆర్థిక సమస్యలకే గాక, దేశంలోని తదితర కోట్లాది పేదజనం, లేక నిరుద్యోగుల లేక పాక్షికోద్యోగుల, సమస్యల పరిష్కారం వ్యవసాయేతర వనర్లు పెంపొందించడంపై ఆధారపడుతుంది. తిరిగది వ్యవసాయోత్పత్తులను పెంచడం,

జాతీయ మనస్తత్వంలో మార్పు తేవడంపై మాత్రమే ఆధారపడి వుంటుంది. భూమి పునః పంపిణీ వల్ల సమస్యలు పరిష్కారం కాగలవనే అనుమానపు ముట్టడివల్ల ప్రయోజనం శూన్యం. కాకుంటే కొంత కాలం ఈ మిషతో గడపవచ్చు. కనుక మన మనస్సు పరధ్యానంగా దానిపైన ఇంకే మాత్రం లగ్నం చేయకుండా సమస్యల వాస్తవ పరిష్కారాలపై కేంద్రీకరించాలి.

ప్రస్తుత మిక జనతాపార్టీ, జనతా ప్రభుత్వం యావన్మంది నిరుద్యోగులు, వ్యవసాయ కార్మికులు, చిన్న రైతులు, మొదలగు పాక్షికోద్యోగులు, విద్యావంతులైన నిరుద్యోగులూ-మొత్తంగా కుటీరపరిశ్రమలు, లఘు పరిశ్రమలు తదితర చిన్న వ్యవసాయేతర సంస్థల వైపుకు ఆకర్షింపబడే పరిస్థితులను సృష్టించాలి. యిది వినా ప్రస్తుత రుగ్మతకు మరొక పరిష్కార మార్గం లేదు, నిశ్చయంగా.

## కమతాలు-సహకార సేవా సంస్థల మధ్య అనుసంధానం

సహకార వ్యవసాయం లేక తదితర ఉమ్మడి వ్యవసాయ విధానాలన్నింటినీ త్రోసివేసి నాక, వ్యవసాయ రంగంలో మనకు మిగిలి వున్న ఏర్పాట్లలో, భూకమతాలను బలపర్చడం, పటిష్టపర్చడం మాత్రమే. దీన్ని పరిశీలించవలసిన అవసరమున్నది. ఆచరణలో పెట్టవలసిన ఆవశ్యకతున్నది. మనమిక్కడ వివరాల్లోకి పోవలసిన అవసరం లేదు. దీన్ని పరిచయం చేస్తున్నామనే సంశయం, భయం లేకుండా, చిందర వందరగా చెదిరిపోయిన, భూ కమతాలను పటిష్టం చేయడం వల్ల-ఉత్పత్తికారకాలు మూడు-పొలం, కర్షక శక్తి, మూల ధనం, సమర్థవంతంగా వినియోగింపబడతాయి.



భూ కమతాలను పటిష్ట పర్చడం, అవి చెల్లాచెదురుగా నున్న సమస్యనొక్కదాన్నే పరిష్కరించగలదు గనుక, అది ఉపాంత కమతాలకు లేక ఆర్థికంగా మనజాలని కమతాల సమస్యలను పరిష్కరించలేదనడం సమాధానం కాజాలదు. వ్యవసాయేతర వృత్తులు, ఉద్యోగాలు కొరవడడాన కాలం గడుస్తున్న కొద్దీ, ఆర్థికంగా లాయకీ గాని కమతాలు, సగటు కుటుంబానికి పని చూపలేక పోతున్నాయి. తిండి-గుడ్డ అందించలేక పోతున్నాయి. ఆ చిన్న కమతాలు సంఖ్యలో మరింతగా పెరుగుతున్నాయి.

మనం ముందుగానే పేర్కొన్నట్లుగా, రైతు స్వామ్యాన్ని, ఉమ్మడి వ్యవసాయ విధానానికి మార్చడ మనేది ఒక సమాజ పరమైన మార్పు. దీన్ని ప్రతిచోటా, రైతాంగం ఎదిరిస్తూనే వుంటుంది. యిది వ్యవసాయోత్పత్తులను పెంచడానికిగానీ లేక నిరుద్యోగాన్ని తగ్గించడానికిగానీ లేక చివరికి ప్రజాస్వామ్య పంథాను పటిష్ట పర్చడానికి కూడా ఉపకరించదు. నీటి పారుదల, రసాయన ఎరువులు, మేలైన వంగడాలు, క్రిమి సంహారక ఔషధాలు, రైతు ఆహ్వానించే సాంకేతిక సౌకర్యాలు వ్యవసాయోత్పత్తిని పెంచి, రైతు ఆదాయాన్ని అధికం చేస్తాయి. అయితే వీటిని పెద్ద భూకమతాల మీద వాడినంత తేలిగ్గా, చిన్న కమతాల మీద కూడా ప్రవేశ పెట్టవచ్చు. అంత తేలిగ్గా వినియోగించు కొనవచ్చు. భారీ కమతాలు వ్యవసాయాని కంత తప్పనిసరి అవసరాలు గావు. సాంకేతిక ప్రగతికి చిన్న కమతాలే మాత్రం ప్రతి బంధకాలు కాజాలవు.

కనుక మనం చెయ్యవలసిందల్లా, వ్యక్తిగత భూవినియోగం, వ్యక్తిగత స్వామ్యంలో నున్న ప్రోత్సాహ కారకాలను, భారీ కమతాల ప్రయోజనాలతో కలిపి వినియోగించుకొనడం. చాలా చిన్న కమతాలున్న పరిస్థితి మనది. అవి చిన్నవిగానే మిగిలిపోయాయి. ఆ మాటకొస్తే పెక్కు దేశాల్లో కూడా యిదే పరిస్థితి. సహకార సిద్ధాంతం దీనికి చక్కని పరిష్కార మార్గాన్నివ్వగలదు.

సహకార వ్యవసాయమంటే, స్వతంత్రంగా నున్న చిన్న-చిన్న కమతాలను కేవలం దగ్గరగా తీసుకొచ్చి, ఒక దానితో మరొక దానికి

సంబంధం లేకుండా వుండడం వల్ల, ప్రత్యేకించి దానిమీద పని చేయడం లోని అననుకూలతలను తొలగించుకొనడమే, దాని నిజ లక్ష్యం. కమతాలు చిన్నవవడాన వారి కార్య సంస్థల పరిమాణం తక్కువగా నుండడాన, వాణిజ్య నాగరికతలో తర్ఫీదు తక్కువవడాన వసగూడిన యిబ్బందులు తొలగించుకొనడం, మొదటిది. వ్యక్తిగత ఆస్థిలో నుండే అవకాశాలన్నీ వారికి సాధించి పెట్టడం, రెండవది. ఈ సహకార పద్ధతి తప్పనిసరిగా, వ్యవసాయ కార్యక్రమాల్లోకి, ఉత్పత్తి పద్ధతుల్లోకి ప్రవేశించ వలసిన అవసరం లేదు. చిన్న చిన్న కమతాల పరిధుల్లో కొనసాగించుకొనగలిగిన కార్యకలాపాలను, వ్యక్తిగతంగానే చేపట్టవచ్చు. అట్టి వన్నీ ఆ రైతు వ్యక్తిగత స్వాతంత్ర్య లక్ష్యాలు. ఒక సహకార సంస్థలోనే సభ్యులు తమ వ్యక్తిగత, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని త్యాగం చేస్తే, అది సంవిలీనం అవుతుంది గాని, సహకార సంస్థ కాజాలదు.

హోరాసిప్లంకేట్ ఫౌండేషన్ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ సి.ఆర్. ఫే. 1943లో చెప్పాడు— "సాంకేతిక ప్రగతి కుటుంబ కమతానికి మనుగడ అని కడకంటా రుజువయ్యింది, ఉత్తర ఐరోపాలో, రెండు షరతులకు లోబడి. వీటిలో మొదటిది భూ పరిమితనేది, ప్రభుత్వ రక్షణలోనున్న ఓ ప్రత్యేకాంశం. యిక రెండవది కుటుంబ వ్యక్తిగత ప్రయత్నానికి, కొనుగోలు, ఉత్పత్తులను క్రమము చేసుకొనడం, అమ్మకాలు వంటివాటిలో సమిష్టి ప్రయత్నం తోడు కావడం."

కనుక మనం ఒక జాతీయ విధానంగా, సహకార సేవా సంఘాల ప్రయోజనాలు, ఆర్థిక వనర్లను సమకూర్చుకొనడంలోనూ, వ్యవసాయేతర కార్యకలాపాల్లో సహకారం వల్ల వనగూడే లాభాలను, రైతాంగానికి వివరించేంత వరకే పరిమితం గావాలి. వ్యక్తిగత కమతాల మనుగడను, వాటి స్వాతంత్ర్యాన్ని పరిరక్షిస్తూ, సహకార విధానంలో వాటిని కలపడాన్నే ధ్యేయంగా పెట్టుకోవాలి. ప్రస్తుతం మన దేశంలో నున్నటువంటి ఆర్థిక రంగ అరాచకత్వాన్నీ, చైనా, రష్యాలలో నున్నటువంటి సమిష్టి రంగాన్ని కూడా తిరస్కరించాలి. జపాన్, పశ్చిమ ఐరోపాలలో అటువంటి పద్ధతే, పొలాన్ని కృషి శక్తినీ మొత్తంగా ఒక చోట చేర్చిన



దేశాలకన్నా హెచ్చు యకరా దిగుబడిని పొందుతున్నాయి. పైగా రైతుకూ, అతని పొలానికి గుర్తింపు మిగిలివుంది. మనం యిదివరకే చెప్పుకొన్నట్లుగా ఈ రకమైన వ్యవసాయ వ్యవస్థ ప్రజాస్వామ్యాన్ని పటిష్టవంతం చేస్తుంది. సమిష్టి వ్యవసాయ మనేది ఏ పేరుతో పిలువబడ్డా, మన దేశంలో నెమ్మదించిన ప్రజాస్వామ్య ప్రగతిని గూర్చి నిరాశ చెందిన వారే దీన్ని ప్రచారం చేసేది. వారింత అసంఖ్యాక రైతాంగాన్ని సమీపించి, దీన్ని గూర్చి వాళ్లందర్నీ ఒప్పించగలుగుతారనేది అనుమానాస్పదమే. కొద్ది వేల సహకార సంస్థలు లేక సమిష్టి సంస్థల క్రింద గుంపుగా చేర్చినాక, వందలాది మిలియన్ల మంది రైతాంగాన్ని నడిపించడం తేలికే కాగలదు. కమ్యూనిస్టు పద్ధతులను, కార్యక్రమాలను చేపడితే, యివి మరింత సుకరం కాగలవు. వారి ఆధీనానికి లోబడి పరిస్థితులు లేవు గనుక, వారి ఆలోచనలకు ఆశయాలకు ప్రజాస్వామ్య పదజాలపు ముసుగు వేసుకొనవలసి వచ్చింది.

జపాన్, జర్మనీ, యునైటెడ్ కింగ్‌డం, స్కాండినేవియాన్ దేశాలలో మాదిరి, సహకార సంస్థలు విజయవంతం కావాలంటే, ప్రజల్లో నుండి కలిగిన ప్రేరణ వల్ల, ఉత్సాహంవల్ల అవి ఉద్భవించి, వారందరికీ సంతృప్తినీ, శ్రేయస్సును కలగించేవిగా వుండాలి. సాధారణంగా భారత దేశం మినహా, ప్రపంచంలోని మరే యితర దేశంలో కూడా, సహకారోద్యమం ఒక ప్రభుత్వ శాఖ ద్వారా అమలులోనికి తేదగ్గ అంశంగానూ, విధానంగానూ పరిగణించబడలేదు. మన మానవ ఉత్పత్తి కారకాల్లోనున్న లోటు పాట్లనుబట్టి చూస్తే, నిఖార్సైన సహకార సంఘాలు మన సమాజంలో వేళ్ళూనడానికి కొన్ని దశాబ్దాలు పడుతుంది. కనుక దాన్ని కాస్త తొందర పెట్టడం, మంచిది.

## వ్యవసాయానికి పెట్టుబడి కొరత

ఎంచుకొన్న వ్యవసాయ వ్యవస్థ ఏదైనా, దేశంలో వ్యవసాయోత్పత్తి పెరగాలంటే, ఉత్పత్తికారకాలైన భూమి, శ్రమశక్తి, మూలధనాలలో ఒకటిగానీ లేక, అంతకు మించిగానీ పెరగకుండా సాధ్యంకాదు. లేక వీటిని వినియోగించుకొనే పద్ధతులన్నా మెరుగుకావాలి. వ్యవసాయ పద్ధతుల్లోనూ, మార్గాల్లోనూ మార్పులు రావాలి.

కర్షక శక్తనేది అస్థిరమైనది. ఖాయంగా దీన్ని హెచ్చించవచ్చు. కానీ, దేశంలోని పెక్కు ప్రాంతాల్లో కర్షక శక్తి మిగులుగా నున్నది. అంటే ప్రస్తుత వినిమయ సాయిని బట్టి అవసరాలకి మించి ప్రచ్ఛన్న కర్షక శక్తి ఉంటున్నది. మన పల్లెల్లోని బహుళ సామాన్యజనపు కర్షక శక్తి యొక్క ఉపాంతోత్పత్తి సున్నాగానే యున్నది. ఈ ప్రాంతాల్లోని వ్యవసాయ కార్మికుల కర్షక శక్తి మిగులుగా నున్నదంటే, వార్ని వ్యవసాయంనుండి తొలగించి, యితరేతర రంగాలకు మరల్చినా, వ్యవసాయోత్పత్తి పై అది కొద్దిపాటి ప్రభావాన్నే కలిగిస్తుంది. లేకుంటే అసలెటువంటి ప్రభావాన్ని పడనీయకనూ పోవచ్చు. ఈ కర్షక శక్తిని పొలం పైనగానీ లేక గ్రామంలో మరొక పనిలోనో, పూర్తిగా వినియోగించుకొన గలిగితే, ఆయా రంగాల్లో హెచ్చు ఉత్పత్తిని సాధించవచ్చు. ప్రస్తుత వ్యవసాయ పద్ధతుల్లోనూ, అలవాట్లలోనూ మార్పునకిది పిలుపునిస్తుంది. "హరిత విప్లవం" యొక్క ఇటీవలి అనుభవం ప్రదర్శించినట్లుగా, యాంత్రీకరణం గాని వ్యవసాయ పద్ధతులు కొన్నున్నాయి. వాటికి ప్రస్తుత పరిస్థితికన్నా హెచ్చు కర్షకశక్తి అవసరం. పల్లె ప్రాంతాల్లోనున్న పాక్షికోద్యోగతను తొలగించడంతో పాటుగా, ఈ పద్ధతులను ప్రవేశ పెట్టడం ఉత్పత్తినధికం చేయడానికి కూడా తోడ్పడుతుంది.



ఉత్పత్తి కారకాల్లో మూడవది, మూల ధన పెట్టుబడి. యిది ముఖ్యంగా మానవ శ్రమ శక్తి నుండి వచ్చిన ఉత్పత్తి ఫలితాల్లో కొంత భాగాన్ని ప్రత్యేకించి, మరింత అధికోత్పత్తికి వినియోగించడం లేక మరో మాటలో చెప్పాలంటే వాడుకోకుండా యున్న, గతకాలపు పని ఫలితం. కర్షక శక్తి మాదిరే యిది కూడా అస్థిరమైన ఉత్పత్తి కారకమే. మానవుడు తన శ్రమ శక్తివల్ల వచ్చిన ఉత్పత్తిని యావత్తు, వెను వెంటనే వ్యయపర్చకుండా కొంత అవసరమైన త్యాగం చేస్తే, మూలధనాన్ని ఆచరణలో నిరంతరం పెంపొందిస్తూనే పోవచ్చు. వ్యవసాయోత్పత్తుల కుపకరించే సాధనాలు, ఉదా: బరువు లాగే పశుసంపద, వ్యవసాయ పనిముట్లు, విత్తనాలు, నీటి సౌకర్యాలు, ఎరువులు, క్రిమి సంహారక ఔషధాలు, మొదలగు వాటన్నింటినీ మూలధనంక్రిందనే విభజింపవచ్చు.

వ్యవసాయ పద్ధతుల నభివృద్ధి పర్చడమనే దాన్ని, ఉత్పత్తి మార్గాలకు, పాతదైనా లేక కొత్తదైనా పరిజ్ఞానాన్ని ప్రయోగించడంగా నిర్వచించవచ్చు. ఉన్న వనర్లనుండి అత్యధిక ఫలితాలను పొందేదృష్ట్యా, ఉత్పత్తి కారకాలలో నానాటికీ మేలైన కలయికలను ఆశిస్తుందిది.

కనుక మనం ముందుగానే చెప్పుకొన్నట్లుగా, జాతీయార్థిక ప్రగతిని వాంఛిస్తే, వ్యవసాయంలో నున్న వారిని పారిశ్రామిక, వ్యాపార, రవాణ, తదితర వ్యవసాయేతర రంగాలకు మరల్చాలి. అయితే అదెంత వరకంటే, వ్యవసాయోత్పత్తి పెరిగేంతవరకే. భూమ్మీదాధారపడి బ్రతికే వారి సంఖ్య క్రమంగా సన్నగిల్లాలి. మనం ఊహించిన దానికన్నా, అత్యధిక స్థాయిలో వ్యవసాయ పొలాలపై మూలధనాన్ని వెచ్చించాలి. సాంకేతికాభివృద్ధిని వినియోగించుకొనాలి. ఆ రకంగా ప్రణాళికలురూపొందించుకొనాలి. యింకో మాటలోచెప్పాలంటే భారతదేశంలో ఆర్థికాభివృద్ధి స్థాయి మన వ్యవసాయ పద్ధతులను మెరుగు పర్చుకొనడం, పొలాలపై మనం వెచ్చించగల మూలధనంపై ఆధారపడి వుంటుంది.

నీటి వనరులు, రసాయన ఎరువులపై మూలధనం హెచ్చుగా వినియోగించడం తర్వాత పరిశోధనావసరం ఎంతైనా వున్నది. రైతుకు నిర్ణయాత్మక మైన ప్రేరణ పరిశోధన నుండే రాగలదు. వంగడాలు, నీటి

పారుదల, నీటి వినియోగసౌకర్యాలు, రసాయన ఎరువుల వంటి వాటిలో క్రొత్త పరిశోధనలు, విజ్ఞానం అధికోత్పత్తి ఫలితాల నివ్వగలవు.

తత్ఫలితంగా 1951_73ల మధ్య కాలంలో వ్యవసాయోత్పత్తి 75 శాతం హెచ్చింది. అంటే ఏడాదికి 3 శాతం వంతుననన్నమాట. అదే కాలంలో పారిశ్రామికోత్పత్తులు 3.6 రెట్లకు పెరిగాయి. 1951లో 54.8 గానున్న పారిశ్రామికోత్పత్తుల సూచిక, 1973 నాటికి 200.8కి హెచ్చింది. [1960 = 100] అంటే వార్షిక ప్రగతి పన్నెండుశాతంవంతుననన్నమాట. పెక్కు పారిశ్రామిక దేశాలు కూడా యింతటి శీఘ్రగమనాన్నందుకో లేక పోయాయి. బెల్జియం, కెనడా, ఫ్రాన్సు, నార్వే, స్వీడన్,యునైటెడ్ కింగ్డం, అమెరికాలలో పెరుగుదల 1.1 నుండి 3.2 రెట్ల మధ్యనే వున్నది.

వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యతను గూర్చి నిరంతరం చెబుతూ, అత్యాశతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను నిర్దేశించుకొంటూనే, భారత ప్రభుత్వం ప్రణాళికల్లో వ్యవసాయరంగానికి అత్యల్పం కేటాయించింది. ఈ రంగంలో స్వకీయ మూలధనానికిచ్చిన ప్రోత్సాహం బహుస్వల్పంలేకపూజ్యం.వాస్తవానికిభారతీయవ్యవసాయరంగంబుద్ధిపూర్వకంగా మూలధన కరువుకు గురి చేయబడిందని చెప్పడం, న్యాయంకాగ లదు. వ్యవసాయానికి వినా, సూర్యుని క్రింద నున్న ప్రతి ఒక్క దానికి, దొరతనం వారివద్ద ధనం వుంటుంది.

ఈ క్రింది పట్టికలో 1961_ 62 ధరల ప్రకారం వివిధ ప్రణాళికల్లో పెట్టిన పెట్టుబడులు చూపబడ్డాయి. 1961_66 సంవత్సరాల్లో తృతీయ పంచవర్ష ప్రణాళికకూ, 1969_74 సంవత్సరాల్లో చతుర్థ పంచవర్ష ప్రణాళికకూ, మధ్య ఎనిమిదేండ్ల వ్యవధున్నా, పెట్టుబడుల్లో మార్పు లేదు. ప్రస్తుత ధరల సూచిక ప్రకారం, అధికార సమాచారంలో చూపే ఆకాశాన్నంటే అంకెలు కేవలం ఉద్దేశ ప్రేరితాలు మాత్రమే గానివాస్తవ రూపంగాదు. వాటిని చూసి అజాగ్రత్తగానున్నవారు, తప్పుత్రోవ పట్ట కూడదు.

[9]

ప్రణాళికా రంగంలో ప్రభుత్వ వ్యయాలు.

కేంద్ర, రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల మొత్తం వ్యయం

స్థూలంగా వివిధ రంగాల అభివృద్ధి. (కోట్ల రూపాయలలో)

| కాలము సంవత్సరం. | వ్యవసాయము అనుబంధ రంగాలు | నీటిపారుదల వరద నిరోధం. | విద్యుచ్ఛక్తి. | గ్రామాలు కుటీర పరిశ్రమలు | పరిశ్రమలు ఖనిజాలు | మొత్తం |
|---|---|---|---|---|---|---|
| ప్రథమ పంచ వర్ష ప్రణాళిక | | | | | | |
| 1951_52 | 32.09 | | 81.21 | 11.62 | | 284.03 |
| 52_53 | 37.52 | | 122.39 | 11.75 | | 334.83 |
| 53_54 | 55.02 | | 133.40 | 21.96 | | 410.33 |
| 54_55 | 97.29 | | 168.69 | 27.61 | | 610.94 |
| 55_56 | 147.21 | | 214.87 | 50.00 | | 830.73 |
| మొత్తం 1951_56 | 369.13 (14.94) | | 730.56 (29.57) | 122.94 (4.98) | | 2470.86 (100.00) |

| 1. | 2. | 3. | 4. | 5. | 6. | 7. |
|---|---|---|---|---|---|---|
| రెండవ పంచ వర్ష ప్రణాళిక | | | | | | |
| 1956–57 | 81.86 | | 193.02 | 96.82 | | 751.58 |
| 57–58 | 98.99 | | 185.65 | 262.15 | | 1019.83 |
| 58–59 | 121.02 | | 182.60 | 309.69 | | 1110.24 |
| 59–60 | 133.41 | | 188.64 | 287.23 | | 1079.60 |
| 60–61 | 140.42 | | 201.30 | 219.00 | | 1073.18 |
| మొ 1956–61 | 575.80 | | 951.21 | 1174.82 | | 5034.43 |
| త్తం | (11.44) | | (18.82) | (23.34) | | (100.00) |
| మూడవ పంచ వర్ష ప్రణాళిక | | | | | | |
| 1961–62 | 148.15 | 106.00 | 139.49 | 38.13 | 197.71 | 1130.26 |
| 62–63 | 167.39 | 110.36 | 175.73 | 38.73 | 249.26 | 1384.82 |
| 63–64 | 188.31 | 110.61 | 235.97 | 33.68 | 315.37 | 1555.04 |

| 1. | 2. | 3. | 4. | 5. | 6. | 7. |
|---|---|---|---|---|---|---|
| 1964–65 | 206.12 | 121.93 | 250.23 | 42.41 | 332.61 | 1647.39 |
| 65–66 | 233.61 | 132.67 | 175.78 | 43.16 | 394.54 | 1772.26 |
| మొ 1961–66 | 943.58 | 581.56 | 1077.20 | 201.91 | 1494.49 | 7439.87 |
| త్తం | (12.68) | (7.82) | (14.84) | (2.71) | (20.09) | (100.00) |
| వార్షిక ప్రణాళికలు | | | | | | |
| 1966–67 | 222.99 | 99.66 | 269.31 | 28.69 | 343.04 | 1443.97 |
| 67–68 | 187.46 | 86.72 | 236.87 | 25.47 | 281.31 | 1246.22 |
| 68–69 | 287.62 | 106.71 | 249.45 | 24.49 | 317.77 | 1436.49 |
| మొ 1966–69 | 688.07 | 293.09 | 755.57 | 78.65 | 942.12 | 4126.68 |
| త్తం | (16.67) | (7.10) | (18.31) | (1.91) | (22.83) | (100.00) |

| 1. | 2. | 3. | 4. | 5. | 6. | 7. |
|---|---|---|---|---|---|---|
| నాల్గవ పంచ వర్ష ప్రణాళిక | | | | | | |
| 1969–70 | 193.88 | 112.65 | 273.72 | 23.48 | 259.21 | 1287.82 |
| 70–71 | 206.74 | 115.79 | 283.99 | 23.74 | 256.82 | 1393.43 |
| 71–72 | 253.71 | 131.53 | 321.50 | 25.69 | 313.53 | 1661.52 |
| 72–73 | 276.19 | 154.76 | 316.66 | 26.70 | 303.38 | 17997.6 |
| 73–74 | 221.60 | 150.59 | 269.94 | 21.87 | 289.34 | 1647.44 |
| మొత్తం 1969–71 | 1152.12 | 665.32 | 1465.81 | 121.48 | 1422.28 | 7789.94 |
| | (14.79) | (8.54) | (18.82) | (1.56) | (18.26) | (100.00) |
| ఐదవ ప్రణాళిక | | | | | | |
| 74–75 అంచనాలు | 203.96 | 123.10 | 224.92 | 21.98 | 349.30 | 1547.51 |
| | 13.18 | (7.96) | (15.83) | (1.43) | (22.57) | (100.00) |
| 75–76 అంచనాలు | 228.34 | 154.63 | 363.80 | 21.98 | 542.94 | 1974.27 |
| | (11.57) | (7.83) | (18.43) | (1.24) | (27.50) | (100.00) |

ఇటీవలి కాలంలో, దేశ ఆహార పరిస్థితి వెనుకటికన్నా చాలా క్లిష్టంగా పరిణమించినా, 1956 ఏప్రిల్‌లో ద్వితీయ పంచవర్ష ప్రణాళిక మొదలైనప్పటి నుండి, పెట్టుబడి పద్ధతిలో మాత్రం మార్పు రాలేదు. ప్రభుత్వ రంగంలో వ్యవసాయానికి చేసిన కేటాయింపులు ప్రథమ పంచ వర్ష ప్రణాళికలో 37.0 శాతముంటే, ద్వితీయ పంచవర్ష ప్రణాళికకి 17.3 శాతానికి పడిపోయాయి. ఆ మీదటెన్నడూ 23. 4 శాతాన్నధిగమించనే లేదు. అదే సువ్యవస్థిత పారిశ్రామిక, గనుల రంగానికి ప్రథమ పంచ వర్ష ప్రణాళికలో 4.9 శాతం కేటాయింపులుంటే, అవి ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో 23. 8 శాతాని కెగబ్రాకాయి. ఆపైన ఎన్నడూ 23. 7 శాతానికి తగ్గలేదు.

ఇటీవలి కాలంలో కూడా పారిశ్రామిక, గనుల రంగాలకు కేటాయింపుల్లో పెంపు పేర్కొనదగ్గంత ఎక్కువగా నున్నది. 1974–'75 వార్షిక ప్రణాళికలో 22.6 శాతం నున్నదాన్ని, 1975–'76కల్లా 27.5 శాతానికి పెంచారు. అదే వ్యవసాయ రంగానికి [నీటి పారుదల సౌకర్యాలతో సహా] 27. 82 శాతం నుండి 20.16 శాతానికి తగ్గించారు. అదే కాలంలో అంటే 1975–'76లో పారిశ్రామిక రంగానికి వ్యవసాయానికన్నా 41.81 శాతం అధికంగా నిధులు కేటాయించబడ్డాయన్న మాట. అదే 1976–'77లో నయితే 38 శాతం పెచ్చు. నిధులనిదివరకు ఎన్నడూ, ఈ దామాషాన కేటాయించడం జరగలేదు.

వ్యవసాయావసరాలను గూర్చి సరైన గుణగ్రహణం లేదని చెప్పడానికి చిన్న ఉదాహరణ చాలు. దాదాపు దేశంలో నాలుగో వంతు భూసాంద్రత హరించుకు పోతుంటే, 1951–'73ల మధ్య భూసార పరిరక్షణకు కేవలం రూ 47.05 కోట్లు మాత్రం కేటాయించారు. వ్యవసాయ పంటలను పెంచడానికి భూ వినియోగం కన్నా హెచ్చుగా కాకున్నా, సమానమైన ప్రాధాన్యతున్నది, భూసార పరిరక్షణకు.

ఈ మొత్తం ప్రణాళిక ప్రకారం ఎలా వెచ్చించిందీ, చూద్దాం.

భూసార పరిరక్షణకు వెచ్చించింది

| | రూ. కోట్లలో |
|---|---|
| ప్రథమ పంచవర్ష ప్రణాళికలో | 0 .36 |
| ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో | 2. 07 |
| తృతీయ పంచవర్ష ప్రణాళికలో | 11. 21 |
| వార్షిక ప్రణాళికల [1966-'69]లో | 9. 45 |
| చతుర్థ పంచవర్ష ప్రణాళికలో | 23. 96 |
| మొత్తం | 47. 05 |

[ఆధారం–వ్యవసాయంపై జాతీయ కమీషన్ వారి నివేదిక. సంపుటి 5, పేజీ. 392. ప్రచురణ 1976]

వ్యవసాయానికీ–పరిశ్రమకీ మధ్య, గ్రామీణ–పట్టణ ప్రాంతాల మధ్య కేటాయింపులే దామాషాన జరిగాయో, మరింత స్పష్టంగా చెప్పాలంటే, విద్యుచ్ఛక్తి, విద్య, వైద్యసౌకర్యాలు, రోడ్లు, రవాణా, మొదలగు వాటిపై వెచ్చించిన మొత్తాన్ని, పై రెండు రంగాల్లో ఈ సౌకర్యాలందే దాని దామాషాను బట్టి, ఆ రంగాల వ్యయంలో కలపాలి. అయితే ఈ రంగాల్లో పెట్టిన మూలధనపు పెట్టుబడులు లెక్క తేల్చడానికి, ఒక్క విద్యుచ్ఛక్తి విషయంలో మినహాగా మరి దేన్లోనూ, గణాంక సంఖ్యా వివరాలందుబాటులో లేవు. 1974–'75లో దేశంలో తయారైన విద్యుచ్ఛక్తిలో కేవలం 12.31 శాతం మాత్రం వ్యవసాయావసరాలకు వినియోగించబడితే, 65.69 శాతం పరిశ్రమల్లోకి ప్రవహించింది.

విద్యుచ్ఛక్తి వినియోగం–తరగతులవారీ వాడకం–1950నుండి1974–75 మధ్య

మిలియన్ కిలోవాట్ హవర్లలో

| సంవత్సరము | గృహోపకరణానికి | వాణిజ్యానికి | లాగుడు పనులకు | పరిశ్రమలకు | వీధిదీపాలకు | వ్యవసాయపు బావులకు | నీటిసరఫరాకు | తదితరం | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1950 | 525 | 309 | 308 | 4073 | 60 | 162 | 189 | .... | 5625 |
| | (9.33) | (5.49) | (5.48) | (72.39) | (1.07) | (2.88) | (3.36) | | (100) |
| 1955 | 850 | 514 | 403 | 6882 | 106 | 255 | 285 | .... | 9296 |
| | (9.14) | (5.53) | (4.34) | (74.04) | (1.14) | (2.74) | (3.07) | | (100) |
| 1960.61 | 1492 | 848 | 454 | 12883 | 193 | 833 | 436 | .... | 17139 |
| | (7.70) | (4.95) | (2.95) | (75.17) | (1.13) | (4.86) | (2.54) | | (100) |
| 1965.66 | 2355 | 1650 | 1057 | 22711 | 280 | 1892 | 625 | .... | 30570 |
| | (7.70) | (5.40) | (3.46) | (74.29) | (0.92) | (6.19) | (2.04) | | (100) |
| 1970.71 | 384[illegible] | 2573 | 1364 | 34963 | 500 | 4470 | 1016 | 382 | 49108 |
| | (7.82) | (5.24) | (2.78) | (71.19) | (1.02) | (9.10) | (2.07) | (0.78) | (100) |
| 1974 75 | 5[illegible]63 | 3210 | 1621 | 38856 | 506 | 7579 | 1213 | 1007 | 59155 |
| | (7.73) | (5.43) | (2.74) | (65.69) | (0.85) | (12.81) | (2.05) | (1.70) | (100) |

వివరణ: బ్రాకెట్లలో యిచ్చినఅంకెలు మొత్తం విద్యుచ్ఛక్తి వినియోగంలో ఆ రంగపు వాటా శాతం.
ఆధారం: కేంద్ర గణాంక సంస్థ, భారత ప్రభుత్వ ప్రణాళికా మంత్రిత్వ శాఖలోని, కేంద్ర గణాంక శాస్త్ర విభాగం—క్రొత్త ఢిల్లీ వారు విడుదల చేసిన భారత ఆర్థిక మౌలిక అర్థ గణాంక వివరాలు— [వివిధప్రతులు]

పాశ్చాత్య పద్ధతుల నందుకోవాలనే మన వాంఛితం, దేశాన్ని ఏ త్రోవకు తీసుకొని పోయిందీ స్పష్టపర్చే కొన్ని ఉదాహరణల నిక్కడ ఉటంకించడం అప్రస్తుతం కాజాలదు.

చతుర్థ పంచవర్ష ప్రణాళికాంతానికి దేశంలో ఉక్కు ఉత్పత్తి, ఆ ప్రణాళిక ఆరంభించే నాటికెంతున్నదో, అంతే వున్నది. కనీసం 30 శాతం ఉత్పాధిక శక్తికన్నా తక్కువగా పని చేస్తున్నాయి, ఉక్కు కర్మాగారాలు. అయినప్పటికి, 1974–'79ల మధ్య ఉన్న ఉక్కు కర్మాగారాలను విస్తృత పర్చడానిగాని లేక క్రొత్తవాటి స్థాపన కొరకు గానీ వినియోగించడానికై రూ. 2800 కోట్లు వెచ్చించ తలపెట్టింది, ప్రణాళికా సంఘం. అన్నీ సవ్యంగా, సజావుగా సాగితే రూ. 753 కోట్ల అంచనాతో నున్న కర్నాటకకు చెందిన విజయనగరం కర్మాగారానికీ, రూ. 747 కోట్ల అంచనాతో నున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విశాఖపట్నం కర్మాగారానికి, ప్రాథమిక పనులకై రూ. 450 కోట్లు నిర్దేశించారు, పంచమ పంచవర్ష ప్రణాళికలో. ఈ రెండు పథకాలూ, ధర హెచ్చుగా నుండే ఉక్కును మాత్రమే ఉత్పత్తి చేయగలవనీ, వాటిపై పెట్టిన పెట్టుబడెన్నటికీ తిరిగి రాదని, వారెరుగుదురు. వాస్తవానికవి కనీసం ఏడాదికి రూ. 125 కోట్లు చొప్పునశాశ్వతంగా నష్టాన్నందించగలవు, అవి ఒకవేళ పూర్తి ఉత్పాదిత శక్తితో పనిచేసినా కూడా.

ప్రభుత్వ రంగ పెట్టుబడికన్నా ప్రత్యక్షంగా వ్యవసాయంలోని కొచ్చేది స్వకీయ మూలధన పెట్టుబడి. వ్యవసాయ విభాగంలోని కొచ్చే స్వకీయ పెట్టుబడి ఈ నాటికూడా వృత్తిరీత్యా అప్పులిచ్చే, వడ్డీవ్యాపారి, సహకారసంఘాలు, వ్యాపారస్తులు, కమీషన్‌దార్లు, భూస్వాములు, వాణిజ్య బ్యాంకులు, బంధువులు వంటివారి ద్వారానే చేరాలి. అయితే ఈ స్వకీయ



మూలధన పెట్టుబడులు వ్యసాయ రంగంలో ద్వితీయ పంచవర్ష ప్రణాళిక నాటికి 20.2 శాతంగా వున్నదల్లా, తృతీయ పంచవర్ష ప్రణాళిక నాటికి 19.5 శాతానికీ, చతుర్థ పంచవర్ష ప్రణాళిక నాటికి 17.8 శాతానికి పడి పోయింది. కనుక ప్రభుత్వేతర స్వకీయ రంగ మూలధన, పెట్టుబడుల్లో కూడా వ్యవసాయానికి వెనక స్థానమే. ప్రభుత్వ అధికార విధానంవల్ల వస్తు తయారీ పరిశ్రమలకు ఉభయ రంగాల్లో విశేషాదరణ లభిస్తున్నది.

## వ్యవసాయోత్పత్తుల ధరలు

వ్యవసాయోత్పత్తుల నధికం చేయడానికి పరిశోధన లేక సాంకేతిక మార్పుల తర్వాత, రైతు అభిరుచిని పదిల పర్చడమనేది ప్రధానమైన నిశ్చిత షరతు. వ్యవసాయానికవసరమైన ఆర్థిక వనర్లను కేటాయించ డంలో మాదిరే, యిక్కడ కూడా వాస్తవ పరిస్థితులను అంచనా వేయ డంలో, ప్రభుత్వం విఫలమైపోయింది. బస్తీ వాసులకు, తరుగు ప్రాంతాల ప్రజలకు, చౌకగా ఆహార పదార్థాలను, సరఫరా చేసే ప్రభుత్వ విధానం, ఉత్పత్తిని పెంచడానికి గాక, తగ్గించడానికే పనికొచ్చింది.

రైతుకు తన పెట్టుబడితో పాటు, కొద్దిపాటి సబబైన లాభం వచ్చేట్లుగా తమ వ్యవసాయోత్పత్తుల ధరలుంటే, అతను ఆరోపణ చేయవలసినవసరం ఉండకూడదనే, విస్తారమైన విశ్వాసం వ్యాపించి యున్నది, బస్తీవాసుల్లోనూ, ప్రభుత్వ స్థానాల్లోనూ కూడా. వ్యవసా యోత్పత్తుల ధరలను నిర్ణయించే సందర్భంలో వ్యవసాయోత్పత్తుల ధరల కమీషన్ కూడా ఈ ప్రాతిపదికపైననే పనిచేస్తూంటుంది. దీనిపై రైతులు వాంఛించేది సామీప్య ధరలనూ, లాభాలనూ, బట్టీనని, గోధుమ ధరల నిర్ణయ సందర్భంలో, ఆ రైతుల ధోరణివల్ల తేలింది. "కాస్ట్‌ప్లస్"

సూత్రం ప్రకారం యితర పంటలకన్నా గోధుమకు తక్కువ లాభాలు గిడితే, మిగతా వ్యాపారస్తుల మాదిరే రైతు కూడా మరో పంట వైపుకు మళ్ళుతాడు. ఆ స్వేచ్ఛ రైతుకుండనే వుంటుంది. ఆ రకంగా ప్రస్తుతం గోధుమ పండించే పొలంలో యితర పైరులు పెంచుతాడు.

రైతుకు హెచ్చు ధరలు రావడం ద్రవ్యోల్బణానికి దారి తీస్తుందనే వాదాన్ని తరచుగా తీసుకొస్తూంటారు.

కాని ఆహార ధాన్యాల ధరలధికం గావడమే, హెచ్చుగా మొత్తం సమస్త ధరలూ పెరగడానికి కారణం. దానివల్ల ద్రవ్య సరఫరాను తగని విధంగా ప్రభుత్వం హెచ్చించడం, దీనివల్ల చెలామణీలోనున్న ద్రవ్యం ఎక్కువ కావడం కొనసాగించవలసి రావడం-ఈ రకంగా కారణాన్ని, ఫలితాలను కలగలిపి గందర గోళంతో నుండే ప్రభుత్వ వాదన సాధారణ మిథ్యా తత్వంతో పీడింపబడుతూన్నది.

తరుగు కాలంలోనూ, ఆహార ధాన్యాల కొరత ఏర్పడిన కాలంలోనూ, ఒక క్రమ కాలమానం ప్రకారం, పెద్ద భూస్వాముల నుండి [ఉదా ॥ 7 1/2 య॥ మించున్న వారి నుండి]అంచనా వేసిన మిగుళ్ళలో 60 శాతం, సారూప్య ధరల ప్రకారం నిర్బంధంగా స్వాధీన పర్చుకొనవచ్చు. వారివద్ద మిగిలిన ధాన్యాన్ని, ఈ పద్ధతి ప్రొక్యూరుమెంటు నుండి మినహాయించబడ్డ చిన్న రైతుల వద్దనున్న నిల్వల మొత్తాలనూ వాణిజ్య రంగమే స్వేచ్ఛగా సంభాళించేట్లుగా నుండాలి. యిక రెండవది మొత్తం పట్టణ జనాభా యావత్తుకూ గాక, సగటు జాతీయాదాయం, లేక ఆ రాష్ట్రీ సగటు ఆదాయం కన్నా తక్కువ రాబడి పొందే వారి వరకూ పరిమితమై, ప్రభుత్వం వారు కొంత ముదరా యిచ్చి, తక్కువ ధరలకు ఆహార ధాన్యాలను అందించవచ్చు. దీనివల్ల ఈ సమస్య పరిష్కారం కాగలదు.

అయితే, ఈ పథకం, యింతకు ముందు కాంగ్రెసు పరిపాలిస్తున్న రాష్ట్రాలలో అమల్లో నున్న పథకం కంటే కొద్దిపాటి మాత్రమే మెరుగైనది. ఉత్పత్తిదారులు, వినియోగదారులు, వ్యాపారులు, ప్రభుత్వంయొక్క ప్రయోజనాలను సమన్వయపరచే ఒక ప్రతిపాదనను కేంద్రంలో వ్యవ



సాయ శాఖ సహాయ మంత్రిగా నున్న నా సహచరుడు శ్రీ భానుప్రతాప్ సింగ్ రూపొందించారు. అది యీ క్రింద యివ్వబడింది.

1. తీవ్ర కొరత పరిస్థితులేర్పడినప్పుడు తప్ప ఆహార పదార్థాలను దిగుమతి చేసుకోరాదు.
2. దేశం మొత్తాన్ని ఒకే ఆహార మండలంగా చేయాలి. మరో విధంగా చెప్పాలంటే, ఆహార పదార్థాలను దేశంలోని ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి తరలించటానికి ఎటువంటి అవరోధాలూ ఉండరాదు.
3. ఒక సంవత్సరాన్ని ప్రాతిపదికగా తీసుకొని ఆ సంవత్సరంలో ఒకానొక ధర ఉత్పత్తిదారులకు, వినియోగదారులకు న్యాయమైనదా, కాదా అని నిర్ణయించటానికి-రైతు తన ఉత్పత్తిని అమ్మిన ధరకు, అతను కొన్న వస్తువుల ధరకు మధ్యగల నిష్పత్తిని ప్రాతిపదికగా లెక్కలు నిర్వహించాలి. అలా వచ్చిన ధరను మనం "సారూప్యధర" (Parity price) గా పిలవవచ్చు.
4. ప్రధాన ఆహారధాన్యాల సారూప్య ధరలు నిర్ణయించిన తరువాత, యీ సారూప్య ధరకు అటూ-ఇటూ 85-115 శాతం [కనిష్ఠ-గరిష్ఠ పరిమితులు] మధ్య వాణిజ్యం జరుగుతున్నంత కాలం, ఆహార ధాన్యాల వాణిజ్యంలో ప్రభుత్వం ప్రమేయం పెట్టుకోనని ప్రకటించాలి.
5. ఏ ఆహారధాన్యపు ధరయినా కనిష్ఠ ధరకన్న తగ్గినపుడు, కనిష్ఠధరకు ప్రభుత్వమే రైతుల నుండి సరాసరి కొనుగోలు చేయాలి.
6. గరిష్ఠధర కన్న ధర పెరిగినప్పుడు, అతడు రైతైనా లేక వ్యాపారి అయినా నిల్వదారులకు కుటుంబ అవసరాలకు మించిన నిల్వలను ప్రభుత్వమే సారూప్య ధరలకు కొనటానికి హక్కు కలిగి ఉండాలి.
7. చిన్న రైతులు అతి తక్కువ ధరలకు పంట కల్లాలలోనే తెగనమ్ముకొనే పరిస్థితిని నివారించడానికి వికాస కేంద్రాలవద్ద గిడ్డంగులను స్థాపించాలి. ఈ గిడ్డంగులు ఒక్కొక్కటి సగటున 36,000 ఎకరాల విస్తీర్ణం కలిగిన ప్రాంతానికి వినియోగపడతాయి. అటువంటిగిడ్డంగులకు

ఏ రైతైనా తన సరకును బట్వాడా చేసిన వెంటనే అతను కనిష్ఠ ధర ప్రకారం అమ్మకపు సొమ్మును పొందగలుగుతాడు. అయితే, ముందుగా యిచ్చిన సొమ్మును వడ్డీతో సహ గిడ్డంగి ఖర్చులను చెల్లించిన తదుపరి రైతు తన నిల్వలను బయటకు తీసి బహిరంగ మార్కెట్‌లో అధిక ధరకు అమ్మకోటానికి అవకాశముండాలి. అయితే, బహిరంగ మార్కెట్ ధర సారూప్య ధరపై పది శాతానికి మించినప్పుడు, నిల్వదారుకు మిగతా సొమ్ము యిచ్చి నిల్వలను సారూప్య ధరకు కొనడానికి ప్రభుత్వానికి హక్కుండాలి.

పైన యివ్వబడిన ఆహార ధాన్యాల వాణిజ్యం ప్రకారం: [1] సారూప్య ధరకు 85 శాతం తగ్గకుండా రైతుకు కనీస ధర హామీ ఉంటుంది. [2] సారూప్య ధరకు 115 శాతం మించకుండా వినియోగ దారులకు సరఫరా అందుతాయి [3] సారూప్య ధరకు 85 శాతం, 115 శాతాల మధ్య క్రమశిక్షణతో వాణిజ్యం చేయటానికి యిష్టపడితే, వ్యాపారికి తన వృత్తిని కొనసాగించుకొనడానికి అవకాశం కలుగుతుంది. [4] తరువాత తరుణంలో మంచి ధరల కోసం తన ధాన్యాన్ని అట్టిపెట్టుకోలేని చిన్న రైతుకు, గిడ్డంగులకు బట్వాడా చేయటం ద్వారా ఉపయోగం ఉంటుంది. [5] గరిష్ఠ ధరను మించి ధరలు పెరిగినప్పుడు ఆహారధాన్యపు నిల్వలను వెలికి తీసి సేకరించటానికి ప్రభుత్వానికి వీలవుతుంది.

ఉత్తమ సాంకేతిక మరియు పరిపాలనా కార్యక్రమాలు అమలు జరిపినా కూడా లాభసాటి లేని స్థితి కన్న ధరలు తగ్గినపుడు వ్యవసాయాభివృద్ధి వల్ల మనం కోరుకొనే ఫలితాలు లభించవని వ్యవసాయదారుల 'శ్రేయోభిలాషులు' వాదిస్తున్నారు. వాతావరణంలో ఎక్కువగా అనిశ్చిత పరిస్థితులుండడంవల్ల వ్యవసాయోత్పత్తిలో తీవ్ర హెచ్చు తగ్గులు వుండి ఉత్పత్తి, గిరాకీకి అనుగుణంగా ఉండక పోవచ్చును. వ్యవసాయోత్పత్తుల సాపేక్షికంగా తక్కువ ధరల వ్యాకోచత్వం (low price elasticity) తో పాటు వ్యవసాయం యొక్క యీ ప్రత్యేక లక్షణమే వ్యవసాయ దారుని పేదరికాని కొక ప్రధాన కారణం, అందువలన రైతులకు అనుకూల ధరలు లభించే విధంగాను కనిష్ఠ ధరలకు హామీని యివ్వడం వల్లనూ ప్రభుత్వం యిచ్చే ఏ యితర సహాయంకంటే కూడా రైతులకు మేలు కలుగు తుందని వ్యవసాయదారుల శ్రేయోభిలాషులు, వాదిస్తారు, పైన వాదించబడ్డ మద్దతు ధర రైతుకు మంచి ఉత్సాహాన్నిచ్చినా, మన అభిప్రాయంలో అది, కొన్ని పరిమిత కాలాల్లోను, కొన్ని పంటల (జనుము, ప్రత్తి, వేరుశెనగ, చెరకు మొ॥) విషయంలోనూ తప్ప, సమర్ధవంతమైన విధానమైనా భారత దేశంలో ఆచరణ సాధ్యంకాదు.



రెండు ప్రపంచ యుద్ధాల సమయంలో వ్యవసాయోత్పత్తికి గొప్ప ప్రయోజన కరంగా ఆచరణలో పెట్టబడ్డ పాశ్చాత్య దేశాలనుండి దిగుమతి చేసుకున్నవిధానమిది. ముఖ్యంగాఅమెరికా వంటికొన్నిదేశాలలోయిది శాంతి సమయంలో కూడ ఆచరణలో పెట్టబడింది. అయితే, అమెరికా వంటి కొన్ని దేశాలలో తమ అవసరాలకు మించిన అధికోత్పత్తి,మిగులు ఉండటం వల్ల రైతులకు లాభాన్నిచ్చే వ్యవసాయ సరకుల ధరలను కాపాడటానికి, ఆ విధంగా పారిశ్రామిక సరకులు అమ్ముడు పోవడానికి అవసరమైన కొనుగోలుశక్తి రైతులకు లభింపజేయడానికి చాలా పెద్ద యెత్తున ద్రవ్య పరమైన చర్యలు తీసుకోబడ్డాయి.

మదతు ధర లేక వ్యవసాయోత్పత్తులకు కనీస ధరను నిర్ణయించడమంటే, దేశజనాభానుండి వ్యవసాయదారుల జేబుల్లోకినిధులను తరలించటమే. బ్రిటన్, అమెరికాలలో మాదిరిగా మొత్తం జనాభాతో పోల్చినపుడు వ్యవసాయదారుల శాతం చాలా తక్కువగా, అంటే, కేవలం 3లేక4 శాతం ఉన్నప్పుడే ఇది ఆచరణ సాధ్యమౌతుంది. దేశం యొక్క అంతిమ ప్రయోజనానికి, సంక్షేమానికి అవసరమైన 3లేక4శాతం ప్రజల మనుగడకు ఉపయోగపడటానికి మిగతా 96లేక 97శాతం ప్రజలనుండి నిధులు, వసూలు చేయవచ్చు. వ్యవసాయదారులు, వ్యవసాయ కార్మికులు కలిసి భారతదేశంలో మాదిరిగా మొత్తం జనాభాలో 70శాతానికి సహాయం చేయడానికి, ఏలాంటి వ్యవసాయ ధరల హామీ విధానమైనా వుపయోగపడదు. ఈ విధానం వల్ల చివరకు జరిగే దేమంటే, సరకు మార్కెట్ ధరకు, ఉత్పత్తి దారునికి ప్రభుత్వం హామీ యిచ్చిన ధరలకు మధ్యగల

తేడాగా వుండే ముదరాలో ప్రధాన భాగం ఉత్పత్తిదారుల సొంత జేబుల్లో నుండే రావలసి వుంటుంది.

గిడ్డంగులు, రవాణామీద ఖర్చు చేయబడ్డ ధనం, ఆహార ధాన్యాలను నిల్వచేయటంలో యితర కారణాల వలన కాకపోయినా కేవలం అజాగ్రత్తవల్ల తప్పని సరిగా వుండే తరుగుదల, నష్టం, వీటి నిర్వహణకై నియమింప బడిన ఉద్యోగుల వేతనాలు, యితర వ్యవస్థావ్యయాలు మున్నగునవి దేశంయొక్క చాలీచాలని ద్రవ్య నిధులపై అదనపు భారంగా పరిణమిస్తాయి. అంతేగాక, వెనుకబడిన భారతదేశంలాంటి పేద దేశంలో చాలీ చాలని జీతాలపై ఆధారపడే ప్రభుత్వోద్యోగుల సంఖ్యను హెచ్చించటం అవినీతి పెచ్చు పెరగడానికి మాత్రమే దోహదం చేస్తుందనేది మనం విస్మరించరాదు.

ఆర్థిక పరిపాలనా పరమైన చిక్కులవలనే గాకుండా వ్యవసాయ సరుకుల కనీస ధరలనిర్ణయంవల్ల యితరేతరమైన ఉపయోగాలేమైనా ఉంటా యన్నది కూడ అనుమానాస్పదమే. వ్యవసాయేతరరంగం సాపేక్షంగా చిన్నదవటం, ఆదాయంలో ఎక్కువశాతం ఆహారం మీద ఖర్చు పెట్టడం జరుగుతున్న మనదేశంలో అభివృద్ధి చెందిన దేశాలలో మాదిరిగా వ్యవసాయానికి సబ్సిడీని యివ్వటం ఆహారపదార్థాల ధరలను పెంచటమేగాక, అది, యితర ధరలను పెంచడానికి కూడ మార్గదర్శకం కాగలదు. ఇది వ్యవసాయ కార్మికులను భూమికి బంధించటమేగాక మనకు అత్యవసరమైన వ్యవసాయేతర రంగాల అభివృద్ధికి ఆటంకాన్ని కలుగజేస్తుంది.

కొందరు రైతులు, వారి శ్రేయోభిలాషులు ఈ విధంగా వాదిస్తుంటారు. వినియోగదారుల ప్రయోజనాల దృష్ట్యా, ఉత్పత్తి తగ్గిన సమయంలో లెవీ విధించి ఆహార ధాన్యాల ధరలమితంగా పెరగకుండ అరికట్టడం ప్రభుత్వ బాధ్యత అయినప్పుడు, ఉత్పత్తిదారుల ప్రయోజనాల దృష్ట్యా, ఉత్పత్తి పెరిగి ధరలు తగ్గటానికవకాశ మున్నప్పుడు మిగులు ఉత్పత్తిని కొనుగోలు చేయ వలసిన బాధ్యత కూడ ప్రభుత్వానికున్నదంటారు. వాస్తవానికి, యిలాంటి వారు తమకు తెలీకుండానే



తమ ప్రత్యర్థుల వుచ్చుల్లో యిరుక్కొంటున్నారు. పట్టణ వాసులకు చౌకధరకు ఆహారపదార్థాలు, పట్టణాలలో ఉత్పత్తి చేసే సరకులకు ఎక్కువ ధరలు కావాలనటానికి, ఆహార పదార్థాలకు ఎక్కువ ధరలు, కర్మాగారాల ఉత్పత్తులు చౌకగా కావాలనే గ్రామీణుల కోరికల మధ్య వైరుధ్యం వున్నందువల్ల, అటువంటి వాదన సబబుగానే కనపడుతుంది. అయితే, అది అభిలషణీయంకాదు. ఎందువల్లనంటే, కర్మాగారపు ఉత్పత్తులకన్నా ఆహారమనేది మానవుని ప్రాథమిక నిత్యావసరం. ఆహారాన్ని జాతీయ సంపదైన నేలలో పండించే రైతు కర్మాగారపు యజమానికన్నముఖ్యం. అందువలన, తక్కువ ఉత్పత్తి వలన ధరలు ఆకాశాన్నంటటానికి అవకాశ మున్నప్పుడు, ఉత్పత్తి దారుల దగ్గరనుండి ఆహార ధాన్యాలను సేకరించి, మన సమాజంలోని భూమిలేనివారికి, మార్కెట్ ధరకు ఆహార పదార్థాలు కొనలేని వర్గాలకు హేతు బద్ధమైన ధరలకుగాని, సబ్సిడీ ధరలకుగాని సరఫరా చేయటం ప్రభుత్వ కర్తవ్యం అవుతుంది. అధికోత్పత్తి జరిగి, మిగులు ఆహార పదార్థాలున్నప్పుడు ప్రభుత్వాని కటువంటి కర్తవ్యం ఉండదు. అయితే, ఈ సందర్భంలో కూడా మనం ప్రభుత్వ సహాయాన్ని కోరితే, ఒక విధంగా మనం తద్వారా మన ఆర్థిక జీవనంలో ప్రభుత్వపు దృఢమైన వునికిని కోరుతున్నా మన్న మాట. కమ్యూనిస్టుల ఖచ్చితమైన లక్ష్యం అదే.

వ్యవసాయ సరుకుల ధరల నిర్ణయం తరువాతి మెట్టయిన ఆహార ధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వం చేపట్టినప్పుడు, మార్కెట్‌లో పోటీ కొనుగోలు దార్లు లేనందువల్ల, యిష్టం వచ్చిన ధరలను నిర్ణయించటానికి ప్రభుత్వానికి స్వాతంత్ర్యం వుంటుంది. వాస్తవానికది "వాణిజ్యషరతులు" పరిశ్రమలకనుగుణంగా వుండే విధంగా ధరలను నిర్ణయిస్తుంది.

అంతేగాక, సరఫరాలు అదుపు చేయకుండా ధరలు అదుపు చేసే విధానం ఎక్కడా విజయవంతం కాలేదు. సరఫరాల అదుపు విజయవంతం కావాలంటే ప్రభుత్వమే అధికాహారోత్పత్తిని చేపట్ట వలసి వస్తుంది. ఆ విధంగా రష్యాలో సమిష్టి వ్యవసాయం స్థాపించబడింది. నిజానికి

వ్యవసాయోత్పత్తికి కనీస ధరలను నిర్ణయించాలనే వారు అలాంటి వ్యవసాయంకావాలని కోరరు సరిగదా, కలలో కూడా వూహించలేరు.

కమ్యూనిస్టులు చెప్పేదాని ప్రకారం, వ్యవసాయరంగంలో అధిక ఉపాంత పొదుపురేటు (maximum marginal Rate of savin g)ని కల్పించి, ఆ మొత్తాన్ని పారిశ్రామిక రంగంలో మూలధన కల్పనకు ద్రవ్య పెట్టుబడిగా వినియోగించటమే ప్రభుత్వ లక్ష్యం అవుతుంది. ఎక్కువ ఉపాంత పొదుపు రేటువుంటే, వ్యవసాయం, పరిశ్రమలపై తక్కువ వత్తిడి వుంటుందని వారు వాదిస్తారు. మరో విధంగా చెప్పాలంటే, ఎక్కువ మిగులు, అంటే, గ్రామీణ ప్రాంతాల్లోనుండి సేకరించబడ్డ లేక పిండబడ్డ పొదుపు మొత్తాలు ఎక్కువ వుంటే, రైతాంగం నుండి వినియోగ వస్తువులకు తక్కువ గిరాకీ, పారిశ్రామిక కార్మికులకు తక్కువ ధరల్లో ఆహారమూ లభిస్తుంది.

తమ వ్యవస్థలో రైతాంగాన్ని పిండివేసి, మిగులు ఆహారం, ముడి పదార్థాల రూపంలో పరిశ్రమలకు అనుకూలమైన షరతులలో నిర్వహణ పెట్టుబడిని రైతాంగంనుండే రాబట్టాలని, అదే సమయంలో రైతాంగం తనసొంత సంక్షేమాన్ని త్యాగం చేయవలసి వుంటుందని, ఎక్కువలెవీలు, పన్నుల రూపంలో పారిశ్రామిక పునాది నిర్మాణానికి కావలసిన పెట్టుబడిని పెట్టాలని కమ్యూనిస్టులు ఏమాత్రం దాపరికం లేకుండా వెల్లడిస్తుంటారు. కమ్యూనిస్టుల పదజాలంలో చెప్పాలంటే, వ్యవసాయేతర రంగానికి రైతాంగమే "పోషకుడు"గానుండి ఆర్థికాభివృద్ధికి త్యాగం చేయాలన్నమాట.

అయితే యిక్కడ ఒక ప్రశ్న ఉదయిస్తుంది: అధికోత్పత్తివల్ల దాపురించే క్లిష్టపరిస్థితిలో రైతుల సమస్యలకు పరిష్కార మార్గమేమిటి? అటువంటి పరిస్థితిలో కనీసం ఐదు పరిష్కార మార్గాలున్నాయి. అవి, [1] వ్యవసాయోత్పత్తులను యితర దేశాలకు ఎగుమతిచేయటం [2] మన దేశ ప్రజలే ఎక్కువగా వినియోగించుకొనడం. [3] పంటలతీరులో మార్పుచేయటం [4] వ్యవసాయోత్పత్తులను దేశంలోని పరిశ్రమలే వినియోగించుకోవడం [6] వ్యవసాయ కార్మికుల సంఖ్యను తగ్గించటం.



అతి ముఖ్యమైన ఐదవ పరిష్కార మార్గాన్ని గూర్చే మనం మాట్లాడుకుందాం. అది, యితర అభివృద్ధి చెందిన దేశాలలో మాదిరిగా వ్యవసాయ కార్మికులను వ్యవసాయేతర వృత్తులకు మళ్ళించటం. స్వేచ్ఛా ప్రజాస్వామ్య సమాజంలో సంఘానికి మిగులు పరిమాణాల్లో జరిగిన వ్యవసాయోత్పత్తి వలన వ్యవసాయ సరుకుల ధరలు తప్పని సరిగా పడిపోతాయి. దేశ శ్రేయాభిలాషులు ఉత్పత్తిని పెంచవలసిందని రైతును కోరుతూ, ధరలు పడి పోవడాన్ని కోరుకుంటున్నారని అనుకోవాలి. ఈ విధంగా ధరలు పడిపోయినపుడు ఆర్థిక శాస్త్రి ప్రాథమిక సూత్రాల ప్రకారం తమ సొంత ప్రయోజనాల దృష్ట్యా తక్కువ ఆదాయంతో వ్యవసాయోత్పత్తులలో పనిచేసేవారు ఎక్కువ ఆదాయాన్నిచ్చే వ్యవసాయేతర వృత్తులకు, పరిశ్రమలకు, సేవలకు మరలిపోక తప్పదు. అధిక పెట్టుబడి, ఉన్నత సాంకేతిక నైపుణ్యం ఎక్కువయ్యేకొద్దీ యకరా దిగుబడి ఎక్కువయినప్పుడు అదే పరిమాణపు పంటను, అదే భూవిస్తీర్ణంలో పండించటానికి తక్కువ మంది కార్మికులు సరిపోతారు. ఇదేమంత ప్రమాదకర పరిణామం కాదు. మనకు కావలసింది యిదే. ఎందుకంటే, వ్యవసాయ కార్మికులు వ్యవసాయేతర వృత్తులకు తరలి వెళ్ళినకొద్దీ, దేశంలో అధిక సంపద ఉత్పత్తి అవుతుందని, గతంలో వ్యవసాయ కార్మికులుగా వున్నవారితోసహా ప్రజల జీవన ప్రమాణం పెరుగుతుందని మనం గుర్తుంచుకోవాలి.

బ్రిటన్, అమెరికా తదితర అభివృద్ధి చెందిన దేశాలను ఉదాహరణలుగా ఉటంకించే వారు వాస్తవాన్ని గుర్తించలేక పోతున్నారు. వ్యవసాయంలో యింకా మిగిలిపోయిన కొద్దిమంది వ్యక్తులను అందులోనే వుండేటట్లు చూడడం ఎలాగన్నదే అక్కడి సమస్య. వ్యవసాయరంగం నుండి కార్మికుల తరలింపుకు ఆటంకం లేకుండా ఏ విధంగా మార్గం ఏర్పరచాలన్నది భారత దేశానికి గాని, తదితర అభివృద్ధి చెందని దేశాలకి గాని ఎదురయ్యే సమస్య. శ్రామికుల యొక్క ఉత్పాదకత శక్తిలో గుర్తించ దగ్గ పెరుగుదల, దాని ఉత్పత్తికిగల గిరాకీపై లౌక్యమైన పరి

మితితో కలసి, వర్థమాన ఆర్థికాభివృద్ధిని వాంఛించే ఏ సమాజంలోనై నా వ్యవసాయంనుండి కార్మికులను విడుదల చేయవలసి వస్తుంది. మిగులు వ్యవసాయోత్పత్తి సమస్య పరిష్కారానికి, మన ఆర్థిక వ్యవస్థ ప్రధాన లక్ష్యానికి ఈ కార్మికుల విడుదల లేక ఉద్యోగాల వైవిధ్యీకరణ పొంతన కుదుర్చుతుంది.

వ్యవసాయేతర రంగంలో అధిక లాభాలుండటానికవకాశాలున్నప్పటికీ, రైతుగాని, అతని సంతానంగాని తమ పూర్వీకుల వృత్తిని వదిలి పెట్టటం అంత సులభం కాదు. ఎందువల్ల? వ్యవసాయేతర ఉత్పత్తి దారులకన్నా, వ్యవసాయోత్పత్తి దారులకు తక్కువ ఆదాయం రావటానికి గల కారణమే ఈ ప్రశ్నకు కొంతవరకు సమాధానాన్నిస్తుంది. ప్రతి దేశంలోనూ రైతులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు అంత తేలికగా లభ్యంకావు. చలామణీ పెట్టుబడి రూపంలో వనరులు తరచుగా లోపించటం వల్ల రైతు గ్రామానికి, వ్యవసాయానికి బంధించ బడుతున్నాడు. అతనికుండే భూమి, భవనాలు చరాస్తి కాదు. స్థిరాస్తులపట్ల రైతులలో వుండే మానసిక అనుబంధాలవల్ల వాటిని అమ్ముకోలేరు. ఒకవేళ అమ్మినా వాటికి తగిన ప్రతిఫలమిచ్చే ధరరాదు. ఒక కర్మాగారం నుండి మరో కర్మాగారానికి తరలి వెళ్ళే పారిశ్రామిక కార్మికుల కుండని మానసిక ఆవేదనను, పట్టణంలో వ్యవసాయేతర ఉద్యోగానికి వెళ్ళేరైతు అనుభవిస్తాడు. అంతవరకు అనుభవించిన జీవన విధానంతో అతను పూర్తిగా తెగతెంపులు చేసుకోవలసి వస్తుంది.

వ్యవసాయ వృత్తి స్వయం సమృద్ధి స్వభావం కలిగినది కావటం వల్ల వ్యవసాయదారుడు తన రంగంలోనే స్థిరపడి పోతున్నాడు. ఆచరణలో కనీసం తనను, తన కుటుంబాన్ని పోషించ గలిగిన మేరకైనా సంపాదించ గలనన్న నమ్మకం రైతుకుంటుంది. ఈ వాస్తవం మూలంగానే రైతు ప్రస్తుతమున్న ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా చాలా వరకు స్వతంత్రంగా మనగలుగు తున్నాడు. ఇదే చాలా కాలంపాటు ఆర్థిక శక్తుల ధోరణిని ధిక్కరించగల శక్తినిస్తుంది, అతనికి. అంతేగాక, భారత దేశంలాంటి కొన్ని దేశాలలో సాధారణంగా వ్యవసాయ దారులకు



తమ ఆర్థిక పరిస్థితులను మెరుగు పరచుకోవాలనే కోరికపట్ల ఉత్సాహ ప్రేరేపణలు లేకపోవటంవల్ల వారు వ్యవసాయ రంగంలోనే కొనసాగుతున్నారు. ఒకవేళ, అలాంటి కోరిక వారి మనసులో ఉన్నప్పటికీ వారిలో ప్రబలివున్న నిరక్షరాస్యత వలన, ఆధునిక ప్రపంచపు పద్ధతులను గూర్చిన విజ్ఞానం లోపించటం వల్లను, మంచి మంచి అవకాశాలు లభ్యమైనప్పటికీ, వాటినెలా పొందాలో అవగతంగాక వారు వాటిని ఉపయోగించుకోలేక పోతున్నారు. అంతేగాక, గ్రామీణ జీవితంలో లభిస్తుందన బడే ఐహికేతర సుఖాలవల్లకూడ అనేకమంది వ్యవసాయరంగంలో ప్రవేశించటానికి గాని, కొనసాగటానికి గాని యిష్టపడు తుంటారు—

ఆదాయపు వనరుల రీత్యా వ్యవసాయ రంగం కంటె పారిశ్రామిక, వాణిజ్య రంగాలు ఆధిక్యతలో ఉంటాయి. ఈ రంగాల మధ్య ఆదాయపు వ్యయాల తీరు, పారిశ్రామిక వాణిజ్య రంగాలపట్ల వుండే ఆకర్షణ వ్యవసాయ రంగంలో పని చేసే వారి ఆలోచనలపై ప్రభావాన్ని కలిగి వుంటుంది. దీనితో పాటు, బ్రిటన్, పశ్చిమ యూరప్ దేశాలలో జ్యేష్ఠునికే భూమిపై వారసత్వపు హక్కును కల్పించే చట్టాలు వ్యవసాయ రంగం నుండి మానవ శక్తిని పారిశ్రామిక, వాణిజ్య రంగాలకు తరలించడాన్ని సిద్ధపరచి, పేర్కొన దగ్గంతగా దోహదం చేశాయి. ఈ చట్టాల వల్ల, కుటుంబంలో జ్యేష్ఠుడు గాక మిగిలిన సభ్యులందరూ వ్యవసాయేతర రంగాలలో తమ బ్రతుకు తెరువును చూసుకోవలసిన తప్పనిసరి పరిస్థితి ఏర్పడింది. 1870 లలో మికాడో చక్రవర్తిగా నున్న కాలంలో, అతి హెచ్చు భూమి పన్ను విధించడం వల్ల జపాన్‌లో ఈ పరిస్థితి కల్పించబడింది. ఈ శతాబ్దపు రెండో దశాబ్దంలో వ్యవసాయ కమతాలను బలవంతంగా సమిష్టి క్షేత్రాలుగా మార్చటం వల్ల రష్యాలో యిలాంటిపరిస్థితే ఏర్పడింది.

ఏదేమైనప్పటికి మన దేశ సామాజిక, రాజకీయ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా చూసినప్పుడు పైన పేర్కొనబడిన పద్ధతులలో బహుశః కొద్ది

మార్పులతో కూడిన మొదటి పద్ధతి తప్ప మిగతా వేవీ ఆచరణ సాధ్యం కావని అనిపిస్తుంది. పిత్రార్జితమైన భూమి ఒక హెక్టారు లేదా 2.5 ఎకరాల కన్నా తక్కువ కమతాలుగా విభజించబడకుండా చూడాలి. వారసులకు భూమిపై పిత్రార్జితపు హక్కును లేకుండా చేయవలసి నప్పుడు వారికి నష్టపరిహారం అందేటట్లు చూడాలి. ఉపాధి అవకాశాలలో వైవిధ్యీకరణ వారి శ్రేయస్సుకే మంచిదని, అంతిమ పరిశీలనలో భూమి పరిమితమని, అంతులేని జనాభా నది పోషించ జాలదని, అయితే, ఇలాంటిది వ్యవసాయేతర రంగాలకు వర్తించదని ప్రభుత్వోద్యోగులు, సంఘ సేవకులు తమ కందుబాటులో వున్న వివిధ ప్రచార సాధనాలను వినియోగించి వ్యవసాయదారులను చైతన్య వంతులుగా చేయాలి. భూమిపై జనాభా వత్తిడి ఎక్కువగా వుండి, ఎకరా దిగుబడి పెరగకుండా నిలకడగా నిలిచిపోయినట్టి ప్రాంతాలలోని ప్రజలు, కొత్త తరాల వారికి సంబంధించినంతవరకు వ్యవసాయేతర ఉపాధి రంగాన్ని ఎన్నుకోవడంలో వారికి ఏ యిబ్బందీ వుండరాదు. జపాన్‌లో నేడు వ్యవసాయరంగంలో స్థిరపడటానికి చాలా కొద్దిమంది యువకులు మాత్రమే ముందు కొస్తున్నారు.

అయితే, మనం ప్రతిపాదించే ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయదారుల సంతానంలో చాలా కొద్ది మంది మాత్రమే తమ పిత్రార్జితపు ఆస్థిని అమ్ముకొనడంగాని లేదా తమ స్వగృహాలను వదిలిపెట్టడంగానీ జరుగుతూందని యిక్కడ మనం గమనించాలి. వారిలో ఎక్కువ మంది ఆ గ్రామంలోనో లేక ఆ చుట్టుప్రక్కలనో సహాయక వృత్తిగానో లేక ప్రత్యామ్నాయ వృత్తిగానో పెద్దగా పెట్టుబడి పెట్టనవసరం లేని కుటీర పరిశ్రమలనో లేక లఘు పరిశ్రమలనో స్థాపించాలి. గ్రామీణ ప్రాంతాలకు విద్యుత్తును సరఫరా చేయడం ఈ కార్యక్రమానికి అధికంగా దోహదం చేస్తుంది. వ్యవసాయ వృత్తుల నుండి వ్యవసాయేతర వృత్తులకు మానవ శక్తిని



తరలించేందుకు వ్యవసాయోత్పత్తి నధికం చేయడం అనేది ముందు షరతు అవుతుంది. కాగా, అలాంటి తరలింపు సాధ్యాసాధ్యాలు ప్రజల వైఖరులపై ఆధారపడి వుంటుంది.

వ్యవసాయ వృత్తుల నుండి వ్యవసాయేతర వృత్తులకు మారవలసి వచ్చినప్పుడు, ఉపాధిని వెతుక్కో వలసి వచ్చినపుడు వ్యవసాయదారులలో ఆదర్శ వాణిజ్య ప్రవృత్తిని ప్రోద్భల పరచి పరిస్థితులను మెరుగు పరచుకోవాలనే కోరిక, ఆకాంక్షలకు దారితీసి, దాని కోసం కష్టపడి పని చేయాలనే మన స్తత్వాన్ని పెంచుతుంది. అయితే, దురదృష్టవశాత్తు, దేశంలోని పశ్చిమ ప్రాంతాలలో నివశిస్తున్న సింధీలు, గుజరాతీలు, మార్వాడీలు, పంజాబీలలాంటి వారిలో తప్ప సాధారణంగా మన ప్రజలలో ఆదర్శ వాణిజ్య ప్రవృత్తి లోపిస్తున్నది. వ్యవసాయ రంగంలో మిగులు ఉత్పత్తి సాధ్యమైనప్పటికి, సామాజిక ఆర్థిక వైఖరులలో అవసరమైన మార్పు లేకుండ, ప్రాథమిక రంగం నుండి, ద్వితీయ, తృతీయ రంగాలకు మానవ శక్తి తరలించబడదు. అంటే దీనర్థం, ఆర్థిక ప్రగతిని సాధించాలంటే అధిక వ్యవసాయోత్పత్తి, అవసరమైన సామాజిక ఆర్థికవైఖరులు అనే రెండు షరతులు కలసి మెలసి ఉండాలి. వ్యవసాయోత్పత్తి పెరగటంతో పాటుగా దాని కనుగుణంగా వ్యవసాయదారుల సంఖ్యలో తగ్గుదల వుంటుంది, ఉండాలి కూడా. అందువల్ల, వ్యవసాయ వృత్తులనుండి వ్యవసాయేతర వృత్తులకు మానవ శక్తిని తరలించకపోయినట్లయితే అధిక వ్యవసాయోత్పత్తి గ్రామీణ ప్రాంతాలలో తక్కువ ఉపాధికి, ఎక్కువ పాక్షిక నిరుద్యోగానికి దారి తీస్తుంది.

ఉత్తరప్రదేశ్‌లోని బుందేల్‌ఖండ్ ప్రాంతంలోను, థాయిలాండ్ లాంటి దేశంలోను అధిక వ్యవసాయోత్పత్తి ఉన్నప్పటికి, సరయిన వైఖరులు లోపించినట్లయితే అది, ఆర్థిక ప్రగతిలోకి దారి తీయదనే [illegible] రుజువు చేయబడింది. ఈ రెండు షరతులు కలిసి వున్న సమాజం

లేదా ప్రాంతంలో ఆర్థికాభ్యుదయం పెద్ద పెద్ద అంగ లేసుకుంటూ ముందుకు సాగుతుంది. పంజాబే దీనికి పేర్కొనదగ్గ తార్కాణం.

ప్రజలు తమలో నున్న "అంతా విధి వశమే" నన్న తప్పుడు దృక్పథాన్ని వదలించుకోకుండా, అంతా తమ కర్మ ప్రకారమే జరుగుతుందని తృప్తిపడి ఊరుకుంటే వారి కెవ్వరూ సహాయం చెయ్యలేరు. దైవానుగ్రహంకోసం చేసే ప్రార్థనలు నిష్ప్రయోజనమౌతాయి. ప్రభుత్వ పథకాలు ఎట్టి ఫలితాలనూ ఇవ్వజాలవు. ఇక దేశానికి మిగిలిన ప్రత్యామ్నాయమల్లా ఒక్కటే. అదే కమ్యూనిజం. అయితే, ఈ కమ్యూనిజం క్రింద ప్రజలు తమ కొరక జీవన విధానాన్ని ఎన్నుకోవడానికి గాని, తిరస్కరించడానికి గాని ఏలాంటి స్వేచ్ఛ వారి కుండదని గుర్తించాలి. పారిశ్రామిక సమాజాన్ని నిర్మించటానికి వ్యవసాయోత్పత్తిలోని గణనీయమైన భాగాన్ని తరలించడం కోసం సమిష్టి వ్యవసాయ క్షేత్రాలను ఒక వైపున నెలకొల్పుతూనే మరో వైపున పారిశ్రామిక తదితర వ్యవసాయేతర రంగాలలో వినియోగించేందుకు గాను గ్రామాలలోని మిగులు శ్రామికులను, కమ్యూనిజం ఒక పథకం ప్రకారం బలవంతంగా తరలిస్తుంది. ఈ విధంగా బలవంతంగా తరలించబడ్డవారు ఏ కర్మాగారంలో, ఏ సంస్థలో పని చేయాలన్న విషయం కూడా విశేషాధికారాలను సంక్రమించుకున్న ప్రభుత్వ ప్రతినిధులే నిర్ణయిస్తారు. మరో విధంగా చెప్పాలంటే, ప్రజల ఆర్థిక సంక్షేమాన్ని సాధించడానికి ప్రజాస్వామ్యం ఆర్థిక ప్రోత్సాహాలను వినియోగిస్తుండగా, అదే లక్ష్యాన్ని సాధించడానికి కమ్యూనిజం రాజకీయ నిర్బంధాన్ని వినియోగిస్తుందన్న మాట. ఏ వ్యవస్థలో చూచినా ఆర్థిక ప్రగతికి కొన్ని మూల్యాలను చెల్లించక తప్పదు. అయితే యిది, ప్రజాస్వామ్యంలో స్వచ్ఛందంగాను, యిష్ట పూర్వకంగాను వుండగా, నియంతృత్వంలో మాత్రం, మానవుని స్వీయ కోరికలతోగాని, సొంత అభిప్రాయాలతో గాని నిమిత్తం ఉండదు.



# గ్రామీణ వ్యవసాయ రంగాల నిర్లక్ష్యం. దానికి కారణాలు.

పట్టణ ప్రాంతంతో పోలిస్తే, గ్రామీణ ప్రాంతాల జీవన ప్రమాణాలు, తలసరి ఆదాయాలు, 1947నుండీ, విపరీతంగా పడిపోయాయి. విదేశీయులు మన తీరాలను వదిలి వెళ్ళిన నాటికన్నా ఈనాడు, ఈ రెండు ప్రాంతాల మధ్య అగాధాలత్యధికమయినాయి.

పట్టణ –గ్రామీణ ప్రాంతాల తలసరి ఆదాయాలుపై ఓ నిర్ణయానికి రావడానికి, కొన్ని ప్రతి బంధకాలున్నాయి. పట్టణ, గ్రామీణ జనాభా లెక్కలు, వ్యవసాయ, వ్యవసాయేతర రంగాల మొత్తం ఆదాయపు లెక్కలు అందుబాటులోనున్నా, గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయేతర వృత్తులవారి ఆదాయం, అదే మాదిరి పట్టణ ప్రాంతాల్లోని వ్యవసాయ వృత్తివారి ఆదాయాన్ని గూర్చిన వివరాలు మన కందుబాటులో లేవు. కనుక వ్యవసాయ, వ్యవసాయేతర రంగాల మొత్తం ఆదాయాలనుపోల్చి, సంతృప్తిచెందవలసిందే, ఎవరైనా. కాని, చాలావరకూ యిది కూడా ప్రయోజన కారే. ఏమంటే, వ్యవసాయం వృత్తిగా గలవారే గ్రామీణ జనాభాలో హెచ్చుశాతం,వారు రైతులైనా,లేకరైతుకూలీలైనా, యికగ్రామాల్లోని చేతి వృత్తులవారి, తదితర గ్రామీణ సమాజ సేవకుల ఆదాయం దాదాపు పూర్తిగా గ్రామపు వ్యవసాయ ఆదాయాన్ని బట్టే వుంటుంది.

1950,1960,1970 సంవత్సరాల్లో ఎఫ్ ఎ. ఓ సంస్థవారిచ్చిన వార్షిక వ్యవసాయ లెక్కల నాధారం చేసుకొని, భారత ప్రభుత్వం వారి కేంద్ర గణాంక శాఖ వారిచ్చిన ఆదాయాల వివరాలనుబట్టి, ఈ క్రింది పట్టికను రూపొందించడం జరిగింది.

నికర జాతీయోత్పత్తి తీరు_తెన్నులు [1950_51నుండి 1974_75మధ్య]
వ్యవసాయ, వ్యవసాయేతర ఆర్థిక రంగాలు [1960_61 ధరల ప్రకారం]

| కాలం | సంవత్సరం | తలసరి నికర జాతీయోత్పత్తి 1960_61 ధరల ప్రకారం మొత్తం సగటు | వ్యవసాయం. | వ్యవసాయేతరం. | 2లో 3శాతం | 3లో 2శాతం |
|---|---|---|---|---|---|---|
| ప్రణాళిక పూర్వం | 1950_51 | 254.1 | 204.3 (80.40) | 369.2 (145.30) | 55.3 | 180.7 |
| ప్రథమపంచవర్ష ప్రణాళిక | 1951_56 | 266.6 | 210.4 (78.92) | 405.0 (151.91) | 52.0 | 192.5 |
| రెండవ పంచవర్ష ప్రణాళిక | 1956_61 | 290.9 | 208.5 (71.67) | 516.8 (177.66) | 40.3 | 247.9 |
| మూడవ పంచవర్ష ప్రణాళిక | 1961_66 | 319.1 | 205.9 (64.5) | 612.4 (191.9) | 33.6 | 297.4 |
| వార్షిక ప్రణాళికలు సగటు | 1966_69 | 324.1 | 201.6 (62.2) | 604.6 (186.5) | 33.3 | 299.9 |
| నాల్గవ ప్రణాళిక | 1969_74 | 349.0 | 220.6 (63.2) | 610.2 (174.8) | 36.2 | 276.6 |
| అయిదవప్రణాళిక | 1974_75 | 343.3 | 209.4 (61.0) | 593.4 (172.9) | 35.3 | 283.4 |



పల్లె ప్రాంతాల పట్ల ప్రభుత్వం వారు ప్రదర్శించే వివక్షతను, సామాజిక సౌకర్యాలైన ఆరోగ్యం, వైద్యం, గృహ నిర్మాణం, రవాణా, విద్యుచ్ఛక్తి, విద్యా సౌకర్యం వంటి వాటి నంద జేయడంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్యనున్న వ్యత్యాసం, మూల ధన పెట్టుబడి విషయంలో ఈ రెండు ప్రాంతాల మధ్య ప్రభుత్వ పక్షపాతాన్ని రుజూ పరుస్తున్నది. రసాయనిక ఎరువులు, నీటి పారుదల సౌకర్యాలపై పెట్టుబడి ఎంత ముఖ్యమో, వ్యవసాయ రంగానికి సామాజికావసరాలపై పెట్టుబడులు కూడా అంతే అవసరం. నాగలి పట్టిన రైతు, ఆరోగ్యవంతంగా, విద్యా గంధంతో నుండకపోతే పై ఉపకరణాలను సమర్థవంతంగా వినియోగించుకొన జాలడు.

మంచినీటి సరఫరా సౌకర్యం విషయం చూస్తే_85 శాతం పట్టణ జనాభాకు, రక్షిత మంచినీటి సౌకర్యం సంస్థల ద్వారా లభిస్తూంటే, 61 మిలియన్ల మానవాళి నివసించే 1. 16 లక్షల గ్రామాలకి, ప్రాథమిక మంచినీటి సౌకర్యం కూడా కొరవడింది.

పల్లె ప్రాంతాలు విద్యుచ్ఛక్తి కొరతతో మాడిపోవడమే గాక, పారిశ్రామిక వేత్తలకు_వ్యవసాయ దార్లకూ సరఫరా చేసే విద్యుచ్ఛక్తి వెలలో కూడా వ్యత్యాసాలున్నాయి. ఉత్తర ప్రదేశ్‌నే ఒక ఉదాహరణగా తీసుకొంటే_

| సంవత్సరము | పరిశ్రమలకు యూనిట్ వెల పైసలులో | వ్యవసాయానికి యూనిట్ వెల పైసలులో |
|---|---|---|
| 1970_71 | 10.6 | 15.78 |
| 1971_72 | 10.0 | 16.68 |
| 1972_73 | 11.8 | 26.47 |
| 1973_74 | 14.0 | 29.75 |

మొత్తంమీద పరిశ్రమలకి విధ్యుచ్ఛక్తి యూనిట్ 14.0 పైసల రేటున సరఫరా అవుతూన్నది. అదే వ్యవసాయానికైతే 29.75 పైసలగ్గాని అందడం లేదు. పైగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంతో, బిర్లాలకు చెందిన హిందూస్థాన్ అల్యూమినియం కంపెనీవారొక ఒప్పందం చేసుకొన్నారు. దాని ప్రకారం, యూనిట్ 10.5 పైసల చొప్పున 30 మెగావాట్ల విద్యుచ్ఛక్తి సరఫరా చెయ్యాలి, ప్రభుత్వం. మనకున్న స్థితిగతుల్లో గోధుమ ఉత్పత్తికన్నా, అల్యూమినియం ఉత్పత్తి అత్యంత ప్రధానమైన దన్నట్లుగా 1961నుండీ బిర్లాలకు, విధ్యుచ్ఛక్తి యూనిట్ 2పైసలకే సరఫరా చేయబడుతూన్నదన్న విషయాన్నిచ్చట ప్రస్తావించడం, అప్రస్తుతం కాదు. యిక గొట్టపు బావికి ప్రతి ఒక హార్స్ పవరుకు సంవత్సరానికి రూ. 180 చెల్లించాలి, రైతు,వాస్తవానికతనికి విధ్యుచ్ఛక్తి అందినా, అందక పోయినాసరే. యిది రైతు వినియోగించే విధ్యుచ్ఛక్తి రేటును మరింతగా పెంచుతుంది.

మానవ మేధస్సును విద్యాగంధం వికసింపజేసినట్లుగా, మరొక ఏదీ చెయ్యలేదు. ఆర్థికాభివృద్ధి ఫలితంగా గాక విద్య అనేది ఆర్థికాభివృద్ధికొక ముందు షరతుగా, ఈనాడు సర్వే సర్వత్రా గుర్తించబడింది. యిది వ్యవసాయ రంగంతోకూడా యధార్థం కాగలదు. పట్టణ ప్రాంతాలతో పోలిస్తే, పల్లె ప్రాంతాల్లో ఒకటి, రెండు తరగతుల చదువుక్కూడా సౌకర్యాలు కొరవడినాయి. 1971 జనాభా లెక్కల ప్రకారం అక్షరాస్యత పట్టణ వాసుల్లో 52.49 శాతముంటే, పల్లె ప్రాంతీయుల్లో 23.74 శాతం మాత్రమే వున్నది.

యిక ఉన్నత సాంకేతిక విద్యకు సంబంధించి 12 వృత్తి కళాశాలలు, తర్ఫీదు సంస్థలకు చెందిన విద్యార్థుల సాంఘిక ఆర్థిక స్థితిగతులను పరిశీలించడం జరిగింది. శిల్ప-వాస్తు, సాంకేతిక, న్యాయ, యాజమాన్య, వైద్య, సాంఘిక సేవా శాస్త్రాలైన ఆరు వృత్తి విద్యల్లో శ్రీ బలదేవ్, ఆర్.శర్మ పరిశోధన జరిపి ఆఫలితాలను 1976ఫిబ్రవరి28, నాటిబొంబాయికి చెందిన ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లీలో ప్రచురించారు. దానిలో పల్లె ప్రాంతాలు ప్రబలంగానున్న దేశంలో, ఎంపిక చేసిన వృత్తి



విద్యల్లో పల్లెటూరు విద్యార్థులు కేవలం 13 శాతం మందే వున్నారు. అదే పట్టణప్రాంత విద్యార్థులు తమ దామాషాను మించి అత్యధికంగానున్నారు.

| పూర్వ రంగం | సంఖ్య | శాతం. |
|---|---|---|
| గ్రామము | 219 | 13.08 |
| పట్టణములు (లక్షలోపు) | 268 | 16.01 |
| పట్టణములు (లక్ష, ఆపైన) | 1159 | 69.24 |
| ఆధారాలు లేనివి | 28 | 1.67 |
| మొత్తం | 1674 | 100.00 |

వ్యవసాయాన్ని, తద్వారా గ్రామీణ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేయడమనేది పట్టణ ప్రాంతాల నుండి వచ్చిన పాలక వర్గం వారి చర్య. వాస్తవానికి మానవుని ఆలోచనలు, అభిప్రాయాలపై ప్రధానంగా అతడు పుట్టి-పెరిగిన యిల్లు పరిసర స్థితి-గతుల ప్రభావం పడుతుంది.

దేశ రాజకీయ నాయకత్వం హెచ్చుగా, పల్లెటూరి వాతావరణానికీ, అవసరాలకూ దూరంగా నివసిస్తూన్నదిగా నున్నప్పుడు, తెలిసో-తెలియకో వారు పట్టణాల కొరకే ఆర్థిక విధానాలను హెచ్చుగా రూపొందిస్తారు. శ్రీ సతీష్ కె. అరోరా 1972 ఆగస్టు, ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లీ, ప్రత్యేక సంచికలో ప్రచురించిన భారత క్యాబినెట్ మంత్రుల సాంఘిక స్థితి గతులను గూర్చి వ్రాసిన వ్యాసంలో-"1962-72 సంవత్సరాల మధ్య దశాబ్ది కాలంలో దేశంలో కేవలం 20 శాతమున్న పట్టణ ప్రాంతం, కేంద్ర క్యాబినెట్‌కు సగానికి పైగా సభ్యులనందించింది. వారిలో మూడింట రెండొంతులమంది పది లక్షలకు పైగా జనాభాయున్న నగరాల నుండి వచ్చినవారు. వ్యవసాయదారులనుండి వచ్చినవారి పాలు, 17 శాతం మాత్రం నిలకడగానే మిగిలిపోయింది.

పల్లెటూరి మానవుని మానసిక వర్తనం, గ్రామీణ సమాజ కార్యకలాపాలెలా వుండేదీ, పట్టణాల నుండి వచ్చి, కొత్త ఢిల్లీలో కూర్చునే

మంత్రివర్యులకు అవగాహనయ్యే అవకాశం బహుశః తక్కువగా ఉంటుంది. కనుక, పల్లె ప్రజలను గూర్చి వారికి మానసిక సానుభూతున్నా రైతు వరం ఎడ, వారి అవసరాలు, అభీష్టాలను గూర్చిన పరిజ్ఞానం, గ్రహణ శక్తి లోపించడమనే ప్రతిబంధకం ఉండనే ఉన్నది. పొలం యొక్క సమస్యలు వారికొక తెరవని పుస్తకం వంటివి.

పాశ్చాత్య దేశాల్లోనయితే రాజకీయ నాయకత్వం లేక పాలనాధికారం పట్టణ ప్రాంతానికి చెందినా, అంత ప్రమాదం లేదు. అక్కడి గ్రామీణ రంగం వారి ఆర్థిక వ్యవస్థలో కొద్ది భాగం మాత్రమే. పైగా అమెరికా వంటి దేశాల్లో వ్యవసాయ మంత్రిగా వ్యవసాయ వర్గం నుండి వచ్చినవారే వుండాలనే అలిఖిత నిబంధన నేర్పర్చుకొన్నారు. భారత దేశంలో మాదిరి, అక్కడ క్షామ భయంకూడా దగ్గరగా నుండదు.

నేషనల్ ఎకాడమీ ఆఫ్ ఎడ్మినిస్ట్రేషన్, ముస్సోరీ వారి జూలై 1961 సంచికలో శ్రీ ఆర్. కె. త్రివేది, డాక్టర్ కె. ఎన్. రావులు వ్రాసిన వ్యాసంలో దేశం మొత్తం మీద అప్పట్లోనున్న 1291 మంది ఐ. ఎ. యస్. అధికారుల్లో కేవలం 143 మంది మాత్రమే వ్యవసాయదారుని యింట పుట్టినవారు. అంటే 12 శాతమన్నమాట. ఈ ఉద్యోగాల్లోకి అభ్యర్థుల నెంపిక చేసుకొనే స్వభావంలో కాలం కూడా అంతగా మార్పులు తేలేక పోయింది. 1974లో ఐ.ఎ.యస్. అధికారులుగా ఎంపిక చేయబడ్డ వారిలో, వ్యవసాయ కుటుంబాలకు చెందినవారి శాతం కేవలం పధ్నాల్గుకు మాత్రం పెరిగింది. యితర ఉద్యోగాల్లో వీరి శాతం దామాషా హెచ్చుగా వుంటుందనుకొనడానికి కారణాలు కనపడవు.

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ వారి సర్వే ప్రకారం 19 5సంవత్సరపు ఐ.ఎ.యస్.,ఐ.ఎ.యఫ్.ఉత్తీర్ణులు165మందిలో,మొత్తం 50 మంది మాత్రం పల్లెప్రాంతీయులు, వ్యవసాయ వ్యవసాయేతర కుటుంబాలనుండి వచ్చిన వారంతా కూడి. అంటే పట్టణ ప్రాంత యువకునకు ఉన్నత ఉద్యోగాల్లో ప్రవేశించడానికి, తనతో పోటీ చేస్తున్న పల్లెప్రాంతపు యువకునికన్న 9 రెట్లవకాశాలు హెచ్చుగానున్నాయన్న



మాట. (భారత ప్రభుత్వ పబ్లికేషన్స్ డివిజన్ వారు 1971లో ప్రచురించిన "భారతదేశపు పాలనాధికారులు"-రచయిత శ్రీ పి.సుబ్రహ్మణ్యం)

శ్రీసుబ్రహ్మణ్యం తేల్చింది, భారత దేశంలోని సివిల్ సర్వెంట్సులో నూటికి 80 మందికి పైగా బస్తీలలోని మధ్య తరగతి వేతనోద్యోగులు వృత్తిదార్ల కుటుంబాలనుండి వస్తున్నారని. అంతేగాక కేంద్ర ప్రభుత్వ సర్వీసులన్నింటిలోనూ, వ్యవసాయ, వ్యవసాయ కూలీల కుటుంబాల వారత్యల్పం. ఈ వర్గంవారు, చేతి వృత్తుల, పారిశ్రామిక కార్మికుల కంటేకూడా దీన్లో వెనుకబడివున్నారంటారు- శ్రీ పి. సుబ్రహ్మణ్యం.

బొంబాయికి చెందిన ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లీ 1976 నవంబరు 28 సంచికలో శ్రీ బలదేవ్ ఆర్. శర్మ పై మాటలను బలపరుస్తూ అవి ప్రముఖమైనవని పేర్కొన్నారు. "ఈ పరిశీలన విస్తృత ప్రాతిపదికపై జరిగింది. పైగా యిది కేంద్ర ప్రభుత్వోద్యోగాల ఎంపిక రెండు సైద్ధాంతిక నిబంధనలకు లోబడి జరుగుతూంటుంది, కనుక. మొదటిది ఆర్థికంగా వెనుక బడ్డ షెడ్యూలు కులాల, తెగల వారికై ప్రత్యేకించ బడ్డ కోటా. రెండవది, భారత దేశంలో ప్రజాస్వామ్య సోషలిజం స్థాపన."

ఊహాతీతమైన ప్రభుత్వ పథకాలు, అతి ముఖ్యంగా గ్రామీణ ప్రజల సంక్షేమానికుద్దేశింపబడ్డా, దాని కొరకు రూపొందించబడ్డా, ఆ పథకాలు వాస్తవానికి దగ్గరగానున్నా లేకున్నావాటి వైఫల్యానికి, సంపూర్ణ శక్తితో అమలు జరపబడకపోవడానికి పైన చెప్పిన పరిధిలోనున్న నిరంకుశప్రభుత్వ యంత్రాగమే (బ్యూరోక్రసి) కారణం.

వక్రమైన అభివృద్ధి ఈ సందర్భంలో ఏమిలేదని పాఠకుడు గమనింపవలసి యున్నది, ఉద్యోగాల్లోని పైస్థానాలకెంపిక హెచ్చుస్థాయిలో ప్రస్తుతమున్న బ్యూరోక్రసినుండే జరుగుతూండడాన, పై ఉన్నత స్థానాల్లోకి కొత్తగా చేరేవారు తరచూ ఈ ఉద్యోగాల్లోనున్న వాని వంశజులే అవుతూంటారు. మన మిదివరకే, కొద్ది ముందు పేజీల్లో చెప్పుకొన్నట్లుగా వృత్తి విద్యా కళాశాలలోని విద్యార్థులు ప్రభుత్వం

లోనూ. పై పరిశ్రమల్లోనూ, పర్యవేక్షక- యాజమాన్య ఉద్యోగాలు నెరపేవారి, స్వయం ఉపాధివృత్తిదార్ల, వ్యాపారస్తుల- కుమారులు, కుమార్తెలు కావడం దీనికొక స్పష్టమైన ఉదాహరణ. దీనర్థం ప్రస్తుత మున్న నిరంకుశ ప్రభుత్వ యంత్రాంగం (బ్యూరోక్రసి) ఒక వంశ పారంపర్య కులంగా, శీఘ్రగతిన పెంపొందుతూన్నదన్నమాట. ప్రభుత్వం లోని పై ఉద్యోగావకాశాల ద్వారాలు, దాదాపు ప్రభుత్వ ప్రాకారాలకు వెలుపలనున్న వారికి, ఆచరణలో మూసి వేయబడ్డాయన్న మాట.

యిదంతా చెప్పేది వ్యవసాయేతర కుటుంబాలనుండి వచ్చిన రాజకీయ నాయకుల, పాలనాధికారుల సామర్థ్యాన్ని నిజాయితీనిగూర్చి తర్కించడానిక్కాదు. దీని అర్థం రాజకీయ నాయకుని, పాలనాధికారి విలువలు, అభిరుచులు ఒక వంకా, వారు ఎవరి కార్య- కలాపాలలైతే నడిపించ వలసియున్నదో వారి విలువలు, అభిరుచులు మరొక వంకా- ఈ రెంటికి సంబంధం, సమన్వయం లేదని చెప్పడానికే. తన కుటుంబ ఆదాయ ఆధారాలు, తన పరిసరాల యొక్క ప్రభావం, అదుపు, మానవుని అభిప్రాయాలపై చాలా వరకూవుంటాయి. తన తల్లి-దండ్రులు, పరిసర వాతావరణం, వ్యాపారం, స్నేహితులు, పరిచయాలు, బంధువులు- వీటన్నింటి వెరసి సముదాయం జీవితంపై మనిషికుండే దృక్పథాన్ని నిర్ణయిస్తుంది. ఆ రకంగా ఏర్పడ్డ దృక్పథాన్ని, అభిప్రాయాలనూ విద్య అంతగా మార్చలేదు. కాకుంటే, వాటిని స్థిర పరుస్తుంది.

కోట్లాది గ్రామీణ ప్రాంతపు మూగ ప్రజల స్థితి గతుల పట్ల వాస్తవానికి చింతించినా, పరిశ్రమప్రాతిపదికగానుండే పద్ధతిలో పర దేశపు ఆర్థిక శాస్త్రవేత్తలు చేసిన సిఫార్సులను నెహ్రూ ఆమోదించాడు. అధ్యక్షుడు మావో మాదిరి భారత దేశ సమస్యల కొకస్వతంత్రపరిష్కార మార్గాన్ని రూపొందించలేకపోయాడు. దీనికి వివరణపేర్కొనడం అంత కష్టంకాదు. అధ్యక్షుడు మావో మాదిరి గాక నెహ్రూ పట్టణ వాతావరణంలో ఉద్భవించి విదేశీ విద్య నభ్యసించిన వాడు కావడమే కారణం.



# పారిశ్రామికవ్యవస్థ

ఆదాయాలను పెంచి, పడిపోతూన్న జీవన ప్రమాణాలను సరి చేసి, అభివృద్ధి నధికం చేయాలంటే, పెద్ద ఎత్తున వ్యవసాయ రంగాన్నుండి, పారిశ్రామిక, సేవాకార్యక్రమాది వ్యవసాయేతర రంగాలకు శ్రామిక శక్తిని మరల్చనిదే సాధ్యంకాదు. దీర్ఘ కాలంలో ఈ పంథాలో నికి మార్చకపోతే ప్రస్తుతం మనలను బెదిరిస్తూన్న ప్రమాదాలు మరింత తీవ్ర రూపం దాల్చగలవు.

తిండేగాక, యితరేతర విభిన్న మానవవాంఛితాలనేకంవున్నాయి. వినిమయ వస్తూత్పత్తి, వినియోగాల పై ఆంక్షలు విధించడం సాధ్యం కాదు. అదే మాదిరి ఆర్థిక వ్యవస్థలోని సేవారంగంలోకూడా, వ్యవసాయ రంగాల్లో, ఉత్పత్తి కారకమైన భూవైశాల్య పరిమితితో పోల్చదగ్గ పరిమితి పారిశ్రామిక, సేవా రంగాల్లో తీవ్రమైనదేమీ లేదు. కనుక భారత దేశం వంటి చోట్ల అవసరమైన, ఎంచుకొన్న వ్యవసాయేతర వనర్లు, అవకాశాలలో పరిమితి లేదు. వ్యవసాయేతర రంగంలో వినియోగించగల మానవ సంఖ్య పై కూడా పరిమితి లేదు. కనుక వ్యవసాయేతర వనర్లను పెంపొందించుకొనడం, మన జీవన ప్రమాణాలను పెంపొందించుకొనే మార్గంగానేగాక ఉద్యోగావకాశాలనధికం చేయడానిక్కూడా, అవసరం.

మనకెదురుగానున్న ప్రశ్న- మన మాచరించవలసిన పారిశ్రామిక విధానం ఎలా ఉండాలి? అనేది. 1947లో మనకు రాజకీయస్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి, ఏ రకమైన విధానాన్ని అవలంభించవలసింది? అనేది.

మన ఆర్థిక ప్రగతికి ఏ మార్గాలనవలభించవలసింది, ఏ మార్గం వెంట వెళ్ళియుంటే బాగుండేది? అనే అంశాలపై రెండాలోచనలున్నాయి.

మొదటిది, భారతదేశపు రాజకీయ చైతన్యాన్ని, యుగ పద్ధతికి తెచ్చిన మహాత్మగాంధీదైతే, రెండవది ఆయన వారసుడు స్వతంత్ర భారత తొలి ప్రధానయిన జవహర్లాల్ నెహ్రూది.

ఈ క్రింది పేర్కొన్న ఇంటర్వ్యూ, యంత్రాలను గూర్చి గాంధీజీ కున్న అభిప్రాయాలను స్పష్టపరుస్తుంది.

లఘు పరిశ్రమ ద్వారా వికేంద్రీకృత ఉత్పత్తిని, తన తిరుగులేని విశ్వాసాన్ని ప్రదర్శిస్తూ గాంధీజీ, ఓ పర్యాయం చెబుతాడు. "ఒక ప్రత్యేక కేంద్రంలో అత్యంత సంక్లిష్టమైన యంత్రాల ద్వారా అత్యల్ప చేతులనుండి ఉత్పత్తి జరిగేదానికన్నా, ప్రజల సొంత యిండ్లలో మిలియన్ల రెట్లుగా నుండే వ్యక్తిగత ఉత్పత్తిని నేను కోరుకుంటాను."

భారతదేశం అనుసరించవలసిన విధానాన్ని గూర్చి గాంధీజీ స్పష్టపర్చింది- లఘుపరిశ్రమల లోనూ, కుటీరపరిశ్రమల్లోనూ మానవ శ్రమశక్తి ద్వారాసాధ్యంగానివాటినే, భారీయంత్ర పరిశ్రమలు ఉత్పత్తిచెయ్యాలన్నది.

గాంధీజీ తన మాటల్లో ఈ క్రింది విధంగా సంక్షిప్త పర్చి చెప్పాడు.

"నేను కోరుకొంటూన్న భారతంలో, భావి సామాజిక పరిణామం రాట్నం. అది ప్రతిబింబించే పరికరాలపై ప్రస్ఫుటంగా ఆధారపడాలి. దానిలో పల్లెవాసుల ప్రగతికి, శ్రేయస్సుకు ఉపకరించేదంతా మిళితమైవుంటుంది. గ్రామీణ చేతి వృత్తుల సరసనే, విద్యుచ్ఛక్తి, నావల నిర్మాణం, ఇనుప పనులు, యంత్రాల తయారీ, తదితర పరిశ్రమ లన్నీ వుండడాన్ని వీక్షిస్తున్నాను. కానీ ఆధార క్రమం వ్యతిరేక పరిక్రమములో నుండాలి. పారిశ్రామికీకరణ, యింతవరకూ గ్రామాలను, గ్రామీణ వృత్తులనూ నాశనం చేసేట్టుగా రూపొందించబడింది. రానున్న కాలంలో అది, గ్రామ ప్రాంతాలకు, గ్రామీణ వృత్తులకూ ఉపకరించేట్లుగా నుండాలి. ప్రభుత్వం వారే రూపొందించి నడిపే కేంద్రీకృత పరిశ్రమ ద్వారా జీవితావసరాలను కేంద్రీకృతం చేయడం, సమిష్టి శ్రేయస్సుకుపకరిస్తుందనే, సమతావాద వ్యూహంలో నేనుపాలు పంచుకొంటాను." [నిర్మాణ కార్యక్రమం ఎందుకు? భారత జాతీయ కాంగ్రెసు, క్రొత్తఢిల్లీ వారి ప్రచురితం పేజీ 18]



మహాత్ముడు భారత దేశ రాజకీయ రంగంలో ప్రవేశించిన నాటి నుండి, దేశానికి కుటీర పరిశ్రమల వల్ల ఉపయోగాలు, వాటిని ప్రోత్సాహపరచటాన్ని గురించి వాదిస్తూనే ఉన్నాడు. భారత దేశం బొంబాయి, ఢిల్లీ, కలకత్తాలవంటి నగరాల్లో కాదు, పల్లెల్లో నివశిస్తుందని చెప్పాడు. పల్లెవాసులు ఎక్కువ మంది నిరుద్యోగులుగానో, పాక్షిక ఉద్యోగులుగానో వుండటమే వారి పేదరికానికి కారణమన్నాడు. జాతీయాభివృద్ధికి ప్రోదిజేసి, లాభదాయకమైన ఉత్పాదక ఉద్యోగాలను వారికివ్వాలన్నాడు. తక్కువ భూ వైశాల్యం, మూలధనం కొరత, హెచ్చు మానవశక్తి ఉన్న భారతదేశానికి నామమాత్ర పెట్టుబడితో ఎక్కువ ఉపాధిని కల్పించే కుటీర పరిశ్రమలు సమస్యలను పరిష్కరించగలవని వాదించారు. అంతేగాక పాశ్చ్య పరిస్థితుల్లో మూలధన ప్రాతిపదికగా నుండే యంత్ర పరిశ్రమలు ఉద్యోగులను, సంపదను కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం చేసి, తద్వారా పెట్టుబడిదారీ విధానంలోని అనర్థాలన్నిటికీ కారణం కాగలవని హెచ్చరించాడు. గాంధీజీ చేతిలో సహవాసిగానున్న రాట్నం అన్ని రకాల చేతివృత్తులకీ, కుటీర పరిశ్రమలకు ప్రతిబింబం.

పండిత జవహర్లాల్ వ్యక్తిగతంగా భారీ పరిశ్రమల కనుకూలం. 1953 జనవరిలో జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో చేసిన ప్రసంగం, ఆయన మనస్సులోని భావాలను స్పష్టంగా ప్రతిబింబిస్తుంది.

"పారిశ్రామికీకరణ ప్రగతికి మూలాధారం గనుక భారీ యంత్ర పరిశ్రమలకు హెచ్చు ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహించాలని చెప్పబడింది, యీ సంఘ సమావేశంలో. మీరది చేయకుంటే, సహజంగా పారిశ్రామికాభివృద్ధి కాలస్యం జరుగుతుంది. వినిమయ వస్తూత్పత్తి పరిశ్రమలను స్థాపించి, వానినుండి క్రమేణా ధనాన్ని పొదుపుచేసి, తద్వారా మరేదో నెలకొల్పి దానినుండి మరికొంత ఉపాధి సౌకర్యాలను కల్పించుకో వచ్చుననే వాదాన్ని తరచూ చెబుతూంటారు. అది ప్రణాళికా దృష్ట్యా పూర్తిగా నిరాకరించబడ్డ సిద్ధాంతమని నేను విశ్వశిస్తున్నాను. వివరాల్లోకి వెళ్ళడం నా కిష్టం లేదుగాని, అక్కడక్కడా దీనివల్ల కొంత ప్రయోజనం వనగూ

డినా, ఆ విధానం మాత్రం ప్రణాళికా పంథాకు ఏ మాత్రం దగ్గరగా నుండదు. పారిశ్రామికమైన దేశం ప్రగతి పథంలో పయనించాలంటే, పరిశ్రమలు నెలకొల్పాలిగాని, తల నూనెలు వంటి వాటిని తయారుచేసే చిన్న-చిన్న పాత సంస్థల, మిల్లుల చట్రం నుండి మనం బయట పడక పోతే లాభం లేదు. ఆ పరిశ్రమలు చిన్నవా? పెద్దవా? భారీ వినిమయ వస్తూత్పత్తి పరిశ్రమలా? లేక లఘు పరిశ్రమలా అనే మీమాంసకు తావు లేదిక్కడ. మనం అట్టడుగు నుండి పారిశ్రామిక ప్రగతికి ప్రాతిపదికను నిర్మించాలి. కనుక, మనకు గణన కొచ్చేది భారీ పరిశ్రమలేగానీ మరేవీ కాదు. కాకుంటే కొంత సమన్వయ కారణంగా కొంత ప్రధాన పాత్ర వహించడం మినహాయించి, మనక్కావలసింది భారీ యంత్రోత్పత్తి పరిశ్రమలు, భారీ పరిశ్రమలు దానికి కొంత సమయం అవసరం గనుక వాటిని సాధ్యమైనంత శీఘ్రంగా నెలకొల్పాలి.

సోషలిస్టు తరహా సమాజ స్థాపనాశయం సాధనకై 1956 ఏప్రియల్‌లో వ్యవహారిక తీర్మాన రూపంలో, పారిశ్రామిక విధాన తీర్మానాన్నొకదాన్ని తీసుకొచ్చారు. ఆర్థిక ప్రగతి, పారిశ్రామికీకరణ గమనం, ముఖ్యంగా భారీ పరిశ్రమలు, యంత్ర తయారీ పరిశ్రమలు పెరగడం, ప్రభుత్వ రంగ పరిశ్రమలు విస్తరించడం, భారీసహకార రంగం విస్తరించడం, పై ఆశయసాధన కవసరమన్నారు. ఆ తీర్మానాన్నే ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో పొందుపర్చడం జరిగింది.

చండీఘర్‌లో జరిగిన అఖిల భారత కాంగ్రెసు కమిటీ సమావేశాల్లో సెప్టెంబరు 28, 1959న ప్రసంగిస్తూ జవహర్లాల్ నెహ్రూ తన విధానాన్ని సుస్పష్టపరిచాడు.

"సమగ్ర ప్రణాళికల ప్రాథమికాశయం ఉత్పత్తిగాని, ఉద్యోగాలు కాదు. ఉద్యోగాలు ముఖ్యమే. కానీ ఉత్పత్తి సందర్భంతో మాత్రం పూర్తిగా అప్రధానం. ఉద్యోగమనేది ఉత్పత్తి ననుసరించి ఉంటుంది గాని, ముందుండదు. ఆధునిక పద్ధతులు, మార్గాలపై ఉత్పత్తి ఆధారపడి వుంటుంది"



పారిశ్రామిక ప్రగతి, జాతీయార్థికాభివృద్ధి, దీర్ఘ కాల గమనంలో బొగ్గు, విద్యుచ్ఛక్తి, ఇనుము, ఉక్కు, భారీ యంత్రాలు, భారీ రసాయనాలు, భారీ పరిశ్రమల వంటి సాధారణ మూల పెట్టుబడి సృష్టి అభివృద్ధి పర్చే శక్తిపై ఆధారపడుతుందని, శ్రీ నెహ్రూ, ఆయన సలహాదార్లు వూహించారు. భారీ పరిశ్రమలకు హెచ్చు మూల ధనమవసరమన్నది వాస్తవమేనైనా, అవి ఉత్పాదనశక్తి సందుకొనడానికి దీర్ఘ కాలం పట్టినా, అవి లేకుంటే భారత దేశం తయారీ వస్తువులనే గాక, నిత్య జీవితావసర వస్తువుల దిగుమతిని కూడా కొనసాగించుకోవలసి వస్తుంది. దానివల్ల దేశంలో మూలధన పెట్టుబడి పేరుకొనడానికి దెబ్బ తగులుతూన్నది. కనుక సాధ్యమైనంత శీఘ్రంగా భారీ పరిశ్రమలను విస్తరింపజేయాలి. అందువల్లనే ప్రథమ పంచవర్ష ప్రణాళిక మినహా, మిగిలినవన్నీ శీఘ్ర ప్రగతికి భారీ పరిశ్రమలు ప్రాథమికావశ్యకాలనే పూర్వ సిద్ధాంతం ఆధారంగా రూపొందించబడ్డాయి. ఆర్థిక వ్యవస్థ స్వయం పోషకం, స్వయం ఉత్పత్తి జనితం కాగల స్థాయిలపై వీటి విస్తరణ ఆధారపడి వుంటుంది. తద్వారా మధ్య, లఘు పరిశ్రమల పెరుగుదలను ప్రోత్సాహపరుస్తుంది, వాటి కవసరమైన భాగాల నుత్పత్తి చేస్తూ, వాటి ఉత్పత్తులను వినియోగించుకొంటూ. ఆ రకంగా హెచ్చు ఉద్యోగావకాశాలను కలిగిస్తాయి. భారత దేశంలో ప్రణాళికా వ్యూహం సాధ్యమైనంత త్వరగా దేశాన్ని గావించడం, పారిశ్రామికీకరణం అంటే దాని అర్థం మౌలిక భారీ పరిశ్రమల కగ్ర తాంబూలం యివ్వడం.

## మూలధన ప్రాతిపదిక పరిశ్రమల శూన్య స్థితి

శ్రీ నెహ్రూ వాంఛించిన పాశ్చాత్య పద్ధతి నకలు అభివృద్ధి, తలసరి కార్మికునికి హెచ్చు మూలధనాన్ని కోరుతుంది గనుక, అది నాడూ-నేడూ ఆచరణ సాధ్యం కానిదని దానికి విరుద్ధ ఆలోచనగలవారు చేసే వాదన.

రాశిలోను, గుణంలోనూ, తదితర సహజ వనరులలోనూ భూమి పరిమితంగా నుంది. జనాభా పెరుగుదల అపరిమితం. మూల ధన పెరుగుదల, లేక సాంకేతికాభివృద్ధి, లేక రెండూ కలసి అధికమయితేనే, తలసరి ఆదాయాలు గానీ ఉత్పత్తులు గానీ పెంపొందేది. ఈ పెరుగుదల, జనాభా పెరుగుదలను మించుండాలి. భౌతిక సంపద, సుఖాలు కావాలని మనసులో బలీయంగా వాంఛించే శ్రామిక శక్తి దాని సాధనకై శ్రమించగలదని ఆశించవచ్చు.

పొదుపు, నిల్వల రేటు లేక మూలధన నిల్వ రేటు-మరోమాటలో చెప్పాలంటే మూలధనం రూపొందే రేటు లేక ఆర్థిక వ్యవస్థలో నికర పెట్టుబడి రేటు- మాత్రమే ప్రాథమికంగా ఆర్థిక ప్రగతిని నిర్ణయించేది. ఆదాయ-వ్యయాల మధ్యనున్నవ్యత్యాసమే పొదుపు. యిది ధనరూపంలో గానీ లేక బ్యాంకు డిపాజిట్ల రూపంలోగానీ వుండవచ్చు. దీన్నే కట్టడాల నిర్మాణం, కర్మాగారాలను స్థాపించడం, వ్యవసాయ కమతాల నభివృద్ధి పర్చడం, వంటి వాటికి పెట్టుబడి పెడితే, అది మూల ధనంలోకి మారిపోతుంది. మూలధన సృష్టిలో, నిలువ సరుకులో చేరింది కూడా కలపవచ్చు, సిద్ధాంతరీత్యా.

దేశీయంగా, మనకు మూల ధన వనర్లు రెండున్నాయి. ఐచ్ఛిక పొదుపు, పన్నులు. వీటిలో మనం చర్చించేది, మొదటి అంశాన్ని గూర్చే.

మన గృహ పరిభాషలో చెప్పుకోవాలంటే, సంపాదించే దానికీ, తినే దానికీ మధ్య నున్న వ్యత్యాసమే పొదుపు. మనది సాంద్ర వ్యవసాయార్థిక వ్యవస్థగల దేశం. ఆదాయాలు అల్పం. వినిమయాలు, వ్యయాలు కూడా జీవనాధారానికి దగ్గరగా మాత్రమే వున్నాయి. జనాభా వద్ద చేరిన మొత్తం ఆదాయం ఆహారానికి, సాపేక్షికముగా అది మానవావసరాలైన బట్టలు, గృహావసరాల వరకే వినియోగించుకొనే దేశాల్లో పొదుపనేదంత తేలికగా సాధించేది గాదు. ప్రస్తుత ధరల సూచి ప్రకారం, 1973-74లలో ప్రైవేటు వ్యయం రూ. 43,062 కోట్లు. మొత్తం జాతీయోత్పత్తిలో యిది 75 శాతం. వ్యయం బట్టలోనుండి 65 శాతం ఆహార పదార్థాలకే పోతూంది. ఒక వంక పెరుగుతూన్న జనాభా, వేరొక వంక కనీస సౌకర్యాలు అందాలి. ఆ అవసరాలన్నీ తీరాలి. కనుక వీటి సరఫరా నిరంతరం విస్తృతమవుతూండాలి. దీనివల్ల వచ్చే ప్రోత్సాహం, తగిన స్థాయిలో, రాశిలో నిల్వలు ఏర్పడటానికి మూలధనం మిగలడానికి తోడ్పడాలి.

ఒక రూపాయి విలువగల అధిక దిగుబడి నివ్వడానికి కావలసిన మూలధన పెట్టుబడిని గూర్చి ప్రణాళికా సంఘంవారి ప్రలంబాకృతి చాలా నిరాశాజనకంగా, వంకరగా నున్నది. మొదటి పంచవర్ష ప్రణాళికలో పెట్టుబడి-ఉత్పత్తి 3:1 దామాషానున్నాయి. అప్పట్లో పంటలు బాగా పండడం, అడవులను కొట్టివేసి, వ్యవసాయ భూమిని విస్తరింపజేయడం వల్ల, అది సాధ్యపడింది. దానికి మనం కృతజ్ఞతలు చెప్పాలి. అడవులను కొట్టడంతో వసగూడిన కలప నష్టం, ప్రకృతి నష్టం పరిగణనలోనికి తీసుకోవడం జరగలేదు. దాన్ని కూడా లెఖ్ఖలోనికి తీసుకొంటే, వాస్తవ దామాషా 1. 88:1 గా వున్నది. ద్వితీయ పంచవర్ష ప్రణాళికా లక్ష్యంగా నిర్దేశించుకొన్నది. 2.3:1 అదే తృతీయ, చతుర్థ ప్రణాళికలకి 2. 62:1 మరియూ 3.36:1 వంతునున్నది, వరుసగా. కానీ యివన్నీ కేవలం ఆశాజనితంగానే మిగిలిపోయాయి. వాస్తవ దామాషాలు ద్వితీయ, తృతీయ ప్రణాళికలో లక్ష్యాలకన్నా రెండింతలు హెచ్చుగా నున్నట్లు రుజువయినాయి.

పెట్టుబడి-ఉత్పత్తుల దామాషా భవిష్యత్తులో 4:1 దామాషాకి తగ్గగలదని, ప్రస్తుతమున్న జనాభా పెరుగుదల 2.5 నుండి సంవత్సరానికి

2.25 శాతానికి తగ్గుతుందనుకుంటే, యిప్పుడున్న జీవన ప్రమాణాలను నిలబెట్టుకొనడానికి 9 శాతం అదనపు పెట్టుబడి అవసరం [2.25×4 = 9.00 శాతం] వార్షిక జాతీయాదాయంలో తలసరిఉత్పత్తి .5శాతం పెరగాలంటే రూ. 9ప్లస్ రూ.4.00పెట్టుబడి అదనంగా అవసరమవుతుంది]అదే 2 శాతంపెరగాలంటే 17 శాతం అదనపు పెట్టుబడవసరం.17 శాతం వార్షిక పెట్టుబడి వంతునయితే, ప్రస్తుతమున్న జీవన ప్రమాణాలు రెట్టింపు మెరుగ్గావడానికి 51 సంవత్సరాల కాలం పడుతుందని లాగర్ధెమిక్ లెఖ్ఖలు చెప్పుతున్నాయి. అయితే మన జాతీయాదాయాల్లో పొదుపు 1950-51లో 5 శాతంగానుంటే, 1955-56కు 6.3 శాతంగాను, 1960-61లో 3.5 శాతంగానూ 1965-66లో 4.1 శాతంగానూ 1971-72కల్లా 4.8 శాతంగానూ వున్నాయి.

మనకున్న అపార జన సంఖ్య, దాని పెరుగుదల, మన సహజ వనర్ల మధ్యనున్న దామాషావల్ల స్వల్ప నిల్వలు రావడం ఒక వంక, వేరొక వంక శ్రేష్ఠత లోపించిన మన మానవ ఉత్పత్తి కారకం- వీటివల్ల భారీ మూల ధన సాంద్ర సంస్థలు, భారీ పరిశ్రమలు కూడనివని, వికేంద్రీకృత తక్కువ మూల ధనంతో కూడుకొన్న లఘు పరిశ్రమలు తగినవనే వాదనను వాస్తవంలో ఖండించలేకపోతున్నాం.

చిన్న, చిన్న దేశాలైన ఐర్లండ్, పోర్టారికా, లిబియన్ అరబ్ రిపబ్లిక్‌వంటి దేశాలు వినా, 1975 ప్రపంచ బ్యాంకువారి చిత్రపటం ప్రకారం వార్షిక తలసరి జాతీయాదాయం 2000 డాలర్లకు మించి ఉన్న దేశాలు, 22 మాత్రమే. 1973 మధ్య కాలంలో ఐర్లండ్, పోర్టారికా, లిబియన్ అరబ్ రిపబ్లిక్‌ల జనాభా వరుసగా 3030, 2950, 2119వేలు మాత్రమేనని గుర్తుంచుకోవాలి. ఈనాడు మొత్తం శ్రామిక శక్తిలో 4వ వంతును మించి వ్యవసాయంలో నున్న దేశాలు [సోవియట్ రష్యాలో 32 శాతం, పోలెండ్‌లో 38 శాతంగా నున్నది] మొత్తం జాతీయాదాయం హెచ్చుగా నున్నప్పటికీ ఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశాల క్రింద జమకట్టడానికర్హంకాదు.

ఆర్థికంగా అభివృద్ధిని సాధించిన మిగిలిన 20 దేశాల్లో, డెమొ



క్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ,జెకొస్లేవేకియా30 ఏండ్లక్రితంవరకూ జర్మనీలో అంతరాగ్భాలే. అవి కమ్యూనిస్టు శిబిరంలోనికి చేరక పూర్వమే, ఆర్థిక ప్రగతి నందుకున్నాయి. యిక మనకు మిగిలింది 18 దేశాలు, ఆర్థిక ప్రగతి పరిశీలనార్థం. ఇజ్రాయిల్, స్విడ్జర్లాండ్ మినహా, మిగిలిన 16 దేశాల్లోనూ, 8 దేశాల చొప్పున, రెండు తరగతులుగా విభజించవచ్చు. మొదటి తరగతిలోనున్న నెదర్లాండు, బెల్జియం, జపాన్, జర్మనీ, యునైటెడ్ కింగ్‌డం లేక బ్రిటన్, ఇటలీ, డెన్మార్క్, ఫ్రాన్సు దేశాల్లో జనసాంద్రతతో పోలిస్తే, సహజ వినర్లు బహుస్వల్పం. కానీకొన్ని వలస రాజ్యాలను,సామంత రాజ్యాలనూ ఆక్రమించుకొని, తమదేశంలో గల వనర్లకొరతను తీర్చుకొన్నాము.

ఆస్ట్రియా, నార్వే, స్వీడన్, అమెరికా సంయుక్త రాష్ట్రాలు, న్యూజీలాండు, ఫిన్లండ్, కెనడా, ఆస్ట్రేలియాలతో కూడిన 8 దేశాల్లో జనసాంద్రతతో పోలిస్తే, భౌతిక వనర్లత్యధికం. కనుక వాటికి పరాయి నేల నాక్రమించవలసిన అవసరమూ లేదు, అదిక్షమార్హమూ కాదు. వారికున్న సొంత వనర్లే కర్మాగారాలక్కావలసిన ముడి సరకుల నందించగలవు, గ్రామీణ ప్రాంతాల్లోని అవసరాలకు పోను మిగిలిన ఉత్పత్తులు పారిశ్రామిక కార్మికులకు మూల ధనాన్ని సృష్టించే రంగంలోని వారికి కావలసిన తిండి నందించగలవు.

సోవియట్ రష్యాతో సహ [తలసరి జాతీయోత్పత్తి 2030 డాలర్లు మాత్రమే.] మరేయితర దేశాన్నికూడా పూర్తి అభివృద్ధిని సాధించిన, లేక ఆర్థిక ప్రగతినున్న దేశాలగా పరిగిణించలేం. కొరియా, పాకిస్తాన్, శ్రీలంక, భారతదేశం మినహా, మిగిలిన దేశాలన్నింటిలోనూ భూమి, లేక సహజ వనర్లు-మానవసంఖ్య దామాషా అత్యధికమైనప్పటికీ, వాటి వనర్లకు తగిన అంతస్థు నందుకొనలేక పోయాయి, జీవస్థాయిలో గాని, లేక తలసరి ఆదాయంలో గానీ- దీనికి గల ప్రధాన కారణం వారికున్న మానవ ఉత్పత్తి కారకంలో శ్రేష్టత, అభివృద్ధి చెందిన దేశాల్లోనున్నంతగా నుండకపోవడమే. అందువల్లనే ఈ దేశాలు అభివృద్ధి చెందిన దేశాల ఆక్రమణలోనికి రావడం. సోవియట్ రష్యా విషయంలో

మరోకారణంకూడావున్నది. వారిఅభీష్టానికివిరుద్ధంగా, కమ్యూనిస్టులు రైతాంగాన్ని బలవంతంగా సమిష్టి వ్యవసాయ పద్ధతికి నెట్టడంతో, ఉత్పత్తి తక్కువగా నుండడంవల్ల వ్యవసాయ రంగంనుండి కార్మికులను యితరేతర రంగాలకు మరల్చడానికవరోధం ఏర్పడింది.

పైన పేర్కొన్న నాలుగు దేశాలు, వనర్ల కొరత, జనావళి కృషిలో నాణ్యం తక్కువగావడంఅనేవాటితోపీడింపబడుతున్నాయి. యింకాతగినంత అభివృద్ధి చెందిన దేశం కాకున్నా, ఇటీవలికాలంలో కొరియా పేర్కొన దగ్గప్రగతిని సాధించింది.

యిక భారతదేశం విషయం చూద్దాం, దానభివృద్ధేమనకు ప్రధానం కనుక, యిక్కడ. నెదర్లాండ్ వంటి అభివృద్ధిచెందిన మొదటి తరగతిలో చూపబడ్డ దేశాల్లోనున్న అవకాశాలు, మనకందుబాటులోలేవు. ఔచిత్య-అనౌచిత్యాల సంగతి, నీతి, నియమాల సంగతలా వుంచినా, వలస రాజ్యాలు, అధీనంలోనున్న పరరాజ్యాలులేనే లేవు, మనకు. పరదేశాల వనర్లను, ప్రజలనుయితరేతరరాజ్యాలు, దోచుకొనడానికవకాశంలేని ఒకకాల శిఖరానికి ప్రపంచస్థాయి చేరుకొన్నది, ఒకవేళ ఆ శక్తి మనకున్నా సరే. పైగా అభివృద్ధి చెందని దేశాలన్నీ సమాఖ్యగా ఏర్పడి, పరాయి వారు, వాన్ని దోచుకొనడానికిగానీ, పరాయిదేశాల పారిశ్రామిక వస్తువులను అమ్ముకొనడానికి గానీ, స్వల్ప మాత్రపు విపణులే వుండనిసురాదేశాల్లో.

ఒక వందసంవత్సరాలనాడు, భారతదేశంలో పారిశ్రామికీకరణం ప్రారంభమై వున్నట్టయితే పాశ్చాత్యాదేశాల పద్ధతిలో యిక్కడకూడా ప్రగతికి ద్వారాలు తెరుచుకొనేవి. అప్పట్లో మన అవిభక్త భరతఖండం మొత్తం జనాభా, 200 మిలియన్లకు మించలేదు. మరణాల రేటు అధికం. వార్షిక జనాభా పెరుగుదల అరశాతానికన్నా తక్కువ. ప్రస్తుత ప్రమాణాలతో పోల్చుకుంటే, పరిశ్రమలుకూడా అంతగా మూలధన ప్రాతిపదికగా నున్నవికాదు. కానీ ఆ అవకాశాలన్నీ ఖాయంగా మూసుకుపోయాయి. భారీపరిశ్రమలకవసరమైన మూలధనాన్ని యిప్పుడు మనం సమకూర్చుకోనూలేము. భారతదేశంలోనున్న అధికజనాభాకు ఉద్యోగావకాశాలను భారీపరిశ్రమలు సమకూర్చనూలేవు.



సోవియట్ రష్యా, భారతదేశ అవసరాలకై శ్రీకారం చుట్టే ఆదర్శాన్నివ్వలేదనేది స్పష్టం. ఉన్న పరిస్థితుల్లో ఉత్పత్తిని హెచ్చించడానికై కమ్యూనిజం, కాపిటలిజమంత ఉపకరించదు. అదేమాదిరి చైనా నుండి గుణపాఠం నేర్చుకొనవలసిన ప్రశ్న ఉదయించదు. అపారమైన వనర్లుండి కూడా, కమ్యూనిజం చిహ్నాలతో సోవియట్ రష్యా తన ప్రజల జీవన ప్రమాణాలు పెంచలేక పోయినప్పుడు, అంతకన్నా పరిమితమైన వనర్లతో నున్న చైనా దాన్ని సాధించగలదని ఆశించలేము. చైనాను గూర్చిన, నమ్మదగ్గ సమాచారం అందుబాటులో లేకపోయినా భారత దేశంతో పోలిస్తే ప్రజానీకానికి తిండి-బట్ట బాగా దొరుకుతున్నాయనే, వారి ఫలప్రద కదనాన్నిబట్టి చూస్తే వారి విజయ కారణాల్లో ఒకటి వారు గాంధీజీ బోధనల్లో సగానికి పైగా స్వీకరించడమే. మావో సేటుంగ్ 1962 నుండీ వ్యవసాయానికి ప్రథమ ప్రాధాన్యత నివ్వడమేగాక, భారీ యంత్ర పరిశ్రమలు, పథకాలకన్నా, హెచ్చుగా మానవ శక్తిపై ఆధారపడ్డాడని పెక్కు ఆక్షేపణరహిత ఆధారాలు సూచిస్తున్నాయి.

ప్రజాస్వామ్య పద్ధతిలోనైనా లేక కమ్యూనిస్టు పంథాలోనైనా భారతదేశం మూలధన ప్రాతిపదిక వ్యవస్థకు తగిన పెట్టుబడిని స్వదేశీ వనర్లనుండి త్వరితంగా సమకూర్చుకొనడం సాధ్యంకాదు.

అయినప్పటికీ, మనం సహాయంకోసం చూడగల మూలధన వనర్లున్నాయి. ఉదా॥ అంతర్జాతీయ విపణి. శ్రీ రేంజర్ నర్సకీ, శ్రీ ఆర్థర్ లూయిస్ వంటి పాశ్చాత్య ఆర్థిక శాస్త్రవేత్తలు దీన్నే న్యాయబద్ధంగా సమర్థిస్తూ-పేద దేశాలొక విషవలయంలో చిక్కుకొన్నాయి. ఆదాయాలు తక్కువగావడాన, పొదుపులు తక్కువ. దానితో పెట్టుబడి తక్కువవుతుంది. అందువల్ల ఉత్పత్తి తగ్గుతుంది. తద్వారా ఆదాయాలు

తగ్గుతాయి. కనుక భారత దేశంగానీలేక ఆ మాటకొస్తే ఏ యితర పేద దేశమైనాకూడా, తన కాళ్ళపై తానాధారపడి మితమైన కాలంలో అభివృద్ధి చెందడం సాధ్యంగాదు. భారతదేశం చిక్కుకొన్న విషవలయాన్ని ఛేదించకుండా విదేశీ సహాయంతో నిమిత్తం లేకుండా, పేర్కొనదగ్గ అభివృద్ధిని సాధించడం సాధ్యంగాదు.

పెక్కుమంది ఆర్థిక శాస్త్రవేత్తలు, దేశ శ్రేయోభిలాషులు తద్విరుద్ధంగా సలహాలిచ్చినా శ్రీ నెహ్రూపై వాదనలో పడిపోయారు.

సొంత వనర్ల బలంపై ఆధారపడి, క్రమంగా, వోపికగా క్రింది నుండి దేశాన్ని నిర్మించడానికి, మహాత్ముడు చూపించిన మరోమార్గ మున్నది. కానీ శ్రీ నెహ్రూ వినలేదు. అమెరికా, రష్యాలలోనున్న పద్ధతుల్లోనే పారిశ్రామిక వ్యవస్థను నెలకొల్పాలన్న పక్షానికే శ్రీ నెహ్రూ హృదయం మళ్ళింది. దానికొరకై విదేశీ పెట్టుబడులు, సాంకేతిక సహాయాలతో పాటుగా. ఆహారం, నీరు, బట్టలు గృహ, వైద్య, ఆరోగ్యాది రంగాలను నిర్లక్ష్యంచేసికూడా, దేశీయ వనర్లను సాధ్యమైనంతవరకూ భారీ పరిశ్రమలకే మళ్ళించారు.

# సమతా వాదం – మిశ్రిమ ఆర్థిక విధానం

పాశ్చాత్య రాజకీయ సాహిత్యంలో సంగ్రహించబడ్డ ప్రజాస్వామ్యంలో గట్టి విశ్వాసముండి, సోవియట్ రష్యా విప్లవ లక్ష్యాలతో ఆకర్షితమైన, భారత రాజకీయ నాయకత్వంలోని పెద్ద భాగం ఒక రాజకీయ–ఆర్థిక వ్యవస్థకి కలలుగన్నది. ఆ వ్యవస్థలో ఒకరు మరొకరిచే దోచుకొనబడకపోవడమేగాక ప్రతి ఒక్కరి వ్యక్తిగతాభివృద్ధికీ అవకాశాలు కలిగించే పరిస్థితి ఉంటుందన్నారు. ప్రజాస్వామ్య స్వాతంత్ర్యం, ఆర్థిక సమానతలతోపాటుగా, శీఘ్ర ఆర్థిక ప్రగతినికూడా సాధించే స్వప్న వ్యవస్థది. కనుక హెచ్చుగా, నెహ్రూజీవల్ల ప్రభావితులైన వారు, సమతావాద, పెట్టుబడిదారీ విధానాల మధ్యనొక అను సంధానాన్ని పుష్టిచేసి, ఒక మిశ్రమ ఆర్థికవిధానాన్ని తీసుకొచ్చారు. దీనిలో దేశంలోని భౌతిక వనర్లు కొంతవరకూ ప్రభుత్వాధీనంలోనూ మరి కొంతవరకూ ప్రజల ఆధీనంలోనూ ఉంటాయి. మరోమాటతో చెప్పాలంటే ప్రభుత్వ ప్రభుత్వేతర రంగాలు సహజీవనం చేస్తుంటాయి. బహుశః అందువల్లనే కావచ్చు, బడా వ్యాపారస్తులు కూడా "భారత దేశానికి సమతావాదనొక్కటే ఆచరణ సాధ్యమైన సిద్ధాంతం" గా విశ్వసించ గలుగుతున్నది. ఆ రకంగా యోచన చేస్తున్నది.

1964, జనవరిలో భువనేశ్వర్ సమావేశాలప్పుడు, కాంగ్రేస్‌పార్టీ, "పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై ఆధారపడ్డ సమతా రాజ్యం" తన ధ్యేయంగా నిర్వచించుకొన్నది.

19:5 జనవరి అవటి కాంగ్రేసు సమావేశాల్లో – సమతావాద ప్రచారం లాంఛన ప్రాయంగా ప్రారంభమైన సంగతి భారత దేశంలోని రాజకీయాలను గమనిస్తూన్న ప్రతి ఒక్కరికీ తెలుసు. కానీ, వారి మనసుల్లోనున్నదేమిటో, కాంగ్రేసు నాయకులింతవరకూ స్పష్టపర్చలేకపోయారు. నిర్దేశించిన మార్గాల్లో ఏ విధంగా తాము జాతిని నడిపిద్దామనే విషయం జవహర్లాల్ మనస్సులోనున్నది ఆనాడు స్పష్టపర్చడానికి యిచ్చగించలేదు. చెప్పలేకపోయాడు,

1971 జనవరిలో అప్పటి ప్రధాని శ్రీమతి గాంధీ ఆధ్వర్యానున్న కొత్త కాంగ్రెసు తన ఎన్నికల ప్రణాళికలో, ప్రజాభిప్రాయాన్ని శాంతింపజేసే వుద్దేశ్యంతో ఆర్థిక శక్తి - సంపదలు, కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతంగావడాన్ని నిరోధించడానికి తీసుకొనే చర్యలకు లోబడి, వ్యక్తిగత ఆస్తి వ్యవస్థను రద్దు చేసే ఉద్దేశ్యంలేదని స్పష్టపర్చారు. అంతేగాక ఓ సంవత్సరం తర్వాత భువనేశ్వర్‌లో మాట్లాడుతూ, తన విధానాల్లోనే సమతావాద లక్షణాలను మరింత స్పష్టపర్చాలని, శ్రీమతి గాంధీ, దేశీయ, విదేశీయ విధానాల్లో కమ్యూనిస్టుల సిద్ధాంతాలు, కాంగ్రెసువారి సిద్ధాంతాలు ఒకటేనన్నారు.

ప్రభుత్వరంగ పరిశ్రమల తీరు తెన్నులపై వచ్చిన విమర్శల నెదుర్కొనడానికి శ్రీమతి గాంధీ సమతావాదం, సోషలిజం అంటే వరసగా పరిశ్రమలన్నింటినీ జాతీయం చేయడంకాదని, అవసరమైనప్పుడు కొన్ని ప్రత్యేక పరిశ్రమలను మాత్రమే, ప్రభుత్వ రంగంలోకి తీసుకోనడం జరుగుతుందని, పెక్కు బహిరంగ సమావేశాల్లో పదే, పదే, ప్రకటిస్తూ వచ్చారు. అక్టోబర్ 1972 - 9, 10, తేదీలలో గుజరాత్‌లోని గాంధీనగర్ సమావేశాల్లో ప్రసంగిస్తూ జాతీయకరణమనేదొక సోషలిజపు చర్యగా అభివర్ణించారు. ఉన్న భ్రమలను తొలగించడానికై (1974 ఫిబ్రవరి 10 టైమ్సు ఆఫ్ ఇండియా పత్రిక.)

1935 అక్టోబరు, మోడరన్ రివ్యూలో ప్రచురించిన గాంధీజి ఇంటర్వ్యూలో ప్రభుత్వ రంగంలోగానీ. ప్రభుత్వ ఆంక్షలోగాని నుండడం తప్పని సరైన భారీ సంస్థల లేక పరిశ్రమల కనిష్ట సంఖ్యను గురించి తన మనస్సులోనున్నది స్పష్టపరుస్తూ "వ్యక్తిగతంగా నేనభిలషించేది ప్రభుత్వంవారి చేతుల్లో శక్తి కేంద్రీకృతంకావడాన్నిగాదు. ధర్మకర్తృత్వ భావనపెంపొందాలని వాంఛిస్తాను. ప్రైవేటురంగపు ఉధృతం ప్రభుత్వరంగ



ఉధృత, క్రూరతకన్న తక్కువ ప్రమాదకారని నా భావన. తప్పని సరయితేమాత్రం, కనిష్ట ప్రభుత్వ యాజమాన్యాన్ని నేను బలపరుస్తాను.

ఆస్తి మొత్తం ప్రభుత్వాధీనంలోనుండే సమతా వాద వ్యవస్థలో, ప్రభుత్వం ఒక రాకాసి శక్తిగా రూపొందేప్రమాదాన్ని గూర్చి, దేశాన్ని హెచ్చరించాడు గాంధీజీ. మన స్వప్రభుత్వమంటే, ప్రభుత్వ ఆంక్షల నుండి స్వేచ్ఛ పొందడానికి చేసే నిరంతర ప్రయత్నం, అది జాతీయ ప్రభుత్వమైనా లేక విదేశీ ప్రభుత్వమైనా ప్రతి నిత్యకృత్యానికి ప్రజానీకం ప్రభుత్వం వంక చూడవలసివస్తే, స్వరాజ్య ప్రభుత్వమొక విచారకరమైన వ్యవహారంకాగలదు,

తన వ్యవహారాలను సాఫీగా, సమర్థవంతంగా, పెద్దగా ప్రభుత్వ ప్రమేయంలేకుండా నడుపుకొనే జాతే నిజమైన ప్రజాసామ్యం. ఆ స్థితిలేని ప్రభుత్వం, నామమాత్రపు ప్రజాసామ్యంగా మిగిలిపోతుంది.

దోపిడిని తగ్గించినట్లుగా కనపడ్డా, అభివృద్ధి అంతటికీ ఆటపట్టయిన వ్యక్తిగత స్వాతంత్ర్యాన్ని, వ్యక్తిత్వాన్ని నాశనంచేసి, అభివృద్ధికి హాని కలిగిస్తుంది గనుక, రాజ్య శక్తి అధికంగావడాన్ని చూసి నేను భయ పడుతాను."

పైనుండి క్రిందకు వేసే ప్రణాళికలు, పథకాలు సోషలిజంలో తప్పనిసరి. వాటిలో ప్రజానీకంపై వారి ఆదేశాలను శిరసావహించడమే గాని, సొంత నిర్ణయాలు తీసుకొనడమనేదుండదు గనుక స్వాతంత్ర్యాన్ని క్షీణింపజేస్తుంది. కోట్లాది మందిలోనున్న విపులమైన పరిజ్ఞానాన్ని విని యోగించుగొనడం సాధ్యంగాదు. గనుక యిది అసమర్థవంతం అవుతుంది. అదే గాంధీజీ కలలుగన్న ఆర్థిక విధానంలోనున్న ప్రణాళికా పంథా క్రిందినుండి పైకి పోయేదికావడాన, ప్రతి ఒక్కరి అభిరుచి, సమిష్టి శ్రేయస్సునభివృద్ధి చేసేదిగావడాన, వాస్తవ ప్రజాసామ్యానికి సంయుక్తం కాగలదు.

# ప్రభుత్వ రంగం

ఓటు హక్కు, సమ్మెచేసే హక్కు, సంఘాలనేర్పర్చుకొనే హక్కు, ఏకపక్షంగా, నిరంకుశంగా ఉద్యోగాలనుండి తొలగించేసే దాన్నుండి రక్షించుకొనే అవకాశం ఏమాత్రంలేని దోపిడినుండి కార్మికులను కాపాడే ప్రధానాశయంతో, సోషలిజం సాధించే ప్రయత్నంలో, 19వ శతాబ్ది మధ్యకాలాన పరిశ్రమలు, తదితర ఉత్పత్తి మార్గాలపై ప్రభుత్వ యాజమాన్యం కావాలనే గిరాకీ మొదలైంది. అంతేగాక పరిశ్రమ ప్రభుత్వ యాజమాన్యంలోనుంటే, కార్మికుని అంతస్థు పెరిగి, ప్రస్తుతానికన్నా హెచ్చుగా ప్రజాస్వామ్య విలువలు పెంపొంది, కుల మత, వర్గతత్వాల కతీతమైన సమాజం రూపొందగలదనుకొన్నారు. తన సొంత లాభం దృష్ట్యా పెట్టుబడిదారు యాజమాన్యంలోనుండే దానికన్నా సమిష్టిలాభం దృష్ట్యా ప్రభుత్వం యాజమాన్యం వహించే పరిశ్రమలు హెచ్చు సమర్థవంతంగా నుండగలవనుకొన్నారు.

మొదటి లక్ష్యానికి సంబంధించినంత వరకూ, ప్రస్తుతమది అసందర్భరం. పారిశ్రామిక కార్మికులు ప్రోలిటేరియట్లుగా మారటమనే కారల్ మార్క్స్ జోస్యం యింకా నిజరూపమే దాల్చలేదు. పెట్టుబడిదారీ వ్యవస్థలున్న దేశాల్లోని సాంప్రదాయ కార్మికశక్తి దేన్ని మార్చినా, మార్చకపోయినా ఉదార పెట్టుబడిదారీ విధానం, వెనుకటి రాజులనాటి, ప్రచారంలోనున్న పేదరికాన్ని పాతాళానికి త్రొక్కివేసి, పేర్కొన దగ్గంతగా వినిమయ వస్తూత్పత్తిని, సరఫరానూ నిత్యం కొనసాగిస్తునే యున్నాయి.



సోషలిజం, ప్రభుత్వరంగం ఊహించినట్లుగా కేవలం వ్యక్తిగత ఆస్తిని రద్దు చేయడం ఒక్కటే కార్మికులను దోచుకోవడాన్ని నిరోధించలేదు. మానవ నడవడి, నైజం ముడిపడి వుండడాన బ్యూరోక్రసీని అదుపు చేయవలసిన సమస్యలగే మిగిలి ఉండగా పరిష్కార మార్గాలు దొరకవన్లే పెక్కు ప్రభుత్వ రంగ సంస్థల్లో పరిస్థితి ఇంత చిందర వందరగా వుండడానికి కారణం ఉన్నత శ్రేణి బ్యూరోక్రసీ అధికారుల కార్మికునకు చాలా దూరములోనుండటమే. ప్రభుత్వం. తన ఆదర్శ ప్రవర్తన ద్వారా, ప్రభుత్వేతర రంగానికి మార్గదర్శకం కాగలదన్న ఆశ, పూర్తిగా అవాస్తవికంగానే మిగిలిపోయింది.

జాతీయకరణం లేక ప్రభుత్వ యాజమాన్యం కార్మికునికి కొత్త స్థాయిని కల్పించక పోగా పనిచేసే పరిశ్రమలోగానీ, పనిలోగాని కార్మికుని గుర్తింపును కూడా బలపర్చలేకపోయింది. జాతీయం చేయబడ్డ పరిశ్రమల్లో బలియమైన కార్మిక సంఘాలుండి కూడా, తమ శ్రమైక జీవన పరిసరాలు తమ అధీనంలో లేవనే అభిప్రాయంతోనే కొనసాగుతున్నాడు కార్మికుడు. కేవలం పెత్తనం చేసే వారిలో మాత్రమే, మార్పు వచ్చిందను కుంటున్నారు.

ప్రభుత్వ యాజమాన్యం ద్వారా వర్గరహిత సమాజాన్ని స్థాపింపవచ్చని గుత్త పెట్టుబడిదార్లను తొలగించవచ్చనే అంశం ఒకటి చెబుతారు. పన్నుల విధానం, ధరలపై ఆంక్షలు, ఉత్పత్తుల శ్రేష్ఠతను పరిరక్షించటం, వృద్ధాప్యపు పంపిణీలు, అస్వస్థతలో సౌకర్యాలవంటి సామాజిక చట్టాలు, చేయడం, కార్మిక సంఘాలను బలియం చేయడం వంటి యితరేతరమార్గాలద్వారా కూడా ఈ లక్ష్యాన్ని సాధించవచ్చని కనుగొనబడింది.

ఈ మార్గాలనవలంబించడం వల్లనే యునైటెడ్ కింగ్‌డం, అమెరికా వంటి దేశాల్లో గత 25 సంవత్సరాల్లో కలిమి-లేముల మధ్యనున్న అంతరాలను తగ్గించుకోగలిగారు. 80 శాతం పారిశ్రామిక శక్తి ప్రభుత్వాధీనంలోనున్న భారతదేశంలో ఈ అగాధం మరింతగా అధికమయ్యింది.

1976 మార్చి 31 నాటికి, దేశంలో 140 కేంద్రప్రభుత్వంవారి సంస్థలున్నాయి. వాటిలో 8 నిర్మాణదశలోమన్నాయి, 7 భీమా సంస్థలు, 3 కంపెనీల చట్టం, 25వ పరిచ్ఛేదం క్రింద నమోదైనవి. 45 సేవారంగ సంస్థలుపోగా మిగిలిన 79 ఉత్పాదిత దశలోనున్నవి. ప్రథమ పంచవర్ష ప్రణాళిక నాటినుండి సంఖ్యలోనూ, పెట్టుబడిలోనూ ఈ సంస్థల పెరుగుదల ఈ క్రింది పట్టికలో చూపబడినది.

| | మొత్తం పెట్టుబడి కోట్లరూపాయలలో | యూనిట్లు సంఖ్య |
|---|---|---|
| మొదటి ప్రణాళికారంభమున | 29 | 5 |
| రెండవ ప్రణాళికారంభమున | 81 | 21 |
| మూడవ ప్రణాళికారంభమున | 953 | 48 |
| మూడవ ప్రణాళికాంతమున మార్చి 31, 1966 నాటికి | 2415 | 74 |
| మార్చి 31, 1967 | 2,841 | 77 |
| మార్చి 31, 1968 | 3,333 | 83 |
| మార్చి 31, 1969 | 3,902 | 85 |
| మార్చి 31, 1970 | 4,301 | 91 |
| మార్చి 31, 1971 | 4,692 | 97 |
| మార్చి 31, 1972 | 5,052 | 101 |
| మార్చి 31, 1973 | 5,571 | 22 |
| మార్చి 31, 1974 | 6,237 | 122 |
| మార్చి 31, 1975 | 7,261 | 129 |
| మార్చి 31, 1976 | 8,973 | 129 |



1976 మార్చినాటికి, ప్రభుత్వరంగ పరిశ్రమలపై పెట్టుబడి రూ. 8973కోట్లు. అదిమొత్తంవ్యవస్థీకృతపరిశ్రమలపై నున్న పెట్టుబడిలో దాదాపుసగం.కుద్రేముఖ్ ఇనుప,ఖనిజసంస్థతోకూడాకలుపుకొంటే 1977-78, 1978-79లో ఉక్కు ఉత్పత్తికై నిర్ధారించిన వ్యయం రూ 1209 కోట్లు. కుద్రేముఖ్‌కు కావలసిన రూ. 400 కోట్లు, ఇరాక్‌నుండి అప్పుగా లభించింది. మొత్తం పంచమ పంచవర్ష ప్రణాళికలో ఉక్కు పరిశ్రమలపై పెట్టుబడి రూ. 1807 కోట్లుగా నున్నది. అప్పుఒడంబడికల క్రింద, యింకనూ. రావలసిన మొత్తం రూ. 2023 కోట్లు కలుపుకొంటే, ఈ మొత్తం రూ. 10,996 కోట్లవుతుంది. దీన్లోస్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా, హిందూస్థాన్ స్టీల్ లిమిటెడ్ , బొకారో స్టీల్ లిమిటెడ్‌లకే రూ. 2570 కోట్ల పెట్టుబడి పోయింది. యిది మొత్తం ప్రభుత్వరంగ పరిశ్రమలపై నున్న పెట్టుబడిలో 28.6 శాతం. చతుర్థ పంచవర్ష ప్రణాళికలోని రూ.872 కోట్లతోకూడి, దీనిలో రూ.2300 కోట్లకుకొద్దిగాపైగా, హిందూస్థాన్ స్టీల్, మరియూ బొకారో స్టీల్ లిమిటెడ్‌కి చేరింది,

అవినీతి ప్రతిక్రియలు, ఉత్పదిత శక్తిలో నిర్వ్యాపారత, అసమర్థతలు ప్రభుత్వరంగ ఉత్పత్తుల ధరలను ప్రత్యక్షంగా పెంచడం, తద్వారా లాభాలు తగ్గి పోవడం జరుగుతూన్నది. అయా సంస్థలు, అయా కార్యాలలోచేరిన పక్షాలను బట్టి 20 నుండి 40 శాతం వరకూ, ఖాతా పుస్తకాల్లో చూపిన పెట్టుబడి. అవినీతి ప్రక్రియలవల్ల వ్యక్తిగత ఆదాయాల్లోనికి మారిపోతూన్నది. కనుక వాస్తవ పెట్టుబడులు అవర్జా పుస్తకాల్లో చూపినంతగాక, అవినీతి మార్గాల ద్వారా, లోపాయకారీ లావాదేవీలవల్ల పోగా మిగిలినవే. ఈ అవినీతి ప్రక్రియలకు పోగా, మిగిలిన వాస్తవ పెట్టుబడిలో రెండవ భాగం నిర్వ్యాపారత, ఉత్పత్తిలోనుండే చలనరహిత స్థితిలో పడిపోతూన్నది. ఈ పెట్టుబడులు నిర్వ్యాపరతలో నుండడంతో

ఈ పెట్టుబడికి రూపమిచ్చిన వనర్లు నిరర్ధకమవుతాయి. ముడి సరుకుల, ఉపకరణాలలో మూడవ దుబారా- అవసరాన్ని మించిన సిబ్బంది, పరిశ్రమను, పనిముట్లను వినియోగించుకొనడంలో, అసమర్థతవంటివి ఉత్పత్తి వ్యయం, నాణ్యత, రాశిలపై పడుతుంది.

ఫలితంగా, ప్రభుత్వరంగపరిశ్రమల్లో పెట్టిన నిర్దిత పెట్టుబడివిలువ, ప్రభుత్వేతర రంగంతో పోలిస్తే 1/6వ వంతుగానే వుంటూన్నది. క్రింది పట్టికలోని 2,3 కాలాల్లోని అంకెలు, భారత ప్రభుత్వం వారు ప్రచురించిన పరిశ్రమల వార్షిక సర్వే- 1970 నుండి సంగ్రహించబడినవి.

| యజమాన్య పద్ధతి | ఒక ఉద్యోగికి స్థిరమూలధనం [రూపాయలలో] | తలసరి ఉద్యోగికి పెరిగినవిలువ [రూపాయలలో] | మూలధన పెట్టుబడికి పెరిగినవిలువ కాలం3/కాలం2 |
|---|---|---|---|
| ప్రభుత్వ రంగము | 48,923 | 6,146 | 0.125 |
| ఉమ్మడి రంగము | 27,490 | 7,592 | 0.276 |
| ప్రైవేటు రంగము | 9,256 | 6,927 | 0.748 |
| అన్ని రంగములు | 19,656 | 6,762 | 0.344 |



## విదేశీరుణాలు-సహాయాలు

ప్రభుత్వ రంగంలో భారీ పరిశ్రమల స్థాపన, దానికి తోడు ఉన్న పరిశ్రమలను జాతీయం చేయడంవల్ల- తెలియకుండానే, మన మీద విదేశీ రుణ భారాన్నధికం చేసింది. 1947 ఆగష్టు 15న భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సందర్భంలో, బ్రిటన్ బంగారం, నాణాలు, కడ్డీలు లేక పాళముల రూపంలో నున్న వెండి-బంగారు రూపాలు మొత్తం రూ.1180 కోట్ల విలువైనవి రిజర్వు బ్యాంకులో వదిలి పెట్టింది. అదిగాక రూ. 1733కోట్ల స్టెర్లింగ్ నిల్వలున్నాయి. యుద్ధం పూర్వపు పునరావాసపు అప్పు రూ. 425కోట్లుంది. డాలర్ పూల్‌లో కలిపినది రూ. 115 కోట్లు. వెరశి రూ. 3452కోట్లు. మన ఎగుమతులధికమయినా, విదేశీ పాలకులు జను చేసుకొనేది దాదాపు ఆగిపోయినా, స్వాతంత్ర్యానంతరం, భారతదేశం ఓ పెద, అప్పుదేలిన దేశంగా మిగిలి పోయింది.

1972 లో మనమొత్తంజాతీయయాదాయంలో విదేశీరుణం 29.2 శాతంగా నున్నది. అంకెలందుబాటులోనున్న దేశాలన్నింటిలోకీ, మనదే అత్యధికం.

1950-51 నాటికి, బ్రిటిష్ వారొదిలి పోయిన జమలన్నీదుర్వ్యయం అయిపోగా, రూ.32 కోట్లు విదేశీరుణం తేలింది. క్రింది పట్టికలో చూపినట్లుగా, 1951-76 సంవత్సరాల మధ్య మనం పొందిన విదేశీసహాయం రూ.17654.6 కోట్లు. దానిలో 7.3 శాతం అంటే రూ. 128‌.8 కోట్లు పూర్తిగా గ్రాంటుక్రిందపొందినట్టిది. ఈ రూ. 17654.6 కోట్లలో, 1972-73లో రష్యానుండి అప్పుగా 2 మిలియన్ టన్నుల గోధుమ, ఇరాన్, ఇజ్రాయిల్‌లనుండి నూనె దిగుమతుల కొరకై పాక్షిక చెల్లింపులకుతెచ్చుకొన్న అప్పు, పి.యల్. 480 పథకం క్రింద అమెరికా వారిచ్చిన

రు.1664 కోట్లు చేరివుండలేదని గ్రహించాలి. ఈ పి.యల్ 480 క్రింది చ్చిన మొత్తాన్ని అమెరికావారు 1974లో మాఫీ చేసేసారు, ఐచ్ఛికంగానే.

ఈ మొత్తంలో 1975 మార్చి నాటికి రూ. 5425.6 కోట్లు తిరిగి చెల్లించాం. దానిలో రూ. 3435.8 కోట్లు అసలు క్రింద, రూ. 1989.8 కోట్లు వడ్డీ క్రింద. 1976–77లో విదేశీ ఋణదాతలకు అసలు, వడ్డీ కలిపి చెల్లించినది రూ. 760.7 కోట్లు. దాన్ని పట్టికలో చూపలేదు. అంటే మొత్తం రూ. 6186.3 కోట్లను 1976–77 వరకు అసలు రూపంలో గాని వడ్డీ రూపములో గాని చెల్లించామన్నమాట.

మొత్తం విదేశీ సహాయం, (గ్రాంట్లు–ఋణాలు– సర్వీసింగ్ చార్జీల వాటా —మొత్తంవచ్చిన సహాయం.)—కోట్ల రూపాయలలో

| కాలం | విదేశీ సహాయం మొత్తం | మొత్తం సహాయంలో గ్రాంట్లవాటా | మొత్తం అప్పు చెల్లింపులు [అసలు, వడ్డీ] | నికర విదేశీ సహాయము |
|---|---|---|---|---|
| మొదటి ప్రణాళిక కాలంలో | 317.7 | 34.8 | 23.8 | 293.9 |
| రెండవ ప్రణాళిక కాలంలో [1956–61] | 2252.6 | 11.2 | 119.4 | 2133.2 |
| మూడవ ప్రణాళిక కాలంలో 1961–66] | 4531.0 | 3.7 | 542.6 | 3988.4 |



| 1. | 2. | 3. | 4. | 5. |
|---|---|---|---|---|
| 1966–67 | 1131.4 | 8.6 | 274.5 | 856.9 |
| 1967–68 | 1195.5 | 5.1 | 333.0 | 862.6 |
| 1968–69 | 902.5 | 7.2 | 375.9 | 527.6 |
| 1969–70 | 856.3 | 3.0 | 41 .5 | 443.8 |
| 1970–71 | 791.4 | 5.5 | 450.0 | 341.4 |
| 1971–72 | 834.1 | 6.1 | 479.3 | 354.8 |
| 1972–73 | 666.2 | 1.8 | 507.4 | 158.8 |
| 1973–74 | 999.3 | 245 | 595.8 | 403.5 |
| 1974.75 | 1337.4 | 7.0 | 626.0 | 711.4 |
| 1975–76 | 1839.0 | 15.4 | 586.3 | 1152.7 |
| మొత్తం | 17654.6 | 7.3 | 5425.6 | 12229.0 |

వివరణ:

విదేశీ కరెన్సీ రూపంలో చెప్పిన వాటిని రూపాయి విలువ తగ్గించిన తర్వాత మారకం విలువను బట్టి మార్చడం జరిగింది, 1970–71 వరకూ [డాలరు: రూ. 71/2]

1971–72 సంవత్సరానికి, 1971–మే, ముందున్న మారకం విలువను బట్టి రూపాయల్లోనికి మార్చడం జరిగింది.

1972–73 సంవత్సరానికి రూపాయలఅంకెలను 1971 డిసెంబరులో జరిగిన కరెన్సీ రీ ఎలైన్‌మెంటు తర్వాత జరిగిన కేంద్ర విలువలకు బట్టి తీసుకొనడం జరిగింది.

1973–74 సంవత్సరానికి అప్పిచ్చిన దేశపు కరెన్సీతో మూడు మాసాల రూపాయి సగటు మారకపు విలువను బట్టి లెఖ్ఖ కట్టడం జరిగింది.

1974-75కి ప్రస్తుత ధరల నాధారం చేసుకొని, ఋణాలిచ్చిన దేశాల్లో కరెన్సీతో మాసపు సగటు రూపాయి మారకపు విలువను బట్టి లెఖ్ఖగట్టడం జరిగింది.

1975-76కి ఆయా తారీఖుల నాడు ఋణాలిచ్చిన ఆయా దేశాల కరెన్సీతో రూపాయి మారకానికున్న విలువను బట్టి గ్రహించడం జరిగింది.

ఆ] ఈ అంకెలు విదేశీ మారక ప్రక్రియలు, వస్తువుల ఎగుమతులకు సంబంధించినవి. రూపాయిలలోనికి మార్చడం, రూపాయి మారకపు విలువ తగ్గక పూర్వం ఉన్న లెఖ్ఖన [డాలరు: రూ. 4.7619] జరిగింది, మొదటి మూడు పంచవర్ష ప్రణాళికల కాలానికీ.

1970-71 వరకూ, ఆ తర్వాత సంవత్సరాలకు రూపాయి మారకపు విలువ తగ్గిన తర్వాత [డాలరు: 7 1/2 రూ] జరిగింది.

1971-72ల్లో 1971 మే పూర్వమున్న మారకపు విలువను బట్టి తీసుకొనడం జరిగింది. కానీ 1971 డిసెంబరు 20నుండి 1972 మార్చి 31ల మధ్య రూపాయల్లో వడ్డీని లెఖ్ఖచూడడానికై కేంద్ర మారకపు విలువలను బట్టి చూడడం జరిగింది.

1973-74లో మూడు మాసాల సగటు మారకపు విలువను బట్టి, 1974 తర్వాత, ఆయా తారీఖుల్లో నున్న వాస్తవ మారకపు విలువను బట్టి గ్రహించడం జరిగింది.

[ఇ] ప్రథమ పంచవర్ష ప్రణాళికాంతంలో

ఆధారం: 1976-77, ఎకనామిక్ సర్వే పట్టికలు, 7.4 మరియు 7.6/114, 116 పేజీలు.

## విదేశీ సహాయం

ఋణాలను పొందడంతో బాటుగా విదేశీ మూలధనాన్నుపయోగించుకొనడానికి, మరో మార్గమున్నదని, కొందరు ఆర్థిక శాస్త్రవేత్తలు వాదించేవారు. అది పారిశ్రామిక సంస్థలను నెలకొల్పడానికి భారతదేశాన్నెంచుకొన్న వ్యక్తిగత పెట్టుబడిదార్లను ఆకర్షించడం. అటువంటి కర్మాగారాలు,



పరిశ్రమలు, ఉద్యోగావకాశాలను కల్పించడమేగాక, మనకు కొరవడిన సాంకేతిక పరిజ్ఞానాన్ని, యాజమాన్య ప్రావీణ్యతను అందించగలవనీ, పైగా దీనిలో అసలు గానీ వడ్డీగానీ తిరిగి చెల్లించవలసిన సమస్య ఉదయించదనీ, దీనికెటువంటి రాజకీయ ప్రమేయం ఉండదనీ, అందువల్ల విదేశీ పెట్టుబడుల నాకర్షించడానికీ, ఆహ్వానించడానికీ ఏ విధంగానూ సిగ్గుపడవలసినదిగానీ లేక తత్తరపడవలసిందిగానీ లేదని, వీరి వాదన.

మనం ముందుగానే పేర్కొన్నట్లుగా, ఆధునిక పరిశ్రమలను దైవ పీఠాలుగా ఆరాధించే శ్రీ నెహ్రూ, విదేశీ మూలధనం, అది ఋణ రూపంలో నున్నా, లేక పెట్టుబడిదార్ల పెట్టుబడి రూపంలోనున్నా సరే పూర్తిగా దానికొరకు పరుగులెత్తాడు. అప్పట్లో విన్పించిన భయ సందేహాలీనాడు నిజమైనాయి విదేశీ సహకారమనేది, భారత ఆర్థిక వనర్లను కొల్లగొట్టడానికి, మరో మారు పేగారు రూపొందింది.

1975 ఆగస్టు 29న భారత పెట్టుబడి కేంద్రం అధ్యక్షులయిన శ్రీ ఆర్. ఎస్. భట్ క్రొత్త ఢిల్లీలో ఒక పత్రికా విలేఖరుల సమావేశంతో మాట్లాడుతూ. ప్రభుత్వ విధానాల్లోని మార్గదర్శక సూత్రాలు చాలాన్యాయబద్ధంగానూ, సక్రమంగానూ నున్నట్లు పెక్కు విదేశీ సంస్థలు తనతో చెప్పాయని, ప్రపంచంలోని మరే యితర దేశమూ వాటాలలో 74 శాతం, విదేశీ సంస్థల అధీనంలో నుంచడానికంగీకరించవని దప్పాలు పలికాడు.

ఈ విధానం ఫలితంగానే, మనదేశం స్వాతంత్ర్యం పొందినప్పుడు, మూటముల్లె సర్దుకుపోదామనుకున్న, పరదేశ పెట్టుబడిదార్లు యిచ్చట కొనసాగడానికే నిర్ణయించుకొన్నారు. అందువల్లనే 1948లో రూ. 260 కోట్లున్న విదేశీ పెట్టుబడులు 1969 మార్చినాటికల్లా 1611.8 కోట్లకెగబ్రాకాయి

బ్రిటీష్ ఇంపీరియలిస్టుల దోపిడీనుండి స్వేచ్ఛను పొంది, మన ప్రజానీకానికి వాస్తవ స్వాతంత్ర్యం లభించిందనుకున్నాం. కానీ ఈనాడు మన కున్నది ఒక్క విదేశీ దోపిడీదారు మాత్రమే కాదు, పెక్కుమంది, 20 ఏండ్లుగా వారి దోపిడీ వెనుకటికన్నా పదింతలు పెరిగిపోయింది.

భారత దేశంలో విదేశీ పెట్టుబడులు దేశంవారి విభజన కోట్ల రూపాయలలో

| | మార్చి నెలాంతరానికి | | | | |
|---|---|---|---|---|---|
| దేశము | 1969 | 1970 | 1971 | 1972 | 1973 |
| 1. | 2. | 3. | 4. | 2. | 6. |
| 1. యునైటెడ్ కింగ్‌డం | 636.8 | 617.9 | 617.5 | 641.0 | 649.0 |
| 2. అమెరికా సంయుక్త రాష్ట్రాలు | 433.9 | 431.3 | 456.7 | 474.8 | 4[illegible]9.7 |
| 3. పశ్చిమ జర్మనీ | 104.0 | 115.7 | 119.6 | 136.7 | 156.2 |
| 4. ఇటలీ | 73.4 | 90.2 | 91.1 | 84.0 | 78.7 |
| 5. జపాన్ | 81.4 | 71.3 | 60.3 | 54.7 | 40.3 |
| 6. స్విట్జర్లండ్ | 32.4 | 44.5 | 46.3 | 46.4 | 48.8 |
| 7. ఫ్రాన్స్ | 56.0 | 53.2 | 48.4 | 49.5 | 47.2 |
| 8. కెనడా | 18.5 | 20.6 | 23.8 | 28.0 | 29.8 |
| 9. స్వీడన్ | 18.6 | 18.8 | 19.5 | 20.2 | 20.5 |
| 10. మిగతా దేశములు | 76.9 | 96.2 | 111.5 | 120.3 | 118.2 |
| 11. అంతర్జాతీయ సంస్థలు | 87.9 | 81.2 | 85.2 | 90.1 | 108.2 |
| మొత్తం | 1619.3 | 1640.9 | 1678.6 | 1755.5 | 1816.3 |

ఆధారం: రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా 1976 మే బులిటెన్.



భారత దేశం నుండి వివిధ విదేశీ సంస్థలు, తమ, తమ దేశాలకు వివిధ రూపాల్లో జమ చేసుకొన్నది రూ. 88.88 కోట్లు, 1972-73లో. దీన్ని ఈ క్రింది పట్టికలో పొందు పర్చబడింది.

భారత దేశంనుండి వీదేశీయ జమలు. కోట్ల రూపాయలలో

| ఖాతా | 1971-72 | 1972-73 |
|---|---|---|
| 1. లాభాలు | 9.94 | 15.54 |
| 2. డివిడెంట్లు | 38.87 | 39.08 |
| 3. రాయల్టీలు | 5.86 | 7.33 |
| 3. సాంకేతిక పరిజ్ఞానముక్రింద | 13.9 | 11.33 |
| 5. ప్రైవేటు రంగము చెల్లించిన వడ్డీలు | 12.13 | 15.6 |
| | 80.7 | 88.88 కోట్లు. |

ఐదవ లోక్‌సభకు, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ సమర్పించిన తన 89వ నివేదికలో, ప్రభుత్వ, ప్రభుత్వేతర రంగ సంస్థలు, తమకవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, భారతదేశంలో లభ్యమవుతున్నప్పటికీ విచక్షణారహితంగా విదేశీ సాంకేతిక పరిజ్ఞానానికై ఎగబడుతూన్నట్లు పేర్కొన్నది. ఈ సందర్భంలో అనేక ఉదాయరణలనుకూడా, ఆ నివేదికలో ఉటంకించడం జరిగింది. నైట్రోటిలో తయారీకి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం పూనాలోని హిందూస్థాన్ ఆర్గానిక్ కెమికల్స్ సంస్థ వద్ద లభ్యమతున్నప్పటికీ, బొంబాయిలోని ఒక సంస్థ విదేశీ సంస్థతో ఒప్పందం చేసుకొని, దిగుమతి చేసుకొన్నది. ఆక్సిజన్ కర్మాగార స్థాపనకవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, విశాఖపట్నం వద్దగల భారత్ హెవీ ప్లేట్స్ అండ్ వెస్సల్స్ సంస్థ వద్ద అభ్యమవుతున్నప్పటికీ, హిందూస్థాన్ అక్సిజన్ లిమిటెడ్ సంస్థవారు, దానికొరకై ఒక విదేశీ సంస్థతో ఒప్పందానికొచ్చారు. అదే మాదిరి పారిశ్రామిక బాయిలర్ల తయారీ కవసరమైన సాంకేతిక పరిజ్ఞానం తిరుచిరాపల్లి వద్ద మన్న భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ సంస్థలో అందుబాటులో నున్నప్పటికీ, కలకత్తాలోని టెక్స్మాకో సంస్థ

దీనికోసం మరో విదేశీ సంస్థతో ఒప్పందం కుదుర్చుకొన్నది. ఈ ఉదాహరణలు, విదేశీ సహాయాన్ని భారతదేశం ఎంత విచక్షణారహితంగా ఆపేక్షిస్తున్నదీ తేటతెల్లం చేస్తున్నది.

ఇటీవలి కాలంలో, 1975లో కూడా, తమ ఉత్పాదిక శక్తిని 25 శాతం పెంచుకొనడానికి విదేశీ కర్మాగారాలకు అనుమతి నిచ్చారని తెలుసుకొంటే, మన ప్రజానీకం ఆశ్చర్యపడవచ్చు. కనుక రాజకీయాల్లోనికొన్ని పెద్ద తలకాయలు తమ ప్రియమైన భారతావనిని దోపిడీ చేయడంలో భాగస్తులని, ఏదైనా విచారణలో నిర్ధారణయితే కూడా భారత ప్రజానీకం ఆశ్చర్యపడవలసిన పనిలేదు.

ఈనాడనేక యితర దేశాల మాదిరిగానే, భారత దేశంకూడా అభివృద్ధికవసరమైన సహాయానికే గాక, సాంకేతిక పరిజ్ఞానానికి కూడా ధనిక దేశాలపై ఆధారపడవలసి వస్తున్నది. విదేశీ పెట్టుబడులతో పాటు విదేశీ సాంకేతిక పరిజ్ఞానం కూడా దిగుమతి చేయబడింది. ఈ రెండు వేరుచేయ వీలులేనివి. వాస్తవానికి, ఈ రెండూ తెలిసే ఆహ్వానించబడ్డాయి. విదేశీ ఒప్పందాల విధానం, పెట్టుబడితో పాటు, విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందటానికూడా ఒక ప్రధాన కారణం. శ్రీ నెహ్రూ ప్రతి ఉపన్యాసంలోనూ "అభివృద్ధి చెందిన" సాంకేతిక నైపుణ్యాన్ని గూర్చి ప్రస్తావించేవాడు, ఈ "అభివృద్ధి చెందిన సాంకేతిక నైపుణ్యమనేది యూనిట్ భూమి, యూనిట్ పెట్టుబడి నుండి వచ్చే అధికోత్పత్తిని బట్టిగాక, ఒక కార్మికుని ద్వారా, ఒక వ్యాపార, లేక పారిశ్రామికవేత్తవల్ల లభ్యమయ్యే ఉత్పత్తిని బట్టి మాత్రమే వుంటుందని ఆయన గుర్తించలేదు. తన విధానాలు, ఆదాయాల మధ్య వ్యత్యాసాలు విపరీతంగా పెరగడానికి, నిరుద్యోగానికి, కొద్దిమంది చేతుల్లో ఆర్థికాధికారం కేంద్రీకృతం కావడానికీ దారితీస్తుందన్న విషయాన్ని గ్రహించడానికి, శ్రీ నెహ్రూ తిరస్కరించాడు. ఈ అవలక్షణాలను పూర్తిగా నిర్మూలించడానికి మన జాతి నిర్మాతలు వాంఛించారు. దాన్ని వారు మన రాజ్యాంగంలో పొందుపర్చారు.

1976-నవంబరు-25న కొత్త ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ వాణిజ్య మండలి యొక్క భారత జాతీయ కమిటీ, వార్షిక సమావేశా



న్నుద్దేశించి ప్రసంగిస్తూ, అప్పటి విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ వై. బి. చవాన్— మూలధన పెట్టుబడి కొరతగాను, శ్రమశక్తి మిగులుగానున్న వర్ధమాన దేశాల్లోనున్న కొద్దిపాటి పెట్టుబడులను సద్వినియోగపర్చుకొనే సాంకేతిక పరిజ్ఞానాన్నభివృద్ధి పర్చవలసిన అవసరం వుండగా, అందుకు పూర్తి విరుద్ధంగానుండే మూలధన పెట్టుబడులపరిమితంగా అవసరమయ్యే సాంకేతిక పరిజ్ఞానాన్ని తనతోపాటు విదేశీ పెట్టుబడి దిగుమతి చేసిందని అంగీకరించక తప్పలేదు. అయితే దేశంలో సాంకేతిక పరిజ్ఞానంలోగల అగాధాన్ని భర్తీ చేయడమనే పేరుతో విదేశీ ప్రైవేటు పెట్టుబడుల విధానాన్ని లోక్‌సభలో సమర్థించిన శ్రీ చవానే పై వాస్తవాలను ఒప్పుకొనక తప్పలేదన్నది, గమనించాలి. మన అవసరాలమేరకు మూలధన పెట్టుబడిగానీ లేక మన ప్రమాణాలకు కావలసిన సాంకేతిక పరిజ్ఞానంగానీ లేకపోవడంవల్లనే, సహాయం కొరకై మనం పరదేశాలపై ఆధారపడవలసిన అంతంలేని విషవలయంలో చిక్కుకొన్నాం. ఆ విధంగా మన ఆర్థికాభివృద్ధికై, విదేశీ పెట్టుబడులపైనా, విదేశీ యంత్రాలపైనా, పరదేశీ పరిజ్ఞానంపైనా ఆధారపడవలసిన దుస్థితికి మనం చేరుకొన్నాం.

చైనా, జపాన్‌ల ఉదాహరణలు దీనికి పూర్తి విరుద్ధంగా నున్నాయి. గత 16 సంవత్సరాలుగా, అంటే రష్యా తన సాంకేతిక నిపుణులను, సిబ్బందినీ వెనక్కి పిలిపించిన నాటినుండీ, విదేశీ నమూనాలను, విదేశీ సహాయాన్ని పూర్తిగా విసర్జించి, తన సమస్యలకు స్వదేశీయ పరిష్కార మార్గాలను సాధించడంలో గల అడ్డంకులను ఛేదించడానికై అవిచ్ఛిన్నమైన పోరాటాన్ని సాగిస్తూన్నది, చైనా, యిక జపాన్‌కూడా. తప్పనిసరైనప్పుడు మాత్రమే, విదేశీ పెట్టుబడులను స్వీకరిస్తున్నదిగాని, విదేశీ పెట్టుబడి వాటాలను గానీ, విదేశీ యాజమాన్యాన్నిగానీ దిగుమతి చేసుకోవడంలేదు.

జపాన్ ఆర్థిక శాస్త్రవేత్తల ప్రకారం— "ఈ విధానం స్థానికంగా వ్యాపార, వాణిజ్య ప్రవృత్తిని పెంపొందించడమేగాక యితర అభివృద్ధి చెందని దేశాల ఆర్థిక వ్యవస్థల్లో తరచుగా గోచరించే 'విదేశీ ప్రాబల్య ప్రాంతాలు' రూపు దాల్చకుండా నిరోధించింది."

# ప్రైవేటు రంగం-ఆర్థిక శక్తికేంద్రీకరణ

రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల కనుగుణంగా 1971 మార్చి లోక్‌సభ ఎన్నికలకు, భారత జాతీయ కాంగ్రెసు విడుదల చేసిన ప్రణాళికలో— "ఆర్థికాధికారం, సంపద కేవలం కొద్దిమంది చేతులలో కేంద్రీకృతం కావడమనేది ప్రజాస్వామ్యానికి, సామాజిక న్యాయానికీ పూర్తిగా విరుద్ధమైనది. అందువల్ల దానిని నిరోధించడానికి" కంకణం కట్టుకొన్నట్లుగా ప్రకటించబడింది. అయితే యితరేతర రంగాల్లో మాదిరిగానే, అధికార పత్రాలలో వెల్లడించిన ఉదారభావాలు, ఈ విషయంలో కూడా, ఆచరణలోనికొచ్చేసరికి పూర్తిగా, అత్యంత విస్పష్టంగా నీరుకార్చబడ్డాయి. భారీ పరిశ్రమల పుణ్యమా అని ఏఏటికాయేడు సంపద, ఆర్థిక శక్తి కొద్దిమంది చేతులలో కేంద్రీకరణ కావడమనేది శరవేగంతో పెరిగిపోతూన్నది. శ్రీమతి ఇందిరాగాంధీ రాజ్యమేలిన దశాబ్ద కాలంలోనూ, 20 పెద్ద గుత్త కుటుంబాల సంపద 1966లో రూ. 2,335 కోట్లుండగా, 1975-76 నాటికల్లా అది రూ. 5, 111 కోట్లకు—అంటే 120 శాతం పైకెగబ్రాకింది. 1977 సెప్టెంబరు ఇలస్ట్రేటెడ్ వీక్లీ ఆఫ్ ఇండియా పత్రికలో "భారతదేశంలోని గుత్త సంస్థలు ఎంత పెద్దవి?" అన్న వ్యాసంలో శ్రీ ఎ. ఎన్. ఓజా ఈ సమస్యను క్షుణ్ణంగా పరిశీలన చేశాడు. ఆ వ్యాసమే, ఈ క్రింద సంక్షిప్తపరచబడింది.

1966లో బిర్లాల కుటుంబాధిపత్యంలో నున్నవి 220సంస్థలు. తాతాల కుటుంబాధిపత్యంలో నున్నవి 70 సంస్థలు. బంగూర్ కుటుంబాధిపత్యంలో 93కుపైగా సంస్థలున్నాయి. సూరజ్‌మల్ నాగర్‌మల్ 104 సంస్థలను, మఫత్‌లాల్ 34 సంస్థలను, థాపర్లు, జె.కె. శ్రీ రాం, సాహుజైన్స్ వరుసగా 59,47,36,29 సంస్థలను, తమ ఆధిపత్యం క్రింద నుంచుకొన్నారు. మొత్తంమీద, ఒక్కొక్కటి రూ. 35 కోట్ల ఆస్తులకు మించి వున్న 20 బడా వాణిజ్యకుటుంబాలు 1966నాటికి కనీసం వెయ్యి సంస్థలను తమ ఆధిపత్యంలో నుంచుకొన్నాయి.

1951 నుండి 1978 వరకూ. బడా వాణిజ్య సంస్థల నికర ఆస్తుల వివరాలనూ,వాటిఅభివృద్ధినీ ఈ క్రింది పట్టికలో చూడవచ్చు. వీటికి ఆధారాలు కూడా చూపబడ్డాయి. ఈ వివరాలు పరిస్థితిని వాటంతటవే తేటతెల్లం చేస్తాయి. కనుక ప్రత్యేకం వివరించవలసిన అవసరంలేదు:

గుత్త పెట్టుబడి సంస్థల పరిమాణం, పెరుగుదల: మొత్తం ఆస్తులు (కోట్లరూపాయలలో)

| గుత్తసంస్థ | 1951 (ఆర్.కె. హజారి నివేదిక) | 1958 (ఆర్.కె. హజారి నివేదిక) | 1963 గుత్త సంస్థల విచారణ సంఘం నివేదిక) | 1966 (పారిశ్రామిక లైసెన్సింగ్ విధానపు విచారణ సంఘం నివేదిక) | 1971 (కంపెనీ వ్యవహారాల శాఖ) | 1975-76 (ఎకనామిక్ టైమ్సు పత్రిక) | 1963-71ల మధ్య పెరుగుదల శాతం | 1971-76ల మధ్య పెరుగుదల శాతం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1. | 2. | 3. | 4. | 5. | 6. | 7. | 8. | 9. |
| తాతాలు | 116 | 303 | 418(1) | 505(1) | 818(1) | 975(2) | 96 | 42.2 |
| బిర్లాలు | 153 | 294 | 304(2) | 458(2) | 726(2) | 1065(1) | 139 | 46.7 |
| మఫత్‌లాల్ | 13 | 25 | 46(16) | 93(7) | 235(3) | 284(3) | 411 | 29.9 |
| మార్టిన్‌బర్న్ | 41 | 112 | 150(3) | 153(3) | 173(4) | — | 15 | — |

| 1. | 2. | 3. | 4. | 5. | 6. | 7. | 8. | 9. |
|---|---|---|---|---|---|---|---|---|
| బంగూర్ | 20 | 54 | 78(5) | 104(4) | 149(5) | 196(7) | 91 | 100 |
| థాపర్ | 16 | 47 | 72(7) | 99(5) | 145(6) | 204(6) | 101 | 54.7 |
| ఐ. సి. ఐ. | — | — | 37(19) | 50(20) | 137(7) | 182(10) | 270 | 24.3 |
| ఎ. సి. సి. | 22 | 49 | 77(6) | 90(8) | 129(8) | 169(12) | 68 | 23.3 |
| శ్రీరామ్ | 12 | 27 | 55(12) | 74(10) | 128(9) | 187(8) | 133 | 35.6 |
| జె.కె. సింఘానియా | 37 | 39 | 59(10) | 67(12) | 119(10) | 224(4) | 102 | 63.8 |
| సూరజ్‌మల్ నాగర్‌మల్ | — | — | 81(4) | 96(6) | 114(11) | — | 41 | — |
| వాల్‌చంద్ | 13 | 20 | 55(11) | 81(9) | 103(12) | 135(17) | 87 | 35.9 |
| సారాభాయి | — | — | 43(17) | 57(16) | 97(13) | 283(19) | 126 | 40.9 |
| కిల్లిక్ | — | — | 42(18) | 51(13) | — | 139(16) | — | 48.8 |
| మాక్నీల్/బిన్ని | — | — | 50(13) | 57(15) | 97(14) | — | 94 | — |
| కిర్లోస్కర్ | 2 | 6 | 19(36) | 43(23) | 95(15) | 177(11) | 4 0 | 54.8 |
| బజాజ్ | — | — | 21(30) | 35(18) | N.A. | 143(15) | — | 51.1 |
| జైసాహూన్ | 130 | 257 | 68(8) | 95(14) | 93(16) | -- | 37 | — |

| 1. | 2. | 3. | 4. | 5. | 6. | 7. | 8. | 9. |
|---|---|---|---|---|---|---|---|---|
| సింధియా | 25 | 48 | 47(14) | 56(17) | 90(17) | 217(5) | 92 | 70.9 |
| బర్డ్ హెయిల్‌గర్స్ | 34 | 47 | 60(9) | 69(11) | 85(18) | — | 42 | — |
| లార్సెన్ అండ్ టుబ్రో | — | — | — | — | — | 114(19) | — | 109.0 |
| గోయెంకా | — | — | 47(15) | 65(13) | 79(19) | — | 68 | — |
| కస్తూర్భాయి-లాల్భాయి | 13 | 22 | 34(21) | 51(18) | 76(20) | 109[20] | 124 | 27.3 |
| మోడి | -- | -- | 11(55) | 19 | -- | 116[18] | -- | 6.4 |
| టి. వి. సుందరం అయంగార్ | — | -- | 22[27] | 44[22] | 74[21] | | 236 | -- |
| మహేంద్ర | 1 | 12 | 20[33] | 38[26] | 72[22] | 144(14) | 260 | 73.2 |
| ప్యారీ | -- | -- | 12[52] | 42[24] | 70[23] | 148[13] | 483 | 33.2 |
| 20 గుత్త సంస్థల మొత్తం ఆస్తులు | 648 | 1,362 | 1,823 | 2,335 | 3,688 | 5,111 | 102.3 | 45.3 |
| 10 పెద్ద సంస్థల మొత్తం ఆస్తులు | 594 | 1,250 | 1,367 | 1,753 | 2,759 | 3,717 | 102.8 | 43.3 |

ఏదేమైనా, వాటిని పూర్తిగా అర్థంచేసుకొనడానికి ఈ క్రింది విషయాన్ని గమనించాలి. ఈ పట్టికలో యివ్వబడిన 22బడా వాణిజ్య సంస్థలు దేశంలో కల్లా అతి పెద్దవి. అందువల్ల ప్రారంభ సంవత్సరాల్లో అకాలంలోని 20 అతి పెద్ద సంస్థలతో చేరని సంస్థలకు సంబంధించినవికూడా ఉటంకించబడ్డాయి. రెండవది, 1951 సంవత్సరానికిసంబంధించి శ్రీహజారీ యిచ్చిన వివరాలు పబ్లిక్ కంపెనీలకు మాత్రమే పరిమితం. చివరిగా 1972- 73, 1975-76లకు "ఎకనామిక్ టైమ్సు" పత్రిక యిచ్చిన వివరాలు ఖచ్చితమైనవని విశ్వసించడానికి వీలులేదు, ఉదాహరణకు 1971లో 11వ స్థానంలో నున్న సూరజ్‌మల్ నాగర్‌మల్ సంస్థల వివరాలందులో యివ్వబడలేదు,

## కేంద్రీకరణ పరిమాణాన్ని

పట్టికలోని ప్రతివరుసలోనూ, బ్రాకెట్లలో యిచ్చిన అంకెలు ఆయా సంస్థలు తమకున్న ఆస్తులనుబట్టి, ఆయా సంవత్సరాల్లో ఏ స్థాయిలో నున్నాయో సూచిస్తాయి. ఇదే వరుస క్రమాన్ని సూచించడంవల్ల ఈ సంస్థలెలా పైకెగ బ్రాకాయో గమనించవచ్చు. ఉదాహరణకు, 1963లో మఫత్‌లాల్ సంస్థ 16వస్థానంతో నుండగా 1971లో అది 8వ స్థానానికెక్కింది. 1963లో 36వ స్థానంలోనున్న కిర్లోస్కర్ సంస్థ 1971నాటికల్లా 15 వస్థానాన్నందుకొన్నది. మరో వైపున 1966లో 6వస్థానంలో నున్న సూరజ్‌మల్ నాగర్‌మల్ సంస్థ 1971 వచ్చేటప్పటికల్లా 11వస్థానానికి దిగజారిపోయింది.

భారతదేశంలో నున్న అతి పెద్ద సంస్థలలోని 20-25 సంస్థలు, విదేశీయ మైనవేనన్న విషయాన్ని తెలుసుకొంటే, భారతదేశపు బడా వ్యాపార సంస్థలలో విదేశీ సంస్థల ప్రాముఖ్యత, ప్రాబల్యాలెలాంటివో



స్పష్టంగా గలదు. దేశంలోని 20 అతి పెద్ద సంస్థల ఆస్తుల్లో, ఈ విదేశీ సంస్థల ఆస్తుల మొత్తం 15నుంచి 20శాతం వరకూవున్నాయి. అంతేగాక, ఈ 25 బడా వాణిక్య సంస్థల్లోని ఐ.సి.ఐ, ప్యారీ సంస్థలకు సన్నిహిత విదేశీ సంబంధాలున్నాయి. గత పది సంవత్సరాల్లోనూ, 20 పెద్ద విదేశీ సంస్థల ఆస్తులు 138 శాతం పెరిగాయి.

## గుత్తసంస్థలపట్ల ప్రత్యేకాదరణలు

జారీ చేసిన లైసెన్సులలోను, అనుమితించిన పెట్టుబడి విలువలోను 20 పెద్ద వ్యాపార సంస్థలు, అనుచితమైన భాగాన్ని పొందినట్లు దత్ సంఘం నివేదిక వివరిస్తూన్నది. జారీచేయబడిన లైసెన్సులలో 20 శాతం, కేవలం 20 గుత్త సంస్థలే కైవశం చేసుకొన్నాయి. అయితే, అనుమతించబడ్డ పెట్టుబడులలో మాత్రం ఈ సంస్థలవాటా 41శాతంగా వున్నది. 26 పెద్ద సంస్థల దరఖాస్తులలో కేవలం 20 శాతాన్ని మాత్రమే త్రోసివేయగా, యితరేతర సంస్థల దరఖాస్తులలో మాత్రం 66 శాతం త్రోసివేయబడ్డాయి.

లైసెన్సులను జారీ చేసే విషయంలో సైతం పెద్ద సంస్థలకు అనేక విధాలుగా ప్రత్యేక సౌకర్యాలు కల్పించబడుతున్నాయి:

అవి: 1. ముందుగా తెలియజేయడం; కొన్ని, కొన్ని సంస్థల వద్దకు ముందుగా వెళ్ళి, కొన్ని పథకాలను గూర్చి ముందుగానే తెలియజెప్పి, ఆ పథకాలామోదించబడగానే, ఆ సంస్థలను, ఆ ప్రకారంగా దరఖాస్తు పెట్ట వలసినదిగా కోరడం.

ఉదా॥ బిర్లాల అల్యూమినియం కర్మాగారం.

2. బడా వాణిజ్య సంస్థలకు చెందిన కొంతమంది దరఖాస్తుదారుల కనుకూల మయ్యేవిధంగా, కొన్ని,కొన్ని ప్రత్యేక సరుకుల పరిమాణంపై

విధించ బడిన పరిమితులను రద్దుచేయడం.

ఉదా॥ శ్రీరాం సంస్థకు చెందిన కాల్షియం కార్బైడు కర్మాగారం.

3.దరఖాస్తుల నతిత్వరితంగా పరిష్కరించి, నిర్ణయాలు గైకొన టం. సాధారణంగా, అందరివిషయంలోనూ, దరఖాస్తులపై నిర్ణయాలు గైకొనడానికి నెలలు, సంవత్సరాలుపడితే,కొందరి,కొందరి దరఖాస్తుల విష యంలో మాత్రం "పైనుండి" వచ్చే ఆదేశాలమూలంగా, నిర్ణయాలు శర వేగంతో జరిగిపోతూంటాయి. శీతలపానీయాల ఉత్పత్తికై ఒక విదేశీ సంస్థకు చెందిన దరఖాస్తును కేవలం ఒక్కరోజులోనే ఆమోదించడం దీని కొక తిరుగులేని తార్కాణం.

--4. అస్త వ్యస్తమైన పరిశీలన; కొన్ని ఉత్పత్తుల విషయంలో కొన్ని పెద్ద సంస్థలకు, తగినంత పరిశీలన లేకుండానే లైసెన్సులను మంజూరు చేయడం జరిగింది. ఉదా॥ బిర్లాల రేయాన్ కర్మాగారం, కస్తూరిబాయి సూపర్ ఫాస్పేటు సంస్థ.

5. ఫైలు పై నిర్ణయాలు: అంటే లైసెన్సింగ్ కమిటీయొక్క సాధారణ పద్ధతులతోగాక, దానికి భిన్నంగా లైసెన్సులను మంజూరు చెయ్యడమన్నమాట. గుత్త సంస్థలకు చెందిన దాదాపు 50 దరఖాస్తులనీ విధంగా అనుమతించడం జరిగింది. ఉదా॥ బంగూర్ కుటుంబానికి చెందిన వైరు ఉత్పత్తుల సంస్థ.

## పోటీదార్లను నెట్టివేయడం

పైన పేర్కొన బడిన ప్రత్యేకాభిమానాలకంటే, మరింత ప్రధాన మైన దింకొకటున్నది. బడా వాణిజ్య సంస్థలు, ప్రయివేటు పెట్టుబడుల పై విధించబడిన లైసెన్సింగ్ పరిమితులను సైతం ధిక్కరించి, తమ కందు బాటులో నుండే అపారమైన అవకాశాలను వినియోగించుకొని, ముందే ఉత్పత్తిని ప్రారంభించి; మొత్తం లైసెన్సు పరిమితిని సైతం అధిగ మించి, తద్వారా వాటితో పోటి పడలేని చిన్న,చిన్న సంస్థలను, ఆయా



సరుకుల ఉత్పత్తులనుండి దూరంగా తరిమి వేస్తుంటాయి. ఒకే సరుకు ఉత్పత్తికి పెక్కు పర్యాయాలు దరఖాస్తు చెయ్యడం వల్లను,తమకు జారీ చేయబడ్డ లైసెన్సులను దీర్ఘ కాలం పాటు అమలులోనికి తేకుండా నిలిపి వుంచడంద్వారాను, వారీలక్ష్యాలనుసాధించారు. మొదటిపద్ధతి,ఒకఉత్పత్తికి కేవలం ఒక్కరే దరఖాస్తు పెట్టినవారి కంటే, పెక్కు పర్యాయాలు దర ఖాస్తు పెట్టినవారికి, లైసెన్సు జారీచేయడానికి, హెచ్చు అవకాశాలను కలుగజేసుంది. ఒకసారి వారికి లైసెన్సు జారీ అయిన తర్వాత వారు దానిని అక్కరకు తెచ్చుకొనేంతవరకూ, మిగతా పోటీ దరఖాస్తు దారు లెవ్వరికీ "అవకాశంలేదు" అని, వారి దరఖాసులు త్రోసివేయబడతాయి. ఇతర గుత్తసంస్థలకంటే తాము "భిన్నమ"ని భావించే తాతా కుటుంబం కూడ దాదాపు ఆరు లైసెన్సులను మూడునుండి ఆరుసంవత్సరాలపైవరకూ ఉపయోగించుకోకుండా ఆపివుంచింది. గుత్తసంస్థలు తమకు అనుమ తించిన ఉత్పాదక శక్తిని అధికం జేయటం ద్వారాకూడ కొత్త ఉత్పత్తి దారులు ప్రవేశించకుండా ముందుగానే అడ్డుకుంటున్నాయి. [ఉ॥ అనుమ తించిన ఉత్పాదకశక్తికంటే రెట్టింపు ఉత్పత్తి చేసే 25 లైసెన్సులలో రెండుబిర్లా కుటుంబానికి, రెండు తాతా కుటుంబానికి చెందినవి].

భారత పారిశ్రామికాభివృద్ధికి బడా వాణిజ్య సంస్థలు, విదేశీ సంస్థలు "సేవ" చేస్తున్నాయనే అమిత ప్రచారాన్ని చూసి చాలా మంది మోసపోతుంటారు. అయితే, ఈ విషయాన్ని విశ్వసించడానికి ముందు, ప్రతివ్యక్తి, ఈ క్రింది విషయాలను మనసులో పెట్టుకోవాలి.

## ద్రవ్య వనర్లలో ప్రధానభాగం పొందుతున్న గుత్తసంస్థలు:

అపారమైన మానవశక్తి, యితర వనరులు తమ ఆధీనంలో వున్నప్పటికీ దేశీయ సాంకేతిక నైపుణ్యాన్ని వృద్ధి చేయటానికి బడా వాణిజ్య సంస్థలు పేర్కొనదగ్గ ప్రయత్నాలేమీ చేయలేదు. ఒక విధంగా విదేశీ సాంకేతిక నైపుణ్యం, పెట్టుబడుల దిగుమతుల మీదనే యీ సంస్థల పెరుగుదల ఆధారపడి వుందన్నమాట. 1956-68ల మధ్య అనుమతించ బడిన విదేశీ ఒప్పందాలలో దాదాపు 25 శాతం 20 పెద్ద సంస్థలకు సంబం

ధించినవే. కాగా, అనుమతించబడ్డ ఉత్పాదక వస్తువుల దిగుమతులలో వాటి వాటా 40 శాతం వుంది. ఆ తరువాత, విదేశీ ఒప్పందాలు శర వేగంతో జరిగాయి. వాటిలో చాలా భాగం బడా వాణిజ్య సంస్థలకు సంబంధించినవే. విదేశీ పెట్టుబడి దారులు బడా వాణిజ్య సంస్థలకు అధిక ప్రాధాన్యతిస్తారు, బడా వాణిజ్య సంస్థలు సైతం విదేశీయులతో ఒప్పందాలకు యిష్టపడతాయి. విదేశీ సాంకేతిక నైపుణ్యం, విదేశీ పెట్టుబడుల సహాయంతోనే వారు ఆధునికపరిశ్రమలనిర్మాణానికి పునాదులు వేయతలపెట్టారు. అనుమతించబడిన వారి పెట్టుబడి ప్రతిపాదనలలో దాదాపు 40 శాతం విదేశీ సహాయ ఒప్పందంతో కూడినవే. వారి పెట్టుబడులలో దిగుమతి చేసుకొన్న భాగం దాదాపు 60 శాతం వుంటుందని శ్రీ హజారీ అంచనా వేశారు. రెండవది, తాము స్థాపించిన పెద్ద పరిశ్రమలకు కావలసిన పెట్టుబడిని సొంతంగా సమకూర్చుకోవటానికి బడా వాణిజ్య వర్గాలు ఎటువంటి ప్రయత్నమూ చేయలేదు. ఈ సంస్థల కర్మాగారాలకయ్యే ఖర్చును ప్రభుత్వరంగ ద్రవ్య సహాయ సంస్థలే సమకూరుస్తున్నాయి. అంటే, సంస్థాపరమైన పెట్టుబడులలో అత్యధిక భాగం బడా వాణిజ్య సంస్థలే కైవశం చేసుకున్నాయి. ఈ విషయంలో సైతం వారు లఘు, మధ్య రకపు పోటీదారులకంటే ఆధిక్యతలో వున్నారు.

## నిరంకుశ రాజకీయాలు

పై విషయాలన్నిటినీ మనం దృష్టిలో పెట్టుకున్నప్పుడు బడా వాణిజ్య సంస్థలు, వాటి ఆధిపత్యంలో వున్న వార్తాపత్రికలు అత్యవసర రిస్థితిలో శ్రీమతి గాంధీకి తమ పరిధికి మించిన మద్దతును ప్రకటించ



డంలో ఆశ్చర్యపడనవసరం లేదు. వారు యింతకు ముందునుండి అనుభవిస్తున్న సదుపాయాలను అత్యవసర పరిస్థితి అధికం చేస్తుందని వారికవగతమే. దీనర్థం పార్లమెంటు అనేది ఉండదు. అందలం ఎక్కిన అధికార పక్షం తమ సంబంధాలను ఆటంక పరచటానికి గాని, ఆరాలు తీయటానికిగాని ప్రతిపక్ష పార్లమెంటు సభ్యులకు అవకాశం వుండదు. తమ లాభాలను అరికట్టడానికి, విశ్వాసపాత్రులైన తమ మేనేజర్లను బాధపెట్టడానికి కార్మిక సంఘాలనేవి వుండవు. అట్టడుగు వర్గాలు, ప్రజాస్వామ్యం పేరిట శ్రీమతిగాంధీ తమకు ఈ సౌకర్యాలనన్నిటిని కల్పిస్తున్నప్పుడు వారికి పోయేది ఏ మాత్రం లేకపోగా, అత్యవసర పరిస్థితి ద్వారా మేలు పొందగలిగేదమితంగా వుంటుంది. శ్రీయుతులు రామనాథ్ గోయెంకా, వీరేన్‌షాల వంటి తమ సోదర పారిశ్రామికవేత్తలు చేసిన త్యాగాలకన్నా, అత్యవసర పరిస్థితి తెచ్చిపెట్టిన లాభాలు వారికి చాలా ఎక్కువగా కనబడ్డాయి. పెట్టుబడిదారులలోని కొద్దిమంది తిరుగుబాటుదారుల ప్రయోజనాలు, యావత్తు బడా వాణిజ్య వర్గాల మొత్తం ప్రయోజనాలకు ఆటంకంగా పరిణమించటానికి వీలులేదుకదా!

చారిత్రాత్మకంగా చెప్పాలంటే, జర్మనీ, జపాన్‌లలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం నాశనం కావటానికి బడా వాణిజ్య సంస్థలే కారణం, "అతి పెద్ద" ప్రజాస్వామ్య దేశమైన అమెరికాలో శ్రీ నిక్సన్ నిరంకుశ రాజకీయాలను సమర్థించినదీ బడా వాణిజ్యసంస్థలే. అందుకే "సైనిక–పారిశ్రామిక వ్యవస్థ" ప్రమాదాన్ని గురించి ఐసెన్ హోవర్ తన ప్రజలను హెచ్చరించాడు. అత్యవసర పరిస్థితి కాలంలో మన దేశంలో బడా వాణిజ్య సంస్థలు నిర్వహించిన పాత్ర యిందుకు విరుద్ధమేమీ కాదు.

# ద్వంద్వ ఆర్థిక విధానం

ప్రభుత్వ, ప్రభుత్వేతర రంగం ఏదైనా సరే, మూలధన ప్రాతిపాదిక, భారీ పరిశ్రమలు ద్వంద్వ ఆర్థిక వ్యవస్థను సృష్టించడానికే పనికొచ్చాయి. పేదరిక,నిరుద్యోగంతో నిశ్చలమైనబంజరులో కొద్ది, కొద్దిమంది వద్ద సంపద కేంద్రీకృతంగావడానికవకాశం కల్పించి, అట్టడుగునున్న కోట్లాదిజనం నిరుద్యోగంతోనూ, పాక్షికోద్యోగంతోనూ బాధపడుతూ, బికారులుగా మారిపోవడాన్ని ప్రోత్సహించింది. "గరీబీ హఠావో" నినాదాలు వల్లించిన అధికార పక్షమే, ఎన్నడూ లేనంతగా లాభాలినిచ్చేట్లుగానూ, మూలధనం పెంపొందేట్లుగానూ, గుత్త సంస్థలను సృష్టించడానికి,వారికి అత్యాధిక శ్రేయస్సును చేకూర్చేట్లుచేసి,పల్లెల్లోనూ- పట్టాణాల్లోనూ యున్న కోట్లాది మురికి వాడనివాసులను అర్ధాకలితోనూ, అర్థనగ్నంతోనూ మిగుల్చుతూన్నది. కొన్ని వేల మంది, అయాచితముగా, తమకొచ్చిన సంపదను, లాభాలనుఎలా వినియోగించుకోవాలో తెలియక విలాసాల్లో పడిదొర్లుతుంటే కోట్లాది మంది, రొట్టెముక్కకూడా దొరకక మల-మల మాడి పోతున్నారు.

భారత దేశంలో శతాబ్దాల తరబడి కలిమి లేముల- మధ్యనంతగా లున్నది, వాస్తవ మయినప్పటికీ స్వాతంత్రనంతరం ఈ అంతరాలు తగ్గవలసింది పోయి, మరింతగా అధికమయ్యాయి.

వ్యవసాయ ఆర్థిక సాంద్రత హెచ్చుగానున్న భారతదేశంవంటి చోట్ల, స్థిరంగా పారిశ్రామిక వ్యాప్తిని పెంపొందించి, అది జనావళి మొత్తాన్ని వాటేసుకొని, దానినుండి పొంగిపొరలే ఉన్నతస్థాయి జాతీయోత్పత్తి ప్రయోజనాలు, కాలక్రమేణా సమాజంలోని అన్ని వర్గాలకూ అందించిగలమన్న ఆలోచన సిద్ధాంత రీత్యా దుర్బలమైనదిగావడమే గాక, ఆచరణలో అక్కరకొచ్చేదిగాదని రుజువయ్యింది. కార్మిక శక్తి మిక్కుటంగానుండే దేశాల్లో మూలధనపెట్టుబడి ప్రాతిపదిక పద్ధతుల నవలంబించడంవల్ల ద్వంద్వ ఆర్థిక విధానమే తప్పనిసరిగా వసగూడే



ఫలితం. ఆ ఫలితమే, మనదేశంలోగూడా వనగూడింది. మురికివాడలు, పల్లెసీమల రూపంతో నుండే విశాలమైన దారిద్ర సముద్రం వాటి మధ్య నక్కడక్కడా నగరాల రూపంతోనున్న సంపద దీవులు.

దీనిక్కారణాలు స్వల్పం, స్పష్టం. సంక్లిష్టమైన సాంకేతిక భారీ పరిశ్రమలను, సంస్థలను నడపడానికపసరమైన ప్రావీణ్యతగల సాంకేతిక నిపుణులు, యాజమాన్య వర్గం అధిక వేతనాలను కైవశంచేసుకొంటుంది. యిక రెండవది- పెట్టుబడి యొక్క మూల ధన ప్రాతిపదిక పెరిగినకొద్దీ కార్మిక శక్తి తగ్గి, ఉత్పత్తి పెరుగుతుంది. కార్మికుల సంఖ్య తక్కువ. వారు కూడా ఒక చోటనే తక్కువ స్థలంలోనుంటారు. కనుక వారు సమిష్టిగా కూడి, ఉత్పత్తిలో హెచ్చు భాగం కొరకు పోరాడుతారు. యిక దీన్ని యాజమాన్యం కూడా, ప్రభుత్వపరంలోనున్నా, లేక ప్రభుత్వేతరమైనా వారికున్న అధికోత్పత్తి నాధారం చేసుకొని, జీతాలు పెంచగలుగుతుంది. పని ఆగిపోవడాన, కోల్పోయే ఉత్పత్తి పరంగా తాము చెల్లించవలసిన అధిక అపరాధ సుంకాన్ని దృష్టిలో పెట్టుకొనడంకూడా ఈ వేతనాల పెంపుకు అవకాశం ఏర్పరుస్తుంది.

బొంబాయి, తదితర నగరాల్లో క్రింది స్థాయిలో నుండే పారిశ్రామిక కార్మికుడు నెలకు రూ. 360 నుండి రూ. 1400 వరకూ సంపాదించగలుగుతున్నాడని ఒక సర్వేలో తేలింది. భారీ పరిశ్రమల్లో నుండే ట్రక్కు డ్రైవరు ప్రభుత్వం బ్యాంకులో నుండే జవానుకన్నా హెచ్చు నెలసరి వేతనం, రూ. 450నుండి రూ. 600 వరకూ పొందుతున్నాడు.. గుమాస్తా రూ. 550 నుండి రూ. 1300 వరకూ నెలసరి వేతనం గడిస్తున్నాడు.

జీవిత భీమా సంస్థలో పనిచేసే నాలుగవ తరగతి, మూడవ తరగతి ఉద్యోగుల జీతం, కరువు భత్యాలపై ఎటువంటి గరిష్ట పరిమితి లేదు. 1977 ఆగస్టు 17 నుండి మూలవేతనాలపై మూడవ తరగతి ఉద్యోగులు 162 శాతం, నాలుగవ తరగతి ఉద్యోగులు 216 శాతం కరువు భత్యాన్ని పొందుతున్నారు, దీన్ని వివరించేందుకు, జీవిత భీమా సంస్థలో 1977 అగస్టు 1న ఒకటవ తరగతి ఉద్యోగుల, మూడవ తరగతి ఉద్యోగులఆదాయ వివరాలీక్రింది పట్టికలో యివ్వబడ్డాయి, రూపాయలలో.

| | మూడవ తరగతి | | ఒకటవ తరగతి | |
|---|---|---|---|---|
| జీతం | కరువు భత్యం | మొత్తం | కరువుభత్యం | మొత్తం |
| 530 | 859 | 1,389 | 710 | 1,240 |
| 610 | 988 | 1,598 | 870 | 1,480 |
| 690 | 1,118 | 1.808 | 880 | 1,570 |
| 770 | 1,247 | 2,017 | 890 | 1,660 |
| 850 | 1,277 | 2,227 | 890 | 1,740 |
| 920 | 1,490 | 2,410 | 875 | 1,805 |
| 1600 | — | — | 755 | 2,355 |
| 2,2[illegible]0 | — | — | 135 | 2,385 |

అప్పటి ఉక్కు శాఖామంత్రి శ్రీ మోహన్‌కుమార మంగళం 1971 అగస్టు 25న రాజ్యసభలో మాట్లాడుతూ ఇటీవలనే జాతీయం చేయబడ్డ ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ కంపెనీలో జీతాలెంతగా పెంచబడ్డాయంటే, ఊడ్చే ఆడమినిషి కూడా యిప్పుడు నెలకు రూ. 397 జీతం పొందుతున్నదని డాంబికాలు పలికాడు. ఈ ఉదాహరణ విషయాన్ని విస్పష్టపరుస్తూంది.

ప్రభుత్వోద్యోగులు కూడా వీరికి తీసిపోలేదు. ప్రభుత్వ రంగ సంస్థలలోని కార్మికులకు, ఉద్యోగులకు వర్తించిన వాదమంతా, వీరికీ వర్తిస్తుంది. పైగా ఎన్నికల ఫలితాల నిర్ణయంలో వీరి మాట బాగా పనిచేస్తుంది. కనుక వారుకూడా గొంతెత్తడం, ఆ వాణి స్పష్టంగా వినిపించడం, వారి కోర్కెలు తీరడం జరుగుతూన్నది. జీతాలు, కరువు భత్యాలు ప్రతి ఏటా, యింకా ప్రతి మూడు మాసాలకూడా పెరుగుతున్నాయి. బలీయమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల, బలీయమైన కార్మిక సంఘాల సహకారంతో సగానికి పైగా జనావళి పేదరి



కంలోపడి బ్రతుకునీడ్చడమే దుర్భరంగానున్న సమాజంలో ఉద్యోగ వర్గం, సువ్యవస్థిత పారిశ్రామిక కార్మికవర్గం విశేషాధికారాలు సౌఖ్యం, సంతోషాలు గల తరగతిగా రూపొందింది.

సమాజంలోని పై తరగతివారికి కాంగ్రెసు పద్ధతి సోషలిజం ప్రసాదించి అపారమైన సంపదను వారి జీవన పద్ధతుల్లోనూ, భాగ్యంలోనూ వచ్చిన మార్పులను- 4, 5 నక్షత్రాల హోటళ్లు ఎక్కువ గావడం, వాటిలో ఖాళీలు లేకపోవడం, విలాస ప్రయాణసౌకర్యాలు పెంపొందడం, వినోద యాత్రా కేంద్రాల్లోనుండేవ త్తిడి, ఖరీదయిన ఉపకరణాలతో నింపబడ్డ విలాస గృహాలు, వివాహాది శుభ కార్యాలలో ప్రదర్శితమయ్యే భోగ-భాగ్యాలవంటివన్నీ స్పష్టంగా కళ్లకు కనబరుస్తున్నాయి. విలాసవస్తూత్పత్తి సరఫరాకూడా అధికమవుతూన్నట్లు, గణాంక శాస్త్రవివరాలు తెలుపుతున్నా వీటిలో హెచ్చు భాగం సామాన్య జనావళికందుబాటులో ఉండవు.

హెచ్చుగా పారిశ్రామిక కార్మికులతోనూ, ప్రభుత్వోద్యోలతోనూ కూడిన బస్తీ జనాభాలో అధికంగానున్న ఈ ధనికవర్గం అలవాటుపడ్డ పాశ్చాత్య జీవన పద్ధతుల అవసరాలను తీర్చడానికై ఆధునిక పరిశ్రమల ఉనికి ఎక్కువైంది.

ఈ క్రింది రెండు పట్టికలలోని అంకెలను పోలిస్తే అమెరికా జాతీయాదాయంలోని పై తరగతికి చెందిన 20 శాతం ప్రజల వాటా 1950 లో 46.7 శాతంనుండి, 1959 కల్లా 43 శాతానికి తగ్గిందని తెలుస్తూన్నది. అదే శ్రీ లంకలో 1952-53లో 53.9 శాతంగానున్నది, 1963 కల్లా 42.[illegible] శాతానికి పడిపోయింది. అదే భారత దేశంలోనయితే, ఈ వర్గపు వాటా 1953-57 మధ్య 4 సంవత్సరాలకాలంలో 42.0 శాతంగానున్నదల్లా 53.3 శాతానికి పెరగ్రాక్రిండి, 1967-68 కల్లా. పైగా అదేకాలంలో సమాజంలోని అట్టడుగునున్న 20 శాతం జనావళి వాటా

అమెరికాలో 4 శాతం వంతున, శ్రీ లంకలో 12 శాతం వంతునమాత్రం పడిపోతే భారతదేశంలో మాత్రం 40 శాతం వంతున దిగజారింది. అమెరికాలో పై తరగతి పదిశాతం ప్రజల వాటా మొత్తం జాతీయాదాయంలో 27.8 శాతంగా నున్నది, 1959 లో. అదే భారతదేశంలో 1967-68 లో. ఈ పదిశాతం పై తరగతి ప్రజల వాటా, మొత్తం జాతీయాదాయంలో 36.6 శాతంగా నున్నది. అయినప్పటికి మన సోషలిస్టు సిద్ధాంతాలతో పోల్చుకొని, అమెరికా వారి పెట్టుబడి దారీ సిద్ధాంతాలను ఖండిస్తూ, అధికార స్థాయిలో ఉధృత ప్రచారం సాగుతూనేయున్నది. తగ్గకుండా, సిగ్గులేకుండా.

యూనిట్లయొక్క వరస సముదాయపు భాగాల శాతం.
(గృహకృత్య లేక పన్ను చెల్లింపులు)
వ్యక్తిగత ఆదాయాల్లో ఎంపిక చేసినదేశాలు

| | క్రమ తరగతుల వాటా | | | | |
|---|---|---|---|---|---|
| దేశములు-సంవత్సరము | క్రింది 20 శాతం | క్రింది 60 శాతం | పై 20 శాతం | పై 10శాతం | పై 5శాతం |
| అభివృద్ధి చెందిన దేశాలలో | | | | | |
| 1. భారతదేశములో 1953-54 నుండి 1956-57 వరకు | 8.00 | 36.00 | 42.00 | 28.00 | 20.00 |
| 2. శ్రీ లంక 1952-53 | 6.1 | 27.1 | 53.9 | 40.6 | 31.00 |
| 3. మెక్సికో 1957 | 5.4 | 21.2 | 61.4 | 46.4 | 37.00 |
| 4. బార్బడాస్ 1951-52 | 3.6 | 27.1 | 51.6 | 34.2 | 22.3 |
| 5. పోర్టోరికా 1953 | 5.6 | 30.3 | 50.8 | 32.9 | 23.4 |
| 6. ఇటలీ 1948 | 6.1 | 31.2 | 48.5 | 34.1 | 24.1 |



| | క్రమ తరగతుల వాటా | | | | |
|---|---|---|---|---|---|
| దేశములు-సంవత్సరము | క్రింది 20 శాతం | క్రింది 61 శాతం | పై 20 శాతం | పై 10శాతం | పై 5శాతం |
| అభివృద్ధి చెందిన దేశాలు : | | | | | |
| 7. యునైటెడ్ కింగ్‌డం | 5.4 | 33.3 | 44.5 | 30.2 | 20.9 |
| 8. పశ్చిమ జర్మనీ 1950 | 4.0 | 29.0 | 48.0 | 34.0 | 23.6 |
| 9. నెదర్లాండ్స్ 1950 | 4.2 | 29.5 | 49.0 | 53.0 | 24.6 |
| 10. డెన్మార్క్ 1952 | 3.4 | 29.5 | 47.0 | 30.7 | 20.1 |
| 11. స్వీడన్ 1943 | 3.2 | 29.1 | 46.6 | 30.3 | 20.1 |
| 12. సంయుక్త రాష్ట్రాలు 1950 | 4.8 | 32.0 | 45.7 | 30.3 | 20.4 |

1963 సెప్టెంబరు రిజర్వు బ్యాంకువారి బులిటెన్ పేజీ 1740

ఆధారాలు :

1. అభివృద్ధి చెందని దేశాల జాతీయాదాయం దాని పంపిణీ - గణాంక సంఖ్య శాస్త్ర కాగితములు - ఇ. సిరీస్. 3. న్యూయార్కు పేజీ 29
2. ఐక్యరాజ్య సమితి . ఐరోపా ఆర్థిక కమీషన్ - ఆర్థిక సర్వే 1956. జెనీవా - 1957-9వ భాగం పట్టిక - 3. పేజీ - 6.
3. కుజ్నెట్స్, సైమన్ - జాతుల ఆర్థిక ప్రగతిరాశి, ఆకారాలు, పరిమాణాలను బట్టి ఆదాయాల పంపిణి, ఆర్థిక ప్రగతి, మరియూ సాంస్కృతిక పరిణామం. 1963 జనవరి పట్టిక-3 పేజీలు 13-15.
4. అమెరికా సంయుక్త రాష్ట్రాలు - వాణిజ్య విభాగం. అమెరికాలో ఆదాయాల పంపిణి - వాషింగ్టన్ 1953 పట్టిక - 21 పేజీ-85

ఎంపికచేసిన ఆసియా దేశాల్లోనూ, అమెరికా సంయుక్త రాష్ట్రాల్లోనూ కుటుంబ ఆదాయాల పంపిణీ భారతదేశంతో పోల్చబడ్డది (దశాంక వర్గాల

| దేశాలు | సంవత్సరాలు | డి1 | డి2 | డి3 | డి4 | డి5 | డి6 | డి7 | డి8 | డి9 | డి10 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | మొత్తం ఆదాయంలో శాతాలవారీ తరగతుల వాటా | | | | | | | | | |
| సంయుక్త రాష్ట్రాలు | 1959 | 1.3 | 3.3 | 5.1 | 6.7 | 7.9 | 9.1 | 11.1 | 12.4 | 15.2 | 27.8 |
| జపాన్ | 1963 | 3.0 | 4.7 | 5 7 | 7.3 | 7.9 | 9.0 | 10.4 | 12.0 | 16.0 | 24.0 |
| తైవాన్ | 1964 | 3.0 | 4.8 | 5.7 | 6.9 | 7.6 | 8.9 | 9.8 | 13.2 | 13.8 | 26.3 |
| దక్షిణ కొరియా | 1966 | 4.0 | 5 0 | 7.0 | 7.0 | 9.0 | 9.0 | 11.0 | 12.0 | 15.0 | 21.0 |
| ఫిలిప్పైన్స్ | 1965 | 1.1 | 2.9 | 3.0 | 4 7 | 5.8 | 6.9 | 9.0 | 11.6 | 15.0 | 40.0 |
| థాయ్‌లాండ్ | 1962 | 2.8 | 2.9 | 3.1 | 4.1 | 5.1 | 6.8 | 8.2 | 9.3 | 14.7 | 43.0 |
| మలయా | 1957–58 | 2.6 | 3.9 | 6.1 | 5.1 | 7.2 | 8 5 | 10.3 | 12 4 | 16.1 | 27.8 |
| శ్రీలంక | 1963 | 1.5 | 3.0 | 4 0 | 5.2 | 6 3 | 7.5 | 9 0 | 11.2 | 15.5 | 36.8 |
| భారతదేశము | (ప్రస్తుతము) ( 967–68 సేకరణ) | 1.8 | 3.0 | 3.7 | 4.6 | 5.8 | 7.0 | 9.0 | 11.8 | 16.8 | 36.5 |

డి1 – అట్టడుగునున్న పది శాతం, డి10 – పై తరగతినున్న పది శాతం

భారత అర్థిక వ్యవస్థకు సంబంధించిన మేలిక గణాంక వివరాలు ... 1950 నుండి 1972 – '73 వరకూ

పట్టిక 10. కేంద్రగణాంక శాస్త్ర విభాగం – భారత ప్రభుత్వ, ప్రణాళికా మంత్రిత్వశాఖ వారి ప్రచురణ



ఆధారం:-

"ఆదాయపు అసమానత – ఆర్థిక ప్రగతి : ఆసియా రాజ్యాల యుద్ధానంతర అనుభవం" మలయన్ ఎకనామిక్ రివ్యూ. 15వ సంపుటి నెంబరు–2. 1970 అక్టోబరు. పేజీ–2.

## పెరుగుతూన్న నిరుద్యోగం.

మనమిప్పుడు భారీ పరిశ్రమల వ్యూహ రచనలో మొట్ట మొదటి దుష్పరిణామమైన పెరుగుతూన్న నిరుద్యోగం, పాక్షికోద్యోగాలను గూర్చి పరిశీలన చేద్దాం. యివి వాస్తవంగా జాతి జీవ భాగాలను తినివేశాయి. సాంకేతిక విజ్ఞానం, భారీ పరిశ్రమలనే జంట దేవుళ్ళపై నెహ్రూకు ఆయన సలహాదార్లకు గల నిగూఢ విశ్వాసం, స్థానభ్రష్టంగా పరిణమించింది. కార్మిక శక్తి కొరత ఫలితంగా, మనుష్యుల స్థానంలో యంత్రాలవసరం కొరకై పెంపొందింపబడ్డ పాశ్చాత్య సాంకేతిక పరిజ్ఞానం, పాక్షికోద్యోగంతోనూ, అర్ధాకలితోనూ అలమటించే కార్మికవర్గం, తీవ్రమైన నిధుల కొరతగల దేశాల సంపద కడ్డుదార్లు ఏర్పర్చ జాలదు.

పారిశ్రామిక విప్లవం సంభ్రమాశ్చర్యం గొలిపేదిగానున్న రోజుల్లో కూడా ఇంగ్లండు, ఫ్రాన్సు, జర్మనీలలో వార్షిక జనాభా పెరుగుదల ఒక శాతానికిలోపుగానే యున్నది. ప్రస్తుత శతాబ్దపు, మొదటి దశాబ్దకాలంలో మాత్రం ఐరోపా ఖండం మొత్తం మీద జనాభా పెరుగుదల సంవత్సరానికి 1.1 శాతాన్నందుకొన్నది. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలోని వర్ధమాన దేశాల్లో మాత్రం 19 2–72ల మధ్య జనాభా పెరుగుదల సంవత్సరానికి 2 . 4 శాతంగానున్నది సహజవనర్లు, మూలధనాల కొరత, అపారమైన కార్మికశక్తి సంపదయున్న అభివృద్ధి చెందని లేక వర్ధమాన దేశాలేవైనా, ఈనాడు అభివృద్ధి చెందిన దేశాలవలంభించిన మార్గాల్లో ఆర్థిక ప్రగతి నందు కొనగలవని ఆశించలేము. వ్యవసాయాభివృద్ధితో నగరాలను దే ఆధునిక, మూలధన పెట్టుబడి ప్రాతిపదిక పరిశ్రమల్లోగికి

కార్మికశక్తి మళ్లుతుందనే సాంప్రదాయం పాశ్చాత్య ప్రగతి పద్ధతి, జనాభా హెచ్చుగా నున్న ఆర్థిక వ్యవస్థల్లో ఖచ్చితంగా అన్వయించదు.

యదార్థానికి ఉద్యోగ, ఉత్పత్తుల మధ్య వైరుధ్యమనేది లేదు. ఏక కాలంలోనే ఉద్యోగావకాశాలు అధికం చేసుకోనూవచ్చు, ఆదాయాల నభివృద్ధి పర్చుకోనూవచ్చు. సాంఘిక న్యాయాన్ని, అభివృద్ధితో కలుపుకోనూవచ్చు. ఈ అభివృద్ధినే మొత్తం జాతీయోత్పత్తిగా పిలుచుకోవాలి. పండిట్ నెహ్రూ ప్రవచించినట్లుగా నిర్ణీత మూల ధన పెట్టుబడికి, కార్మిక ప్రాతిపదిక పరిశ్రమలు, మూలధన ప్రాతిపదిక పరిశ్రమల కన్నా తక్కువ ఉత్పత్తినందించగలవనుకుంటే, ఒక ప్రశ్న ఉదయిస్తుందిక్కడ. యితర పరిస్థితులెలావున్నా మూల ధన ఉత్పత్తి ఒక్కటే సగటు తలసరి ఆదాయాన్ని పెంచగలుగుతుందా? అనేది ప్రాథమికమైన ప్రశ్న. ఏదైనా మీమాంసవుంటే వాస్తవానికి మిగతా సమాజంలో శక్యమైన అభివృద్ధికి భిన్నంగా నిరుద్యోగంతోనున్న వారి నష్టాన్ని సంకుచితం చేయడం ఎలాగన్నదే. దశాబ్దాల తరబడి మన సమాజంలో నూటికి 40, 50 మంది కనీస జీవితావసరాలులేకుండా బ్రతుకునీడుస్తూన్న మనదేశానికి అవసనమైన పంథాను ఎంచుకొనడమంత కష్టం గాదు. పైతరగతి ఆదాయాలు, వినియోగాలనధికం చేయడంకన్నా, ఆదాయాల పంపిణీలో అట్టడుగునున్న వర్గపు ఆదాయ-వ్యయాలను హెచ్చించాలి. సమాజంలోని యితర వర్గాలవారి ఆదాయాల పెరుగుదలలు నెమ్మదించినా, అట్టడుగునున్న వర్గంవారిలో ఉద్యోగావకాశాలు పెంచడం అభిలషణీయం.

సదాచార సాంప్రదాయ ఆర్థిక శాస్త్రవేత్తలతో అంగీకరిస్తూనే, స్వాతంత్ర్యానంతరం భారీ మూలధన ప్రాతిపదిక పరిశ్రమలు హెచ్చు ఉత్పత్తికి తోడ్పడతాయని తద్వారా అధికజాతీయాదాయాన్ని పొందవచ్చనీ, జాతీయోత్పత్తిని పెంచడంలో జాగ్రత్తపడితే, పేదరికం నిరుద్యోగం వాటంతటవే జాగ్రత్తపడతాయని పండిట్ జవహర్లాల్ ఆలోచన చేశారు. ఆర్థికప్రగతికి, మూలధన పెట్టుబడి అందుబాటులోనుండడం, మౌలికమైన నిబంధన. మాటల్లో ఒప్పుకొనక పోయినా, మూలధన ప్రాతిపదిక పరిశ్రమలు, ఆదాయాల పంపిణీలలాభాలు కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతం



కావడానికనుకూలమైన పరిస్థితులను కల్పించాయి. ధనవంతులకు, పొదుపు చేద్దామనే, మానసిక యిచ్ఛ హెచ్చుగనుక మూలధన పెట్టుబడి ప్రాతిపదికగానున్న పరిశ్రమనుండి లాభాలనార్జించినవారు, తప్పనిసరిగా వారి లాభాలను, నిల్వలను కొత్త భారీ మూల ధన ప్రాతిపదిక పరిశ్రమల్లో పెట్టుబడి పెట్టడం జరుగుతుంది. వాటినుండి పన్నులవంటి రూపంలో మూల ధనాన్ని సంగ్రహించి, ప్రభుత్వరంగ పరిశ్రమలను నెలకొల్పడానికుపయోగించుకొనవచ్చు. ఇలా చేసుకుంటూ పోతుంటే, దీర్ఘ కాలంలో ఆర్థిక వ్యవస్థ స్వయం ఉత్పాదితమైన, మధ్యతరహా, లఘు పరిశ్రమలను ప్రోత్సహించి, ఉద్యోగావకాశాలనపారంగా పెంచుతుంది. యిదీ వీరివాదం. ఈ వాదానికి లోబడే పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జాతీయాదాయాన్ని అధికం చెయ్యడం, మన ప్రణాళికల ఉన్నత లక్ష్యంగా తలచింది. అందువల్లనేఉద్యోగావకాశాలను గూర్చి ఎన్నిమార్లు పేర్కొన్నా వాటిని కేవలం ప్రగతి వ్యూహానికొక ఉప ఉత్పత్తిగా ప్రక్కకు నెట్టిచూడడం జరిగింది. వెనుకటిప్రణాళికలకన్నా చతుర్థ పంచవర్ష ప్రణాళికలో ఈ అభిప్రాయాలు మరింత పదునుతో ప్రతిధ్వనించాయి. ధనిక వర్గాలవారి హెచ్చు ఆదాయాల్లో వచ్చిన మిగుళ్లు, భవిష్యత్తులోని భారీ వినియోగావసరాలకు ప్రాతిపదికగా నుండే ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడికవసరం గనుక, భారత దేశంవంటి పేద దేశంలో పునః పంపిణీ విధానం వల్ల పేర్కొన దగ్గ ఫలితాలు సాధించలేమని చెప్పబడింది. కనుక పేదవాడు, బలహీనుడు శీఘ్ర ఆర్థిక ప్రగతి తదితర నిర్దిష్ట సిద్ధాంత మార్గాల ద్వారా సహాయం పొందాలన్నారు.

శీఘ్ర ప్రగతి సాధనోద్దేశ్యంతో మూలధన పెట్టుబడిలో రాయతీలు పరిపాలనాపరమైన ఆంక్షలవంటి వాటిని భారీ మూలధన ప్రాతిపదిక పెట్టుబడులను పెంపొందించడానికి ఉపయోగించారు. మొత్తం ప్రగతి, ఉత్పత్తుల్లో, ఒక్క ఉప ఉత్పత్తిగా ఉద్యోగావకాశాలననే వాటిని వెనుక వరుసకు నెట్టడం జరిగింది. మనకున్న పరిస్థితుల్లో ఉద్యోగావకాశాలనేవి ప్రధానలక్ష్యంగానుండి మొత్తం ప్రగతనేదాన్ని ఉపోత్పత్తిగా పరిగణించవలసింది. శ్రీ నెహ్రూ సలహాదార్లలో పెక్కుమంది ఆర్థికశాస్త్రవేత్తలు -

ఈ నిరుద్యోగ సంక్షోభాన్ని పరిష్కరించడానికి తగినన్ని ఉద్యోగాలను సృష్టించలేని అదే మాదిరి పెట్టుబడులు కావాలని, మొదట్లో వాదించారు.

భారీ పరిశ్రమలు, భారీకమతాలు, చిన్నకమతాలు, లఘుపరిశ్రమల కన్నా తక్కువ ఉద్యోగావకాశాలను కల్పిస్తాయని కొందరు ఆర్థిక శాస్త్రవేత్తలు గమనిస్తే, మిగిలిన ఆర్థిక శాస్త్రవేత్తలు చిన్నఉత్పత్తిదారుల పెట్టుబడి ఆర్థిక ప్రగతి స్థాయిని తగ్గించగలదని వాదించి, పై వాస్తవాన్ని ఎదిరించారు. కార్మిక ప్రాతిపదిక సంస్థల్లోని ఆదాయం, అసంఖ్యాక జనావళి చేతులలోకి పంపిణీ కావడాన, పెట్టుబడిని సమకూర్చే మిగల్లు, పొదుపు ఏర్పడదని వారి వాదం. ప్రగతి స్థాయి నెమ్మదించడంవల్ల సృష్టింపబడే దీర్ఘకాలిక సమస్యలు ఉద్యోగావకాశాలను పెంపొందడం వల్ల ఏర్పడే స్వల్పకాలిక ప్రయోజనాలను చెల్లుబెట్టివేస్తాయి.

కొలంబియాలోని నిరుద్యోగ సమస్య పరిశీలనకై పిలువబడ్డ ససెక్స్ విశ్వ విద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ డడ్లీసీర్స్, తుదకు నిశ్చయించిన అభిప్రాయమేమంటే - "కేవలం ఆర్థిక ప్రగతిని పెంపొందించడంద్వారానే నిరుద్యోగ సమస్యను పరిష్కరిద్దామని ప్రయత్నించడం, ఐచ్ఛికంగా ఆశలు కల్పించి, వాటిని తీర్చక హింసించడమనే, పద్ధతిని చేపట్టడమే అవుతుంది. ఏమంటే చేరువగా చేరిన కొద్ది లక్ష్యం వెనక్కు పోతూంటుంది, గనుక."

గాంధీ మహాత్ముని సలహాలకు భిన్నంగా, మన నాయకులు మొత్తంమీద ఆధునిక రంగాన్నెంచుకొనడానికి గల మానసిక, సైద్ధాంతిక కారణాలు - అభివృద్ధిచెందిన దేశాలకు సాంకేతిక ప్రగతి చేకూర్చిన పెక్కు ప్రయోజనాలను నవీనత, ఆధునికత తెచ్చిన ఇంద్రజాలం, మన వాళ్ళ కళ్ళను జిగేల్‌మనిపించడంవల్లనే. ఈ సాంకేతిక ప్రగతివల్ల ఏర్పడిన అధిక నిరుద్యోగం, ఆదాయాల మధ్య అంతరాల రూపంలో వారి ఆర్థిక వ్యవస్థ చెల్లించవలసిన సామాజిక మూల్యంను గూర్చిన దుష్ఫలితాలను కూడా గ్రహించలేనంతగా వారి కళ్ళనవి కప్పివేశాయి. పరదేశాల పరిస్థితులకు, తమదేశ స్థితి గతులకు తేడా వున్నదనే విషయాన్ని కూడా వారు విస్మరించారు.



అందువల్లనే స్వాతంత్ర్యానంతరం 30 ఏండ్ల తర్వాతకూడా ఒక వంక దేశమంతటా పల్లెల్లోనూ, పట్టణాల్లోనూ మనందైన్యాన్నెదుర్కొంటూంటే వేరొక వంక గుత్త సంస్థలు పెంపొందుతున్నాయి. యిదేదో యాదృచ్ఛికంగా జరిగిందికాదు. ఎరుకతో వేసిన ప్రణాళిక లిచ్చిన ఫలితం.

1946 సెప్టెంబరు 2న మన ప్రధానిగా పదవి చేపట్టిన 17 ఏండ్ల సుదీర్ఘ కాలం భారీ పరిశ్రమల ప్రాధాన్యత నిచ్చే విధానాలనమలు చేయడం ద్వారా దేశానికి అపారమైన కీడును కలిగించిన తర్వాత, మహాత్ముడు చెప్పిందే సరైనదనే వివేకం కలిగింది పండిట్ నెహ్రూకు. 1963 డిసెంబరు 11న ప్రణాళికలపై పార్లమెంటులో ప్రసంగిస్తూ.

"నేను మహాత్ముని విధానాలను గూర్చి పదే, పదే ఆలోచన చేస్తున్నాను. నేను పూర్తిగా భారీ యంత్రాన్నారాధించేవాడిని. ఉన్నతమైన యంత్రాలను, ఉన్నత సాంకేతిక విజ్ఞానాన్ని నేను కోరుకుంటాను. కానీ భారతదేశంలోనున్న పరిస్థితుల్లో ఆధునిక యుగంలో ఎంత శీఘ్రంగా పయనించినా, పేర్కొనదగ్గంత కాలం మన జనాభాలో హెచ్చు భాగం ఈ ప్రగతి సమీపానిక్కూడా చేరరు. ఆధునిక పద్ధతులకు పోలిస్తే ఉత్పత్తి యంత్రాంగం అంతగా సమర్థవంతంగాకున్నా ఉత్పత్తిలో ప్రజానీకం భాగస్వాములయ్యే పద్ధతి రూపొందించుకోవాలి."

కానీ అప్పటికే చాలా కాలాతీతమైపోయింది. పై ఉపన్యాసం చేసేనాటికే అస్వస్థతోనున్న నెహ్రూ, ఆ తర్వాత ఆరు మాసాంకే కన్నుమూసారు.

ఉద్యోగావకాశాలు లేకుండానే ఆర్థికాభివృద్ధి కావాలనే పంథాను, మననాయకత్వం మాదిరే, లాటిన్ అమెరికా కూడా చేపట్టింది. ప్రజల్లో అసంతృప్తనే ఫలితాలను పొందింది, మన మాదిరే. ముఖ్యంగా ఛిలీ, ఉరుగ్వే దేశాలీ సందర్భంలో పేర్కొనదగ్గ ఉదాహరణలుగా నిలుస్తాయి.

అమెరికాకు చెందిన ఆర్థికాభివృద్ధి శాస్త్రవేత్త శ్రీ ఎడ్గర్ ఓవెన్స్ 1972 డిసెంబరు మొదటివారంలో కొత్త ఢిల్లీలో జరిగిన ఆర్థిక రచయితల యొక్క ఒక అంతర్జాతీయ సెమినార్‌లో ప్రసంగిస్తూ- "పెక్కు సంవత్సరాలుగా లాటిన్ అమెరికా దేశాల్లో జాతీయాదాయం 5 శాతం వంతున, వస్తూత్పత్తి మరింత ఎక్కువగానూ పెరుగు తూన్నవి. కానీ దీనిలో వినియోగించబడ్డ కార్మికశక్తి దామాషా 1950లో నున్న 14 4 శాతంనుండి, 1969 కొచ్చేసరికి 13.8 శాతానికి పడి పోయింది,

పందొనిమిదొందల అరవైల్లో ఉద్యోగావకాశాలను కల్పించ డంలో పరిశ్రమల వైఫల్యమే దీనికి కారణం. ఈ దేశాల్లో పెరిగిన కార్మిక శక్తిలో కేవలం ఐదింట మూడొంతులు మాత్రమే ఆర్థిక కార్యక్రమాల్లో నికి ముడ్పుకొనబడింది. అదే దశాబ్దకాలంలో దీనికి పూర్తివిరుద్ధంగా కార్మిక ప్రాతిపదిక పరిశ్రమలున్న దేశాలైన తైవాన్, దక్షిణకొరియా లలో ఉత్పత్తిరంగంలో కార్మికశక్తి వినియోగం రెట్టింపుకు పెరిగింది.

డాక్టర్ కె. యన్. రాజ్ రూపొందించిన ఈ క్రింది పట్టిక కుటీర పరిశ్రమలు, లఘుపరిశ్రమలకన్నా, భారీపరిశ్రమలనుభవస్తూన్న ప్రయోజ నాలను స్పష్టపరుస్తూంది.

| | సాంప్రాదాయ చేతివృత్తి మగ్గం పద్ధతి. | లఘుతరహా కొంతయాంత్రీక రించబడ్డ మగ్గం. | భారీ తరహా పూర్తిగా యాంత్రీక రించబడ్డ పద్ధతి. |
|---|---|---|---|
| | రూపాయల్లో | | |
| మగ్గానికి మూలధన విలువ | 50 | 200 | 10,000 |
| కార్మికుడు నడపగల మగ్గాల సంఖ్య | 1 | 1 | 16 |
| కార్మికుని తలసరి మూల ధనం విలువ | 50 | 200 | 1,60,000 |



| | | | |
|---|---|---|---|
| మగ్గపు దినసరి ఉత్పత్తి | 4 గజాలు | 20 గజాలు | 80గజాలు |
| మగ్గానికి కలిపిన నికర విలువ గజానికి 25 పైసల వంతుల సంవత్సరానికి 300 పని దినాల చొప్పున | 300 | 1500 | 96,000 |
| కార్మికుని తలసరి వార్షికా దాయం | 300 | 900 | 1,500 |
| సంవత్సరానికి తలసరి కార్మికుని మిగులు | సున్నా | 600 | 94,500 |

రక - రకాల నిమ్నోన్నతాలు, ధరల్లోనుంచే హెచ్చు-తగ్గులు, పన్నుల విధానం, తదితర యిబ్బందు లెన్నెదురైనా మూల ధన ప్రాతి పదిక పరిశ్రమల్లో యజమాన్యానికి వచ్చే లాభలత్యధికం. అది ఏయితర రకాల పారిశ్రామిక ఉత్పత్తి ఆర్థికంగా లాయకీకాదు. ఉదాహరణకు, గుడ్డ విలువ గజానికి 25 పైసలనుండి 12 పైసలవరకూ తగ్గితే, కుటీర పరిశ్రమల్లోనూ, సాంప్రదాయక పరిశ్రమల్లోనూ ఏమాత్రం లాభం మిగలదు. అంతేగాక కార్మికుని వేతనం సగానికి లేక 50 పైసలకి పడిపోతుంది. అదే లఘు పరిశ్రమల్లోనయితే లాభాలు పడిపోయి కార్మికుని వేతనం 15 శాతం తగ్గిపోయినా, ఆ పరిశ్రమదారు లాభాలనార్జించే అవ కాశంలేకున్నా, పరిశ్రమ, కార్మికుడు బ్రతికివుంటారు. అదే భారీ పరి శ్రమల్లోనయితే కార్మికునికి పూర్తి వేతనం యివ్వడానికే గాక, పారి శ్రామిక వేత్తకు లాభం కూడా మిగుల్తుందింకా.

ప్రధానంగా పారిశ్రామికోత్పత్తుల పోటీతట్టుకోలేక, తక్కువ మూల ధన ప్రాతిపదికమైన లఘుపరిశ్రమలు ముఖ్యంగా చేతివృత్తులు పని లేక బలవంతానమూతపడడం లేక అసలుఉనికిలోనికి రాకపోవడమో జరుగుతున్నది. పారిశ్రామికోత్పత్తులు యంత్రాలపైన విద్యుచ్ఛక్తితో తయారయ్యేవి గనుక మానవ శ్రమశక్తితో తయారయ్యేవాటికన్నా

ఖాయంగా చౌకగా వస్తాయి. కనుక మూల ధన ప్రాతిపదిక పరిశ్రమలు రంగ ప్రవేశంగావించడం ఎక్కువైన కొద్దీ జనావళిలో నిరుద్యోగం కూడా అధికమౌతుంది. ఎంతో అత్యాశతో రూపొందించుకున్న మన పంచవర్షప్రణాళికలు భారీ పరిశ్రమల కనవసర ప్రాధాన్యత నివ్వడంతో ప్రతి ప్రణాళికాంతానికి నిరుద్యోగుల సంఖ్యను మరింతగా పెంచాయి, ఒక వేళ ఆ ప్రణాళికలు పూర్తిగా అమలు జరుపబడ్డాయనుకొన్నా గానీ.

పట్టణాలకు వలసవస్తున్న నిరుద్యోగులజారు, పొలాల పై పనిచేసే శ్రామిక శక్తిలో మిగులుదేరినవారే. కుటుంబ కమతాల పరిమాణం నానాటికీ తగ్గిపోవడం, బ్రిటిష్‌వారి కాలంలో కూడా రక్షణ హక్కులు అనుభవించిన కౌలుదార్లు ఉదా॥ ఉపకౌలుదార్లు, కర్షక భాగస్వాములు, అక్రమితదార్లనబడేవారు, జమిందారీ భూములను సొంతంగా వ్యవసాయం చేసుకున్నవారైనాసరే మరియూ ఖుద్‌కష్త్ కౌలు అక్రమిత వీరందరూ ఇప్పటికే భూమి నుండి పూర్తిగా తొలగించబడో లేక తొలగించబడనుండుటవల్లనో-వీరంతా నగరములకు చేరారు, నిరుద్యోగులై. ఈనాడు మనం దేశమంతటా చూస్తున్న భారీయాంత్రిక కమతాలు, 1947 పూర్వం లేనేలేవు. అది స్వాతంత్ర్యానంతర కాలపు అభివృద్ధి. లక్షలాది మంది రైతులను బలవంతంగానో లేక మోసంతోనో పొలాలనుండి వెళ్ళగొట్టడం ద్వారా, యివినెలకొన్నాయి. వీటి కొనసాగింపు, లక్షలాది వ్యవసాయ కార్మికులను నిరుద్యోగులుగా నుంచుతున్నది. ఈ రైతులే వెనుక భూమ్మీద శ్రమించి, శ్రమనోర్చినవారే-దేశంలో నక్సలిజానికి కేంద్ర సారము,చేవ. పోగొట్టుకున్నవారసత్వాన్ని కోల్పోయిన, హక్కులు హరించిపోయిన – వీరికోసం నిన్నటివరకూ అధికార పక్షంవారి శిబిరంలో కుక్కకూడ మొరగలేదు. యిప్పుడవి జనతా శిబిరంలో మొరుగుతాయని, గట్టిగా-భయంకరంగా మొరగగలవని ఆశిద్దాం.

# ప్రత్యామ్నాయ వ్యూహం

దేశం రక్షింపబడాలంటే, నెహ్రూ వ్యూహానికి బదులు, గాంధీజీ విధానాల నమలు పర్చాలి. మనం మహాత్ముని మార్గాన్ని పునరుద్ధరించాలి. ఆయన ఆలోచనలు 1977 కే కాదు, 2000 సంవత్సరానికూడా భారత దేశంలో పనికొస్తాయి. 1947 లో మన మొకతప్పిదానికి పాల్పడ్డాం. గాంధేయ పథాన్ని పూర్తిగా వదిలి వేసి, కేంద్రీకృత, పాశ్చాత్య పద్ధతి ప్రణాళికలను పైనుండి క్రింది స్థాయి కమలు జరపడం మొదలు పెట్టాం. అదే ఈనాటికీ కొనసాగుతూన్నది. భారతీయ సమస్యలకు పరిష్కారమార్గం బహుశః ఈ రెండుపద్ధతులనూ, తగినవిధంగా సమ్మేళితం చేయడంలోనే లభ్యంకాగలదు. ఆధునిక సమాజం, పూర్తిగా విడాకులీయజాలని భారీ, యంత్ర పరిశ్రమలకు. గాంధేయ వాదం అడ్డుకాజాలదు. పైగా యిది విస్తృత వికేంద్రీకృత ప్రాతిపదికపై; స్థానిక ప్రతిభను, శక్తియుక్తులను ఆధారం చేసుకొని ఉత్పత్తిని గరిష్ట స్థాయికి పెంచుతుంది.

ఆర్థిక రంగంలో మన వైఫల్యాలకు, రెండు ప్రధాన కారణాలున్నాయి. పారిశ్రామిక, వ్యవసాయ రంగాల మధ్య ద్రవ్య కేటాయింపుల్లో అవక-తవకలు, భారీయంత్రాలను ప్రవేశపెట్టి, వాటిని పెంపొందించడం. కనుక దీనికి ప్రధాన పరిష్కార మార్గాలు కూడా రెండే వున్నాయి. కేటాయింపులను విరుద్ధ పక్షంగా చేసుకొని, వ్యవసాయ రంగానికి హెచ్చు మొత్తంలో అందేట్లు చూసుకొనడం, సాధ్యమైనంత వరకూ భారీ యంత్రాల నొదిలి పెట్టడం దీనిలో. మొదటి అంశం, గ్రామీణాభివృద్ధితో ముడిపడి వుంటే రెండవ అంశం, విదేశీ సాంకేతిక సహాయం, మూలధన పెట్టుబడులను వదులుకొని, మన సొంత ఉత్పత్తి కొరకు ఆధార ద్రవ్యం నిర్దేశించిన ఆర్థిక వ్యవస్థకై, మనం కాళ్ళపై మనం నిలబడడం.

వ్యవసాయాన్ని నిర్లక్ష్యంగావించడం, భారతదేశ గతిలో ప్రణాళికా వేత్తలు చేసిన మొదటి మహాపాపం. వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేయడంతో వ్యవసాయోత్పత్తులు పడిపోవడం, దానితో ఆహారం, ముడి

పదార్థాల కొరత ఏర్పడడం జరిగింది. ఆహారోత్పత్తి తగినంతగా లేక పోవడంతో, యిప్పటివరకూ మనం రూ. 6,000కోట్ల ఆహారధాన్యాలు దిగుమతి చేసుకొనవలసి వచ్చింది. ఆహారం, ముడిసరుకులు సరిగా లేక పోవడానే, మన పరిశ్రమలు, వ్యవసాయేతర ఉద్యోగాలు పెంపొందక పోవడం. 1951లో మన కార్మికుల్లో 72 శాతం మంది వ్యవసాయంలో నున్నారు. పదిశాతం మంది పరిశ్రమల్లోనూ, 18శాతం మంది యితర ఆర్థిక రంగంలోనూ వున్నారు. ఈనాడున్న దామాషా కూడా అదే. తలసరి జాతీయాదాయంలో, అతి పేద దేశాలలో మనదొకటి. అన్నింటి కన్నా భయంకరమైనది, మన ఆర్థికప్రగతి అత్యల్పంగానుండడం. అంతర్జాతీయ రంగంలో, ఓబిచ్చగాని గౌరవాన్ని మనం అనుభవిస్తున్నాం.

మనం చేసిన రెండవ తప్పిదం — 1947లో స్వాతంత్ర్యం సాధించి, రాజకీయశక్తిని పొందిన తక్షణమే, మన దృష్టి పైకి, పైపైకి పోయి భారీ పరిశ్రమలపై పడడం మన సొంతవనరులపై ఆధారపడి, క్రింది స్థాయినుండి పై స్థాయికి అభివృద్ధి జరగాలని ఆత్రుత చెందాడు గాంధీజీ. గ్రామం లేక వ్యవసాయం లేక చేతి వృత్తులను లక్ష్యానికి ఆధారపీఠంగా పెట్టుకొని, బస్తీని,లేక తప్పనిసరైన కొన్ని భారీ పరిశ్రమలను లక్ష్య శిఖరంగా పెట్టుకోవాలన్నారు, అభివృద్ధి లక్ష్యంలో. భారత ఆర్థికాభివృద్ధి, లేక అసంఖ్యాక ప్రజానీకపు జీవన ప్రమాణాల పెరుగుదల మన సొంత వనరుల పరిధిలోనే జరగాలనే విషయాన్ని కూడా విస్మరించాం. మరో మాటలో చెప్పాలంటే భూమి లేక సహజ వనరులు; మనుష్య దామాషా-యివి నిర్దేశించిన షరతులకు లోబడే జరగాలి, అభివృద్ధి. తన సొంత శ్రామిక శక్తిని, కొంత స్థాయిని మించి దోచుకొనడాన్ని నివారించే ప్రజాస్వామ్య స్వాతంత్ర్యాల పరిధికి లోబడి వుండాలి అభివృద్ధి.

కనుక పై తరగతి వారి కొనుగోలు శక్తిని పెంచే పరదేశ పరిజ్ఞానంతోనన్న, మూలధన ప్రాతిపదిక, కేంద్రీకృత పారిశ్రామికోత్పత్తి పద్ధతినుండి, వ్యవసాయాధార, ఉద్యోగావకాశాలనధికం చేసే, వికేంద్రీకృత ఉత్పత్తి పంథాకు మరలడమే, ప్రస్తుత పరిస్థితి నధిగమనించడానికి



సరైన పరిష్కార మార్గం. గాంధీజీ మాటల్లో చెప్పాలంటే- యిది జన సామాన్యం కొరకు గాక జన సామాన్యం చేత నుండే పంథా.

పెక్కు దేశాల్లో, గాంధీజీ ప్రవచించిన వ్యవసాయ, కార్మిక ప్రాతి పదిక పరిశ్రమలను ముందు చేపట్టడాన, వారికి, తగిన లాభం చేకూరింది. దీనికి జపాన్ ఓ ప్రముఖ ఉదాహరణగా నిలుస్తుంది. వ్యవసాయం సమిష్టి రంగా నుండే ప్రధానమైన తేడా తప్పించి, చైనా కూడా 1962 నుండీ ఈ పంథానే చేపట్టింది. ముఖ్యంగా భారత దేశం వంటి శ్రామిక శక్తి మిగులుగా నున్న పెద్ద దేశం, ప్రజల నిరుద్యోగ, పేదరిక సమస్యల పరిష్కరించుకొనడంతో పాటుగా, భారీ పరిశ్రమల నభివృద్ధి పర్చు కొనాలంటే, మరో మార్గాంతరంలేదు.

శ్రీ డబ్ల్యు. ఎస్. వైయిట్‌న్‌స్కీ, "భారతదేశం-మేల్కొంటూన్న రాకాసి" అనే గ్రంథంలో [హార్పరీ అండ్ బ్రదర్సు-న్యూయార్కు వారి ప్రచురణ.]

"భారీ పరిశ్రమలు-అందునా భారీ యంత్రోత్పత్తి పరిశ్రమలు, ఆర్థిక ప్రగతికెన్నడూ మూలమూకాదు, ప్రాతి పదికాగాదు. (మూలము, ప్రాతిపదికనే మాటలను పండిట్ జవహర్లాల్ నెహ్రూ దేశ ఆర్థిక ప్రగతిలో భారీ పరిశ్రమల పాత్రను వర్ణించేప్పుడు వాడినవి.) పారిశ్రామికీకరణ తొలిదశలో ఆర్థిక ప్రగతికి ప్రాతిపదిక వ్యవసాయం, వ్యాపారం. చేతి వృత్తులు వారి గిరాకీనిబట్టి, వారి అవసరాల కనుగుణ్యంగా, సోవియట్ రష్యా, జపాన్‌లు మినహా మిగతా భారీ పారిశ్రామిక శక్తిగల దేశాలన్నింటా, భారీ పరిశ్రమలు వినిమయ వస్తూత్పత్తి పరిశ్రమల నాధారం చేసుకొని, అభివృద్ధి చెందాయి. యిది అమెరికా, బ్రిటన్, జర్మనీ అనేగాక, ఫ్రాన్సు, ఇటలీ, కెనడా తదితర దేశాలకూ కూడా వర్తిస్తుంది. రష్యా, జపాన్‌లలో తద్విరుద్ధమార్గాల వనగూడిన అభివృద్ధి, అచ్చటనున్న చారిత్రాత్మక ప్రత్యేక పరిస్థితుల వల్ల సాధ్యపడింది. రష్యాలో పీటర్ దిగ్రేట్ తర్వాత, జపాన్‌లో మేజీరెస్టొరేషన్ తర్వాత వారి రాజకీయ లక్ష్యాలకు లోబడి, పారిశ్రామికీకరణను ప్రోత్సహించి, తన అధీనంలో నుంచుకొన్నాయి, ఆ ప్రభుత్వాలు, భవిష్యత్ పారిశ్రామికీ

కరణకు ప్రాతిపదికగా గాక, ఆ రెండు దేశాల్లోనూ సైనిక శక్తిని పెంపొందించే దానికి ప్రాతిపదికగా భారీ పరిశ్రమలను ముందుకు నెట్టడం జరిగింది. ద్వితీయ ప్రపంచ సంగ్రామం సందర్భంలో, రష్యాలోని సోవియట్లు, జపాన్‌లోని సైనిక పక్షం ఈ పద్ధతిని చేపట్టి, మితిమీరిన నిర్దయతో అమలు జరిపారు" ( పేజీ - 175 )

సూక్ష్మంగా చూసినట్లయితే, ఆర్థిక ప్రగతికి మూలం, ప్రాతిపదిక వ్యవసాయమే, వ్యవసాయం ఒక్కటే. భూమినుండి అందే ఆహార పదార్థాలు, ముడిసరుకులు సమ్మతించినంతవరకే, ఏ దేశంలోనైనా అభివృద్ధనేది కొనసాగేది. తమ అవసరాలకు మించి రైతాంగం పండించనిదే, వారి వద్ద అమ్మకాలకేమీ మిగలవు. దానితో కొనుగోలు వనరనేపే లేకుండా పోతాయి. అంటే, వ్యవసాయోత్పత్తులు అధికం గాకపోతే, వ్యాపారం శూన్యం, చేతివృత్తులు పూజ్యం అని అర్థం.

ముందు పేజీలలో మనం ఈ వరికే చెప్పుకొన్నట్లుగా దేశంలో ఆహార పదార్థాలు, ముడి సరకులు మిగలుండకపోతే, ప్రజల జీవన ప్రమాణాలు పెరగవు. దేశం ఆర్థికాభివృద్ధిని సాధించలేదు. ( కాకుంటే, వాటి సరఫరా, తయారీవస్తువులకు మారుగా బయటినుండయినా నిశ్చయమై వుండాలి ) అంతేగాదు. పారిశ్రామికీకరణ పద్ధతి, గమనం, అవకాశం, ఆ దేశంలో లభించగల మిగులు, నిల్వల పరిమాణం, రాశి, దామాషాలపై ఆధారపడివుంటుంది. భూమి, మానవుల దామాషా తక్కువగాను, శ్రామిక శక్తి అపారంగాను, మూల ధనం కొరతగానూ-అంటే యంత్రాలకంటే, మానవులు చౌకగానుండే, స్థితి - గతులున్న భారత దేశం వంటి చోట్ల, చేతులపై నడిచే పరిశ్రమలు లేక చేతి వృత్తులు, మరియు కుటీర పరిశ్రమలు అధికంగా నున్న ఆర్థిక వ్యవస్థ యొక్క అవశ్యకత అధికంగా వుంటుంది. వ్యవసాయోత్పత్తులు పెరగడంతో, వ్యవసాయాదాయం ఎక్కువవుతుంది. తత్ఫలితంగా తయారీ వస్తువులకు గిరాకీ హెచ్చుతుంది. యిలా జరుగుతూంటే పరిశ్రమలస్థాపన మరింతవుతుంది. ఈ విధంగా మొదలైన పారిశ్రామికీకరణ ఆదాయాల నధికం చేయడానికొక మార్గం కాగలదు, కేవలం ఫలితంగానేగాక.



మానవ వాంఛితాల్లో విపరీతమైన విభిన్నత యుండటానే, వివిధ పరిశ్రమల స్థాపన జరుగుతుంది. ఈ పరిశ్రమలు పరస్పర సహకార భూతంగా నుంటాయి. ఒక పరిశ్రమ, మరొక పరిశ్రమకు విపణిని కల్పిస్తుంది. ఆ రకంగా పరస్పరం, ఒక దానినుండి మరొకటి బలాన్ని పుంజుకొంటాయి. ఈ నిర్వచనం క్రిందకే వస్తాయి, పెక్కు పరిశ్రమలు, కనుక ఒకదానితర్వాత, మరొకటిగా యివి నెలకొంటుంటాయి. దానితో తలసరి ఆదాయం, నిరంతరం పెరుగుతూనే పోతూంటుంది.

ఈ రకంగా రక, రకాలైన పరిశ్రమలను సేవా కార్యకలాపాలనూ పెంపొందించుకొంటూ పోతూంటే, క్రమంగా మనం, కార్మికశక్తికొరత దశకు చేరు కొంటాం. ఆ దశలో మూలధనం అపారంగా ఉండి యంత్ర శక్తి కన్నా, మానవ శక్తి ప్రియంకాగలదు. భారతదేశం; ఈ దశను చేరు కొనడానికి, చాలా దీర్ఘ కాలం పడుతుందనేది విస్మరించకూడదు, ఒకవేళ సాధ్య పడ్డాకూడా అటువంటి ఆర్థిక వ్యవస్థలో యంత్రపరిశ్రమలు ప్రాధాన్యతలో నుంటాయి. చేతి వృత్తులనుండి యంత్ర పరిశ్రమలకు, కార్మిక ప్రాతిపదిక పరిశ్రమలనుండిమూలధనసాంద్ర సాంకేతికమార్గాలకు మళ్ళే మార్పు, వ్యవసాయ నిల్వలు, వ్యవసాయం నుండి విడుదలయిన కార్మికశక్తి కందుబాటులో నుండే మూలధనం పైనేఆధారపడివుంటుంది. కుటీర పరిశ్రమలు, లఘుపరిశ్రమలు వ్యవసాయ నిల్వలపై ఆధారపడి పెంపొంద వలసిందే, ముఖ్యంగా ఆహారం, ముడి సరుకుల రూపంలో.

కనుక, వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ హెచ్చుగానున్న మన పరిస్థితుల్లో భారీ యంత్ర పరిశ్రమలు, వ్యవసాయాన్ని, చేతివృత్తులను, గ్రామీణ పరిశ్రమలను ఆధారపీఠం చేసుకొని, ఆర్థిక వ్యవస్థలో శిఖరాన పెంపొందాలి, కాలక్రమేణా.

ఈ నాటి భారతదేశ ప్రగతి, ఉక్కు ఉత్పత్తి పరిమాణం మోటారు వాహనాల తయారీవంటి వాటి ఉత్పత్తి సంఖ్యలతో కొలవ బడదు. కనీస జీవితావసరాలైన ఆహారం, గుడ్డలు, గృహాలు, ఆరోగ్య, వైద్య, విద్యావసతులవంటి వాటి రాశి, గుణం, సమాజంలోనున్న అట్టడుగు పౌరునికివెంతవరకూ అందుతున్నాయనే దానిపై ఆధారపడే

ప్రగతి అంచనా వేయబడుతుంది. దీన్నే గాంధీజీ చెబుతూండేవారు. భారతదేశంలో గానీ, అటువంటి స్థితిగతులేవున్న యితర దేశాల్లోగానీ భారీ పరిశ్రమలకు ప్రాధాన్యత నివ్వడమంటే, వ్యవసాయాభివృద్ధిని కుంటుబడచేయడం, ఆహార కొరత, విదేశాలపై ఆహారం కొరకై ఆధార పడడం, వంటివి పెంపొందడమే.

వర్థమాన ప్రపంచంలో భారత దేశానికన్నా హెచ్చు సహజ వనర్లు లేని అనేక దేశాల్లో ఉద్యోగావకాశాలధికంగా నున్నాయి. పేద ప్రజలు సంపదను సృష్టిస్తున్నారు. శిశు మరణాలు తక్కువ సంఖ్యలో నున్నాయి. ప్రతి ఒక్కరూ అక్షరాస్యులవుతున్నారు. అటువంటి దేశాల్లో రాజకీయ పరంగా ప్రజాస్వామ్య పంథా నున్న రాజ్యాలు- తైవాన్, ఇజ్రాయిల్, పోర్టారికా, ఈజిప్ట్. అయితే భారత దేశం యిప్పటికీ పేద రికంలోనే కొట్టుమిట్టాడం, దారిద్ర్యంనుండి బయట పడక పోవడం దేని వల్ల ననేది ప్రశ్న. మన సిద్ధాంతాలు స్పష్టంగా తప్పు త్రోవనుండడమే దీనికి కారణం. వీటిని పునః పరిశీలన చేయవలసిన అవసరమున్నది. చిరకాలంగా మనలను పట్టి పీడిస్తున్న భ్రమలను వైదొలగించుకోవాలి.

మనకున్న ఒకటి, రెండు భ్రమలను గూర్చి ఉదహరిద్దాం. భారీ కమతాలు, చిన్న కమతాల కన్న అధిక దిగుబడిని, హెచ్చు ఉపాధి సౌక ర్యాలనూ చేకూరుస్తాయని, చాలామంది విశ్వశిస్తున్నారు. కానీ యదార్థానికి పెద్ద కమతాలకన్నా, చిన్న కమతాలే అధిక దిగుబడి నిచ్చేది, హెచ్చు ఉపాధి సౌకర్యాల నందించేది. అదే మాదిరి ఆధునిక యంత్ర సామగ్రి సమర్చిన, భారీ పరిశ్రమలకన్నా, కుటీర పరిశ్రమలు, లఘు పరిశ్రమలే నిర్ణీత మూలవ్యయ పెట్టుబడికి, హెచ్చు ఉద్యోగాలను, ఉత్పత్తినీ అందిం చేది. ఈ విషయం రానున్న పేజీలలో వివరించటం జరిగింది. వ్యవసాయ రంగంలో భూమి, పారిశ్రామిక రంగంలో మూలధనం, మన భారతదేశ స్థితి గతుల్లో పరిమిత ఉత్పత్తి కారకాలు. ఆర్థిక శాస్త్రంలో ఓనమాలు నేర్చుకొనేవారుకూడాఎరిగిందే,వీటిని గరిష్టస్థాయిలోవినియోగించుకోవాలని, అంతే గాక ఆర్థిక ప్రగతిని, సాంఘిక న్యాయంతో కలిపి సాధించడానికి మరే యితర ప్రజాస్వామ్య పద్ధతీ లేదు.



## పారిశ్రామికీకరణకు గాంధేయ మార్గం ఆవశ్యకత.

మనం ఆశిస్తున్నదేమిటనే ప్రశ్నకు వచ్చే సమాధానంపై, భారత దేశానికి ఏ రకమైన పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థ అనువుగా వుంటుందనే దాధార పడివుంటుంది. కేవలం పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల తలసరి ఉత్పత్తి అత్యధికంగా వించడమే మన లక్ష్యంగా పెట్టుకొంటే, మనకు పాశ్చాత్య ఆర్థిక వ్యవస్థ అవసరం. ఆ వ్యవస్థలో పరిశ్రమల్లోనున్న కార్మికులపై తలసరి పెట్టుబడి, ఉత్పత్తిలో ప్రత్యక్షంగా అను సంధానింపబడింది గనుక, ఆ ఆర్థిక వ్యవస్థ, మూలధన ప్రాతిపదికగా నుండి, అది హెచ్చు మొత్తంలో అవసరమవుతుంది. రానున్న పేజీల్లో చర్చించు కొన్నట్లుగా, ప్రజల మొత్తం శ్రేయస్సు మన హృదయంలో నుంచు కొన్నప్పుడు, మూలధనం కొరత, అపారమైన కార్మికశక్తి సంపదగల భారతదేశం వంటి వాటికి, గాంధీజీ ప్రవచించిన ఆర్థిక విధానం వినా, వేరు గత్యంతరం లేదు. ఆయన ఆర్థిక విధానం భారతదేశానికి ప్రస్తుత పరి స్థితుల్లో సమిష్టి సంపదను పెంపొందించడమేగాక, యితర మనలక్ష్యాల నన్నింటినీ నెరవేరుస్తుంది. ఉద్యోగావకాశాలనధికం చేసి, జాతీయో త్పత్తుల పంపిణీలో సమానత్వాన్ని సాధించడం ద్వారా, ప్రజాస్వామ్య జీవన విధానాన్ని పరిపుష్టం చేస్తుంది.

ప్రత్తి, బట్టల పరిశ్రమలు, మూలధన పెట్టుబడి- ఉత్పత్తుల మధ్య నుండే సంబంధంపై తీసుకొన్న ఉదాహరణలు, మొత్తంమీద, మూల ధన ప్రాతిపదిక పరిశ్రమలు తక్కువగా నుండే వ్యవస్థ, భారతదేశఅవస రాలను ఎక్కువగా తీర్చగలదని స్పష్టపర్చడానికి తోడ్పడగలదు. స్వర్గీయ డాక్టర్ పి. యస్. ల్ కనాధ్య పేర్కొన్న దాన్ని బట్టి భారత దేశంలో 1940లలో భిన్న మార్గాలద్వారా బట్టలుత్పత్తి చేయబడ్డాయి. స్థూలంగా చెప్పాలంటే, వాటిలో మూలధన ప్రాతిపదిక అవరోహణ క్రమంలో నున్నది. [కార్మికునిపై తలసరి మూలధన పెట్టుబడి]. అవసర మైన వివరాలీ క్రింది పట్టికలో యివ్వబడ్డాయి.

భారతదేశంలో బట్టల నేత:-

పెట్టుబడి-ఉత్పత్తి.

| ఉత్పత్తి పద్ధతి. | కార్మికునిపై తలసరి పెట్టుబడి | కార్మికుని తలసరి ఉత్పత్తి | ఉత్పత్తి- పెట్టుబడి దామాషా | యూనిట్ మూలధనానికి కార్మికులకొచ్చిన ఉద్యోగాలు |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1.ఆధునికభారీపరిశ్రమ నూలువడకడం, బట్ట నేయడం గలమిశ్రమ పరిశ్రమ | 1200 | 650 | 1.54 | 1 |
| 1 | 2 | 3 | 4 | 5 |
| 2. లఘుపరిశ్రమ లేక విద్యుత్ మగ్గం నేత వరకే నేసేది | 300 | 200 | 0.66 | 3 |
| 3మరమగ్గ [కుటీరపరిశ్రమ] | 90 | 80 | 0.90 | 15 |
| 4. చేతిమగ్గం [కుటీరపరిశ్రమ] | 35 | 45 | 1.29 | 25 |



ఆధారం:-

కుటీర పరిశ్రమలు, మరియు ప్రణాళికలు, అనే దానిపై ఈస్టర్న్ ఎకనామిస్ట్, 1943, జూలై 23, సంచికలో డాక్టర్ పి. యస్. లోకనాథన్ వ్రాసిన వ్యాసం పేజీ 340.

ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త డాక్టర్ కె. యస్.రావు రూపొందించిన పట్టిక ఈ క్రింద యివ్వబడింది.

| | సాంప్రదాయ చేతి వృత్తుల పద్ధతి | లఘుపరిశ్రమలు [పాక్షిక మర మగ్గం] | భారీ పరిశ్రమలు [పూర్తి మర మగ్గం] |
|---|---|---|---|
| ప్రతిఒక మర మగ్గానికి అవసర మైనమూలధనం | 50 | 200 | 10,000 |
| ఒక్కో కార్మికుడు పనిచేయించగల మగ్గాల సంఖ్య | 1 | 1 | 16 |
| కార్మికునిపై తలసరి మూల ధనం | 50 | 200 | 1,60,000 |
| ఒక్కో మగ్గానికి రోజువారీ ఉత్పత్తి | 4గజాలు | 20గజాలు | 30గజాలు |
| సంవత్సరపు పని విలువ [గజానికి 25 పైసలచొప్పున, ఏడాదికి 300 పని దినాల లెక్కన] | 300 | 1500 | 6000 |

| | 1. | 2. | 3. |
|---|---|---|---|
| తలసరి కార్మికునికి, ఏడాదికికలసినవిలువ | 300 | 1500 | 96000 |
| కార్మికునికి సంవత్సర వేతనం | 1/300రూ. | రూ.3/900 | రూ. 5/1500 |
| కార్మికుని వార్షిక మగ్గాలు | — | రూ.600 | రూ.94,500 |

పై మూడు పట్టికల్లో రుజువైన కుటీర, లఘు, భారీ పరిశ్రమల్లో, కార్మిక శక్తి-మూలధనం.

ఉత్పత్తుల మధ్యనుండే సంబంధం, ఈ క్రింది విధంగా సంక్షిప్త పర్చబడింది.

| కార్మికుని తలసరి నికర ఉత్పత్తి | | | యూనిట్ మూల ధనానికి నికర ఉత్పత్తి. | | | యూనిట్ మూలధనానికి కార్మికులకొచ్చిన ఉద్యోగాలు | | |
|---|---|---|---|---|---|---|---|---|
| కుటీర పరిశ్రమ | లఘు పరిశ్రమ | భారీ పరిశ్రమ | కుటీర పరిశ్రమ | లఘు పరిశ్రమ | భారీ పరిశ్రమ | కుటీర పరిశ్రమ | లఘు పరిశ్రమ | భారీ పరిశ్రమ |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 45 | 200 | 650 | 1.29 | 0.60 | 0.54 | 25 | 3 | 1 |
| 450 | 2251 | 48000 | 9.0 | ..5 | 0.6 | | | |
| 300 | 1500 | 96000 | 6.0 | 7.5 | 0.6 | 3200 | 4 | 1 |

కార్మికుని తలసరి ఉత్పత్తికి సంబంధించినంత వరకూ, సంస్థ పరిమాణం, సాంకేతిక పద్ధతులతో వాస్తవ సంబంధముంటుంది. సంస్థ పరి



మాణం, సాంకేతిక పద్ధతులు, కార్మికునిపై తలసరి మూలధన పెట్టుబడి పెరిగిన కొద్దీ, కార్మికుని తలసరి ఉత్పత్తి లఘు పరిశ్రమలోకన్నా కుటీర పరిశ్రమలోనే తక్కువ. భారీ పరిశ్రమలోకన్నా, కుటీర పరిశ్రమల్లో తక్కువ. అదే నిర్ణీత మూలధన పెట్టుబడికి ఉద్యోగావకాశాల దామాషా చూస్తే, పై క్రమానికిది విరుద్ధంగా నుండగలదు. కార్మికునిపై తలసరి పెట్టుబడి హెచ్చుగా నుండి, సాంకేతిక ప్రగతి తోడైన కొద్దీ ఉద్యోగావకాశాలు. ఉత్పత్తి తగ్గుతాయి.

ప్రణాళికా సంఘపు, గణాంక శాస్త్ర సలహాదారు, ప్రొఫెసర్ మహలింబస్ తన వ్యాసంలో, మరో ప్రధానమైన గణాంక వివరాల నిచ్చాడు. మన భారీ పరిశ్రమల కార్యక్రమానికి రూపకల్పనగా పరిగణించబడ్డ, శ్రీ మహలింబస్ వ్యాసం ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్ వారి పత్రిక "సంఖ్య" 1965 డిసెంబరు సంచికలో ప్రచురించబడింది.

కోటి రూపాయల మూలధనం ఆయా పారిశ్రామిక రంగాల్లో పెట్టుబడిగా వినియోగిస్తే, ఫలితాలెలా వుండేదీ ఈ క్రింది పట్టికలో వివరించాడు.

| | అదనపు వనర్ల ఉత్పత్తి | ఉద్యోగావకాశాల సృష్టి |
|---|---|---|
| భారీ పరిశ్రమలు | రూ. 14 లక్షలు | 500 |
| వినిమయ వస్తూత్పత్తి పరిశ్రమలు | రూ. 33 లక్షలు | 1, 500 |
| వ్యవసాయం | రూ. 57 నుండి 69 లక్షలు | 4, 000 |

భారత ప్రభుత్వ ప్రణాళికా మంత్రిత్వ శాఖవారి 1969-74 చతుర్థ పంచవర్ష ప్రణాళికా కాలపు ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కార్య కలాపాల నివేదిక ప్రకారం, భారీ పరిశ్రమలతో పోలిస్తే, ఖాదీ, గ్రామీణ పరిశ్రమల్లో వకొక్క కార్మికునికి ఉపాధి కల్పించడానికవసరమైన మూలధనం అత్యల్పం. ఖాదీ, గ్రామీణ పరిశ్రమల్లో యిది రు. 530గా నుంటుంది,

అదే బట్టల మిల్లులో నయితే రు. పదివేలు కావాలి. యిక సిమ్మెంటు, ఉక్కు కర్మాగారాల్లో నయితే రు. 5 నుండి 10 లక్షలవసరమవుతాయి. 1974—75 పరిశ్రమల వార్షిక సర్వే ప్రకారం, ఖాదీ పరిశ్రమతో ఒక్కో కార్మికునికి పని చూపడానికి మొత్తంమీద రూ. 29,000 పెట్టుబడవసరం.

1970 సంవత్సరం నాటికున్న భారీ, లఘు పరిశ్రమల ముఖ్య లక్షణాలు ఈ క్రింది పట్టికలో యివ్వబడ్డాయి. పరిశ్రమ, యంత్ర పరికరాలన్నింటితో కూడి రూ. 7 1/2 లక్షలకు లోబడి పెట్టుబడివున్న సంస్థలు లఘు పరిశ్రమల క్రింద పరిగణించబడ్డాయి.

### పరిమాణం వారీ వ్యవస్థాపన సంబంధాలు

| | భారీ | లఘు |
|---|---|---|
| 1. పరిశ్రమలోనున్న ఉత్పాదిక మూలధనం [లక్షల రూపాయలలో] | 203.13 | 1.89 |
| 2. లక్ష రూపాయలకు ఉద్యోగాలు | 3.8 | 19.0 |
| 3. ఒకే పరిశ్రమకున్న ఉద్యోగాలు | 777 | 36 |
| 4. పరిశ్రమ మొత్తం ఉత్పత్తి [లక్షల రూపాయలలో] | 169.94 | 5.73 |
| 5. కలిసిన విలువ-తలసరి కార్మికునికీ | 42.68 | 0.96 |
| 6. కార్మికుని తలసరి ఉత్పత్తిమూలధనం [లక్షల రూపాయలలో] | 26,130.00 | 5,240.00 |
| 7. కార్మికుని తలసరి ఉత్పత్తి [రూపాయలలో] | 21,861.00 | 15,917.00 |
| 8. తలసరి కార్మికుని పెరిగిన విలువ [రూపాయలలో] | 5,490 | 2,665 |
| 9. పెరిగిన విలువ [మొత్తం ఉత్పత్తి విలువ] | 25.1 | 16.7 |
| 10. దామాషాలు: | | |
| 1. ఉత్పాదిక మూలధనం: పెరిగిన విలువ | 4.76 | 1.97 |
| 2. ఉత్పాదిక మూలధనం: మొత్తం ఉత్పత్తి విలువ | 1.20 | 0.33 |



ఎడ్గార్ ఓవెన్స్, మరియు రాబర్ట్‌షా రచించిన 'అభివృద్ధి పునః పరిశీలన' అనే పుస్తకాన్ని లీంగ్టన్ బుక్స్, డి. సి. హెల్త్ కంపెనీ, మాస్సాచుసెట్స్, వారు 1972లో ప్రచురించారు. దానిలో 1961లో తైవాన్‌లోని వివిధ పరిమాణాల పరిశ్రమల్లో మూలధన పెట్టుబడి విలువ కార్మిక శ్రమ శక్తి వాటాలను చూపడం జరిగింది. 2500 డాలర్ల పెట్టుబడికి తక్కువగా వున్న పరిశ్రమల్లో మూలధన పెట్టుబడి: ఉత్పత్తుల దామాషా, 2 1/2 లక్షల నుండి 2 1/2 మిలియన్ డాలర్ల మూలధన పెట్టుబడి పరిశ్రమలలోని దానికి సగంగానూ, ఆదాయంలో కార్మిక వాటా రెట్టింపుగానూ చూపబడింది.

### పెరుగుతున్న ఉత్పత్తి పెట్టుబడి విలువ, మరియు పరిశ్రమ పరిమాణాన్ని బట్టి ఆదాయంలో కార్మిక వాటా [1961-తైవాన్‌లో]

| పెట్టుబడి మొత్తాన్ని బట్టి పరిశ్రమ పరిమాణం | ఒక డాలరు ఉత్పత్తి పెరగడానికి, పెట్టుబడి విలువ | వంద డాలర్లలో కార్మిక వాటా |
|---|---|---|
| 2,500 డాలర్లకు లోపు | 1.97 డాలర్లు | 74 సెంట్లు |
| 2,500నుండి25,000డాలర్ల మధ్య | 2.52 డాలర్లు | 72 సెంట్లు |
| 25,000 నుండి 2 1/2 లక్షల డాలర్ల మధ్య | 3.26 డాలర్లు | 50 సెంట్లు |

| | | |
|---|---|---|
| 2 1-2 లక్షలనుండి 2.5 మిలియన్ డాలర్ల మధ్య | 3.66 డాలర్లు | 39 సెంట్లు |
| 2 1/2 మిలియన్ డాలర్లపైబడి | 4.46 డాలర్లు | 31 సెంట్లు |

ఆధారం: తైవాన్‌లో వ్యవసాయాభివృద్ధి "హ్సి అండ్ లీ"

మొత్తం మీద వస్తూత్పత్తి పరిశ్రమలో యూనిట్ మూలధన పెట్టుబడికి ఉత్పత్తికీ సంబంధించినంతవరకూ, "ఆర్థిక కొలబద్దలు" లేవనేది స్పష్టం. మరో మాటలో చెప్పాలంటే పారిశ్రామిక సంస్థలో మూలధనం కేంద్రీకృతం కావడంతోపాటు ఉత్పత్తి మూలధనం దామాషా పెరుగుతుందని, నిజజీవితంలో నిరూపించే సూత్రాలు, ధర్మాలు లేవు. శాస్త్రవిజ్ఞానంలో దాని కాధారమూలేదు. కార్మిక ఉత్పాదక శక్తిని పెంపొందించేదుకై, యాంత్రీకరణ ప్రవేశపెట్టబడింది. ఉత్పత్తి-కార్మిక దామాషాపై-ఉత్పత్తి-మూలధన దామాషాపై దీని ప్రభావం కేవలం అనుకూలంగానూ వుండవచ్చు. లేక వ్యతిరేకంగానూ వుండవచ్చు. ఉత్పత్తిపై ప్రభావం లేకుండా అదనపు మూలధన పెట్టుబడి ద్వారా, కార్మిక ప్రాతిపదిక, ఉద్యోగావకాశ పరిశ్రమలను తొలగించడానికే, సాంకేతిక ప్రగతి సహకరించింది.

మన పాఠ్య పుస్తకాల్లో దొరికే ఆర్థికకొలబద్దలు, పారిశ్రామికంగా ప్రగతి పథాన పయనించే దేశాల అనుభవంనుండే సేకరించబడ్డాయి. ముఖ్యంగా ఉక్కువంటి తయారీ వస్తు పరిశ్రమల్లోనే, భారతదేశంలో ఆర్థిక కొలబద్దలు స్పష్టంగానున్నాయి. పరిశ్రమ పరిమాణం, ఉత్పత్తి పెరిగినకొద్దీ, యూనిట్ ఉత్పత్తి వ్యయం తగ్గుతున్నది. మొత్తంమీద, వినిమయ వస్తూత్పత్తి పరిశ్రమల్లో ఆ కొలబద్దలు లేనేలేవని చెప్పవచ్చు.

ఆధునిక భావనలో కర్మాగారాలు, పరిశ్రమలు, పారిశ్రామికీకరణం, 19వ శతాబ్ది మధ్య భాగంలోనే మొదలైనా, చిన్న-పెద్దా 1948 పరిశ్రమల చట్టం పరిధిలోనున్న మొత్తం పరిశ్రమలు 1948-49లో మొత్తం భారత జాతీయోత్పత్తిలో 6.8శాతం మాత్రాన్నే అందించ గలిగాయి. అదే ఈ పరిశ్రమల నిర్వచనం క్రిందకే రాని చిన్న-చిన్న పరిశ్రమలు 10 శాతాన్నందించాయి. 20ఏండ్లు భారీ పరిశ్రమల్లో తెగ పెట్టుబడులు పెట్టినా, 1968-69 నాటికి ఆ మొదటి అంకె 10.7 శాతానికి మాత్రం పెరిగింది. అదే కాలంలో రెండవ అంకె 7 శాతానికి మాత్రం తగ్గింది. [ఈ రెండు రకాల పరిశ్రమల్లోని ఆదాయాల పంపిణీ అంకె అందుబాటులో లేవు.] కనుక 1948-49లో జాతీయోత్పత్తిలో 16.3 శాతంగానున్న పారిశ్రామికోత్పత్తి 1968-69 నాటికి 17.7 శాతానికి మాత్రం పెరిగింది. విశేషమైన పారిశ్రామికీకరణం జరిగి, ప్రపంచ పారిశ్రామిక దేశాల్లో 8వ లేక 9వ స్థానాన్నందుకొనగలిగినా, భారతదేశంలో జీవన ప్రమాణాలు ఆసియాలోకెల్లా తక్కువ స్థాయిలో నున్నాయి. 35 కోట్ల ప్రజలు పస్తులతో జీవించవలసి వస్తూన్నది.



భారీ పరిశ్రమలపై భారీగా మోహంగాల వారొక విషయాన్ని గమనంలో నుంచుకోవాలి. మనం చేపట్టిన సిద్ధాంతాలవల్ల కుటీర పరిశ్రమలంతరించిపోతున్నా, 1973లో భారీ, లఘు పరిశ్రమలన్నింటిలో కలిసి మొత్తం 5.5 మిలియన్ల మందికి మాత్రమే ఉపాధి ఉన్నది. అదే దేశంలోని కార్మికశక్తి ఏడాదికి 5 మిలియన్ల వంతున పెరుగుతూన్నది. ఈ నిప్పులాంటి నిజాన్ని వీరు గుర్తుంచుకోవాలి. గ్రామీణ ప్రాంతాలలోనున్న నిరుద్యోగుల సంఖ్య 9నుండి 26 మిలియన్ల మధ్య నుండవచ్చునని అంచనాలు చెబుతున్నాయి. జాతీయవ్యవసాయకమీషన్‌వారు వ్యవసాయ రంగంనుండి యితరేతర రంగాలకు శ్రామికశక్తి మరలడంనెమ్మదించబోతూన్నదని పేర్కొనడం, గమనార్హం. ఈ శతాబ్ది అంతానికి, మహా అయితే దేశం మొత్తం మీద ఉన్న శ్రామిక శక్తిలో 30 శాతానికి మాత్రం వ్యవసాయేతర రంగం ఉపాధిసౌకర్యాలు కల్పించ గలదు.

సమీప భవిష్యత్తులో మన నిరుద్యోగ, పాక్షికోద్యోగ సమస్య ఆధునిక పరిశ్రమలు పరిష్కరించగలవని కలలు గనేవారి అవాస్తవికత, సాంకేతిక ప్రగతిలో నిరంతరం కొనసాగుతూన్న ప్రగతివల్ల, కాలం గడుస్తూన్నకొద్దీ అదే మొత్తం వస్తూత్పత్తికి పనిచేసే చేతులు అత్యల్ప సంఖ్యలో సరిపోతాయనే దాన్ని గ్రహిస్తే మరింతగా స్పష్టపడగలదు. ఉదాహరణకు 1961లో 445 బట్టల మిల్లులు, 3,687,000 బేళ్ళ ప్రత్తిని

వినియోగించుకొన్నాయి. 7, 22,000 మంది కార్మికులకు పనిజూపాయి.

1972 నాటికి బట్టల మిల్లుల సంఖ్య 684కి పెరిగి, ప్రతిబేళ్ళ వినియోగం 6,251,000కు ఎదిగినా, కార్మిక సంఖ్య మాత్రం కేవలం 7,61,000కు దేకింది. తమ కొచ్చిన లాభాలను, కార్మిక శక్తి సంఖ్యను తగ్గించే ఆధునిక యంత్రాలు సమకూర్చుకొనేందుకు వినియోగించాయి, బట్టల పరిశ్రమలు. అదే పద్ధతి ననుసరించాయి, సిమ్మెంటు, బొగ్గు, గనుల పరిశ్రమలు కూడా. అన్ని రకాల కర్మాగారాల్లోనూ, ఉద్యోగుల సంఖ్య 1950లో 93 ఉంటే, 1973 నాటికల్లా అది 61కి దిగజారిన వాస్తవాన్ని ముందున్న పట్టికలో చూపబడింది.

గుజరాత్‌లోని మెహసానా జిల్లాలో రు. 70 కోట్ల మూలధన పెట్టుబడితో నెలకొల్పబడ్డ ఎరువుల కర్మాగారం కలుగజేసిన ఉద్యోగావకాశాలు కేవలం 350 మాత్రమే. ఈ వాస్తవం రానున్న స్థితిగతులను స్పష్టపర్చుతున్నది. అదే రాష్ట్రానికి చెందిన బ్రోచ్ జిల్లాలో రు. 250 కోట్లతో తలపెట్టబడ్డ మరో ఎరువుల కర్మాగారం, 1979 మధ్యలో ఉత్పత్తిలోని కొచ్చేనాటికి 1100 మందికి మాత్రం ప్రత్యక్ష ఉద్యోగావకాశాలివ్వగలదని న్యూఢిల్లీనుంచి 1975-డిసెంబరు-3న వెలువడ్డ టైమ్సు ఆఫ్ ఇండియా దినపత్రిక పేర్కొన్నది.

పారిశ్రామిక సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడంతోపాటుగా, మానవ శ్రమకు ఉత్పాదిత శక్తి మెరుగవుతుంది. దానితో పాటు ఒక కార్మికునికి ఉపాధి చూపడానికి అవసరమైన మూలధన పెట్టుబడి నానాటికీ అత్యధికం కాగలదు. తన ఉత్పత్తి నధికం చేయడానికి ఉపకరించే సాధనాలు, ఉపకరణాలు కొరకై వాస్తవానికి హెచ్చు మూలధనం అవసరమవుతున్నది. కనుక మూలధన పెట్టుబడి తక్కువగానున్న ఆర్థిక వ్యవస్థల్లో, అభివృద్ధి చెందిన పారిశ్రామిక సాంకేతికపరిజ్ఞానాన్ని వినియోగించుకొనడమంటే, అపార జనావళికసలు ఏమాత్రం ఆదాయాలు లేకుండా, హెచ్చు ఆదాయాలతో కొద్దిమందికి పనిజూపడమే కాగలదు. మనకున్న పరిస్థితుల్లో మూలధనం కొరతగా నున్నది. శ్రామిక శక్తి అపారం. అది అవసరాన్ని మించి వుండడాన పొంగి, పొరలుతున్నది. శ్రామిక శక్తి



కన్నా, మూలధనమే ఎక్కువగా అవసరమయ్యే వాటంతటవే నడిచే ఆధునిక, నవీన, యంత్ర పరికరాలను వాడుకొనబూనడం, జాతీయాభిరుచి దృష్ట్యా, సరికాదు. ఒక కార్మికునికి పని చూపడానికి తక్కువ మూలధనం అవసరమైన పద్ధతి, తద్వారా ఉన్న మొత్తం మూలధనంతో అత్యధిక సంఖ్యలో కార్మికుల కుపాధి చూపే పద్ధతిని మన దేశంలో అమలు పరచడం అవసరం. మరో మాటలో చెప్పాలంటే, భారత దేశంలో మూలధనం, ఉత్పత్తి కారకాలన్నింటిలోనూ పరిమితంగానున్న అంశం. కనుక ఉత్పత్తి దామాషా అధికంగా నుండాలి, మూలధనానికి, కార్మిక శక్తికన్నా కూడా. మన దేశాని కవసరమైన ఆర్థిక వ్యవస్థ అదే. అదే ఆర్థికంగా ప్రగతి పథానున్న దేశాల్లోనయితే, కార్మికశక్తి కొరతగా వుంటుందిగాని, మూలధనం కాదు. కనుక వారితో మనకు పోలిక లేదు. భారతదేశం తన మూలధన పెట్టుబడి వనర్లను జాగ్రత్తగా వినియోగించుకోవాలి, వనర్లలో కొంత దుబారా జరిగినాగాని. అభివృద్ధి చెందిన దేశాల్లో యిది విరుద్ధపక్షంగా నుంటుంది, వాస్తవానికి.

క్లుప్తంగా చెప్పుకోవాలంటే మూలధనం కొరతగానూ, పేదరికం ఎక్కువగానూ, అపారమైన శ్రామిక శక్తి ఉన్న దేశాల్లో మూలధన పెట్టుబడి ప్రాతిపదిక పరిశ్రమలు, వాటిలో పనిచేసే కార్మికులకు హెచ్చు వేతనాలు రావడాన, వారికి లాభదాయకం. కానీ జాతి మొత్తంపై చూసుకొంటే, కార్మిక ప్రాతిపదిక పరిశ్రమ లభిలషణీయం. ఏమంటే వాటికి కొద్ది మొత్తంలో మూలధనం అవసరమవుతుంది. యూనిట్ మూలధనానికి హెచ్చు ఉత్పత్తి నందిస్తాయి. పైగా ఉద్యోగావకాశాలధికం చేస్తాయి. గనుక, పాశ్చాత్య ప్రపంచంలోని ప్రభుత్వాలు, ఆర్థిక శాస్త్రవేత్తలు కార్మికుల ఉత్పత్తిని పెంపొందించడాన్నే అభిలషిస్తారు. పాశ్చాత్య దేశాల్లో మాదిరిగా గాక మనకున్నది మూలధన పెట్టుబడి కొరత, అపారమైన కార్మిక శక్తి. కనుక మన జాతి లక్ష్యం మూలధనానికి హెచ్చు ఉత్పత్తిని సాధించేట్లుగా నుండాలి. ఉన్న మార్గాలు రెండు. కొద్దిమందికి హెచ్చు ఆదాయాల నందించే మూలధన ప్రాతిపదిక మార్గం ఒకటయితే, మరొకటి ఉత్పత్తిదార్లందరికి తగినంతగా ఆదాయాలనందించే మూలధన

ప్రాతిపదిక పద్ధతి. ఈ రెంటిలో, రెండవ మార్గాన్నే మన మవలంభించాలి. ఆ మార్గాననే జపాన్ కూడా నడుస్తూన్నది.

మూలధన ప్రాతిపదిక హెచ్చుగా నుండే పరిశ్రమలు, శ్రామిక శక్తిలో అధిక భాగాన్ని నిరుద్యోగంలో మిగుల్చుతుంది. అంతేగాక, అపారంగా చిన్న, చిన్నవారి చేతుల్లోకి, అందునా విశేష సంఖ్యలో కార్మికుల చేతుల్లోకి చేరవలసిన సంపదను కొద్దిమంది పారిశ్రామికవేత్తల, వారి వద్ద హెచ్చు వేతనాలతో పనిచేసే కార్మికుల చేతుల్లో కేంద్రీకృతం గావడాన్ని ప్రోత్సహిస్తుంది. అవసరానికి మించి, అపారమైన కార్మిక శక్తి యున్న భారతదేశం వంటి చోట్ల ఈ పద్ధతి ఆదాయాల మధ్య అంతరాలను, అగాధాలను అధికం చేయడానికే తోడ్పడుతుంది. అందువల్లనే 25 ఏండ్లు రాజకీయ స్వాతంత్ర్యానంతరం కూడా, భారతదేశంలో ఆదాయాల మధ్య నున్న అంతరాలలాగే మిగిలిపోవడమే గాక, అవి మరింతగా అధికం గావడం. దేశంలో పరిశ్రమల సంఖ్య ఐదింతలు పెరిగినా, సామాన్య ప్రజానీకపు జీవన ప్రమాణాలు పెరగక పోవడానికి, వారి వినియోగ శక్తి పెంపొందకపోవడానిక్కూడా యిదే కారణం.

మరొకసారి నొక్కి చెప్పాలంటే 1947 నుండి మనం అనుసరించిన అధికార విధానాల వల్లనే, గుత్తాధిపత్యం ప్రత్యక్షమై, ఆదాయాల మధ్య అంతరాలధికమైన ప్రస్తుత పరిస్థితికి త్రోవతీసింది. ఆర్థికప్రగతిని, ఆదర్శాలు-సిద్ధాంతాలు దెబ్బతీసాయి. పైగా పైకి ఏ శక్తులనయితే, ఈ ఆదర్శాలు వ్యతిరేకిస్తున్నామో, వాస్తవానికి వాటిని బలపరుస్తూ, ఆచరణలో వారి అభివృద్ధికి తోడ్పడుతున్నాయి. భారీ మూలధన ప్రాతిపదికగా నుండే పరిశ్రమలు యొక్క ఆదాయాల్లో వచ్చిన మిగుళ్ళను, తిరిగి మరల ఆర్థిక వ్యవస్థలోనికి లాక్కురావడం తేలికని, తద్వారా క్రమంగా వీటివల్ల ఉద్యోగాలను కోల్పోయిన వారందరికీ క్రమేణా ఉద్యోగాలను కల్పించే దశను చేరుకొన వచ్చుననే ఆశతో, ధైర్యంగా, ఆదాయాల మధ్య అంతరాలను సృష్టించారు. ఆ ఆశ, నెరవేరలేదు. ప్రొఫెసర్ డడ్లీసీర్స్ పేర్కొన్నట్లుగా, అదెప్పటికీ నెరవేరేది కాదు. యితర దేశాలకు లేని, గాంధీజీ బోధనల ప్రయోజనం, చిరకాలంగా భారతదేశాని



కున్నది. అటువంటి భారతదేశం ఈ విధమైన వంకర-టింకర ఆర్థిక వ్యవస్థ ననుసరించడంవల్ల కలిగిన దురవస్థ, క్షంతవ్యం కానట్టిది.

రాజకుమారి అమృత కౌర్ కు, వ్రాసిన లేఖలో 1939 లోనే మహాత్మగాంధీ— "జవర్లాల్ ప్రణాళికలు, ఖాయంగా నిష్ప్రయోజనం. కానీ ధారీగానిదేదైనా అతనికి సంతృప్తినివ్వదు."

పండిట్ నెహ్రూ తన తప్పిదాన్ని గ్రహించారు. అయితే అప్పటికే అమితమైన ఆలశ్యం జరిగిపోయింది. 11- డిసెంబరు- 1963న లోక్ సభలో దీన్నంగీకరిస్తూ- "కొద్దిమందిచేతుల్లో సంపద హెచ్చుగా కేంద్రీకృతం కావడానికి త్రోవతీయకూడదు, ప్రణాళికలు. ఈ రకంగా కేంద్రీకృతం కావడాన్ని నిరోధించడానికవసరమైన మార్గాలు చేపట్టడంలో ప్రభుత్వం, ప్రణాళికా సంఘంకూడా విఫలమైనాయి." అంటూ భవిష్యత్తులో మరింత సమర్ధవంతమైన చర్యలు తీసుకొనగలనని, హామీయిచ్చారు.

నాల్గవ లక్ష్యమైన, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడం, ప్రజాస్వామ్య పద్ధతులను పెంపొందించడానికి సంబంధించి నంతవరకూ, ప్రజాస్వామ్యానికి ప్రాతిపదికయ్యేది వ్యక్తి. తన ఓటు ద్వారా గ్రామ పంచాయితీని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను తన కొరకై ఎన్నిక చేసుకొనేది, ఆ వ్యక్తే. అందువల్ల అతడు, ఏ విధమైన భయాందోళనలకు, ఒత్తిడులకు లోనుగాకుండా, తన సొంత బాధ్యతపై నిర్ణయాలు తీసుకొనగలిగి యుండాలి. తీర్పు చెప్పగలగాలి.

ఒక కేంద్రీకృత యాజమాన్యం క్రింద పనిచేసే, వందల, వేల కార్మికులుండే భారీపరిశ్రమలోగానీ, భారీ కమతంలోగానీ లేక మరే యితర భారీసంస్థలోగానీ అతనిపని విసరివేయబడితే, ఆ వ్యక్తి స్వతంత్రంగానుండలేడనేదీ, ఉత్సాహాన్ని, ప్రయత్న ప్రారంభాన్ని పాడుచేస్తుందనేదీ, సుస్పష్టం. సంస్థ పరిమాణం పెద్దదవుతూన్న కొద్దీ, దాని కార్యకలాపాల్లో కార్మికులు పాల్గొనే ఉత్సాహం తగ్గి పోతూంటుంది, కార్మికులతో కార్యనిర్వాహకులకుండ వలసిన ప్రత్యక్ష సంబంధం సన్నగిల్లుతూంటుంది. దీనిఫలితంగా ఆ సంస్థను, దాని సమస్యలను గూర్చి దానిలోని సభ్యులకుండవలసిన అవగాహన దెబ్బతింటుంది. కొద్ది మంది ఆ

సంస్థనిజీఖిరుచిలో లేని నిర్ణయాలు తీసుకొనే ప్రమాదం రావచ్చు. భారీ సంస్థల వ్యవహారాలను గూర్చి తెలుసుకొనడానికి, ప్రజా విషమైకంగా తెలివైన నిర్ణయాలు చేయడానికవసరమైన వాస్తవాలకు గ్రహించడానికి, సాధారణంగా, హెచ్చు ప్రజానీకానికవసరమైన కాల వ్యవధి ఉండదు. దీన్ని గూర్చి ఆలోచన చెయ్యడానికి అవసరమైన మానసిక యిచ్ఛ కూడా వుండదు. తమ కొరకు ఆలోచన చేయడానికిష్టపడ్డ, ఆలోచన చేయగల స్థితిలోనున్న యితరుల పనుసరించడానికి, వారిష్టపడతారు. కనుక భారీ విషయాల్లో, ప్రజలు కొద్దిమంది ప్రతినిధులకు నిర్ణయాధికారాన్ని బదలీ చేసి ధఖలు పర్చడం జరుగుతుంది. పైనున్న కొద్దిమంది చేతుల్లో చివరికధికారం కేంద్రీకృతంకాగలదు. పరిశ్రమగానీ లేక కమతంగానీ అదివ్యక్తిగతాధీనంలోనున్నదా? లేక ప్రభుత్వాధీనంలో నున్నదా? అనేదానివల్ల వ్యత్యాసం ఏమీవుండదు. రెంటిలోనూకూడా, భారీసంస్థయొక్కయజమాని మనస్తత్వం, దాన్నేపేరున పిలిచినా, అధికారమధాంతకులోనయ్యేదే, ఆ మత్తులో పడిపోయేదే.

## నిరుద్యోగ నివారణ మార్గాలు:-

భారత దేశానికి ప్రబల శత్రువు నిరుద్యోగం. దాని నివారణకై మనం పట్టుబట్టకపోతే, ప్రత్యామ్నాయంగా అది మనలను నాగరిక అంతర్జాతీయాచారలనుండి తొలగించి వేస్తుంది. పేదరికానికి, ఆదాయాల మధ్య నున్న అంతరాలనే సమస్యలకు పరిష్కారం నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలోనే యున్నది. కార్మికుని ఉద్యోగానికి హామీ లభిస్తే, ఆతనికి కొంత ఆదాయముంటే, పేదరికం ఉపశమింపబడుతుంది. పై తరగతుల వారితోనున్న ఆదాయాల మధ్య అంతరాలు సన్నగిల్లుతాయి. కనుక నిరుద్యోగం విసురుతున్న సవాళ్ళు, గొంతునులిమి చంపివేయలేనట్టివి, క్షతగాత్రుల ఖర్మానికి వారిని వదిలి వేయకుండా తీసుకొనే



జాగ్రత్తపై ప్రాథమికంగా సైనిక శక్తి నైతిక విలువలెలా ఆధారపడివుంటాయో, అదే మాదిరి సమాజంలో అట్టడుగు నున్న, బలహీనుల, నిరుద్యోగుల, మూగజీవుల, మరునాటి తిండికి నమ్మకం లేనివారి ఉన్నతికి, అభివృద్ధికి వారు చేస్తున్న సేవ, చేయ తలపెట్టిన కార్యకలాపాలపై ఆధారపడి ఆర్థిక విధానం, రాజకీయ నాయకత్వం యొక్క శ్రేష్ఠత నిర్ణయింపబడుతుంది.

వారిలో హెచ్చుమంది తరచూ ఓటు వెయ్యరు. రాజకీయ విధానం, సిద్ధాంతం అంటే ఏమిటో, వారి కవగతం కాదు. ఏమంటే వారెంతటి దీర్ఘ కాలం, ఎంత ఎక్కువగా మోసగింపబడ్డారంటే, వారభివృద్ధి సాధ్యమనే విషయాన్ని ఎంత మాత్రం విశ్వసించడం లేదు. దానితో భారత రాజకీయ నాయకత్వం, లేక మొత్తం భారత ప్రజానీకం యొక్క నైజం నినాదాల్లోని విప్లవ తత్వాన్ని బట్టిగాక, అణు సంబంధమైన మానవ మర్యాద ఈ తరగతి కెంతవరకూ అందుతూన్నదనే దానిపై ఆధారపడియుంటుంది.

ఎన్ని ప్రభుత్వోద్యోగాలను సృష్టించినా, ఎన్ని గ్రామీణ కార్యక్రమాలను చేపట్టినా, ఎన్ని మురికి వాడల నిర్మూలన పథకాల నమలు పర్చినా, యింకా యిటువంటి వెన్నిజేసినా, ప్రస్తుత దుస్థితికి కారణభూతమైన తప్పుడు ఆర్థిక విధానాలను, సమూలంగా మార్పు చేయనిదే, మన జాతి జీవనాడులను తినివేస్తూన్న నిరుద్యోగ మనే మహా వ్రణానికి విమోచన మార్గంలేదు. దురదృష్టవశాత్తూ, ఈ విషయాన్నింతవరకూ, రాజకీయ వర్తులంలోని వారైనా గ్రహించలేదు. విధానపు అంతిమ లక్ష్యం ఏదైనా ఒక రకపు కార్యక్రమాన్ని, ఉద్యోగాలను అందించడం మాత్రమే గాదు. ఆర్థికంగా ఉత్పత్తిని, సబబైన జీవన ప్రమాణానికి తగినంత ఆదాయాలను కల్పించే పనిని కలుగ జేయడం. ఉద్యోగాలనేవి ప్రాథమికంగా ప్రజలకు, హెచ్చు వస్తువులను, సేవా కార్యక్రమాలను అందించే ప్రాథమిక లక్ష్యంతో నుండాలి. అంతేగాని అవసరం లేకుండా శిక్షణ లేని వారికి,

పన్ను చెల్లించే పేదవారి పైకంతో, హెచ్చుజీతాలనిచ్చి ద్రవ్యోల్బణాన్ని పెంచడంగా నుండరాదు.

వాస్తవానికి మనమొక చిత్రమైన పరిస్థితి నెదుర్కొంటున్నాం. ఒక వంక, లక్షలాది, కోట్లాది మంది జనానికి పని లేకుండా పోతూన్నది. దానితో మరొక వంక జనానికి వస్తు సముదాయం, సేవా కార్యక్రమాలు అందక బాధపడుతున్నాము. మన ప్రస్తుత పరిస్థితుల్లో, ఉత్పత్తికారకాల్లో భూమి, మూలధనం పరిమితం. మానవ శ్రమ శక్తి అపరిమితం. గరిష్ట స్థాయిలో పెట్టుబడి సాధ్యత నందుకొనగలిగినా, రానున్న దీర్ఘ కాలానికి, మానవ శ్రమ శక్తితో పోలిస్తే, మూలధనం కొరతగానే యుంటుంది. కనుక ప్రస్తుత పరిస్థితుల్లో సాధ్యమైన చోటల్లా మూలధన పెట్టుబడికి మారుగా, కార్మిక శక్తిని పెట్టుబడిగా వినియోగించుకోవాలి. భవిష్యత్తులో కార్మిక ప్రాతిపదిక పరిశ్రమల కవకాశాలున్నచోట్ల, ఏ ఒక్క సందర్భంలో కూడా, ప్రత్యామ్నాయంగా మూలధన పెట్టుబడి ప్రాతిపదిక పరిశ్రమల ననుమతించ కూడదు. భారతదేశం ఎదుర్కొంటూన్న సమస్య దానికొక్క దానికే ప్రత్యేకంగాదు. పాశ్చాత్య ఆర్థిక ప్రగతి ననుసరించిన అభివృద్ధి చెందని దేశాల్లో హెచ్చుభాగం, ప్రత్యేకించి వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ హెచ్చుగా నున్న దేశాలన్నింటా, ఈ పరిస్థితి వాటంతటవి ఎంచుకొన్నదే. కానీ యిదివరకు పేర్కొన్నట్టి 3,4 దేశాలు వినా, మిగిలిన దేశాలేవీ వారి పంథాకు, ఆర్థిక వ్యూహాన్ని మార్చుకొనడానికి సిద్ధంగా లేవు. భారతదేశం ఈ విషయంలో స్పష్టమైన ఉదాహరణగా నిలుస్తుంది. ఈ వ్యవసాయోత్పత్తుల నధికం చేయడంతో పాటుగా, మన జనావళి మానసిక దృక్పథంతో సమూలమైన మార్పులు తీసుకొని రావడం, పల్లెల్లోనూ, పట్టణాల్లోనూ కూడా ఉపాధి సౌకర్యాలను సృష్టించడానికి, పెంపొందించడానికి, ప్రాథమిక కారణమైన, వ్యవసాయానికి తగిన ప్రాధాన్యతనిచ్చి, అవసరమైన పెట్టుబడుల నందించగలిగితే, వ్యవసాయ రంగం ఒక్కటే, ఉత్పత్తి పరిశ్రమల కన్నా స్వల్పకాలంలో హెచ్చు ఉద్యోగాల నందించగలదు. వాస్తవానికి, ఉత్పత్తి దాయకమైన ఉపాధిని



పెద్ద ఎత్తున కల్పించే ఒకదానితో నొకటి సంబంధంగల మూడు ప్రధాన రంగాలున్నాయి.

1. పశుపోషణ, కంపోస్టు తయారీ, ఆరోగ్య, పరిశుభ్రత, గోబర్‌గ్యాసు ప్లాంటులతో సహా వ్యవసాయ రంగం.

2. నీటి పారుదల పథకాలు, భూ సంరక్షణ, భూ పునరుద్ధరణ, అడవుల పెంపకం వంటి గ్రామీణాభివృద్ధి పథకాలు.

3. గ్రామీణ లేక కుటీర పరిశ్రమలు, అదనపు నీటి పారుదల, అడవుల పెంపకం, భూమి పునరుద్దరణ వంటి యితర గ్రామీణ పథకాలు- వ్యవసాయ, అటవీ రంగం క్రిందఅదనపు ఉపాధి సౌకర్యాలను కలుగజేస్తాయి. క్రొత్తగా నీటి పారుదల సౌకర్యాలు కలుగజేయబడ్డ ప్రాంతాలలో, అదనపు వ్యవసాయ ఉపాధి అవకాశాలు 60 శాతం అధికంగా నున్నాయి.

మనం తగిన శ్రద్ధ చూపినట్లయితే, రానున్న దశాబ్ది కాలంలో వ్యవసాయరంగం 40 మిలియన్ల కార్మికుల కదనపు ఉద్యోగాల నివ్వగలదని, భారత వ్యవసాయ పరిశోధనా మండలి డైరెక్టరు జనరల్ శ్రీ యం యస్. స్వామినాథన్ పేర్కొన్నారు. భారత వ్యవసాయ పరిశోధనా మండలి వారు రూపొందించిన పెక్కు పర్యాయాలు పైర్లు పెంచే పద్ధతి ప్రకారం, మూడేండ్లలో మన వ్యవసాయోత్పత్తులను మూడురెట్లు పెంచడానికి, గ్రామీణ జనాభాలో 17 మిలియన్ల మంది కదనపు ఉద్యోగావకాశాలను సృష్టించడాని కవకాశమున్నదని పేర్కొనబడింది. ప్రస్తుతం సాలుకు ఒకే పంట పండుతూన్న 70 మిలియన్ల హెక్టార్లలో, కేవలం 37 మిలియన్ల హెక్టార్లకు పరిమితమయ్యే, ఈ పథకం రూపొందించబడింది. దీనికి, సుమారుగా రూ. 100 కోట్లు మాత్రం వ్యయం కాగలదు. యూనిట్ మూలధన పెట్టుబడికి, పరిశ్రమలకన్నా వ్యవసాయం పదిరెట్ల ఉద్యోగాలను, సృష్టించగలదని, పై పరిశోధనా మండలి వారు పేర్కొన్నారు.

1970, ఎఫ్. ఎ. ఓ. వారి వార్షిక ఉత్పాదిక పుస్తకం ప్రకారం భారత దేశం వంటి, వ్యవసాయ విషయాల్లో వెనుకబడి యున్న దేశాల్లో 1971, నాటికి ప్రతి వంద యకరాల్లో 39 మంది పనిచేస్తున్నట్లుగా

పేర్కొన్నది. అదే వ్యవసాయంలో ముందున్న జపాన్, దక్షిణకొరియా, తైవాన్, ఈజిప్ట్‌వంటి దేశాల్లో వరుసగా 87,79,79,71 మంది పనిచేస్తున్నట్లుగా చూపబడింది. ఈ నాలుగు దేశాలు, చిన్న కమతాలకి, కృషి శక్తి ప్రాతిపదిక వ్యవసాయానికి, ప్రపంచానికే ఆదర్శప్రాయంగా నిలిచినట్టివి. వర్తమాన ప్రపంచంలో, అత్యధిక యకరా దిగుబడున్న దేశాలవి. వ్యవసాయానికత్యల్పమైన మూలధన పెట్టుబడికి, చిన్న రైతుల కత్యధిక స్థాయిలో ఆదాయాల నందించేది కూడా ఆ దేశాలే. సాంద్ర వ్యవసాయ విజయాని కనువైన పరిస్థితులను సృష్టించు కొనగలిగితే, దానివల్ల మనం హెచ్చు ఉద్యోగావకాశాననే గాక, అధిక యకరా దిగుబడిని కూడా పొందగలం. తద్వారా మన గ్రామీణ నిరుద్యోగ సమస్యను పూర్తిగా పరిష్కరించుకొన గలగడమేగాక, విదేశాలనుండి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకొనడానికి మారుగా, ఎగుమతి చేయగలగడాని కవకాశం ఏర్పడుతుంది.

ప్రస్తుతమున్న పద్ధతులను, సాంకేతిక విధానాలను (యాంత్రీ కరణంకాని) మెరుగు పరిచినట్లయితే, కార్మిక శక్తికి; కర్షక శక్తికి గిరాకీ అధికం కాగలదని, అనుభవం రుజూ చేసింది. ఉదాహరణకు "హరిత విప్లవం"గా పేర్కొనబడ్డ ఇటీవలి కాలపు సాంకేతిక సంస్కరణల సముదాయంలో నేలను అదునుకు తేవడానికి, విత్తడానికి, ఏరడానికి ఎదుగుతూన్న పైరును సంరక్షించడానికి, కోతకు, నూర్పిడికి వీటన్నింటికీ హెచ్చు కర్షక శక్తి అవసరమవుతుంది. కొన్ని, కొన్ని యితరేతర సాంకేతిక ప్రగతి పద్ధతులు, ముందుగానే తగినంత కర్షకశక్తి పెట్టుబడితో యిమిడి వుంటాయి. ఉదాహరణకు నీటి పారుదల వసర్లు నిర్మించడం, వాటిని తగిన విధంగా బాగుచేసి వుంచటం. ఈ దృష్ట్యా చూస్తే, సాంకేతిక ప్రగతిలోనున్న నిలకడే గ్రామీణ ప్రాంతాల్లో ఈనాడున్న నిరుద్యోగ, పాక్షికోద్యోగతతో కూడిన దుస్థితికి చేరుకొనడానిక్కారణం.

ఉద్యోగావకాశాలను పెంపొందించాలనే ఆశయమే మన హృదయానికి ప్రియమైన దనుకొంటే, పాలనా సౌకర్యాల పరంగా గానీ లేక ఆర్థిక పరంగా గానీ, కనీసం వ్యవసాయ కార్మికులపారసంఖ్యలోనున్న



సందర్భాలలోనైనా, రాయపల రూపంలోగానీ, చౌకైన సులభ అప్పుల ద్వారా గానీ, లేక వాయిదాలపై చెల్లింపు పద్ధతులపైగానీ, లేక ధరల అదుపు ద్వారాగానీ, లేక సేవా కార్యక్రమాల విస్తరణ ద్వారా గానీ, వ్యవసాయరంగలో భారీ యంత్ర పరికరాలను ప్రయోగించడాన్ని విస్తరించడం, కేవలం కార్మికులను పనిలో నుండి తొలగించడానికి మాత్రమే త్రోవ తీయగలదని అర్థం చేసుకోవాలి. భారతదేశంలో ఆశించవలసిన యకరా దిగుబడి నధికం చేయడానికన్నా, యాంత్రీకరణరైతుకు హెచ్చు భూ పరిమాణాన్ని కలిగి యుండడానికి, దానిపై వ్యవసాయం కొనసాగించడానికి మాత్రమే ఉపకరిస్తుందనేది, మనం విస్మరించాం. కనుక మన ప్రధాన సిద్ధాంత సూత్రం కర్షక శక్తిని తొలగించని సాంకేతిక పద్ధతులకు హెచ్చు కృషి, ప్రాధాన్యత నిచ్చేదిగా నుండాలి. మేలైన విత్తనాలు, రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక ఔషధాలు, మరియు మానవ శ్రమ శక్తిని హెచ్చుగా నుపయోగించి మూలధనాన్ని సృష్టించే పద్ధతులైన పొలాన్ని చదును చేయడం, బాగుచేయడం, నీటి పారుదల–మురుగు పారుదల సౌకర్యం నధికం చేయడం, కంచె వేయడం వంటి వాటికి ప్రాధాన్యత నివ్వాలి. వ్యవసాయాన్ని యాంత్రీకరణం చేయవలసివస్తే, మావవ శ్రమశక్తికి చేదోడుగా నుండేట్లుగా సుండి, ఆ శ్రమను తేలిక పర్చేదిగా నుండాలి గాని, గాంధీజీ చెప్పినట్లు దాన్ని తొలగించి వేసేదిగా నుండరాదు. అదే జపాన్ వారి వ్యవసాయయాంత్రీకరణపద్ధతి.

మన ప్రజలు హెచ్చు సంఖ్యలో వ్యవసాయేతర వృత్తులకు మళ్ళాలని ముందు పేజీల్లో చేసిన సిఫార్సు, ఏవిధమైన గందరగోళాన్నీ సృషించరాదు. అక్కడ చెప్పదలుచుకొన్నదల్లా, మన ప్రజలు వ్యవసాయంతోనే సంతృప్తి చెందితే, వారు పేదవారుగా మిగిలిపోతారని మాత్రమే. అంతేగాని వ్యవసాయంలో నున్న శ్రామికశక్తి పూర్తి పని కలిగి వున్నదని గానీ, వ్యవసాయంలో అదనపు ఉద్యోగావకాశాలెలత మాత్రం లేవని గానీ, లేక వ్యవసాయంలో పూర్తిగా గానీ, లేక పాక్షికం గానీ నిమగ్నమై యున్నవారు ఏ కారణాలవల్లనైనా గానీ వ్యవసాయేతర వృత్తుల్లో ఉపాధి సౌకర్యాలు లభించక పోయినా కూడా, వ్యవ

సాయంలో కొనసాగరాదని గానీ మాత్రం అర్థం గాదు. దాదాపు అన్ని దేశాల్లోనూ వ్యవసాయేతర వృత్తులవారి సగటు తలసరి ఆదాయం, వ్యవసాయంలో నున్న వారి తలసరి ఆదాయం కన్నా ికం. మానవుని కున్న భూమి దామాషా తక్కువగా నున్న వ్యవసాయ రిక వ్యవస్థగల దేశాల్లో వ్యవసాయ కార్మికులను, యితరేతర రంగాలకు ార్చినప్పుడే, ప్రజల జీవన ప్రమాణాలను పెంచడం సాధ్యం కాగలదు. క జీవనంలోని, ఈ నిప్పులాంటి నిజాన్నెవరూ కాదనలేరు. వ్యవసాయ సంపద లేక వ్యవసాయోత్పత్తి పెరగడ మనేది, ఈ రకంగా మళ్ళడానికి ముందు షరతు. మరో మాటలో చెప్పాలంటే వ్యవసాయరంగంలో ఉద్యోగావకాశాలు కుంచించుకు పోవడం, ఒక విధంగా దానికి వినాశకారే. అయితే, దీర్ఘ కాలంలో, జాతి సంపదనది హెచ్చిస్తుంది. పేర్కొనదగ్గంతగా వ్యవసాయోత్పత్తులు పెరగడం, ఆ ఉత్పత్తుల వినియోగంపై ప్రకృతి ప్రసాదించిన మతాతీత ఆంక్షల సమ్మిశ్రమం ఫలితంగా, వ్యవసాయ రంగంలోని కృషి శక్తి ఒకే విధంగా పేర్కొన దగ్గంతగా తగ్గుతుంది.

గత 9 ఏండ్లుగా నిలిచిపోయిన, సువ్యవస్థిత పరిశ్రమల ప్రగతి, ఉద్యోగాన్వేషణా విపణిలో ఏటా ప్రవేశిస్తున్న యువజనుల సంఖ్య అవధులు లేకుండా పెరగడాన్ని గూర్చి న్యూఢిల్లీ నుండి 1975-అక్టోబరు-21న వెలువడ్డ టైమ్సు ఆఫ్ ఇండియా పత్రిక, తన సంపాదకీయంలో— "గత మూడు దశాబ్దాలుగా నెలకొన్న వినిమయ వస్తూత్పత్తి పరిశ్రమల్లో హెచ్చు భాగం ఉద్యోగావకాశాలను తొలగించేవిగా నుండడానికి ఈ నిందలో కొంత ఆపాదించవచ్చు. చెప్పుల కర్మాగారాలు యాంత్రిక ఇటుకలు, యాంత్రిక బేకరీలు, వంటపాత్రల తయారీ సంస్థలు, బట్టల మిల్లులు, అద్దకం మిల్లులు, అచ్చు యంత్రాలు మొదలగునవి మిలియన్ల మంది చర్మ కారులను, రొట్టెల తయారీ పని వారిని, కుమ్మరులను, ఇటుక పని వారిని, అచ్చుపనివారిని, యింకా అనేకానేక చేతి వృత్తుల వారిని పనినుండి వెళ్ళగొట్టి వేసాయి. ఈ చేతి వృత్తులింకా పూర్తిగా చచ్చిపోలేదు గనుక, ఈ భారీ పరిశ్రమలపై ఆంక్షలు విధించడం ద్వారానో, లేక కనీసం వాటి ఉత్పత్తులపై పెద్ద మొత్తంలో పన్నులు



విధించడం ద్వారానో, ఈ చేతివృత్తులను పునరుద్ధరించడం ద్వారా, ప్రభుత్వంవారు మిలియన్లమంది జనానికి ఉపాధి సౌకర్యాలు కల్పించడానికవకాశమున్నదింకా, యిప్పటికూడా."

స్వేచ్ఛా విపణిలో వికేంద్రీకృత, తక్కువ మూలధన ప్రాతిపదిక పరిశ్రమలు, పెంపొందజాలవు. ఆర్థిక పరంగాను, సాంకేతిక పరంగానూ ముందున్న ఆధునిక పరిశ్రమతో పోటీ పడడం కష్టం. భారీ, యంత్ర పరిశ్రమల దాడినుండి రక్షింతబడనిదే, వాటి మనుగడ కష్టమవుతుంది. అందువల్లనే, విషిధ పరిశ్రమల పరిధిని నిర్దేశిస్తూ, ఆ విభజన నూతన స్థాయీ పుస్తకంలో చేర్చాలి. కుటీర లఘు పరిశ్రమలుత్పత్తి చేయగల వస్తువుల, లేక సేవా సరఫరాల తయారీకి, భవిష్యత్తులో మధ్యతరహా, భారీ పరిశ్రమల స్థాపనకనుమతించరాదు. అదేమాదిరి వస్త్రాల వంటి వస్తువుల నుత్పత్తి జేసే పరిశ్రమలున్నాయి. వాటిని లఘుపరిశ్రమల్లోనో లేక కుటీర పరిశ్రమల్లోనో ఉత్పత్తి చేయవచ్చును. అటువంటిభారీపరిశ్రమలు తమ ఉత్పత్తులను దేశీయంగా అమ్ముకోడానికనుమతించక, కేవలం ఎగుమతుల వరకే పరిమితించాలి. ఆ విధంగా అవి అక్కడ పోటీలో నిలబడ లేక పోతే, అవి మూసివేసుకోవచ్చు. అంతే గాని, దేశీయ అంతర్గత విపణి లఘు, కుటీర పరిశ్రమలకే పూర్తిగా, మొత్తంగా నిర్దేశింపబడి వుండాలి.

ఈ ప్రతిపాదనను విమర్శించే వారికొక విషయం గుర్తుచేయ వలసి వుంటుంది. ఆధునిక పరిశ్రమలైన ఉక్కు, పంచదార, సిమ్మెంటువంటి పరిశ్రమలు కొనసాగగలుగుతున్నాయంటే అందుకు కారణం, పన్నుల విధానాల ద్వారా ప్రభుత్వం వాటికి విదేశీ పోటీ నుండిరక్షణకల్పిస్తున్నందు వల్లనే. యూనిట్ రేటు 2 నుండి 4 పైసల వంతున అల్యూమినియం పరిశ్రమకు చౌకగా విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడుతూన్నది. ఆ విద్యుచ్ఛక్తినే పేదరైతు, ఐదారురెట్లు హెచ్చుధరకు కొనవలసివస్తూన్నది. ఉచితంగా భూవసతి, తక్కువ వడ్డీకి అప్పు, పన్నులలో ముదరా, చౌకగా విద్యుచ్ఛక్తి, రోడ్డు, రైలు మార్గాలు, ఆరోగ్య, వైద్య సౌకర్యాలు కలిగించడం ద్వారా, పారిశ్రామిక వేత్తలను ఆకర్షించు కొనడానికి రాష్ట్రాల

అభివృద్ధి మండలులు ప్రయత్నిస్తూంటాయి. నష్టాలతో నడిచే జౌళిమిల్లులను ఆదుకొనడానికి, ఏటా రూ. 50 కోట్లను వెచ్చించ వలసివస్తూన్నది. భారీ పరిశ్రమలకు "జనసామాన్యం" శ్రేయస్సు పేరుతో యిచ్చే ప్రత్యక్ష, పరోక్ష పన్నుల ముదరాను గురించి, చెప్పుకొనవలసినది, ఎంతైనా వున్నది.

ఉద్యోగాలు లేనివారంతా, ఉద్యోగాలు పొందక ముందే, తలసరి ఉత్పత్తిని పెంపొందించే ఉద్దేశ్యంతో మూలధన పెట్టుబడి ప్రాతిపదిక పరిశ్రమలను, నిజానికి భారతదేశం ఎంచుకొనియుండవలసినదా? పరిస్థితులింతగాదిగజారినా, ఈ నాటికీ ఆపంథాలోనే కొనసాగాలా? అనే ధర్మ సందేహ లెవరికైనా కలగడం, సహజం. విదేశీయుడు, బ్రిటీష్ వాడు పెట్టుబడి ప్రాతిపదిక పరిశ్రమలను మన దేశాన నెలకొల్పే సందర్భంలో మన సమస్యలను సరిగా అవగాహన చేసుకొన్నాడని,ఆశించలేం. కానీ విచారించదగ్గ విషయం, నిరుద్యోగ సమస్య భయంకర రూపం దాల్చి కరాళనృత్యం చేస్తున్న భారీ, యంత్ర పరిశ్రమల ద్వారా తలసరి ఆదాయాన్ని పెంచుదామనే, మూఢవిశ్వాసం, మన దేశంతో యిప్పటికీ సర్వేసర్వత్రా వ్యాపించి యుండడమే.

పై పద్ధతి, సాంఘిక న్యాయాన్ని, ఉద్యోగాలను, మొత్తం జాతీయోత్పత్తిని పెంచ వలసిన ఆవశ్యకతతో సమాధాన పర్చింది. వ్యవసాయంలో మాదిరే, పరిశ్రమల్లో కూడా ఉత్పత్తినధికం చేయడానికి, ఉద్యోగావకాశాలను పెంచడానికి మధ్య వై[illegible]విధ్యం లేదు. పైగా నిరుద్యోగాన్ని తగ్గించడమంటే, వినిమయ స్థాయిని పెంచడమే, ముఖ్యంగా అధిక వినిమయావసరాలున్న వారిలో. రాజకీయ మనుగడను పెంపొందించే దృష్ట్యా, జాతీయ ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పటిష్ట పర్చాలనే వారివాదానికూడా, యిది సమాధానంగా గలదు. యాదృచ్ఛికంగా.

పద్ధతులను నిర్దేశించవలసిన ఆవశ్యకతను నొక్కి చెప్పడానికి, సస్సెక్స్ విశ్వ విద్యాలయానికి చెందిన, ప్రముఖ ఆర్థికశాస్త్రవేత్త ప్రొఫెసర్ డడ్లీ సీర్స్‌ను పేర్కొనవచ్చు. వ్యవసాయేతర రంగాల్లో ఏ ఉత్ప



త్తులు జరుగుతున్నాయనే దానిపైన, రెండవది వాటినెలా తయారు చేస్తున్నారనే దానిపైనా ప్రభావాన్ని కలుగజేసేట్లుగా, సిద్ధాంతాలను సిఫార్సు చేశాడా, ప్రొఫెసరు;

కార్మికశక్తి, మూలధన పెట్టుబడుల సాపేక్షవిలువ, వాటి అందుబాటును బట్టి ప్రతిబింబిస్తాయనే దాని పైఖచ్చితంగా ఆధారపడగల వనే దాన్ని బట్టి, కార్మిక ప్రాతిపదికమార్గాలకనుకూలంగా, పద్ధతులను ప్రభావితం చేయడం సాధ్యమేనని, ఆ ప్రొఫెసరు, ప్రగాఢ విశ్వాసం. కానీ భారత దేశంవంటి వర్ధమానదేశాలు, తైవాన్, ఈజిప్టు, కొరియా, యుగోస్లేవియా వంటి దేశాలు మినహాయించి, కార్మిక శక్తిని పొదుపుచేసే, మూలధన ప్రాతిపదిక పంథాను చేపట్టాయి, అభివృద్ధి సాధనకొరకు. కనుకనే, అవి తరచూ వాస్తవానికి అపారమైన కార్మికశక్తి, మూలధనకొరత వున్న సందర్భాల్లోకూడా, కార్మిక శక్తిని ప్రియంగాను, మూలధన పెట్టుబడిని చౌకచేసే మార్గాలనూ, విధానాలనూ అనుసరించాయి.

1972 డిశంబరు మొదటి వారంలో, కొత్తఢిల్లీలో అంతర్జాతీయ ఆర్థిక పత్రికా రచయితల సెమినార్ జరిగింది. అమెరికాకు చెందిన అభివృద్ధి, ఆర్థిక శాస్త్రవేత్త శ్రీ ఎడ్గర్ ఓవెన్స్, ఈ పద్ధతిని మన దృష్టికి తెస్తూ—

"మామూలుగా మాట్లాడుకోవాలంటే, పెరుగుతున్న ఉత్పత్తి పెట్టుబడివిలువ లేక సాంకేతిక పదజాలాన్ని వాడాలంటే, పెరిగిన మూలధనం, ఉత్పత్తుల దామాషా వర్ధమాన దేశాల్లో తక్కువగానుండాలి. దీని కొంతవరకూ, కారణం, మూలధన పెట్టుబడి కొరత. మరికొంత వరకూ ప్రజలు యిప్పటికన్నా హెచ్చు ఉత్పత్తిని సాధించడాని కవసరమైన సాంకేతిక విజ్ఞానం సులభతరమైనది, చౌకైనది, లభ్యంగాకపోవడం. సున్నిత సాంకేతిక పరిజ్ఞానం ఖరీదైనది గనుక, ధనిక దేశాల్లో ఉత్పత్తిని పెంచడానికవసరమైన పెట్టుబడి విలువ అత్యధికంగానుంటుంది. ఆవిధంగా, ఈ పెట్టుబడి విలువ, కార్మిక ప్రాతిపాదిక మూలధనపొదుపుపద్ధతులున్నలఘు ఉత్పత్తిఆర్థికవ్యవస్థలున్నతైవాన్,కొరియా,

వంటి దేశాల్లో ఈ మూలధన పెట్టుబడి తక్కువగా వుంటుందని, ధనిక ఆర్థిక వ్యవస్థలున్న జపాన్, ఇజ్రాయిల్ వంటి దేశాల్లో ఎక్కువగా వుంటుందని, మూలధన ప్రాతిపాదికగానుండి, కార్మిక శక్తిని పొదుపు చేసే, భారీ ఉత్పత్తి ఆర్థిక వ్యవస్థలుగల, పాశ్చాత్య దేశాల్లో యిదత్యధికంగా నుండగలదని– అనుకొంటారెవరైనా.

కానీ ఆశ్చర్యం గొల్పేదేమంటే, పెక్కు అల్పాదాయదేశాల్లో, పెరుగుతూన్న ఉత్పత్తియొక్క అత్యధిక మూల్యం. యిది సబబైన ఆర్థిక వ్యవస్థకాజాలదు.

మనం తగినంతగా జనసామాన్యంపై ఆధారపడకుండా, హెచ్చుగా యంత్రాలపై ఆధారపడినట్లుగా, యిందుతోనున్న పట్టికను బట్టి రుజువవుతూన్నది. అందువల్లనే, హెచ్చు ఆదాయాలున్న జపాన్, ఇజ్రాయిల్‌ల కంటే, పెరుగుతూన్న ఉత్పత్తి మూలధనం విలువ పెక్కు లాటిన్ అమెరికా దేశాల్లో అత్యధికం. జపాన్ చాలా ధనిక దేశమైనప్పటికూడా ఫిలిప్పీన్స్‌లో కంటే, ఈ మూలధనం విలువ జపాన్‌లో తక్కువ. లేక అది మీదేశాన, నాదేశాన నున్న దానితో సమానం."

## అభివృద్ధియొక్క మూలధన విలువ

| దేశం | పెరిగినఉత్పత్తిపెట్టుబడి విలువ [1960–69] డాలర్లలో | సగటువార్షికతలసరి జాతీయోత్పత్తిపెరుగుదల [1960–69] |
|---|---|---|
| కొరియా | 1.70 | 6.4 |
| తైవాన్ | 2.10 | 6.3 |
| మెక్సికో | 3.10 | 3.4 |
| మొరాకో | 3.20 | 3.4 |
| ఫిలిప్పీన్స్ | 3.50 | 1.9 |
| భారతదేశం | 3.90 | 1.1 |
| పెరు | 4.00 | 1.4 |
| కొలంబియా | 4.30 | 1.5 |
| వెనుజిలా | 4.90 | 2.5 |
| ఇజ్రాయిల్ | 2.90 | 5.3 |
| జపాన్ | 2.90 | 1.00 |
| అమెరికా | 3.70 | 3.2 |
| ఫ్రాన్స్ | 4.00 | 4.8 |
| నెదర్లాండ్స్ | 5.00 | 3.1 |



ఆధారం:– ప్రపంచ బ్యాంకు, 1971: ఆర్థిక సహకారం, మరియు అభివృద్ధి సంస్థ, అమెరికా సంయుక్తరాష్ట్రాల, అంతర్జాతీయాభివృద్ధి సంస్థ, 1970.

అదే మాదిరి, వాటి వల్ల వనగూడే ఉపాధి సౌకర్యాలలో యిబ్బందులను దృష్టిలో పెట్టుకొనకుండా, పన్నుల విధానంలో ప్రాధాన్యత లివ్వడంలోను, దిగుమతి లైసెన్సులను మంజూరు చేయడంలోనూ, వర్ధమాన దేశాల్లో యంత్ర పరికరాలను దిగుమతి చేసుకొన్న మూలధన వస్తువులకు రాయితీ లిచ్చేంత వరకూ, మారకపు విలువల ననేకమార్లు పెంచుకొంటూ వచ్చారు. ఆధునిక పారిశ్రామికసంస్థలకు తేలిగ్గా అప్పులభ్యమయ్యేట్లుగా, దేశంలో వడ్డీ రేటును కృత్రిమంగా తక్కువ స్థాయిలో నుంచారు. మారకపు రేటును తగ్గించి, వడ్డీ రేటును పెంచటం ద్వారా, మూలధన పెట్టుబడి విలువను పెంచకుండా, శ్రామిక శక్తి చౌకగా లభించేట్లుగా, కార్మిక సంఘాలను రద్దు చేయకుండా వున్నంత వరకూ ఏ పారిశ్రామికవేత్త, ఏ వ్యాపారస్తుడు కార్మిక ప్రాతిపదిక పద్ధతుల్లో ఉత్పత్తిని చేపట్టడానికి మార్గాల నన్వేషించడు. ఈ అంశాలన్నీ ఉన్నాసరే పై ప్రోత్సాహాలు; పద్ధతులు లేనిదే వాటి జోలికి పోడు.

కార్మిక సంఘాలను గూర్చి ప్రస్తావిస్తూ, అవి కార్మిక శక్తిని, అభివృద్ధి చెందని దేశాల్లోనూ, భారతదేశం వంటి వర్ధమాన దేశాల్లోనూ అవసరమైనదాని కన్నా, ఎక్కువగా దాని మూల్యాన్ని పెంచేందుకే, తోడ్పడతాయన్నారు ప్రొఫెసర్ స్టీర్స్—

“కార్మిక చట్టాలు, ఆధునిక రంగంలో వారికి చెల్లించవలసిన అధిక వేతనాలు, కొత్తగా మనుష్యులను పనిలో పెట్టుకొనడాన్ని నిరుత్సాహపర్చాయి. ఈ పక్షపాతాలు, తొలగింపబడినట్లయితే, పారిశ్రామిక వేత్త భారీ యాంత్రీకరణ పద్ధతులను ప్రవేశపెట్టడానికి ముందు గట్టిగా ఆలోచిస్తాడు, తప్పనిసరిగా.” కార్మిక సంఘా లుండవలసిన పరిధిలోనుంటే, చౌకైన మన కార్మిక శక్తి, మన భారీ పరిశ్రమలు, విదేశీ విపణిలో, పరదేశ వస్తువులతో పోటీ చేసేందుకొక, చేదోడు శక్తిగా నుపకరించగలదు.

అపారమైన మానవశక్తి సంపద, చౌకైన శ్రామిక శక్తి రూపంలో మనకున్న లాయకీలు మన నాయకులకు తెలిసివుండకపోవచ్చు. కానీ విదేశీయుల కది అవగతమే. కొత్త ఢిల్లీనుండి 1973-నవంబరు-25న ప్రచురిత మయిన, టైమ్సు ఆఫ్ ఇండియా దిన పత్రికలో ఈ క్రింది వార్త ఉన్నది.

“మరి నాలుగు విదేశీ సంస్థలు, తమ కర్మాగారాలన్నింటినీ భారత దేశానికి తరలించ తలపెట్టాయి. వాటి ఉత్పత్తినంతటినీ, ఆ దేశాలే కొనుగోలు చేయడానిక్కూడా తలపెట్టాయి.

భారత దేశంలోని సమర్ధవంతమైన, శిక్షిత కార్మికశక్తిని, చౌకగా వినియోగించుకునే అవకాశాన్ని వినియోగించుకొనడమే, వారి లక్ష్యం. భారతదేశానికి తరలించిన తర్వాత, వాటి ఉత్పత్తుల మొత్తాన్ని విదేశాల కెగుమతి చేస్తారు గనుక, నికర విదేశీ మారక ద్రవ్యార్జనత్యధికంగా నుండగలదు”

అప్పు, విదేశీ మారకం, విదేశీ యంత్రసామాగ్రిని దిగుమతి చేసుకొనడం వంటి వాటిలో, తగిన విధానాలననుసరించడం, ప్రస్తుత దశలో సాధ్యం కావచ్చుగాని, రాజకీయ స్థితి-గతు లెధాతధంగానే ఉండడంతో కార్మిక చట్టాల విషయంలో మాత్రం యిది సాధ్యంగాదు. కార్మికసంఘాల నణచి ఉంచడం కూడా సాధ్యంగాదు. మరో మాటలో చెప్పాలంటే, వారి వాంఛితాలను తగ్గించుకొనమని, లేక వార్ని కొంత స్వయం సంయమనాన్ని ప్రదర్శించమని అడగడమే అవుతుండటువంటిది. కానీ, ఉత్పత్తి పద్ధ



తులను, మార్గాలను క్రమబద్ధం చేయడం ద్వారా, కార్మిక సంఘాలను క్రమబద్ధం చేసి, వారి వాంఛితాలు వాస్తవంలో అనవసర మనిపించవచ్చు. రోజు-రోజుకూ సన్నగిల్లుతూన్న మహాత్ముని చిన్న గొంతును, ఈ కాలాతీత దశలోనైనా, ప్రణాళికా సంఘం వారు, లేక భారత ప్రభుత్వం వారు వినిపించుకొనడమే యిప్పుడు కావలసింది. లఘు పరిశ్రమల్లోనూ, కుటీర పరిశ్రమల్లోనూ తయారు చేయడం సాధ్యపడని వస్తువులనే భారీ పరిశ్రమల స్థాయిలో ఉత్పత్తి చేయాలనే గాంధీజీ సిఫార్సు, అభివృద్ధి వ్యయాన్ని తగ్గించడమే గాక, దానితో పాటుగా, ఉద్యోగావకాశాలను గణనీయంగా పెంపొందింపజేసి, కార్మిక సంఘాల నసందర్భమైనవిగా మిగుల్చుతుంది. ఏమంటే జీతానికి పనిచేసే కార్మికులుండనే వుండరు, కటీర పరిశ్రమలలో, లఘు పరిశ్రమలోనయితే, అతి కొద్దిమందిమాత్రమే అట్టి వారుంటారు, గనుక.

సాంఘిక, రాజకీయ దృష్ట్యా ఈ ప్రతిపాదనకు, తీవ్ర ప్రతిఘటన ఎదురైనా, కనీస వేతనాలనమలు పర్చే విషయంలోనూ లేక వేతనాల మధ్య వ్యత్యాసాలను తొలగించేందుకు ఏ విధమైన నిబంధనలను ప్రవేశపెట్టవలసిన అవసరం లేదు. లఘు పరిశ్రమల్లో, చౌకగా దొరికే కార్మిక శక్తి, మనకున్న పెద్ద ఆస్తి. దాని స్వకీయాభివృద్ధి దృష్ట్యా గానీ లేక జాతీయాభిరుచి దృష్ట్యాగానీ దాన్ని నిరుపయోగం గావింపరాదు. ఈ విషయంలో మనం కొంత జాగ్రత్త పడితే, ఉద్యోగావకాశాలధికం కాగలవు. ఆర్థిక ప్రగతి గమనం పెంపొందగలదు. ఆదాయాల మధ్యనున్న అంతరాలంతరించి పోగలవు. ఎగుమతి వ్యాపారం పెంపొందగలదు-అని ప్రత్యేకంగా పేర్కొనవలసిన పనిలేదు.

ఓ పర్యాయం ఈ పద్ధతులు ఆధీనంలోనికొస్తే, ఓసారి వస్తువులెలా తయారు కావలసింది నిర్ధారించుకొంటే, తత్ఫలితంగా ప్రజానీకంలోని పెద్ద సంఖ్యకు ఆదాయాలు పంపిణీ అయితే, ఆ మీదట, యిక ఏ రకపు వస్తువులు తయారవుతున్నాయి? అవి సామాన్య జనావళి వినియోగానికా? లేక పై తరగతి వారి అవసరాలకా? అనే విషయాన్ని గూర్చి మనమంతగా పట్టించుకొనవలసినపనిలేదు. మిగిలిన ప్రతిఅంశం, దానంత

టదే జాగ్రత్త పడుతుంది. కొద్ది అరుదైన మినహాయింపుల్లోవినా, కార్మిక ప్రాతిపదిక పరిశ్రమలకు గల పరిమితి పద్ధతుల వల్ల, ఆ పల్లెలో లేక ఆ పట్టణంలో లేక ఆ పరిసరప్రాంతాల్లో తక్కువ ఆదాయాలతో నివసిస్తూన్న సామాన్య ప్రజానీకానికవసరమైన వస్తుజాలాన్నే ఉత్పత్తి చేస్తాయి. అది ఏకపక్ష నిర్ణయమే నైనా, ఈ రెండు తరగతుల వస్తువుల మధ్య విభజన రేఖ గీయవలసిన ప్రయత్నం తప్పుతుంది. ప్రభుత్వానికి, ధరలపై ఆంక్షలను విధించడం ద్వారా, గుణం, రాశివంటి వాటిని క్రమబద్ధం చేయడంవంటి పద్దతుల ద్వారా వినిమయ- వ్యయాలపై అదుపులను విధించడం యొక్క అవసరాన్నుండి, సంస్థాగత సంస్కరణలను ప్రవేశపెట్టాలనే ఉత్సాహాన్నుండి, ప్రభుత్వం పరిరక్షింప బడుతుంది. ఆ సంస్కరణలు స్వేచ్ఛా వాణిజ్యపు కార్యకలపాల పరిధిని పరిమితం చేస్తాయి. ఆ మేరకు తద్వారా ప్రజాస్వామ్య పరిధిని గూడా పరిమితం చేస్తుంది.

మన దేశంలో; వాస్తవానికి మనం ఎంచుకొన వలసింది, భారీ-లఘు పరిశ్రమల మధ్యగాదు. విద్యుత్ సహాయంతో నడిచే పరిశ్రమకు-(అది భారీ పరిశ్రమయినా లేక లఘు పరిశ్రమయినా) లేక కుటీర పరిశ్రమకు మధ్య మనం ఎంచుకొన వలసింది. నాట్లు కాలంలోనూ, నూర్పిళ్ళ కాలంలోనూ కాస్త హడావుడిగా నుండి- మిగతా కాలమంతా నిర్వ్యాపరతతో నుండే మిలియన్ల మంది పల్లె జనావళికి ఉద్యోగావకాశాలను కల్పించడానికి, రెండవ పద్ధతే అత్యంత అనువైనది. సబ్బిళ్ళనుండి గుడ్డల వరకూ, వినిమయవస్తువులన్నీ గ్రామాల్లోనే ఉత్పత్తియై, అక్కడే అమ్మకం జరుగుతూంటే, బస్తీలకు, పల్లెలకూ మధ్యనుండే వలస విధానపు సంబంధం సన్నగిల్ల గలదు.

కనుక కుటీర పరిశ్రమలకు-లఘు పరిశ్రలమకు మధ్యకూడా ఓ అంతర రేఖను గీయాలి. లఘు పరిశ్రమలను, కుటీర పరిశ్రమల అభిరుచి దృష్ట్యా నిరుత్సాహపర్చాలి ప్రస్తుతం మనకున్న ఆర్థిక స్థితిగతుల్లో, గ్రామీణ ప్రజానీకానికి హెచ్చు ఉద్యోగావకాశాలను కల్పించడం, మన ప్రధాన ధ్యేయంగానుండాలి. నిర్ణీతమూలధన పెట్టుబడికి పెక్కు సందర్భాల్లో



లఘు పరిశ్రమలు, మధ్యతరహా, భారీ పరిశ్రమలకన్నా హెచ్చు ఉద్యోగావకాశాలు కల్పించినా, కుటీర పరిశ్రమలకన్నా, తక్కువ ఉద్యోగావకాశాలను మాత్రమే అందిస్తాయి, ప్రతి సందర్భంలోనూ కూడా. కనుక, పెక్కు సందర్భాలలో భారీ పరిశ్రమలనుండి, లఘు పరిశ్రమలకు రక్షణ అవసరమయినట్లుగానే, కుటీర పరిశ్రమలక్కూడా పై రెంటినుండి రక్షణ అవసరం. అటువంటప్పుడు మాత్రమే, అర్ధశతాబ్దినాడు మహాత్మగాంధీ కలలు గన్నట్లుగా-"క్రూరంగా, ఆలోచనా రహితంగా వారినుండి, బస్తీవాసులు లాగివేసుకొన్నదాన్ని, తిరిగి గ్రామాలకు దత్తం చేయడం సాధ్యం కాగలదు."

ప్రముఖ స్వీడిష్ ఆర్థిక శాస్త్రవేత్త, మరియు సామాజిక శాస్త్రవేత్త యయిన శ్రీ గున్నార్ మిరాల్ కూడా. దక్షిణాసియా దేశాల పారిశ్రామిక విధానాలను గూర్చి చర్చిస్తూ, ఈ దేశాల్లో సాంప్రదాయ రంగం, ఆధునిక రంగం చేదోడు-వాదోడుగా నుండవలసిన ఆవశ్యకతను గూర్చి నొక్కి చెప్పారు.

గ్రామాల్లో కుటీర పరిశ్రమలను పరిరక్షించడం, పెంపొందించడంలో, అభివృద్ధి చెందని దక్షిణాసియా దేశాల్లో రెండు విరుద్ధ ఆర్థిక రంగాలుంటాయి. క్రమీణా పెంపొందుతూన్న చిన్న పరిశ్రమ భారీ, లఘుతరహా సంస్థలలోని పూర్తి ఆధునికతను సంతరించుకొన్నట్టివి. మరియూ సాంప్రదాయ పద్ధతులకు, మార్గాలకు అంతగా విరుద్ధంగాని, శ్రీఘ్రంగా పెంపొందుతూన్న కార్మిక శక్తికి పనిచూపుతూండే విస్తారమైన భారీ రంగం. కార్మిక శక్తని పొదుపు చేయడంవల్ల ఆధునిక రంగం కార్మిక శక్తని పొదుపుచేయడంవల్ల రానున్న దీర్ఘ కాలంలో ఎక్కువ ఉద్యోగాలు కల్పించలేదు. ఈ శతాబ్దాంతం వరకూ కార్మిక శక్తి శీఘ్రంగా పెరుగుతూనే యుంటుంది. యిదేదీ పరిణామ దశగాదు. కేవలం పెక్కు దశాబ్దాల వరకూ ఈ పద్ధతుండగలదని అంగీకరించాలి." (ఏషియన్ డ్రామా పేజీ 1329)

వస్తూత్పత్తి తర్వాత, వ్యవసాయేతర ఉపరంగాల్లో, నిర్మాణాలు, రవాణా హెచ్చు ఉద్యోగావకాశాలనివ్వగలవు. 1974లో రవాణా,

కమ్యూనికేషన్లు 23.9 లక్షల మంది కార్మికులకు ఉద్యోగావకాశాలనందజేశాయి. నిర్మాణ పనుల్లో 11.8 లక్షల మందికి పనిదొరికింది. ఈ వనర్ల నుండి యిప్పటికన్నా, మరింత హెచ్చుగా, ఉద్యోగావకాశాలను పెంపొందించు కొనవచ్చు. తిండి-బట్ట తర్వాత, మానవుని కనీసావసరం ఉండడానికొక కొంప, గూడు. కానీ మనం చూస్తూన్నట్లుగా, దేశంలోని మిలియన్ల మంది జనావళికి నెత్తిమీద కప్పేలేదు. అదే మాదిరిఆర్థిక ప్రగతికి రోడ్లు, రవాణా అనేవి ప్రాణావసరాలు. అయినప్పటికి లక్ష జనాభాకుయున్న రోడ్ల మైళ్ళు, ప్రపంచంలోని పెక్కు దేశాల్లోకన్నా, భారత దేశంలో అతి తక్కువ.

వర్ధమాన ప్రాంతాల్లో కొత్తరోడ్ల నిర్మాణంద్వారా ఆ ప్రాంతాల్లో అందుబాటులో నున్న వనర్లను లాభదాయకంగా వినియోగించు కొనడానికవకాశాలు తెరచుకొంటాయి. పైరులను పెంచే పద్ధతులపై వీని ప్రభావం వుంటుంది. ఉత్పత్తి కవసరమైన వస్తుజాలాన్నందించడం సుకరంగా గలదు. మిగుళ్ళను, నిల్వలను అమ్మ జూపడానికి విపణులు విస్తరిస్తాయి. వాటికి మంచి ధర వచ్చేట్లు చేస్తాయి. కార్మికశక్తి రాక-పోకలకు; కదలికకున్న కొత్తదార్లు ఏర్పడతాయి, స్థానికంగా లభించే ముడి సరుకులనుపయోగించుకొని; కొత్త పరిశ్రమల స్థాపనకు కవాటాలు తెరుచు కొంటాయి. ఈ రకంగా రోడ్లు లేకుంటే గిరాకీ ఉన్న తావులకు ఉత్పత్తుల రవాణా కవరోధం ఏర్పడుతుంది.

1961-81 రోడ్ల ప్రణాళిక ప్రకారం, ఏటా రూ. 19కోట్లు రోడ్ల నిర్మాణల పైన, రూ. 50 లక్షలు వాటి నిర్వహణపైనా పెట్టిస్తే ఈ క్రింది విధంగా సాంకేతిక సిబ్బందికి ఉద్యోగావకాశాలు కలుగుతాయి,

| సాంకేతిక సిబ్బంది | నిర్మాణం (ప్రణాళికా రచన | నిర్వహణ |
|---|---|---|
| పట్టభద్రులు | 360 | 18 |
| డిప్లొమా ఉన్నవారు | 1080 | 53 |
| తదితరసాంకేతికసిబ్బంది | 1.25 | 62 |



ఈ నిర్మాణంలో కూడా, రోడ్ల నిర్మాణానికయితే, హెచ్చు ఉద్యోగావకాశాలున్నాయి. కోటిరూపాయల మూలధన పెట్టుబడికి, రోడ్ల నిర్మాణంలో నయితే, 10,450 మందికి ఉపాధి లభిస్తుంది. అదే వ్యవసాయోత్పత్తుల్లోనయితే 5200 మందికి, అడవులు, భూసార పరిరక్షణ కయితే 8000 మందికి, గృహనిర్మాణంలో నయితే 5,000 మందికి, భారీ మధ్యతరహానీటి పాపుదల సౌకర్యాలకల్పన కయితే 7000 మందికి, భారీ,మధ్యతరహా పరిశ్రమల్లో నయితే 1700 మందికి ఉపాధి సౌకర్యాలు లభిస్తాయి. అయితే రోడ్ల విషయంలో నయితే, ఆ ఉద్యోగాలు కొనసాగే అవకాశం తక్కువ. అలాకొనసాగే ఉద్యోగాలు రోడ్లపై 1,000 వుంటే, వ్యవసాయోత్పత్తిలో 1250, గృహనిర్మాణంతో 3000, చిన్న తరహా నీటి పారుదల విషయంలో 3200, భారీ- మధ్యతరహా పరిశ్రమల్లో 1270, గ్రామీణ, లఘు పరిశ్రమల్లో 3000, రోడ్డు రవాణాలో 2500 వుంటాయి. [శ్రీ అశోక్ వి. బులేష్కర్, సంపాదకత్వాన వెలువడ్డ "సోషలిస్టు పరిణామంలో భారతీయ ఆర్థిక వ్యవస్థ"- ప్రచురణ: పాపులర్ ప్రకాషన్- 1972].

గృహ నిర్మాణం, కట్టడ నిర్మాణానికి సంబంధించి సంతవరకూ భారత ప్రభుత్వం ఇటీవలి వరకూ, ముందుగానే అమర్చిన, పెక్కు మూసయిళ్ళను నిర్మించే ప్రయత్నంలో నున్నది. ఢిల్లీలోని హిందూస్తాన్ హౌసింగ్ ఫ్యాక్టరీ వారి పంథాలో దీన్ని చేపడదామని చూశారు. ఒక్కొక్కటి రూ. పదివేల చొప్పున ముందుగానే అమర్చిన యిటువంటి 5 వేల మూస గృహాలను, బేసిక్ స్కూళ్ళ కొరకై నిర్మించ తలపెట్టింది, ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం 1973-74లో ఇటువంటి నిర్మాణాల వల్ల

తప్పనిసరిగా ఉద్యోగావకాశాలు తగ్గిపోయే విషయమలావుంచినా, సాంప్రదాయ గృహనిర్మాణాని కన్నా యివి అధిక వ్యయంతో కూడు కొన్నవనే స్పష్టమైన రుజూలమధ్య, ఈ పద్ధతినవలింబించారు. తమ సొంత చేతులతో సమర్ధవంతంగా వంతెనలు నిర్మించగల శ్రామిక శక్తి పని దొరక్క, సోమరి తనంతో, దాని తక్షణ పరిసరాల్లో అపారంగా నున్నా సరే, ఇటువంటి మూస వంతెనల నిర్మాణ పద్ధతి నవలంబించడం జరుగుతున్నది. యాంత్రిక పద్ధతుల్లో ఇటుకల తయారీనికూడా ప్రోత్స హించడం జరుగుతున్నది.

రోడ్లు, గృహాలతో పాటుగా, రైల్వేలైన్లు, నీటి పారుదల సౌక ర్యాలు, జల- విద్యుత్ రిజర్వాయర్లు, ఆనకట్టల వంటి వాటి నిర్మాణాన్ని ప్రోత్సాహపర్చవలసిన అవసరమున్నది. ఈ నిర్మాణాలన్నీ మానవ శ్రమ శక్తిద్వారాను, మిలియన్ల కొద్దీ ఉద్యోగావకాశ ప్రయోజనాలనిచ్చే, కార్మిక ప్రాతిపదిక పద్ధతుల్లోనూ జరగాలి. కనుక గృహనిర్మాణంలోగాని, కట్టడాలనిర్మాణంలోగాని, మరే యితర పబ్లిక్ వర్క్సు పనుల్లో గానీ యంత్రాలను వాడకూడదు.

మన కందుబాటులో నున్న అపారమానవశక్తి దృష్ట్యా, భారీ భూవిచ్ఛేదక యంత్రాలవసరం లేదు. అవి కేవలం నిరుద్యోగాన్ని సృష్టించడానికి మాత్రమే తోడ్పడగలవు. రోడ్ల వంతెనలు, గృహాలు, కట్టడాల వంటి వేమీ అంతర్జాతీయ విపణిలో పోటీ చేయవలసిన అవ సరం లేదు. కనుక వాటి నిర్మాణంలో యాంత్రీకరణ కావశ్యకత లేదు.

కొద్ది విభాగాలు మినహాయించి, కేంద్రంలోని వివిధ విభాగాలన్ని కంప్యూటర్లను, డేటా- ప్రోసెసింగ్ పని ముట్లను ఏర్పర్చుకొన్నాయి.



చేతితో చేయగల పనికి, ఏ రంగంలోనైనా, ఆధునికయంత్రం ఉత్పత్తి నధికం చేయలేదు. కాకుంటే శ్రామిక శక్తిని మిగిల్చడంద్వారా, నిరుద్యోగాన్ని సృష్టిస్తుంది. ఆ పని చేయడాని కవసరమైన చేతులు అత్య ల్పంగా నుంటేనే లేక ఆ పనికెంత మాత్రం చేతుల మీద చేయడం సాధ్యపడక పోతేనే ఆధునిక యాంత్రికరంగం రంగ ప్రవేశం చేయాలి.

భారతదేశం బ్రతికి-బట్టగట్టి, ఒకస్థాయికి చేరుకోవాలంటే, దాని ఆర్థిక వ్యవస్థను పట్టి పీడిస్తూన్న అపారమైన నిరుద్యోగం, పాక్షికో ద్యోగం సాధ్యమైనంత త్వరగా తుడిచి పెట్టుకు పోవాలి. అంటే జాతీయో త్పత్తినధికం చేసుకోవాలనే లక్ష్యానికి మారుగా, ఉద్యోగావకాశాల నభి వృద్ధి పర్చుకొనడమనే దాన్ని మన ఆర్థిక విధాన లక్ష్యంగా స్పష్టపరచు కోవాలి. ఉద్యోగావకాశాలనధికంగా సృష్టించుకొనడం జాతీయోత్పత్తి తప్పనిసరిగా పెరగడానికి కారణం కాగలదు. కానీ తక్కువ ఉద్యోగావ కాశాలలోనున్న జాతీయోత్పత్తి పెరుగుదల రేట్లు, హెచ్చు ఉద్యోగాలతో నున్న తక్కువ జాతీయోత్పత్తి పెరుగుదల రేటుల మధ్య ఎంచుకొన వలసివస్తే, తట- పటాయింపు లేకుండా మనం రెండవ పంథానే ఎంచు కొంటాం.

ఈనాడు మనకున్న పారిశ్రామిక ఆర్థిక విధానం మిశ్రమమైనది. దీనిలో రెండు రంగాలు- ప్రభుత్వ,ప్రభుత్వేతర రంగాలు. ప్రభుత్వేతర రంగాలు పెట్టుబడిదారీ వ్యవస్థకు ప్రతీకగానిలుస్తుంది. పెరుగుతూన్న పన్నులు, ప్రత్యక్షంగా ప్రభుత్వ బొక్కసంలోనికెళ్ళి, జనావళి శ్రేయ స్సుకు, అదీ కలవారి కన్నాలేని వారిశ్రేయస్సు కవసరమయ్యే పథకాలపై వెచ్చించడానికీరంగం అవకాశాన్నిస్తుంది. అయినప్పటికీ, తలసరి ఆదా యాలు తక్కువగా నుండి, సగటు జాతీయాదాయం అసమానంగా పంపిణీ

కావడాన, పన్నులొచ్చేమూలం చాలా సంకుచితమైపోయింది. పెరుగుతున్న పన్నుల విధానం, వ్యాపారాన్ని, పెట్టుబడిని నిరుత్సాహపరచి, తద్వారా ఆర్థిక విస్తరణ కంతరాయం కల్పిస్తుంది గనుక, పరోక్ష పన్నులు తప్పని సరవుతాయి. వాటిభారం హెచ్చుగా కలవారికన్నా, లేనివారిపై పడుతుంది. భారతదేశంలో మాదిరిగా, విస్తారంగా ఈ పరోక్ష పన్నుల విధానాన్నమలు జరిపితే, ఆర్థికరంగమంతటా ఉత్పత్తి వ్యయాన్ని పెంచుతాయి.

మార్క్సిజపు సోషలిజానికీ, లేక కమ్యూనిజానికీ ప్రతీకగా నిలచే ప్రభుత్వ రంగానికి సంబంధించినంతవరకూ, వాటి కార్య కలాపాలు, నిరాశాజనకపు అంత్య దశలో నున్నాయి. ముఖ్యంగా మన దేశంలో ఈ రంగం నుండి పన్నులు రాబట్టే అవకాశం అత్యల్పం. దానిలో పేద వారికీ, నిరుద్యోగులకీ, పాక్షికోద్యోగులకీ, వారి అవసరాలను తీర్చే పథకాలకూ పెట్టుబడులకూ ప్రత్యక్షంగా గానీ లేక పరోక్షంగా గానీ ఈ రంగం సమకూర్చే మిగుళ్ళు అత్యల్పం. పూజ్యం కూడా. విపరీతమైన అసమానతలను తొలగించుకొనేదానికి, వ్యక్తిగత స్వాతంత్ర్యం, వ్యక్తిగత ప్రోత్సాహాల రూపంలో హెచ్చు మూల్యాన్ని చెల్లించాయి, కమ్యూనిస్టు దేశాలు. కనుక యిది భారతదేశాని కాదర్శప్రాయం కాజాలదు.

కానీ దీనికొక పరిష్కార మార్గమున్నది. గాంధీజీ ప్రవచించి నట్లుగా, చిన్న, చిన్న కార్మిక ప్రాతిపదిక పద్ధతులు, లఘు తరహా వికేంద్రీకృత ఉత్పత్తి దీనికి ప్రథమ, ప్రధాన ప్రాతిపదికగా నుండాలి.



ఈ పద్ధతిలో, జాతీయాదాయం ప్రాథమికంగా పంపిణీలో, కార్మికులకు మేలు చేయగలుగుతుంది గనుక, గుత్తాధిపత్యాల కవకాశం తగ్గిపోతుంది. తద్వారా ప్రభుత్వ యంత్రాంగం, సంపదను, ఉత్పత్తినీ పునఃపంపిణీ చేయవలసిన అవసరం ఉండదు. ఏమంటే ఉత్పత్తి విధానాల్లో వివిధ వర్గాలు పాల్గొనడం, వారి మధ్య ఆదాయాల వాటాలు అనేది, మనం ఎంచుకొనే పద్ధతులు, మార్గాలు నిర్వచిస్తాయి, గనుక. కార్మిక ప్రాతిపదిక పరిశ్రమల్లో కార్మికులకు హెచ్చు వాటా లభిస్తుంది. అదే మూలధన ప్రాతిపదిక పరిశ్రమల్లో పెద్దవాటా, పెట్టుబడిదారు చేతికి పోతుంది. తేలికైన కార్మిక ప్రాతిపదిక పద్ధతులందజేసే స్వయం ఉపాధి, జీత–భత్యాలతో కిరాయి ఉద్యోగాలందించే దానికన్నా ఏనాడైనా అభిలషనీయమైనదని, బహుశః ప్రతి ఒక్కరూ ఒప్పుకొంటారు. ముందు సంపదను సృష్టించి, దాన్ని కొద్దిమంది వ్యక్తులు లేక ప్రభుత్వం చేతుల్లో కేంద్రీకృతం గావించి, మిగులు దేలిన లాభాన్ని ఆ తర్వాత బ్యూరోక్రసీ ద్వారా నిర్భాగ్యులకు బదలాయించడం, లేక విభిన్న మార్గాల ద్వారా పంపిణీ చేసే పద్ధతికన్నా, యితరులెవ్వరిపైనా తమ భృతికై ఆధారపడకుండా, తమ సొంత ఉత్పత్తి వనరులను వినియోగించుకొని హెచ్చు శాతం ప్రజ తమ తిండిని తాము స్వతంత్రించి ఆర్జించే పద్ధతి ఖాయంగా అత్యుత్తమమైనది.

సమాజం పక్షాన పారిశ్రామికవేత్తలు ధర్మకర్తలుగా వర్తించే పద్ధతి కొరకై, గాంధీజీ తన ఉత్తరార్ధ జీవిత కాలంలో అత్యంత శ్రమించారు, పరితపించారు. భారీ పరిశ్రమలను బ్రతికిస్తూనే వాటి దౌష్ట్యాలను తొలగించడానికే, గాంధీజీ దీన్ని ప్రచారం చేసింది.

గాంధీజీ దీన్ని గూర్చి పెక్కు పర్యాయాలు మాట్లాడారు. పదే, పదే తన వ్రాతలలో వ్రాశుచ్చారు. బహుశః దీన్ని గూర్చి ఆయన క్లుప్తంగా స్పష్టపర్చింది డిసెంబరు–19–1945 నాటి "హరిజన" పత్రికలోనేమో! దానిలో వ్రాస్తూ, పారిశ్రామిక వేత్తలు తమకున్న దానికి, వారే రక్షకులుగా నుంటూ, సంపదను పెంపొందించడానికి వారికున్న ప్రతిభను, వారి సొంతానికి గాక, జాతి శ్రేయస్సుకొరకు, దోపిడీకతీతంగా నుపయోగించాలన్నారు, గాంధీజీ, సమాజానికి వారు చేసిన సేవ, దాని విలువ ఆధారంగా, వారికి కొంత కమీషన్‌ను, ప్రభుత్వం క్రమబద్ధం చేస్తుందన్నారు. వారి బిడ్డలు తగినట్లుగా తమ ప్రావీణ్యతను నిరూపించుకొంటేనే, దానిపై పెత్తనం మిగుల్తుందీ, పద్ధతిలో.

కార్మికుని, వినిమయదారుని, ముడి వస్తువుల సరఫరాదారుని వంటి వారందరి ఆఖరుకు తన చుట్టూ వున్న సమాజంలో నివసిస్తూన్న ప్రజానీకపు శ్రేయస్సు, వాటాదార్ల అభిరుచినీ, వీటన్నింటినీ పరిగణనలోనికి తీసుకొని క్రమబద్ధం గావించే పరిశ్రమల యాజమాన్య పద్ధతి, మనలక్ష్యం. కానీ యజమానుల లేక పారిశ్రామికవేత్తల ప్రావీణ్యతను, ఉత్పత్తిని పెంపొందించే ఉత్సాహాన్ని క్రుంగదీయకుండా వుంటేనే యిది సాధ్యపడుతుంది.

గాంధీజీ భయపడినట్లుగా, ప్రభుత్వ యాజమాన్యాన్ని తొలగించాలి. గాంధీజీ జీవించి వున్నప్పటికంటే, ఏ మంచి కారణం లేకుండానే, మరింత భయంకర రూపం దాల్చినట్లుగా, మనలో హెచ్చుమంది ఈ నాడు విశ్వసిస్తున్నా.



కానీ ఈ విషయంలో, ప్రస్తుత వాస్తవ జగత్తులో, కేవలం వారి ధార్మికత్వానికి, వారి జాతీయ బాధ్యతా జ్ఞానానికి విజ్ఞప్తులు చేసి, యజమానులు తమ పరిశ్రమలపై అధికారాన్ని, పెత్తనాన్ని వదులుకొనేటట్లు బ్రతిమలాడడం సాధ్యమయ్యే పని కాదు. ప్రపంచోపదేశకుడైన మహాత్ముడు నిర్దేశించిన లక్ష్య శిఖరాలు–ఈ నాటికూడా అంతగా ఆచరణ సాధ్యాలు కాకపోయినా, ధర్మ కర్తృత్వాన్ని కొన్ని ఎంపిక చేసిన రంగాల్లో అమలు చేయాలని వాంఛిస్తూన్నది, జనతాపార్టీ.

# సంగ్రహ వివరణ

భారత ఆర్థిక ప్రగతి, మన సొంత వనర్లపై మన సొంత మార్గాల, మనకున్న స్థితిగతుల కనుగుణ్యమైన తక్కువ పెట్టుబడి, హెచ్చు కార్మిక శక్తిపై ఆధారపడాలని, గాంధీజీ కలలగన్నారు. మన దేశంలో అందుబాటులోనున్న వనర్లకు లోబడి, మనం ఎంచుకొన వలసిన ప్రగతి వ్యూహం, నిర్ధారణకావాలి, పూర్తిగా స్వయం పోషకత్వమనేదానికగ్ర ప్రాధాన్యమివ్వాలి.

దురదృష్టవశాత్తూ, మన స్వాతంత్ర్యానంతర నాయకత్వానికి, యితర ఆలోచనలు, దృక్పథాలు వున్నాయి. దేశ ఆర్థిక పథకాలు, హెచ్చుగా విదేశీ సాంకేతికతను శీఘ్రతరం చేసేందుకే, పనికొచ్చాయి. దేశీయ ఆర్థిక, సాంఘిక పరిస్థితులకు అటువంటి విదేశీ సాంకేతిక విజ్ఞానానికి పొసగదనేదికూడా వారికి స్ఫురించలేదు. కలప, వాసాల స్థానంలో అప్పట్లో కొరత వస్తువైన ఉక్కు చోటుచేసుకొంది, సున్నానికి బదులు అసలే కొరతగానున్న, సిమ్మెంటు వాడకంలోనికొచ్చింది. విద్యుదుత్పత్తికి బొగ్గుకు బదులుగా అరుదుగా గాని లభ్యంగాని పెట్రోలు, పెట్రోలునుండి వచ్చిన పదార్థాల వినియోగం హెచ్చింది. సేంద్రియపు ఎరువులకు మారుగా, రసాయన ఎరువులను ఎంచుకొనడమైనది. ఈ రసాయన ఎరువుల తయారీక్కూడా, బొగ్గుబదులు, నాఫ్తానుపయోగించడం, ఎక్కువైనది.

ఆ విధంగా కావాలని, క్రమేణా, స్పష్టంగా గాంధేయ బోధనలనుండి వైదొలగిపోవడం జరిగింది. స్వయం పోషకత్వపు ప్రాధాన్యతను పూర్తిగా విస్మరించాం. అందుబాటులోనున్న వనర్ల విషయంలో అపారమైన విభిన్నతున్న, విదేశీ, సాంకేతికతను, మన ఆర్థిక విధానానికతుకుబెట్టుకున్నాం.



అధిక జాతీయాదాయానికి, హెచ్చు వస్తుసముదాయం సమృద్ధిగా అందడానికి, సేవాసౌకర్యాలధికాధికంగా అందడానికి, వ్యక్తులందించగల శక్తి-యుక్తులను పూర్తిగా కించపరచడం జరిగింది. దానిస్థానంలో విస్తారమైన, ముడివడని సాంఘిక – ఆర్థిక సమస్యలకు ప్రభుత్వం, దాని రాజ్యశక్తి పరిష్కారమార్గాల నన్వేషించడానికి గోరంతలు–కొండంతలు చేసింది. ఆరకంగా ప్రాధాన్యత మొత్తం ప్రభుత్వప్రోత్సాహానికి, భారీ పరిశ్రమలకు–సంస్థలకుమళ్లింది. దాదాపివన్నీ విదేశీ సాంకేతిక పరిజ్ఞానానికి, దానితో పాటు అవి ప్రాథమికమైన వైనా లేక మధ్య దశం నాటి వైనా విదేశీ మెలికవనర్లతో, యిమిడి వుంటాయి. యివన్నీ పరాయి దేశాల్లో ఉద్యోగావకాశాలు సృష్టించి, మనదేశ ప్రజలను నిర్బంధ సోమరితనంలో మిగల్చడం జరిగింది.

మన ఆర్థిక ప్రగతి వ్యూహపు, ఈ విషాదాలోచనా విధానం, అభిలషణీయంగాకున్నా దేశంలో ఒక బలీయమైన గుత్తవర్గాన్ని రూపొందించింది. వారికి విదేశీ సాంకేతిక పరిజ్ఞానంతోసహా అన్నిరకాలైన విదేశీ దిగుమతులపైనా విచక్షణా రహితమైన వ్యామోహం. తద్వారా దేశాభివృద్ధి శీఘ్రతరంగాగలదనే ఓపవిత్రమైన వాదాన్ని తీసుకొనిరావడం మొదలు పెట్టారు.

ఆ విధంగా క్రిందఆధారం, బలంలేని ఓ గడ్డిబొమ్మను నిర్మించాం. మన ప్రజానీకంలో మిలియన్ల మంది జనం ఈ విస్తరణ క్రమంలో లాభం పొందేవారూకాదు, దానిలో పాత్ర-ప్రమేయం కలవారూ కాదు. వాస్తవానికి వనరుల దుర్వ్యయం వరుసగా, నిరంతరం కొనసాగుతూనే వున్నది. అవసరాలు, అభిరుచులు, ప్రోత్సాహాలు, అన్ని దశల్లోనూ, నిలిచిపోయాయి. ప్రతిచోటా సంక్షోభం, ఈ పద్ధతిలో యిమిడివున్న లక్షణంగా నున్నది.

సంక్లిష్ట మవుతూన్న మన ఆర్థిక సంక్షోభానికి, దాని విభిన్న తీవ్రపరిణామాలకూ, మనం గాంధీజీ చూపిన పంథాను వీడడమే కారణం ఆయన పంథావిస్పష్టమైనది, సులభతరమైనది. అది సంపదను సృష్టించ గలగడానికి కారణం కేవలం జనావళిని కదిలించడమే. వారిని గ్రామీణ అడవులను పెంపొందించనివ్వండి. సేంద్రియపు ఎరువులను తయారు చెయ్యనివ్వండి. కాలవలు త్రవ్వనివ్వండి. అధిక సంఖ్యలో చిన్న, చిన్న పథకాల ద్వారా విద్యుత్తునుత్పత్తి చెయ్యనివ్వండి. ప్రజల ఉత్సాహాన్ని, శక్తిని సాధ్యమైనంత విస్తృతంగా, విభిన్న మార్గాల్లో విస్తరించనివ్వండి. అవసరమైతే, భారీ మూలధన ప్రాతిపదిక పరిశ్రమలనుకూడా నెలకొల్పుకోవచ్చు. కానీ అవి స్థానిక వనరులతోనే సృష్టింపబడి, వాటి నాధారం చేసుకొనే మనగలగాలి.

భారతదేశం, గాంధీజీ బోధనల నిలా గాలికి వదిలివేసి, ఈ దుష్పరిణామాల్లో చిక్కుకొనగా, యితరదేశాలు గాంధీజీ మార్గాన్నినుసరించి లాభం పొందాయి. ముఖ్యంగా చైనా, వియత్నాం, టాంజానియా వంటి దేశాలు ఈ బోధనలవల్ల లాభించడమేగాక, వ్యవసాయ దేశాల, ప్రాథమిక దశలోని అభివృద్ధికి గాంధేయ మార్గంలోని పథకాలు, మౌలికావసరమని మిగతా లోకానికంతటికీ, చూపగలిగాయి.

తొలిదశలో, సోవియట్ రష్యాపై ఆధారపడ్డా, వారిప్రభావం పరిధినుండి శీఘ్రమే బయటపడి, ఆర్థికంగా, చైనా స్వతంత్రమైంది. చైనా తన రాజీ లేని మొండి వైఖరిలోనున్నా, శ్రీ మావో మరణం నాటికి ఏ పరదేశానికీ బాకీపడలేదు. నిరుద్యోగ సమస్యను పూర్తిగా పరిష్కరించుకొనగలిగింది. ఆచరణలో వియత్నాం సాధించిన విజయాలు కూడా, అంతటి గణనీయమైనవే. ప్రెసిడెంట్ నైరేరే నాయకత్వానున్న టాంజానియా, గాంధీజీ చూపిన ప్రధాన పంథాల్లో ప్రణాళికలను విజయ



వంతంగా అమలు పర్చడంలో, ఓ అధికారయుతమైన ఉదాహరణగా నిల్చింది.

మూలధనపెట్టుబడి ప్రాతిపదికత ప్రస్తుతంమాదిరే ఆర్థికాభివృద్ధికై ఆధారపడ్డంత కాలం, ఆధునిక పరిశ్రమలను హెచ్చు వ్యయంతో నిర్మించినంతకాలం, అవి బస్తీల్లోనుండే పై తరగతి వారి అవసరాలను ఈడేర్చడం వరకే పరిమితమైనంతకాలం, వాటి ఉత్పత్తులను నామమాత్రపు ధరల కెగుమతి చేస్తూన్నంతకాలం, నిరుద్యోగం నిరంతరం పెంపొందడం, కొద్దిమంది చేతుల్లో సంపద కేంద్రీకృతంకావడం మాత్రమే గాక ధనికదేశాల విషకౌగిలిలో లోతుగా కూరుకుపోయే ప్రమాదమున్నది దీనినుండి మనం బయటపడాలంటే, ఆర్థిక-సాంకేతిక రంగాల్లో మనం స్వయం సమృద్ధం కావాలంటే, ప్రస్తుతం అమలులోనున్న పారిశ్రామిక విధానానికి వీడ్కోలిచ్చి మనం గాంధేయ మార్గానికి మళ్ళడం వినామరో మార్గాంతరం లేదు. మారిన సమాజాన్ని, మారుతున్న పరిస్థితులను, గుణ్యంగా, ఆ సిద్ధాంతాలను, అవసరమైతే మలచుకొనవచ్చు. ముందు పేజీల్లో మనం యిదివరకే చెప్పుకొన్నట్లుగా. ఈ పంథా, చెప్పులు, బట్టలు, సబ్బు, వంటి వినిమయవస్తూత్పత్తి, యంత్రాలపై జరగడాన్ని నిషేధిస్తుంది. తద్వారా వీటి ఉత్పత్తుల్లో వచ్చిన అంతరాన్ని కుటీర పరిశ్రమలచే పూరింపజేస్తుంది. సాధ్యమైనంతత్వరగా రసాయన ఎరువుల స్థానంలో సేంద్రియపు ఎరువులు రావాలి. విద్యుచ్ఛక్తితో నడిచే రవాణాను కనిష్టస్థాయికి తెచ్చేవిధంగా పట్టణ ప్రణాళికలను రూపొందించాలి. ధనిక, పేద తారతమ్యం లేకుండా, అందరూ తక్కువ వ్యయంతో కూడుకున్న గృహాలను ఎత్తు తక్కువతో - హెచ్చు సాంద్రతతో, బొంగులు, మట్టి, కలప, ఇటుక పెంకు వంటి స్థానికంగా, చౌకగా

లభించే గృహనిర్మాణ పరికరాలతోనే నిర్మించాలని శాసనాలను రూపొందించాలి.

వాస్తవానికి, పూర్తిగా ఉద్యోగాలు కల్పించబడేంత వరకూ ప్రభుత్వ కార్యాలయాలు, గృహాలు, రోడ్లు, వంతెనలు, రైలుమార్గాలు ఆనకట్టలు వంటివాటినిర్మాణంలో మూసయంత్రతయారీకర్మాగారాలు త్రవ్వేవి, దక యంత్రాలు వంటి యాంత్రీకరణ పద్ధతులను వినియోగించకూడదు. కాంగ్రెస్ ప్రభుత్వం దేశమంతటా స్థాపించిన ఎలక్ట్రానిక్ కంప్యూటర్లు, ఆటోమాటిక్ టెలిఫోన్లు, రొట్టెల కర్మాగారాల వంటివన్నీ మూసివేయాలి వీటిస్థానంలో ఉద్యోగావకాశ ప్రాతిపదిక పద్ధతులను ప్రవేశపెట్టాలి. వ్యవసాయ రంగంలో జపాన్‌లో మాదిరిగా మానవ శ్రమకు సహాయ కారులుగానుండే చిన్న, చిన్న యంత్రాలనే వాడాలిగాని మానవశ్రమను తొలగించివేసే యంత్రాలను ప్రవేశపెట్టకూడదు.

నిరుద్యోగం పెచ్చుమీరిన భారతదేశంవంటి దేశాల్లో కార్మికుని సగటు ఉత్పత్తిలేక ఉత్పాదికతతోపాటు ఉద్యోగావకాశాలను అధికంచేసే మార్గాలభిషణీయం గాని, స్థిరమైన ఉద్యోగావకాశాలతో ఉత్పత్తిని పెంచడం, సమర్థనీయంగాదు. అందువలన ఉద్యోగావకాశాలు లేనిజన సామాన్యం మొత్తానికి ఉపాధి ఉద్యోగాలు లభ్యమయ్యేంతవరకూ ఆర్థిక వ్యవస్థలో యాంత్రీకరణను ప్రోత్సహించకూడదు. ఈ మధ్యకాలం ఒకే మొత్తపునికర జాతీయోత్పత్తిని సాధించడానికి లేక ఒకే ఫలితాన్ని పొందడానికి, ఎక్కువమంది కార్మికులకు ఉపాధి కల్పించే పద్ధతి, తక్కువమంది కార్మికులకు పనిచూపే పద్ధతులలో కొన్ని కొన్ని తక్షణ జాతీయ ప్రయోజనాలు వత్తిడిచేసే అరుదైన పరిస్థితుల్లో మినహాయించి మొదటిదానినే ఎంచుకోవాలి.

ఇట్లు

చరణ్‌సింగ్

---

## చివరి మాట

---

జనతాపార్టీ ఆర్థిక విధానంలో నుండవలసిన అంశాలను, వాటివిశాల పరిధులను సూచిస్తూ నా అభిప్రాయాలతో ఒక వివరమైన పత్రాన్ని పార్టీకి సమర్పించాను. అయితే ఈ విధానంలోని ప్రధానాంశాలు నా సొంతమేమీ కాదు. మహాత్మాగాంధీ పునరుద్ఘాటించి, చాలా లోతైన పరిశీలనతో ఆయన చేసిన రచనలు ఆధారంగా, అసంపూర్ణంగానైనాసరే ఆయన భావాలను వివరించడానికే ఆయన శిష్యునిగా నిజాయితీగా, నమ్రతతో ప్రయత్నించాను. స్వతంత్ర భారతావని ఆర్థిక విధానానికి సంబంధించిన ప్రధానాంశాల్లో కొన్నిటిపై గాంధీజీ రచనలు అనేక అంశాలలో చాలా సమగ్రంగానూ, వివరణాత్మకంగానూ వున్నాయి. మహత్తరమైన, ఆయన మార్గదర్శక సూత్రాలను గాలికొదిలి, ఆ మహాత్ముని ఆత్మకు దైవత్వాన్ని ఆపాదించి ఆ విధంగా ఆత్మవంచనకు, పరవంచనకు పాల్పడడమే – ఒక జాతిగా మనం చేసుకొన్న దురదృష్టం, పేరుకు మాత్రమే, ఆ మహాత్ముని ఆరాధించి సంతృప్తిచెందాం.

స్వాతంత్ర్యానంతరం మన ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణ రంగంలో గాంధేయ దృక్పథాన్ని తిరస్కరించినంత పూర్తిగా, మరేయితర రంగాన్ని తిరస్కరించలేదు. 1955 ప్రాంతాల నాటికే గోచరించి, క్రమంగా తీవ్రరూపం దాలుస్తూన్న ఆర్థిక సంక్షోభంకూడా మన తప్పిదాలను గుర్తెరగడానికి, కళ్ళు తెరిపించలేకపోయింది. హెచ్చరికలన్నీ పూర్తిగా నిర్లక్ష్యం చేయబడ్డాయి. గాంధేయ దృక్పథాన్ని పూర్తిగా తిరస్కరించడంతోపాటు, భారత ఆర్థికాభివృద్ధి ఎంతమాత్రం పొత్తు

కుదరని నమూనాలోనూ, పంథాలోనూ అవిచ్ఛిన్నంగా కొనసాగాంమనం. ఇది మన దుస్థితిని మరింతగా క్లిష్టతరం చేయడానికి మాత్రమే త్రోవతీసింది.

ఈ సర్వవ్యాపిత ఆర్థిక సంక్షోభం తార్కికంగా అతి తీవ్ర రాజకీయ సంక్షోభ రూపంలో బ్రద్దలై అత్యవసర పరిస్థితనే 19 మాసాల అంధకార యుగానికి, భయానక పీడకలల అనుభవాలకు దారితీసింది.

ఈ రాజకీయ సంక్షోభాన్ని పరిష్కరించడానికై ప్రజల సమైక్య సంకల్పం, దృఢనిర్ణయం ఫలితంగా జనతాపార్టీ రూపుదాల్చింది. 1977 మార్చి, జూన్ నెలల్లో జరిగిన చారిత్రాత్మక ఎన్నికలు రాజకీయ సంక్షోభాన్ని పరిష్కరించే సాధనంగా జనతాపార్టీని ప్రజలెన్నుకొన్న విధానాన్ని సూచిస్తున్నాయి. అయితే ప్రస్తుత రాజకీయ సంక్షోభమనేది, ప్రధానంగా మన సమాజంలో గత రెండు దశాబ్దాలు, అంతకు పైబడ్డ కాలంలో అత్యంతలోతుగా వేళ్ళు తన్నుకొనియున్న ఆర్థిక సంక్షోభం యొక్క పర్యవసానమేనని, వర్తమాన భారతదేశ స్థితి - గతులను అధ్యయనం చేసే ప్రతీ ఒక్కరికీ తెలిసిన విషయమే. రాజకీయ సంక్షోభానికి పరిష్కారంగా ప్రజలు కాంగ్రెసు పార్టీని, దాని నాయకత్వాన్ని దాదాపు పూర్తిగా తిరస్కరించినట్లుగానే, ఆ వరవడిలోనే ఆర్థిక సమస్యల పరిష్కారానికికూడా కాంగ్రెసు పాలన కాలంలో అనుసరింపబడిన ఆర్థిక విధానాలు సమూలంగా మార్పు చేయబడతాయని ప్రజలాశించడంలో అసహజమేమాత్రం లేదు. మన రాజకీయ పునరుజ్జీవనాన్ని ఉత్తేజితం చేసేశక్తిగా గాంధీజీని గుర్తించి, ఆయన విధానాలను అనుసరించగలమని పార్టీ అధినేతలు పునరుద్ఘాటించిన ఫలితంగానే, జనతాపార్టీ అధికారంలోకి పంపబడింది. మన ఆర్థిక సమస్యలను పరిష్కరించుకొనడంలో కూడా ఆయన చూపినమార్గం వినా వేరు శరణ్యం లేదని, నా అభిప్రాయం.



మన ఆర్థిక విధానాన్ని రూపొందించుకోవడంలో గాంధేయ దృక్పథం, అత్యంత విప్లవాత్మకమైనది. ఏమంటే ఈదృక్పథం, తన ప్రతి చర్యలోనూ, పూసల్లో దారంలాగా, ప్రజాస్వామ్య పద్ధతిలో తమ సొంత ప్రయత్నాలద్వారా ప్రజలు తమను తాము, తమ సామర్థ్యాన్ని పెంపొందించేందుకే ప్రయత్నిస్తుంది. అంతిమంగా గాంధీజీ ఆలోచించినది, ధనం గురించిగానీ, యంత్రాల గురించిగానీకాక, ఆయన ఆరాటపడింది మానవుని గురించే. వ్యవసాయరంగానికిచ్చిన ప్రాధాన్యత, చేతివృత్తులకు, కుటీరపరిశ్రమలకు యిచ్చిన ప్రాముఖ్యత, వికేంద్రీకరణ, స్వయంపోషకత్వాలను గురించి ఆయన నొక్కి చెప్పిన తీరు, అన్నింటినీ మించి, మన పరిస్థితుల్లో ఆర్థికవ్యవస్థను అదుపు చేయడంలోనూ, ఆజ్ఞాపించడంలోనూ ప్రభుత్వ సంస్థలకు ఆయన నిర్దేశించిన అతితక్కువ పాత్ర-యివన్నీ ప్రజలయొక్క, ప్రజలచేత, ప్రజలకొరకు ఉద్దేశింపబడ్డ ప్రజాస్వామ్య ప్రాథమిక సూత్రాన్ని వాస్తవరూపంలోనికి తేవాలనే ధ్యేయంతోనే ప్రతిపాదించబడ్డాయి.

మహాత్మునిచే, తన రాజకీయ వారసునిగా నిర్ణయించబడిన జవహర్లాల్ నెహ్రూ ఇటీవలి భారతదేశ చరిత్రలో ఒక దశాబ్దంన్నర కాలానికి పైగా, ఆర్థిక విధానాలను రూపొందించి అమలు చేయడంలో ప్రధానపాత్ర వహించాడనేది, నిర్వివాదాంశం. ఆయన వారసులు, ప్రత్యేకించి, ఆయన కుమార్తె శ్రీమతి ఇందిరాగాంధీ, ప్రధానంగా శ్రీ నెహ్రూ అసంపూర్తిగా వదిలివేసిన విధానాన్ని కొనసాగించారు. తన తండ్రి రూపొందించిన మౌలిక విలువల్లోనూ, వ్యవస్థలోనూ కొన్ని తీవ్ర తప్పిదాలను ప్రవేశపెట్టడానికి, ఆయనకుమార్తె బాధ్యురాలైనప్పటికీ, శ్రీ నెహ్రూ రూపొందించిన విశాలమైన, విస్తార ఆర్థిక విధాన చట్రాన్నే ఆమె కొనసాగించి బలీయం చేసింది.

ఈ మేరకు, భారత ఆర్థికవ్యవస్థకు సంబంధించిన గాంధీజీ భావాలను తిరస్కరించిన మేరకు శ్రీ నెహ్రూ మార్గదర్శకత్వంలో

రూపుదిద్దుకొన్న ఆర్థికాభివృద్ధి నమూనాను, "గాంధీజీ దృక్పథాన్ని" సమర్థించేవారెవరైనా విమర్శనాత్మకంగా పరిశీలించకతప్పదు. అందువల్ల, శ్రీ నెహ్రూ దృక్పథంపై అనివార్యమైన విమర్శను సరైన దృష్టితో అర్థం చేసుకోవాలని వేడుకొంటున్నాను. ఇలాంటి విమర్శలను, మనదేశ స్వాతంత్ర్యపు ప్రారంభ సంవత్సరాల్లో శ్రీనెహ్రూ చేసిన గణనీయమైన సేవలను కొట్టిపారేసే ప్రయత్నంగా ఎంత మాత్రమూ అర్థం చేసుకోరాదని, పాఠకులకు విన్నవించుకొంటున్నాను.

తరచు, అతినిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తుంది చరిత్ర. మానసిక భావోద్వేగాలు, చరిత్ర తీర్పును, చరిత్ర గతిని ఎన్నడూ ప్రభావం చేయజాలవు. తాను నేర్చుకొన్న పాఠాలను భావితరాల వారికందించడం, చరిత్ర మౌలిక కర్తవ్యాల్లో ఒకటి చరిత్రనుండి సరైన గుణపాఠాలు నేర్చుకొనడంలో మానసిక భావోద్వేగాలు మనకళ్లను కప్పివుంచినట్లయితే మనం ఆత్మవంచన చేసుకోవడమేగాక, మనం యెంతో ప్రియంగా, అజేయంగా చూసుకొనే మన పూర్వీకుల్ని, వారి స్మృతిని, వారి సేవలను అగౌరవ పరిచినట్లేఅవుతుంది.

భారతదేశ ఆర్థిక సమస్యల పరిష్కారానికి. గాంధేయ ప్రత్యామ్నాయాన్ని సూచిస్తున్నానంటే: వాగ్వివాదాల దృష్టితో నేనీ ప్రయత్నం చేయడంలేదు. భారతదేశంలో యింతవరకూ సాధించబడినదాన్ని త్రోసివేయాలనే ఆకాంక్ష నాలో ఏ మాత్రమూ లేదు. నేను సూచించిన విధానం అసంపూర్తిగానే వున్నప్పటికీ, దేశ వ్యాప్తంగా చర్చకిది నాంది పలికితే, నేనెంతో సంతోషిస్తాను. ఈ చర్చల ఫలితంగా, జనాభారీత్యా ప్రపంచంలోకెల్లా రెండవ పెద్ద దేశంగా విలసిల్లుతున్న భారతదేశం. తన కత్యంత ప్రధానమైన సామాజిక ఆర్థిక సమస్యలను పరిష్కరించే పవిత్ర కర్తవ్యాన్ని నెరవేర్చుకోవడంలో సువిశాల ప్రజానీకానికి ఆమోద యోగ్యమైన మార్గం ఆవిర్భవించగలదని నేను ప్రగాఢంగా విశ్వసిస్తున్నాను.

# చౌదరీ సాబ్‌తో భేటీ

"నేను శ్రీ చరణసింగ్‌ను చూడాలి. ఆయన ఏ గదిలో నున్నారు?" అని ఓ 70 ఏళ్ళ పైబడ్డ పెద్దాయన్ను అడిగినప్పుడాయన కళ్లు మూసుకొని, తలకాయ వూపుతూ, ముక్కును నలుపుకొంటూ కూర్చున్నాడు. ఉండీ లేనట్లుగా నున్న చిన్న-చిన్న వెంట్రుకలు, శుద్ధ ఖద్దరు పంచె, చొక్కా. ఇలా అడిగినప్పుడక్కడే వున్న ఓ ఆరున్నరడుగుల భారీ కాయుడైన అంగరక్షకుడు ఏదో జరక్కూడనిది జరిగినట్లుగా నన్ను పట్టుకుని అవతలకి లాగేసే దానికి సిద్ధమయినాడు. ఆయన్నే శ్రీ చరణ సింగ్ ఎక్కడని ప్రశ్నించిన నన్ను, బహుశః ఓ పిచ్చివాడి క్రింద జమ కట్టి వుంటాడు, ఆ అంగరక్షకుడు. కానీ అప్పటివరకూ శ్రీ చరణసింగ్‌ను చూడకపోవడాన, ఫొటోలో కూడా టోపీతో నుండడాన, మామూలుగా కూర్చున్నప్పుడు గుర్తు పట్టలేక ఆయన్నే అడిగాను.

ఇంతలో శ్రీ చరణ్‌సింగ్ కళ్ళు తెరచి "నేనే చరణ్‌సింగ్‌ను. ఏం కావాలి?" అని అడిగారు. అది ఆగస్టు 18, గత సంవత్సరం. మధ్యాహ్నం 2-00 గంటల ప్రాంతం.

నేను హైకోర్టు ఆదేశం మేరకు జైలునుండి విడుదలయిన తర్వాత, అప్పటికింకానిర్బంధంలోనేవున్న శ్రీలచ్చన్న కబురుచేసి, ఉత్తరాదిలోని వార్తలేమీ తెలియడం లేదని నన్ను ఓ మారు ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ తదితర ప్రాంతాలు పర్యటించి, విషయ సేకరణ చేసిరమ్మన్నారు. ఢిల్లీలోని కేంద్ర నాయకుల్లో జైలు వెలుపలనున్న శ్రీయుతులు హెచ్. ఎం. పటేల్, ఎస్. ఎం. జోషి, సురేంద్రమోహన్, బలరాజ్ మధోక్, ఓ.పి. త్యాగి తదితర పెద్దలను కలసిన రెండు నాళ్ళకు శ్రీ భానూ ప్రతాప్‌సింగ్ కాశ్మీర్ నుండి వచ్చారు. అప్పట్లో ఆయన భారతీయ లోక్‌దళ్ ప్రధాన కార్యదర్శి. ఇప్పుడు కేంద్రంలో ఆహార, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, ఇరిగేషన్ శాఖామాత్యులు. ఆయన ఇంతదూరం వచ్చి చౌదరీసాబ్‌ను కలవకపోవడం దేనికి? రేపు రాత్రికి బయల్దేరి, నాతో మిలక్ వస్తే అచ్చట జరిగే ఫిర్కా పార్టీ కార్యకర్తల సమావేశం చూసుకొనవచ్చు. చౌదరీ సాబ్‌ను కలవచ్చునంటే బేంల్లీ పాసెంజర్‌లో బయల్దేరాం. తెల్లవారేసరికి స్టేషన్ చేరుకొన్నాం. ఓ 25, 30 మంది హడావుడిగా ఎదు

రొచ్చారు. అందులో ఓ తలపాగా చుట్టిపాతడొక్కు సైకిలేసుకొచ్చినాయన ఓ రిక్షాబండి తోలించుకొచ్చి మరింత హడావుడి చేశాడు.

ఆ పెద్దమనిషెవరని అడిగితే, శ్రీ భానూ ప్రతాప్‌సింగ్ "ఈ నియోజక వర్గంనుండి మనపార్టీ ఎం. ఎల్. ఏ" అంటే నాకు నమ్మ శక్యం కాలేదు. అతి సాధారణమైన పాతగుడ్డలు, ఆ మురికి ఆ వెనుక బడిన తనం "ఇతడు ఎం. ఎల్. ఏ. ఏమిటి? ఎన్నికల కెంత ఖర్చు కాగలదు?" అనడిగితే ఓ పదివేల రూపాయల లోపని జవాబు చెప్పారు శ్రీ భానూ. అందువల్లనే శ్రీ చరణ్‌సింగ్ వెనక బలగం అంతటి అత్యవసర పరిస్థితి నిర్బంధంలోకూడా మిగిలి వుంది. మన ప్రాంతం మాదిరి అది లక్షలతో కూడుకొన్న వ్యవహారమైతే అదంతా ఎలా రాబట్టు కోవాలనే తాపత్రయంతో అడ్డుదారులు త్రొక్కడం. ఆ నిర్బంధంలో కూడా శ్రీ చరణ్‌సింగ్ పక్షపు నూరుమంది శాసన సభ్యులు చెక్కు చెదరలేదు.

డాక్ బంగళాకు పోంగానే చెప్పారు. శ్రీ చరణ్‌సింగ్ మీరట్ వెళ్ళిపోయారని. స్నాన-పానాదులు ముగించుకొన్నాక, వారి సమావేశంలో నన్నుకూడా మాట్లాడ మన్నారు. నా ఆంగ్ల ప్రసంగానికి శ్రీ భానూ హిందీ అనువాదం. ఆంధ్రశాఖ, పార్టీ కార్యదర్శిగా నన్ను పరిచయం చేసారు. సమావేశం కొనసాగుతూండగానే నేను మీరట్ బయల్దేరాను. బస్సులో ముందు సీటు ఏర్పాటు చేసారు పార్టీ కార్యకర్తలు, డబ్బిచ్చి టిక్కెట్ తీసుకోబోతే "మీకు టిక్కెట్టేమిటి? పాస్ వుంటుంది గదా?" అని ఆశ్చర్య పోయారు వారంతా. ఏమంటే అచ్చట తాలూకా పార్టీ కార్యదర్శి కూడా ఓ ఎం. ఎల్. ఏ.నో, ఎం. ఎల్. సి.నో అయి వుంటుంటాడు ఖాయంగా. అటువంటిది ఆంధ్ర శాఖ కార్యదర్శి కా సౌకర్యం వుండక పోవడం, వారి కసహజంగా కనిపించింది.

మీరట్ సర్క్యూట్ హౌస్ వాచ్‌మన్ యింటికెళ్ళి శ్రీ చరణ్ సింగ్ 5వ నెంబరు గదిలో ఉన్నారని తెలుసుకొని అచ్చట నుండి వెనుక ద్వారంగుండా, ప్రవేశించి, గుర్తు పట్టక అలా ప్రశ్నించడం, ఆయన్నే "శ్రీ చరణసింగ్ ఎక్కడ?" అని నేను ఫలానా అని చెప్పినాక, కూర్చోబెట్టి, సమైక్య జాతీయ ప్రతిపక్షం ఏర్పాటులో తాము సల్పుతున్న



కృషి అత్యవసర పరిస్థితికి వ్యతిరేకంగా సాగుతూన్న పోరాటంవంటి పెక్కు విషయాలు ఓ 3,4 గంటలు చర్చించారు. అంతసేపూ తండోపతండాలుగా జనం వచ్చి, శ్రీ చరణ్ కాళ్ళకు నమస్కరించి పోవడం నాకు చిత్రంగా తోచింది. "శ్రీమతి గాంధీ చాలా చిత్రంగా మాట్లాడుతున్నది. దేశాభివృద్ధి ఎన్నికలకంటే చాలా ముఖ్యం అంటారు. ఈ రెంటికీ పోలికేమిటో ఆమెకే తెలవాలి. మా పల్లెల్లో ఓ సామెతుంది. పది బర్రెలున్నాయి, అందులో నాలుగు చనిపోయాయి. ఎన్ని ఆవులు మిగులుతాయి? ఈ మాదిరి వుంది ఆమె వాదన" అని చమత్కరించారు. శ్రీ చరణ సింగ్ సంభాషణలో దేశంలోనివివిధ ప్రాంతాలలోనున్న వివిధ రాజకీయ పార్టీలు, నాయకులు, వారి శక్తి యుక్తులు గూర్చి చాలా కూలంకషంగా చెప్పారు. అప్పట్లో ఒరిస్సాకు చెందిన శ్రీ సింగ్‌దేవ్ కుటుంబీకులు, ప్రతిపక్షంనుండి జేరుకొనడాన్ని గూర్చి "వారు చాలా పెద్దవారు. మనతో తంటాలు పడలేరు" అన్నారు.

ఎన్నికలొస్తే, ఉత్తరాదిన నూటికి తొంభై సమైక్య ప్రతిపక్షం గెలవడం ఖాయమన్నారు. షరతులు లేని విలీనీకరణ వినా ఏ ఒప్పందం ఫ్రంటు ఇష్టం లేదని విస్పష్టంగా ప్రకటించి ఆ దెసలో కృషిచేసారు. వ్యాపారస్తులు, పారిశ్రామిక వేత్తలంటే ఈసడింపు దానివల్లనే వారినుండి చందాలు కూడా స్వీకరించ కూడదన్నారు. గ్రామీణ ప్రజానీకం రైతాంగం దుస్థితిని గూర్చి ఎంతో ఆందోళన వ్యక్త పర్చారు.

చివరకు వెళ్ళొస్తానంటే వీల్లేదన్నారు. "నేను కారు పంపాను. టీ, టిఫిన్ కొరకై తీసుకున్నాక వెళ్ళొచ్చు"-అని ఆదేశించి చివరికి రాబోయేముందు బయటి వరకూ వచ్చి కారెక్కించి బస్ స్టాండు వరకూ తీసికెళ్ళి బస్సెక్కించమని అచ్చటి వారిని పంపారు.

కొందర్ని గూర్చిన మనకున్న ఉన్నతాభిప్రాయాలు, వార్ని కలసిన తర్వాత సన్నగిల్లుతాయి. మరి కొందరిపై మరింత పెంపొందుతాయి. ఈ రెండవ కోవకి చెందుతారు, శ్రీ చరణసింగ్.

-డా. యలమంచిలి శివాజీ

(ఆంధ్ర పత్రిక సెప్టెంబరు. 25-1977. సౌజన్యంతో)




డాక్టర్

## యలమంచిలి శివాజీ

—పెక్కు పర్యాయాలు కారాగారవాసం
—కొన్నిసార్లు అజ్ఞాతవాసం
—అసంఖ్యాక వ్యాసాలు తెలుగు పత్రికలన్నింటా ప్రచురితం.
—విశేష జనాదరణ పొందిన "మీరు-మీ ఆరోగ్యం" రచయిత.

యిప్పుడిప్పుడే ముప్పదియవ ఏటలో అడుగిడుతున్న డాక్టర్ శివాజీ ఆంధ్రప్రదేశ్ జనతాపార్టీ కార్యవర్గ సభ్యుడు వెనుకటి భారతీయ లోక్‌దళ్, ఆంధ్రశాఖ కార్యదర్శి

# గాంధీపథంలో....



## చరణ్ సింగ్